సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 338

శనివారం 28-2-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'ప్రాజెక్టులు పూర్తి చేసి శాశ్వత వనరుల ద్వారా రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలి'

ఇంగ్లండ్ మరో విజయం

సూపర్–8లో కివీస్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి 'గ్రూప్ 2'లో అగ్రస్థానం -11లో

పరిశోధనల్లో దారి దీపాలు

నేడు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మహిళా శాస్త్రవేత్తలపై కథనం -IVలో



అఫ్గాన్‌పై పాక్ దాడులు

అఫ్గాన్‌పై పాక్ సైన్యం వైమానిక దాడులు చేయడంతో సుమారు 274 మంది మరణించారు.

వివరాలు 6లో ▸

'ప్రచండ్'లో రాష్ట్రపతి

యుద్ధ హెలికాప్టర్ 'ప్రచండ్'లో రాష్ట్రపతి ముర్ము కో–పైలట్‌గా 25 నిమిషాలు ప్రయాణించారు.

వివరాలు 6లో ▸

డీఎంకేలోకి పన్నీర్ సెల్వం

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం సీఎం స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరారు.

వివరాలు 6లో ▸

• లడ్డూ వద్దా నాయనా!

చర్చ జరగాల్సిందే

'లడ్డూ.. ఇందాపూర్.. హెరిటేజ్'పై చర్చకు వైఎస్సార్‌సీపీ పట్టు

చర్చకు సరేనంటూనే అధికారపక్షం పలాయనం

- స్టేట్‌మెంట్ ఇచ్చి తప్పించుకునే ప్రయత్నం
- స్టేట్‌మెంట్ కాదు.. చర్చ కావాలంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీల పట్టు.. బీఏసీలో అంగీకరించి ఇప్పుడెందుకు భయపడుతున్నారని నిలదీత
- 'తిరుమల లడ్డూకి ఇందాపూర్ నెయ్యి'పై వాయిదా తీర్మానం.. చైర్మన్ తిరస్కరణ
- ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. ప్రభుత్వం పారిపోయిందంటూ.. ప్రతిపక్ష సభ్యుల నినాదాలు
- టీడీపీ సభ్యుల పోటీ నినాదాలతో సభలో గందరగోళం.. సభ వాయిదా.. అయినా వెల్‌లో నేలపై కూర్చుని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీల నిరసన
- వారి ఆందోళనతో అట్టుడికిన అసెంబ్లీ ప్రాంగణం

పోడియం ఎదురుగా వెల్‌లో కూర్చొని నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు

సాక్షి, అమరావతి: ''తిరుమల ప్రసాదంపై చర్చిద్దామంటే భయమెందుకు? బీఏసీలో చర్చకు ఒప్పుకుని ఇప్పుడు ఎందుకు పారిపోతున్నారు?'' అంటూ అధికారపక్షాన్ని వైఎస్సార్‌సీపీ గట్టిగా నిలదీసింది. టీటీడీలో ఇందాపూర్ పేరుతో హెరిటేజ్ పాత్రపై సభలో చర్చ జరగాల్సిందేనని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు శుక్రవారం శాసనమండలిలో గట్టిగా పట్టుబట్టారు. ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో మండలి హోరెత్తింది. చర్చకు పట్టుబడుతూ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించడం, స్టేట్‌మెంట్ ఇస్తే సరిపోతుందని అధికారపక్షం తప్పించుకునే ప్రయత్నం చేయడంతో

మిగతా 8వ పేజీలో ▶

అనుమతి లేకుండా స్టేట్‌మెంట్..

చైర్‌ను అవమానించడమే

అధికారపక్షం తీరుపై మండలి చైర్మన్ మనస్తాపం

సభలో చర్చ జరగకుండా అధికారపక్షమే అడ్డుకోవడం విచారకరం 8లో

భావోద్వేగంతో కంటతడి పెడుతున్న కేజ్రీవాల్

క్విడ్ ప్రో కోకు ఆధారాల్లేవ్!

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్, సిసోడియా, కవిత తదితరులకు ఊరట

సీబీఐ కేసు నుంచి క్లీన్‌చిట్ ఇచ్చిన ఢిల్లీ సీబీఐ కోర్టు

పాలసీ రూపకల్పన, అమలులో ఎలాంటి నేరపూరిత కుట్ర లేదన్న కోర్టు

ప్రైవేటు వ్యక్తులకు లాభం జరిగినా నేరంగా పరిగణించలేం.. ప్రభుత్వ విధానాలపై క్రిమినల్ కేసులు పెట్టలేం

ఎవరెవరిని ఈ కేసులోకి లాగవచ్చా అన్నట్లు మీ దర్యాప్తు ఉంది

సీబీఐపై కోర్టు ఫైర్ 6,14లో

ఇంకెంత మంది ప్రాణాలు పోవాలి?

రాష్ట్రంలో కల్తీ పాలు, కలుషిత నీటిపై వైఎస్ జగన్ ఆగ్రహం

- ఆ రెండింటి పేరు వింటేనే ఉలిక్కిపడే పరిస్థితి ఉత్పన్నమైంది
- ప్రజారోగ్యం, ప్రజా రక్షణ చర్యలకు చంద్రబాబు మంగళం పాడారు
- హాస్టళ్లలో వరుస ఘటనలు చోటు చేసుకున్నా ఎలాంటి చర్యలు లేవు
- 25 ఘటనల్లో 900 మంది విద్యార్థులకు అస్వస్థత
- డయేరియాతో వందల మందికి అస్వస్థత.. డజన్ల కొద్దీ మృతి
- ఆహార భద్రత పర్యవేక్షణలో నిర్లక్ష్యం వల్లే రాజమహేంద్రవరం ఘటన

3లో

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

జస్టిస్ లీసా గిల్

- సీజేఐ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు
- మొదట.. న్యాయమూర్తిగా ఏపీ హైకోర్టుకు బదిలీ
- ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత సీజే జస్టిస్ ఠాకూర్
- ఆ వెంటనే సీజేగా జస్టిస్ లీసా గిల్ బాధ్యతల స్వీకరణ

14లో

బాబు సర్కారుకు బిహార్ ఝలక్!

ఐజీ సునీల్‌నాయక్‌కు ఆ రాష్ట్ర ప్రభుత్వం అండ 13లో

బీఎన్ఎస్ఎస్–218 కింద రక్షణ

తమ అనుమతిలేకుండా ఆయనపై చర్యలు తీసుకోకూడదని స్పష్టీకరణ

కేంద్ర బలగాల అధికారులకు నిర్దేశించిన రక్షణ వర్తింపు..

బిహార్ హోంశాఖ నోటిఫికేషన్

బాబుదే మహాపచారం!

ఇందాపూర్‌కు అవి'నేతి' విందు

- హెరిటేజ్ ఫుడ్స్ అనుబంధ సంస్థ ఇందాపూర్‌కు టీటీడీ నిధుల కైంకర్యం
- ఆన్‌లైన్, బహిరంగ మార్కెట్ కంటే అధిక ధరకు కాంట్రాక్టు ఖరారు
- ఇందాపూర్ డెయిరీ ఆన్‌లైన్‌లో కిలో నెయ్యి ధర రూ.529.. టీటీడీకి మాత్రం కిలో రూ.638 చొప్పున సరఫరా

7లో



ఆనందపు ప్రతి క్షణానికి KISNA
KFNC40436NAM
UP TO ₹5000 తగ్గింపు 5 గ్రాముకు
డైమండ్ & గోల్డ్ ఆభరణాల తయారీ ఛార్జీలపై*
UP TO ₹1000 తగ్గింపు గ్రాముకు
డైమండ్ & గోల్డ్ ఆభరణాల తయారీ ఛార్జీలపై*
90%* బైబ్యాక్ | 95%* ఎక్స్చేంజ్
డైమండ్ ఆభరణాలపై (మేకింగ్ ఛార్జీలు సహా)
KISNA
DIAMOND & GOLD JEWELLERY
BY HARI KRISHNA GROUP
ప్రపంచ ప్రఖ్యాత డైమండ్ తయారీ సంస్థ నుండి
షరతులు వర్తిస్తాయి*
మా ప్రస్తుత ప్రత్యేక షోరూమ్‌లు: తెలంగాణ, హైదరాబాద్ - శరత్ సిటీ మాల్ | ఇనార్బిట్ మాల్ – సైబరాబాద్ | సోమాజిగూడ | ఎ. ఎస్. రావు నగర్ | కూకట్‌పల్లి | కరీంనగర్
ఆంధ్రప్రదేశ్ - విజయవాడ | విశాఖపట్నం - గాజువాక, సంపత్ వినాయక దేవాలయం ఎదురుగా | శ్రీకాకుళం
రాబోయే షోరూమ్‌లు: తెలంగాణ, హైదరాబాద్ - చందా నగర్ | ఆంధ్రప్రదేశ్ – గుంటూరు | విశాఖపట్నం – ఇనార్బిట్ మాల్ | మధురవాడ
KISNA ఇప్పుడు భారతదేశం అంతటా 130 ప్రత్యేక షోరూమ్‌లు మరియు 1,500 కంటే ఎక్కువ షాప్-ఇన్-షాప్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంది | www.kisna.com
SCAN HERE

క్లుప్తంగా...

నేను ఆరోగ్యంగానే ఉన్నా..

ఎవరూ ఆందోళన చెందొద్దు : బొత్స

సాక్షి, అమరావతి : తాను ఆరోగ్యంగానే ఉన్నానని శాసనమండలిలో విపక్ష వైఎస్సార్‌సీపీ నేత బొత్స సత్యనారాయణ వెల్లడించారు. రొటీన్ చెకప్‌లో భాగంగానే ఆసుపత్రికి వెళ్లానని ఆయన తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ మేరకు బొత్స శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

లూథ్రాకు మరో రూ.33 లక్షలు

ఇప్పటివరకు రూ.10.87 కోట్లు చెల్లించిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: తన ఆస్థాన న్యాయవాది సిద్ధార్థ లూథ్రాకు సీఎం చంద్రబాబు ప్రజాధనాన్ని దోచిపెడుతూనే ఉన్నారు. లూథ్రాకు ఇప్పటికే రూ.10.54 కోట్లు చెల్లించిన చంద్రబాబు ప్రభుత్వం.. తాజాగా మరో రూ.33 లక్షలు చెల్లించింది. దీంతో లూథ్రాకు బాబు సర్కార్ ఇప్పటి వరకు చెల్లించిన మొత్తం రూ.10.87 కోట్లకు చేరింది. మద్యం అక్రమ కేసుల్లో సీఐడీ సిట్ తరఫున గతేడాది డిసెంబర్ 2, 3, 12 తేదీల్లో హైకోర్టులో వాదనలు వినిపించినందుకు గాను రోజుకు రూ.10 లక్షల చొప్పున మూడు రోజులకు రూ.30 లక్షలు చెల్లించింది. ఈ మొత్తానికి 10 శాతం క్లర్కేజీ కలుపుకుని మొత్తం రూ.33 లక్షలు చెల్లించినట్లయ్యింది.

జీతాలు వస్తున్నాయిగా.. ఇంకేం కావాలి?

- 2018 ఏపీపీఎస్సీ గ్రూప్–1 అభ్యర్థులకు సుప్రీంకోర్టు ప్రశ్న
- కీలక పోస్టులు ఇవ్వొద్దన్న హైకోర్టు తీర్పునకు సమర్థన

సాక్షి, న్యూఢిల్లీ/ అమరావతి: 2018 ఏపీపీఎస్సీ గ్రూప్–1 నియామకాల వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ నియామకాల్లో అవకతవకల నేపథ్యంలో ఎంపికైన అభ్యర్థులకు ప్రాధాన్యత లేని (నాన్‌–ఫోకల్) పోస్టులు మాత్రమే కేటాయించాలని గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ కొందరు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లను జస్టిస్ బిందాల్, జస్టిస్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. 'నియామకాల్లో అవకతవకలు జరిగినప్పటికీ, మీకు ఉద్యోగాలు ఉంటూ క్రమం తప్పకుండా జీతాలు వస్తున్నాయి కదా. మీకు ప్రాధాన్యత ఉన్న పోస్టులు ఇస్తేనేమి.. అప్రాధాన్య పోస్టులు ఇస్తేనేమి? ఎక్కడ ఉన్నా మీ డ్యూటీ మీరు చేయాల్సిందే. అసలు మీ జీతాలు ఆగిపోకుండా వస్తున్నందుకు మీరు సంతోషపడాలి' అని ధర్మాసనం అభ్యర్థులను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. 2018 గ్రూప్–1 పరీక్షల మూల్యాంకనం, ర్యాంకుల కేటాయింపులో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, మెరిట్ జాబితాను సైతం సరైన విధంగా రూపొందించలేదని పేర్కొంటూ పలువురు అభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు డివిజన్ బెంచ్, నియామక ప్రక్రియలో లోపాలు జరిగిన మాట వాస్తవమేనని నిర్ధారించింది. ఎంపికైన అభ్యర్థులకు అప్రాధాన్య (నాన్‌–ఫోకల్) పోస్టులు మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తీర్పు ఇచ్చింది. కాగా, గ్రూప్–1 అవకతవకలపై విచారణకు తమ ఆదేశాల మేరకు ఏర్పాటైన సిట్ జరిపే విచారణను తాము స్వయంగా పర్యవేక్షిస్తామని హైకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారం ఓ కొలిక్కి వచ్చేంత వరకు ఆ అప్పీళ్లపై విచారణను తామే కొనసాగిస్తామని తేల్చి చెప్పింది. సిట్ తన నివేదికను సమర్పించే నిమిత్తం విచారణను మార్చి 16కి వాయిదా వేస్తూ న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వ విధానాలతో విద్యారంగం నిర్వీర్యం

ఏపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పాండురంగ ప్రసాద్

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో విద్యారంగం నిర్వీర్యమవుతోందని ఏపీ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పాండురంగ ప్రసాద్ విమర్శించారు. ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ టీచర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు విజయవాడ అలంకార్ సెంటర్‌లో జరిగిన ధర్నాలో పాండురంగ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు ప్రభుత్వ రంగ పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయన్నారు. యాప్‌ల భారంతో ఉపాధ్యాయులు సతమతమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేములపల్లి రాధిక పాల్గొన్నారు.

ఇంకెంత మంది ప్రాణాలు పోవాలి?

రాష్ట్రంలో కల్తీ పాలు, కలుషిత నీటిపై వైఎస్ జగన్ ఆగ్రహం

- ఆ రెండింటి పేరు వింటేనే ఉలిక్కిపడే పరిస్థితి ఉత్పన్నమైంది
- పరిపాలనపై చంద్రబాబు పూర్తిగా పట్టు కోల్పోయారు
- ప్రతిపక్షంపై బురద చల్లడం, నిత్యం అసత్య ప్రచారం, రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుపైనే దృష్టి
- ప్రజారోగ్యం, ప్రజారక్షణ చర్యలకు పూర్తిగా మంగళం పాడారు
- హాస్టళ్లలో వరుస ఘటనలు చోటుచేసుకున్నా ఎలాంటి చర్యలు లేవు
- 25 ఘటనల్లో 900 మంది విద్యార్థులకు అస్వస్థత
- జాతీయ స్థాయిలో మీడియా ఎండగట్టినా పట్టించుకోని బాబు సర్కారు
- డయేరియాతో వందల మందికి అస్వస్థత.. డజన్ల కొద్దీ మృతి
- రాజమహేంద్రవరం ఘటన చిన్నపాటి లోపం కాదు.. ఆహార భద్రత పర్యవేక్షణలో నిర్లక్ష్యం
- ఇప్పటికైనా ప్రభుత్వం నిద్ర లేచి, నిజాయితీగా పరిస్థితిని సమీక్షించాలి

సాక్షి, అమరావతి : ఏపీలో పాలు, నీళ్ల కల్తీపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెంత మంది ప్రాణాలు పోవాలంటూ చంద్రబాబు సర్కార్‌ను ప్రశ్నించారు. 'ఎవరైనా బతకడం కోసం పాలు, నీళ్లు తాగుతారు. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆ రెండూ ప్రాణాంతకం అవుతున్నాయి. పలుచోట్ల కల్తీ పాలు, కలుషిత నీరు తాగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు' అని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై శుక్రవారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. అందులో ఇంకా ఏమన్నారంటే..

రాష్ట్రంలో కుప్పకూలిన ప్రజారోగ్య వ్యవస్థ

ప్రతి ఒక్కరి జీవితంలో అత్యవసరమైన ఆ రెండింటి పేరు వింటేనే ఉలిక్కిపడే పరిస్థితి రాష్ట్రంలో ఉత్పన్నమైంది. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబునాయుడు పాలనలో డయేరియా, ఫుడ్ పాయిజన్ ఘటనలు తరుచూ వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రంలో కుప్పకూలిన ప్రజారోగ్య వ్యవస్థకు ఆ ఘటనలు అద్దంపడుతున్నాయి. పరిపాలనపై చంద్రబాబు పూర్తిగా తన పట్టు కోల్పోగా, మిగిలిన వారంతా ప్రతిపక్షంపై బురద చల్లడం, నిత్యం అసత్య ప్రచారం చేయడంతో పాటు, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలుచేసే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్కడికక్కడ స్వార్థ ప్రయోజనాలు ఆశించి పనిచేస్తూ.. ప్రజారోగ్యం, ప్రజా రక్షణ వంటి వాటికి పూర్తిగా మంగళం పాడుతున్నారు.

హాస్టళ్ల పరిస్థితిని ఎండగట్టిన జాతీయ మీడియా

కురుపాం గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో 16 మంది విద్యార్థినులు డయేరియాతో అస్వస్థతకు గురయ్యారు. వారిలో ఐదుగురిని ఆస్పత్రికి తరలించారు. ఇదే పాఠశాలలో గతంలో కలుషిత నీటి కారణంగా పచ్చ కామెర్లతో ఇద్దరు బాలికలు మృతి చెందగా, దాదాపు 100 మంది విద్యార్థినులు ఆస్పత్రి పాలయ్యారు. అంత దారుణంగా ఘటనలు చోటు చేసుకున్నా, సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అప్పుడు ఆ విధంగా వ్యవస్థ దారుణంగా విఫలం కాగా, మళ్లీ ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉత్పన్నమైంది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, గత 14 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లు, విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్, కలుషిత నీరు, ఆహారం, అపరిశుభ్రతవల్ల వ్యాధుల వంటి ఘటనలు దాదాపు 25 చోటు చేసుకున్నాయి. వాటివల్ల 15 జిల్లాల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇదే విషయాన్ని జాతీయ మీడియా సైతం ప్రముఖంగా ప్రచురించింది. పూర్తిగా కొరవడిన పరిశుభ్రత, కలుషిత నీరు, ఆహారం, హాస్టళ్లలో దారుణ పరిస్థితులను జాతీయ మీడియా కూడా ఎండగట్టింది.

ఐదుగురు మృతి.. 200 మంది ఆస్పత్రుల పాలు

రాష్ట్రంలో గడిచిన 18 నెలల్లో చేబ్రోలు, విజయవాడ, గుంటూరు, గుర్ల, శ్రీకాకుళం, తురకపాలెం ప్రాంతాల్లో పెద్దఎత్తున డయేరియా ప్రబలింది. ఫలితంగా వందలాది మంది అస్వస్థతకు గురయ్యారు. డజన్ల కొద్దీ మరణాలు సంభవించాయి. ముఖ్యంగా కలుషిత నీరు, అపరిశుభ్రత అందుకు ప్రధాన కారణాలు. ఇదేమీ ఆషామాషీ వ్యవహారం, లెక్కలు కావు. ప్రభుత్వ నిర్లక్ష్యం, హాస్టళ్లపై పూర్తిగా కొరవడిన పర్యవేక్షణ, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యల్లో వైఫల్యానికి అద్దంపడుతున్నాయి. గత వారం పరిస్థితి మరింత దారుణంగా మారింది. శ్రీకాకుళంలో కలుషిత నీటి కారణంగా తీవ్ర డయేరియా వ్యాప్తి చెందింది. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 200 మంది ఆస్పత్రుల పాలయ్యారు. అతిసారం, ఇన్ఫెక్షన్లతో పలు కుటుంబాలు తల్లడిల్లాయి. ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్ష, సురక్షిత నీటి సరఫరా కోసం తగిన మౌలిక వసతుల కల్పన, నిర్వహణ, ఇలాంటి దురదృష్టకర ఘటనలు చోటు చేసుకున్నప్పుడు వేగంగా స్పందించి, నష్ట నివారణ చర్యలు తీసుకోవడంలో వైఫల్యాన్ని స్పష్టంగా చూపాయి.

ఆహార భద్రత పర్యవేక్షణలో నిర్లక్ష్యం.. రాజమహేంద్రవరం ఘటనే సాక్ష్యం

రాజమహేంద్రవరం నగరంలో కల్తీ పాల కారణంగా మరో విషాదం చోటుచేసుకుంది. ఏకంగా ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఎనిమిది మంది ప్రాణాపాయ స్థితిలో వివిధ ఆస్పత్రుల్లో వెంటిలేటర్లపై చికిత్స పొందుతున్నారు. ఇంకా మరెందరో అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలయ్యారు. పోషణ ఇవ్వాల్సిన పాలు చివరకు మరణానికి కారణమయ్యాయి. ఇది ఏదో ఒక చిన్నపాటి లోపం కాదు. ఆహార భద్రత పర్యవేక్షణలో నిర్లక్ష్యం, దానికి సంబంధించిన యంత్రాంగాల వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్ర లేచి, నిజాయితీగా పరిస్థితిని సమీక్షించాలి. ఎక్కడెక్కడ లోపాలున్నాయో గుర్తించాలి. వాటన్నింటినీ సరిచేయాలి. వాటి ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలన్న ఆలోచన వీడాలి. సురక్షిత నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఆహార భద్రత పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. పరిశుభ్రత ప్రమాణాలను కఠినంగా అమలుచేయాలి. వీటన్నింటిపై చిత్తశుద్ధితో పని చేయాలి. ప్రభుత్వం నుంచి ప్రజలు ఏవో అద్భుతాలు కోరుకోవడం లేదు. ఇంకా మరిన్ని ప్రాణాలు పోకముందే ప్రభుత్వం మేల్కొని, తగిన చర్యలు చేపట్టాలని మాత్రమే ప్రజలంతా ఆశిస్తున్నారు.

నూతన సీఎస్‌గా సాయిప్రసాద్

నేడు బాధ్యతల స్వీకరణ

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ శనివారం రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నవంబర్ 29వ తేదీన ప్రస్తుత సీఎస్ విజయానంద్ పదవీ కాలాన్ని మూడు నెలలు (ఈ నెల 28వ తేదీ వరకు) పొడిగిస్తూ తదుపరి సీఎస్‌గా ప్రస్తుత జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, స్పెషల్ సీఎస్ టు సీఎంగా ఉన్న సాయిప్రసాద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాయిప్రసాద్ శనివారం ఉదయం 11.33 గంటలకు సచివాలయంలో నూతన సీఎస్‌గా బాధ్యతలు చేపడతారు. ఆయన మే నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్నారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ క్యాడర్‌కు చెందిన సాయిప్రసాద్ ఎంటెక్ చదివారు. అదే ఏడాది సెప్టెంబర్ 15న ఐఏఎస్‌కు ఎంపికై 1992 జూన్ నుంచి 1993 మే వరకు వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. ఆ తరువాత పాడేరు అసిస్టెంట్ కలెక్టర్‌గా 1995 ఏప్రిల్ వరకు కొనసాగారు. అనంతరం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా 1997 మార్చి వరకు పనిచేశారు. వైఎస్సార్ కడప జాయింట్ కలెక్టర్, కర్నూలు, చిత్తూరు కలెక్టర్‌గా పనిచేశారు. 2003 అక్టోబర్‌లో ఏపీ ట్రాన్స్‌కో జేఎండీగా బాధ్యతలు చేపట్టి.. ఈపీడీసీఎల్, సీపీడీసీఎల్ సీఎండీగా వ్యవహరించారు. కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. 2014 జూన్ నుంచి 2016 ఫిబ్రవరి వరకు సీఎం కార్యదర్శిగా, 2016 ఫిబ్రవరి నుంచి 2019 మే వరకు సీఎం ముఖ్య కార్యదర్శిగా వ్యవహరించారు. 2020లో ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధన శాఖ ఎక్స్–అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులయ్యారు. 2022 ఫిబ్రవరి నుంచి 2024 జూన్ వరకు సీసీఎల్ఏగా, 2024 జూన్ నుంచి జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, అదే హోదాలో సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్ పనిచేస్తున్నారు.

డిప్యుటేషన్‌పై సీఆర్‌డీఏకు సచివాలయాల ఉద్యోగులు

- ఎలా పంపిస్తారని ఉద్యోగ సంఘం నేతల నిలదీత

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న 50 మంది గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులను రాజధాని సీఆర్‌డీఏలో డిప్యుటేషన్‌పై నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో 26 మంది విలేజ్ సర్వేయర్లు, 14 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, 10 మంది వార్డు ఎమినిటీస్ సెక్రటరీలు ఉన్నారు. కేవలం జిల్లా స్థాయికి పరిమితమై నియమితులైన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఇతర జిల్లాలకు బలవంతపు డిప్యుటేషన్‌పై ఎలా పంపిస్తారని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘం నేతలు నిలదీస్తున్నారు. అత్యవసరమైతే సంబంధిత ఉద్యోగుల అంగీకారంతోనే పంపించాలని ఉద్యోగ సంఘ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

అనకాపల్లి కలెక్టర్‌పై సీబీఐ దర్యాప్తు జరపాలి

- రూ.వంద కోట్ల దేవుడి భూమి ప్రైవేటు వ్యక్తులకు అప్పగింత
- అన్ని దశల్లో చకచకా ఫైల్ క్లియర్.. కూటమి నేతల కనుసన్నల్లో కాసుల వేట
- వైఎస్సార్‌సీపీ నేతలు గుడివాడ అమర్‌నాథ్, కరణం ధర్మశ్రీ, మండిపాటు

మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సాక్షి, విశాఖపట్నం: అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తీసుకున్న రెవెన్యూ నిర్ణయాలన్నింటిపైన సీబీఐ దర్యాప్తు జరపాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు. విశాఖపట్నంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రం అనకాపల్లిలో దేవదాయశాఖకు చెందిన రూ.వందకోట్ల విలువైన భూమిని కలెక్టర్ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారని చెప్పారు. కూటమి నేతల కనుసన్నల్లో కలెక్టర్ కాసులవేట సాగిస్తున్నారని ఆరోపించారు. అనకాపల్లి పట్టణం నడిబొడ్డున కన్యాకాపరమేశ్వరి ఆలయానికి చెందిన భూమిని కలెక్టర్ విజయకృష్ణన్ అక్రమంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారన్నారు. 111 ఏళ్ల కిందట దూరి కామమ్మ దానమిచ్చిన భూమి దేవదాయ శాఖకు చెందుతుందని చెప్పారు. కానీ అది ప్రైవేటు వ్యక్తులదని కలెక్టర్ తప్పుడు నివేదిక ఇచ్చారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం రాగానే రెండు వారాల్లోనే ఫైలు కదలటం వెనుక భారీ కుంభకోణం ఉందని ఆరోపించారు. '1915లో దూరి కామమ్మ.. కన్యకాపరమేశ్వరి దేవాలయానికి సత్రం కోసం దానంగా ఇచ్చిన 2.49 ఎకరాల భూమి.. 1971లో దేవదాయశాఖ ఆధీనంలోకి వచ్చింది. దీన్లో 1.38 ఎకరాలను మార్కెట్‌యార్డ్‌కు తీసుకున్నారు. మిగిలిన 1.11 ఎకరాల భూమిని అధికారులు కాండ్రేగుల సూరప్పారావుకు కౌలుకు ఇచ్చారు. ఈ భూమిని తమకు ఇవ్వాలని 2022 సెప్టెంబర్ 6న సూరప్పారావు భార్య కాండ్రేగుల చిన్నతల్లి దరఖాస్తు చేశారు. మా ప్రభుత్వం ఆ భూమిని రక్షించింది. 2024 జూన్‌లో చంద్రబాబు ప్రభుత్వం రాగానే కుట్రకు తెరతీశారు. అదే నెలలో.. రెండు వారాల్లోనే ఈ ఫైలు కదిలింది. 2025 సెప్టెంబర్ 21న ఇది ప్రైవేటు భూమి అని కలెక్టర్ నివేదిక ఇచ్చారు. సాధారణంగా ఇలాంటి వ్యవహారాల్లో తహసీల్దార్ నుంచి ఆర్డీవో వరకు ఫైలు కావాలంటే మూడునెలలు పడుతుంది. ఈ ఫైల్ మాత్రం వారం రోజుల వ్యవధిలోనే చేరింది. 1915లో ఈ భూమిని దేవదాయశాఖకు ఎవరు దానం చేశారన్నది రికార్డుల్లో స్పష్టంగా ఉన్నా.. ఆ భూమి పొరపాటున 22–ఏలో నమోదైనట్లు కలెక్టర్ కొద్ది రోజుల్లోనే ఆ ఫైల్ క్లియర్ చేశారు. 22–ఏ నుంచి డిలీట్ చేయమని జిల్లా రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. దేవదాయశాఖ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే అధికారం కలెక్టర్‌కు లేదు. కలెక్టర్ తీసుకున్న ప్రతి రెవెన్యూ నిర్ణయం మీద సీబీఐ దర్యాప్తు చేయాలని, లేనిపక్షంలో న్యాయ పోరాటం చేస్తాం' అని వారు హెచ్చరించారు.

కూటమి నేతల కనుసన్నల్లో...

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు సన్నిహితులైన మురళీ, ఇతర టీడీపీ నేతలు, కూటమి నాయకుల కనుసన్నల్లో జిల్లా మెజిస్ట్రేట్ అయిన కలెక్టర్ అత్యంత వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నారని గుడివాడ అమర్‌నాథ్, ధర్మశ్రీ ధ్వజమెత్తారు. ఇంత భారీ భూ కుంభకోణం జరుగుతున్నా రెవెన్యూ మంత్రి మౌనంగా ఉన్నారంటే.. ఈ అక్రమార్జనలో వాటాలున్నాయా.. అని నిలదీశారు. వైఎస్సార్‌సీపీ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మలసాల భరత్ మాట్లాడుతూ 22–సి లో ఉన్న ఈ సత్రం భూమిని 22–ఏలోకి మార్చి అధికార పార్టీకి కట్టబెట్టటం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు పెట్ల ఉమా శంకర్ గణేష్, కంబాల జోగులు, అదీప్‌రాజ్, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ పాల్గొన్నారు.

బాధితుల నరకయాతన.. సర్కారు కాలయాపన

కల్తీ పాల ఘటనపై నిజాల నిర్ధారణ ఇప్పటికీ ప్రశ్నార్థకమే

- కాలయాపనతో కేసును నీరుగార్చేలా చంద్రబాబు సర్కారు తీరు
- ఘటనకు కారణాలేమిటో నిగ్గు తేల్చాలంటున్న పాలవ్యాపారి తల్లి
- మరేదో జరిగిందంటూ అనుమానాలు.. విషమంగానే బాధితుల ఆరోగ్యం
- 15 మందికి ఇంకా కొనసాగుతున్న చికిత్స
- 8 మందికి వెంటిలేటర్, డయాలసిస్ చేస్తున్న వైద్యులు
- కల్తీ పాల ఫ్రీజర్ మంగళగిరిలోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలింపు

పాలు కల్తీ జరిగినట్టు భావిస్తున్న కూలెంట్

సాక్షి, రాజమహేంద్రవరం: కల్తీ పాల బాధితులు నరకయాతన అనుభవిస్తుండగా.. చంద్రబాబు సర్కారు కాలయాపనతో కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు కనిపిస్తోంది. తాజాగా పాల వ్యాపారి గణేష్ తల్లి కల్తీకి కూలెంట్ కారణం కాదని వాదిస్తున్నారు. అందులోని పాలను తాము కూడా తాగామని, వాటితోనే మజ్జిగ చేసి ఓ ఆలయానికి సైతం పంపించినట్టు చెబుతున్నారు. అవే పాలు తాగిన తమకు ఏమీ కాలేదని, రాజమహేంద్రవరంలో అస్వస్థతకు గురయ్యారంటే.. దీనివెనుక ఏదో కుట్ర దాగుందని ఆరోపిస్తున్నారు. సమగ్ర విచారణ జరిపి కల్తీ పాలకు కారణమేమిటనేది నిగ్గు తేల్చాలని కోరుతున్నారు. ఆమె వ్యాఖ్యలు ఇప్పటికే కొన్ని ప్రచార మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆ వ్యాఖ్యలతో ఆత్మరక్షణలో పడిన అధికారులు, ప్రజాప్రతినిధులు రక్షణ చర్యలకు ఉపక్రమించినట్టు తెలిసింది.

బాధితుల శరీరంలో యూరియా అవశేషాలు

కాగా.. కల్తీ పాల ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బాధితుల శరీరంలో యూరియా అవశేషాలు ఉన్నాయనే అనుమానాలకు మరింత బలం చేకూరుతోంది. రాజమహేంద్రవరంలో కల్తీ పాలకు కోరుకొండ మండలం నరసాపురంలోని వరలక్ష్మి డెయిరీలో ఫ్రీజర్ (కూలెంట్) కారణమని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రచారం చేస్తున్న విషయం తెలిసిందే. కూలెంట్ పాడై అందులోని ఇథలీన్ గ్లైకాల్ పాలల్లో కలవడంతో కిడ్నీ సమస్యలు తలెత్తినట్టు భావిస్తున్నామని అధికారులు చెబుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆ డెయిరీలో తనిఖీలు చేపట్టిన ఫోరెన్సిక్ బృందం పాల సేకరణ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పాలు, వెనిగర్, కొన్ని ఖాళీ సీసాలు, పౌడర్ సేకరించారు. కూలెంట్‌ను నిశితంగా తనిఖీ చేశారు. అయితే, కల్తీ పాల బాధితుల శరీరంలో యూరియా అవశేషాలు ఉండటం, వైఎస్సార్‌సీపీ శ్రేణులు సైతం కూలెంట్ లీకేజీపై అనుమానాలు వ్యక్తం చేయడంతో ఫోరెన్సిక్ సిబ్బంది ఇప్పటికే తనిఖీ చేసిన కూలెంట్‌ను మరోసారి పరిశీలించేందుకు మంగళగిరి తీసుకెళ్లారు. అక్కడి ఫోరెన్సిక్ లేబొరేటరీలో మరోసారి పరీక్షించనున్నట్టు తెలిసింది. అనంతరం ఓ నిర్ధారణకు రానున్నట్టు సమాచారం. తర్వాత అయినా స్పష్టమైన ప్రకటన చేస్తారా.. ల్యాబ్ రిపోర్టుల మాదిరిగా ఈ అంశంలోనూ వాయిదాల పద్ధతి అవలంబిస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

విషమంగానే బాధితుల ఆరోగ్యం

కల్తీ పాలు తాగి కిడ్నీ సమస్యలతో రాజమహేంద్రవరంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్యం రోజురోజుకూ విషమంగా మారుతోంది. కల్తీ పాలకు 21 మంది ప్రభావితం కాగా.. ఇప్పటికే ఆరుగురు మరణించారు. 15 మంది వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో 8 మందిని వెంటిలేటర్‌పై ఉంచి డయాలసిస్ చేస్తున్నారు. మరో ఆరుగురికి డయాలసిస్ చేస్తుండగా.. ఒకరికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు.

ఇంకా అందని ల్యాబ్ రిపోర్టులు

బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాల ల్యాబ్ రిపోర్టులు శుక్రవారం నాటికి కూడా రాలేదు. తొలుత పుణే నుంచి రావాల్సి ఉందని అధికారులు వెల్లడించగా.. తాజాగా తిరుపతి పంపించినట్టు చెబుతున్నారు. రెండు రోజులవుతున్నా ఇంకా రాకపోవడంపై బాధితుల్లో ఆందోళన నెలకొంది. కల్తీపాలు తాగి చనిపోయిన వారి పోస్టుమార్టం నివేదికలు సైతం అందలేదు. పోస్టుమార్టం శాంపిల్స్‌ను విజయవాడలోని రీజినల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అవి ఎప్పుడు వస్తాయో అంతు చిక్కని ప్రశ్నగా మారింది. కాలయాపన చేసి కేసును నీరుగార్చేందుకే ప్రభుత్వం ఇలా చేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సాక్షి
శనివారం, 28 ఫిబ్రవరి 2026

స్కామ్ కథ కంచికేనా?

కథలన్నీ కంచికి చేరతాయో లేదోగానీ... రాజకీయ ప్రయోజనాలనాశించి పెట్టే కేసులన్నీ, సీబీఐ, ఈడీల సుదీర్ఘ దర్యాప్తు అనంతరం గాలికి కొట్టుకుపోతున్నాయి. ఆ వరసలో ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు తాజా ఉదాహరణ. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాలతోపాటు 23 మందిపై అవినీతి, కుంభకోణం ఆరోపణలు చేస్తూ 2022లో సీబీఐ దాఖలు చేసిన కేసులో అందరూ నిర్దోషులని ఢిల్లీ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు సీబీఐకి చెంపపెట్టు. పనిలో పనిగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాజకీయంగా దెబ్బతీసేందుకు ఆయన కుమార్తె, తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు కవితను కూడా నిందితురాలిగా చేర్చారు. ఆమె సైతం ఇప్పుడు నిర్దోషిగా తేలారు. 2021లో ఢిల్లీ ప్రభుత్వం కొందరికి లబ్ధి చేకూరేలా మద్యం విధానం తీసుకొచ్చిందంటూ ఈ కేసు అల్లారు. అధికారంలో కొచ్చిన ఏ రాజకీయ పక్షమైనా అమల్లో ఉన్నవాటిని కాదని, తమ ఆలోచనలకు అనుగుణంగా కొత్త విధానాలు ప్రవేశపెడుతుంది. అవన్నీ సరైనవి కాకపోవచ్చు. వాటి వెనక స్వీయ ప్రయోజనాలుండొచ్చు. ఆ నిర్ణయాల పర్యవసానంగా ఖజానా నష్టపోతే, ప్రజల ప్రయో జనాలు దెబ్బతింటే చర్యలు తీసుకోవాల్సిందే. వాటినెవరూ ప్రశ్నించరు. కానీ అందుకు తగిన మౌలిక ఆధారాలు, ప్రాతిపదిక ఉండాలి. విధానం మార్చడం దానికదే ఒక కుంభ కోణంగా చిత్రించటం, ఆ పేరిట కేసులు, అరెస్టులతో వేధించటం, ఏళ్ల తరబడి దర్యాప్తు, చివరకు నిరూపించలేక న్యాయస్థానాలతో చీవాట్లు తినడం ఏం మర్యాద? ఇందువల్ల దర్యాప్తు సంస్థల విశ్వసనీయత దెబ్బతినడం లేదా? తాత్కాలికంగా మీడియాలో భారీ యెత్తున ప్రచారం జరగొచ్చు. నిప్పు లేనిదే పొగ రాదని జనం అభిప్రాయపడేలా చేయొచ్చు. ఎన్ని చేసినా ఆరోపణల్ని రుజువు చేయటం అంతిమంగా దర్యాప్తు సంస్థ బాధ్యత.

పత్రికల్లో రోజుల తరబడి పతాక శీర్షికలు ఆక్రమించి, టీవీ చానెళ్లలో గంటల తరబడి చర్చలకు కారణమైన కేసులు చివరకు దూదిపింజెల్లా తేలిపోవటం, గాలి పోగేయటం తప్ప ఇందులో ఆవగింజంతైనా వాస్తవం లేదని తేలడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇక ఈ కేసుల్ని ఆధారం చేసుకుని సామాజిక మాధ్యమాల్లో ఎవరికివారు ఇష్టానుసారం వ్యాఖ్యానాలు చేయటం, అవమానించేలా శీర్షికలు పెట్టడం మరో ప్రహసనం. ఎవరికీ తెలియని 'సౌత్ గ్రూప్'ను సృష్టించి, దానికి లబ్ధి కలిగేలా కేజ్రీవాల్ ప్రభుత్వం కొత్త మద్యం విధానం తెచ్చిందని, ఇందులో రూ. 100 కోట్లు చేతులు మారాయని ఆరోపిస్తూ అప్పటి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సీబీఐ విచారణకు ఆదేశించారు. 2023 ఫిబ్రవరిలో మనీశ్ సిసోడియానూ, 2024 మార్చిలో కవితనూ, కేజ్రీవాల్‌నూ అరెస్టు చేశారు. అన్ని కేసుల్లో మాదిరే ఇక్కడ కూడా మనీశ్ సన్నిహితుడు దినేశ్ అరోరా, ఏపీకి చెందిన మాగుంట రాఘవరెడ్డి, శరత్ చంద్రారెడ్డి వంటివారిని అప్రూవర్లుగా మార్చుకున్నారు. ఈ ముగ్గురూ పూసగుచ్చినట్టు చెప్పారంటూ లీకులిచ్చారు. కానీ అలా అంటే సరిపోదు... వాటిని ధ్రువపరిచే సాక్ష్యాలుండాలి. కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఆరోపిస్తే కాదు... అంత మొత్తం ఎలా ప్రయాణించిందో, ఏయే ఖాతాలకు మళ్లిందో చూపాలి. అడుగడుగునా ఆధారాలుండాలి. ఫలానా అంశాలు రాబట్టామని ఏకరువు పెట్టినంత మాత్రాన కుదరదు. వాటిమధ్య పరస్పర సంబంధాన్ని సందేహాతీతంగా రుజువు పరచాలి. ఆ సంగతలా ఉంచి కనీసం అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 7, 13 కింద ఆరోపించిన లంచం ఆరోపణల్ని కూడా సీబీఐ ప్రాథమికంగా నిరూపించలేకపోయింది. అందుకే కాబోలు దర్యాప్తు అధికారిపై శాఖాపరమైన చర్యకు కోర్టు ఆదేశించింది.

అయితే ఈ కేసులో సీబీఐ అప్పీలుకెళ్లింది. అంటే ఈడీ దర్యాప్తు ఇంకా సాగుతూనే ఉంటుందనుకోవాలి. కాకపోతే ఇందులో అవినీతిపరుడిగా ముద్రపడిన కేజ్రీవాల్ నిరుడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయారు. నిందితులంతా కారాగారవాసంతో సహా మూడున్నరేళ్లపాటు నానా కష్టాలు పడ్డారు. బహుశా వారిని ఆర్థికంగా కూడా కుంగదీసి ఉండొచ్చు. కానీ దర్యాప్తు పేరిట ప్రజాధనం, న్యాయస్థానాల విలువైన సమయం వృథా కావటం మాటేమిటి? ప్రజాస్వామ్యంలో ఇలాంటి ధోరణులు కొనసాగనీయటం అవాంఛనీయం, ప్రమాదకరం.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు ఫాల్గుణ మాసం, **తిథి:** శు.ద్వాదశి రా.8.38 వరకు తదుపరి త్రయోదశి, **నక్షత్రం:** పునర్వసు ఉ.9.45 వరకు తదుపరి పుష్యమి, **వర్జ్యం:** సా.5.24 నుండి 6.56 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.6.34 నుండి 8.07 వరకు, **అమృత ఘడియలు:** ఉ.7.26 నుండి 8.57 వరకు.

సూర్యోదయం : 6.24
సూర్యాస్తమయం : 6.01
రాహుకాలం : ఉ.9.00 నుండి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుండి 3.00 వరకు

సోషల్ టాక్

సత్యమార్గం

మీరు ఒకటి చెప్పి, ఇంకోటి చేస్తున్నప్పుడు సహజంగానే 'ఆందోళన' చెందుతారు. లేదా ఒత్తిడికి గురవుతారు. మీ జీవితం సత్యమార్గంలో ఉన్నప్పుడు మాత్రమే మీకు నిజమైన శాంతి లభిస్తుంది. మీరు కోరుకున్నది పొందటానికి ప్రతి ఒక్కరినీ ఒక సాధనంగా చూడకండి.

– అకీల్ బిల్‌గ్రామి, భారతీయ తత్వవేత్త

కలవండి

మీరు ఉన్నత స్థితికి చేరుకోవటానికి మీకు సహాయం చేసిన వ్యక్తులను ఎప్పటికీ మర్చిపోకండి. మీరు ప్రతిభావంతులే కావచ్చు. కానీ కృతజ్ఞత మీ ప్రతిభకు వన్నె తెస్తుంది. మీరు ఎదగటానికి కారణం ఎవరో వారిని తలవండి. తరచూ వెళ్లి కలవండి.

– పద్మ తల్వాల్కర్, శాస్త్రీయ గాయని

మంచికే...



సంతోషంలోనూ బాధ ఉంటుంది. బాధలోనూ సంతోషం ఉంటుంది. జీవితంలో కొన్ని దశల్లో మీరు బాధను అనుభవిస్తారు. ఆ బాధ తర్వాత, జీవితం మీకిచ్చే బహుమతిని పొందుతారు. మీ పరిస్థితులు కఠినంగా ఉన్నాయంటే అర్థం, మీకేదో మంచి జరగబోతోందని!

– సునీల్, తెలుగు నటుడు

భయమేల?

ఏఐ కారణంగా ప్రపంచం వేగంగా మారుతోంది. ఏఐ సాధనాలకు భయపడకండి. అవి మీ ఎదుగుదలకు ఎలా సహాయపడతాయో తెలుసుకోవటానికి ఉత్సాహం చూపండి. భవిష్యత్తులో విజేతలు అంటే, ఏఐని తమ భాగస్వామిగా గుర్తించేవారే!

– అరవింద్. కె.సి., ఓపెన్ ఏఐ చీఫ్ పీపుల్ ఆఫీసర్

పని తీరు

మీరు ఏదైనా ప్రారంభించటానికి ఒక అద్భుతమైన ఆలోచన కోసం వేచి ఉండకండి. ముందు లోపలికి దిగండి. ఆ తర్వాత ఆలోచించండి. బిలియన్ డాలర్ల కంపెనీలైన గూగుల్ లేదా ఫేస్‌బుక్ గొప్ప ఆలోచనలతో మొదలైనవి కావు. గొప్ప పనితీరుతో విజయం సాధించినవి.

– జేరెడ్ ఫ్రెడ్‌మాన్, ఆంత్రప్రెన్యూర్

భిన్నంగా...

పెద్ద కంపెనీలను, వారు 'పండి ఎండిపోయిన' ఆటలో ఓడించటానికి ప్రయత్నించకండి. అంతటి వారిని గెలవాలంటే మీరు కొంచెమైనా భిన్నంగా ఉండాలి. పెద్ద ఆటగాళ్లను ఢీ కొనాలంటే చాలా నెమ్మదిగా ఉండే ప్రత్యేకమైన మార్గాన్ని కనిపెట్టడం అవసరం.

– మను చంద్ర, వెంచర్ క్యాపిటలిస్ట్

నియమబద్ధ వాణిజ్యమే శరణ్యం

అభిప్రాయం

టంకశాల అశోక్

చీకటిని చూస్తేనే వెలుగు విలువ మరింత తెలుస్తుందంటారు. అదే ప్రకారం, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల విషయమై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిరుడు ఏప్రిల్‌లో సృష్టించిన చీకటిని పది నెలల పాటు చూసిన ప్రపంచానికి, నియమబద్ధమైన వాణిజ్యపు విలువ ఏమిటో గతం కన్నా ఎక్కువగా అర్థమైంది. కానీ ఇప్పటికీ అర్థం కానిది అమెరికా అధ్యక్షునికే! లేని అధికారాలను ఉపయోగించి ఇష్టారీతిన దిగుమతి సుంకాలు విధించటం చెల్లుబాటు కాదని అక్కడి సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పును ఈ నెల 20వ తేదీన చెప్పిన తర్వాత కూడా ఆయన తమ విధానాలు మారబోవని ప్రకటించారు. మరొక రూపంలో అదనపు సుంకాలను అమలుకు తేవటంలోని అవివేకం ప్రపంచానికంతా అర్థమవుతున్నది ఆయనకు తప్ప!

అయినా మారడా?

ఇక్కడ గమనించదగ్గది మరొకటి ఉంది. అమెరికాను తిరిగి గొప్పదిగా చేసే ప్రణాళికలో సుంకాల హెచ్చింపు ఒక భాగం. దాని కోసం ఈ పది నెలలుగా సాధించిన ఫలితాలలో, సుమారు 120 బిలియన్ డాలర్ల అదనపు ఆదాయాన్ని మినహాయించితే, ఇతర లక్ష్యాలు ఒక్కటైనా సిద్ధిస్తున్న సూచనలు లేవు. నికర బడ్జెట్ లోటు అంతకుమించి పెరుగుతున్నది. ఒక డజను దేశాలపై సైనిక దాడులు జరిపి, మరిన్ని దాడులకు సన్నాహాలు చేస్తున్నందున సైనిక ఖర్చుల రూపంలో జీడీపీ పెరుగుదల 1.4 శాతానికి తగ్గగా, ద్రవ్యోల్బణం మళ్లీ 3 శాతానికి చేరింది. ఉద్యోగాల పెరుగుదల ఇంత తక్కువగా ఉండటం 2013 తర్వాత ఎప్పుడూ లేదని గణాంకాలు చెప్తున్నాయి. డాలర్ విలువ, స్టాక్ మార్కెట్లు, బాండ్ మార్కెట్లు గందరగోళానికి గురవుతున్నాయి.

వీటన్నింటి ఫలితాలను అనుభవిస్తున్న అమెరికన్ ప్రజలలో ట్రంప్ ప్రజాదరణ వరుసగా పడిపోతున్నట్లు ప్రజాభిప్రాయ సేకరణలు చెప్తున్నాయి. అంతకుమించి, స్వయంగా తనకు బలమైన మద్దతుగా నిలిచి అధికారంలోకి తెచ్చిన 'మాగా కానిస్టిట్యుయెన్సీ' అని పిలిచే సామాజిక తరగతులలోనూ బలం తగ్గుతుండగా, ఈ కాలంలోనే జరిగిన మూడు గవర్నర్ ఎన్నికలను రిపబ్లికన్ కంచుకోటలుగా భావించే రాష్ట్రాలలో ఓడిపోయారు. రానున్న నవంబర్ నాటి మధ్యంతర ఎన్నికలలోనూ ఇదే జరిగితే పరిస్థితి ఏమిటన్న భయాలు ట్రంప్ పార్టీలో మొదలయ్యాయి. 'అయినా ఆయన మారలేదు' అన్న ఒక తెలుగు కథలోని వాక్యం వలె, 'అయినా ట్రంప్ మారటం లేదు'.

◆ అమెరికాను తిరిగి గొప్పదిగా చేసే ప్రణాళికలో సుంకాల హెచ్చింపు ఒక భాగం. కానీ, ఈ పది నెలల్లో సుమారు 120 బిలియన్ డాలర్ల అదనపు ఆదాయాన్ని మినహాయించితే, ఇతర లక్ష్యాలు ఒక్కటైనా సిద్ధిస్తున్న సూచనలు లేవు.

అందరితోనూ అదే ధోరణి

ఇవి, ఇంకా ఇటువంటివి అమెరికాలో అంతర్గతంగా కనిపిస్తున్న పరిస్థితులు. బయటి మాట చెప్పనక్కర లేదు. ట్రంప్ గత ఏప్రిల్‌లో 'విమోచనా దినం' అంటూ ప్రపంచంలోని సమస్త దేశాలపై సమాంతరమైన ఎదురు సుంకాలు అంటూ ఒక పిడుగును విసిరినప్పటి నుంచి వాణిజ్య ప్రపంచమంతా అల్లకల్లోలంగా మారటం తెలిసిందే. ఆ పరిస్థితి ఇప్పటికీ కుదుట పడలేదు సరికదా సమీప భవిష్యత్తులో కుదుటపడే సూచనలు కూడా లేవు. అందుకు కారణం తిరిగి ఆయన చర్యలే!

ఏ దేశంపై సుంకాలను ఎపుడు ఇంకా పెంచుతారో, తగ్గిస్తారో తెలియదు. ఒక దేశానికి తమతో వాణిజ్యం కావాలంటే వారు మరేదో మూడవ దేశంపై సుంకాలు పెంచాలని ఒత్తిడి చేస్తారో తెలియదు. వాణిజ్యంతో నిమిత్తం లేకుండా రాజకీయాల కోసం చేసేదీ తెలియదు. ఇతర దేశాలలో నడుస్తున్న అమెరికన్ కంపెనీలను వాపస్ రానట్లయితే వంద శాతం సుంకాలంటారో తెలియదు. తమ ఆయుధాలు, బోయింగ్‌లు, చమురు, వ్యవసాయ ఉత్పత్తులు, పారిశ్రామిక ఉత్పత్తులను చచ్చినట్లు ఖరీదు చేసే వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేయనట్లయితే సుంకాలు వంద శాతమనేదీ, 500 శాతమనేదీ తెలియదు. 'మీరు మీకు కావలసిన చమురు వగైరాలను మాకు నచ్చని దేశాల నుంచి ఖరీదు చేయటం ఆపివేసి మేము చెప్పిన చోటు నుంచే కొనుగోలు చేయా'లని టారిఫ్‌ల కొరడా ఝళిపించేదీ తెలియదు. దీనంతటికి తమ కూటమి దేశాలు సైతం మినహాయింపు కాకపోవటమే కాదు, వారికి చెందిన భూభాగాలను తమకు స్వాధీనం చేయకున్నా టారిఫ్‌ల ఖడ్గ చాలనం చేస్తారు. కెనడా వంటి అతి సన్నిహిత దేశంపై పెంచిన సుంకాలను స్వయంగా తన రిపబ్లికన్ సెనేటర్లు వ్యతిరేకించి ఓడించినా లెక్క చేయరు.

అదే శరణ్యం

ఇన్నిన్ని వివరాలు ఇంత సుదీర్ఘంగా చెప్పుకోవటం ఎందుకంటే, ఏప్రిల్‌లో 'విమోచనా దినం' నాడు అమెరికా అధ్యక్షుడు అడ్వాన్స్ విజయ దరహాసంతో ప్రకటించినట్లు, టారిఫ్‌లన్నవి 'మోస్ట్ బ్యూటిఫుల్ వర్డ్ ఇన్ ద డిక్షనరీ' ఏమీ కాదు. తనవి పూర్తిగా తప్పుడు అంచనాలతో కూడిన లెక్కలని ఈ పది మాసాలలో ఇంటా బయటా కూడా రుజువైంది. అసమర్థుని జీవయాత్ర వలె ఇది ఒక అవివేకపు అధ్యక్షుని ఆర్థిక యాత్ర. ఆ యాత్రలో రెండవ అంకాన్ని ఆయన ఈనెల 20న సుప్రీం కోర్టు తీర్పు కలిగించిన భయం నుంచి మొదలు పెట్టారు. న్యాయమూర్తులను మనం ఊహించలేని భాషలో దూషించి, తమ విధానాలు మారబోవని ప్రకటించారు. తనకు ఇతర మార్గాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించి దేశాలను 'సర్వనాశనం' చేయగలనన్నారు. 150 రోజుల కాల పరిమితి గల సెక్షన్లను, అమెరికా చరిత్రలోనే ఏ అధ్యక్షుడూ ఉపయోగించని వాటిని బయటకు తీసి, ఆ ప్రకారం అన్ని దేశాలపై 10 శాతం అదనపు సుంకమని, అంతలోనే 15 శాతానికి పెంచారు. ఇప్పటికే జరిగిన వాణిజ్య ఒప్పందాల నుంచి ఏ దేశమూ తప్పించుకోరాదని హెచ్చరించారు. ఈ అదనపు సుంకాలను తాము చెల్లించబోమని యూరోపియన్ యూనియన్ స్పష్టం చేయగా, అసలు తన ఒప్పందంపై తుది చర్చలను ఇండియా వాయిదా వేసింది. ఈ విధమైన రెండవ అంకపు నాటకంలో ఇంకేమి పరిణామాలుండగలవో చూడాలి.

మొత్తం మీద తేలుతున్న పాఠం ఏమిటంటే, తనకు ఏ అంతర్జాతీయ నియమాలు లేవంటూ ట్రంప్ విచ్ఛిన్నం చేయబూనిన నియమాల ప్రకారం వాణిజ్యం, ఆర్థిక, రాజకీయ సంబంధాలే బలోన్మత్త మదపుటేనుగులకైనా అనుసరించదగిన విధానాలవుతాయి. ఈ నియమాలను అమెరికాయే నాయకత్వం వహించి రెండవ ప్రపంచ యుద్ధం దరిమిలా రూపొందించటం గాని, ఇన్ని దశాబ్దాలుగా పాటించటంగాని ఎంతో దూరదృష్టితో జరిగినటువంటిదే! ఆ నియమాలు పూర్తి న్యాయబద్ధమైనవేమీ కాదు. అవి ధనిక దేశాలకు అనుకూలం, వర్ధమాన దేశాలకు ప్రతికూలం అయినా కనీసం ఒక పద్ధతిలో సాగుతూ వచ్చాయి. ట్రంప్‌కు అదే శరణ్యం కావాలి.

వ్యాసకర్త సీనియర్ సంపాదకుడు

అనవసరంగా వాపోవడం ఆపేయాలి!

వ్యూ పాయింట్:

పాడ్‌కాస్ట్: 'నో లై విత్ బ్రియాన్ టేలర్ కోహెన్'

అతిథి: బరాక్ ఒబామా, అమెరికా మాజీ అధ్యక్షుడు

హోస్ట్: బ్రియాన్ టేలర్ కోహెన్, పొలిటికల్ కామెంటేటర్

'నో లై' పాడ్‌కాస్ట్ తాజా ఇంటర్వ్యూలో అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా, యూఎస్‌లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే ఎన్నికల ప్రాముఖ్యం గురించి మాట్లాడారు. ఒబామా దంపతులను కోతులుగా చిత్రీకరిస్తూ ఇటీవల ట్రంప్ యంత్రాంగం ఒక వీడియోను విడుదల చేయటం, ఏలియన్స్ ఉనికి వంటి అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి.

బ్రియాన్

ఒబామా

కనీస మర్యాద లేని మనిషి

''చూడండి! ఇలాంటివి మనం గతంలోనూ చూశాం. ఉన్నత పదవుల్లో ఉన్నవారు (ఇక్కడ ట్రంప్) మాజీ ప్రెసిడెంట్, ఫస్ట్ లేడీని (ఒబామా దంపతులు) జంతువులతో పోల్చే వీడియోలను షేర్ చేసినప్పుడు, అది కేవలం 'పొరపాటు' లేదా 'జోక్' మాత్రమే అవదు. కావాలనే ఎదుటివారి గౌరవాన్ని తగ్గించడానికీ, మన చరిత్రలోని చేదు జ్ఞాపకాలను గుర్తు చేయడానికీ చేసే ప్రయత్నం. కనీస మర్యాదలతో కూడిన సంస్కృతి కావాలా, కేవలం లైక్స్ కోసం ఒకరినొకరు కించపరుచుకునే వాతావరణం కావాలా మనమే నిర్ణయించుకోవాలి.

మన భిన్నత్వమే మన బలం

''సంస్కృతి అనేది రాజకీయాల కంటే వేగంగా మారుతుందని నేను ఎప్పుడూ చెబుతుంటాను. 'బ్యాడ్ బన్నీ' వంటి కళాకారులను చూసినప్పుడు వారు కేవలం మ్యూజిక్ చార్టులలో టాప్‌లో ఉండటం కోసమే కాకుండా, తమ జాతి ప్రజల కోసం గళమెత్తటం కనిపిస్తుంది. నాయకత్వం వహించడానికి ఎవరి అనుమతి కోసమూ రాబోయే తరం వేచి చూడటం లేదని ఇది మనకు గుర్తు చేస్తోంది. గతంలో గొడవపడిన పాత విభేదాలను పక్కన పెట్టి, అందరినీ కలుపుకొని పోయే సరికొత్త గుర్తింపును ఈ కళాకారులు సృష్టిస్తున్నారు.

నమ్మకమిస్తేనే తిరిగి గెలుస్తాం!

''చాలామంది నన్ను 2028 అధ్యక్ష ఎన్నికల గురించి అడుగుతున్నారు, కానీ మనం ప్రస్తుతం మన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న పరిస్థితులపై దృష్టి పెట్టాలి. డెమొక్రాట్లకు నేను చెప్పేది ఒక్కటే. మనలో మనమే తప్పులు వెతుక్కుంటూ కూర్చోవడం (నేవల్ గేజింగ్), అనవసరంగా వాపోవడం ఇకనైనా ఆపేయాలి. మనం కేవలం 'ట్రంప్‌కు వ్యతిరేకం' అని చెప్పుకుంటే సరిపోదు. 2028లో ఎవరో ఒకరు 'రక్షకుడిలా' వచ్చి మనల్ని గెలిపించరు. క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేయడం ద్వారా, ఈ ప్రభుత్వం వస్తే మధ్యతరగతి ప్రజల కోసం నిజంగా పనిచేస్తుందని నిరూపించడం ద్వారానే మనం గెలుస్తాం.

విసిగిపోయినా తప్పించుకోలేం

''ప్రజలు అలసిపోయారని నాకు తెలుసు. కానీ మీకు విసుగు వచ్చిందనే కారణంతో, మన దేశ భవిష్యత్తు విషయంలో బాధ్యత నుండి తప్పుకోలేరు. అది సంగీతం ద్వారా కావచ్చు, ఓటు వేయడం ద్వారా కావచ్చు, లేదా మీ పొరుగు వారితో మీరు నడుచుకునే విధానం ద్వారా కావచ్చు, ఏదో ఒక రకంగా రాజకీయాల్లో మీరు భాగస్వాములుగా ఉండాలి.

ఏలియన్స్ ఉన్నట్లా? లేనట్లా?

''ప్రజలు నన్ను ఎప్పుడూ దీని గురించి అడుగుతుంటారు. నిజం చెప్పాలంటే, నేను పదవిలోకి వచ్చిన కొత్తలో నేను ఎదుర్కొన్న మొదటి ప్రశ్నల్లో ఇది ఒకటి. 'ఏలియన్స్ ఎక్కడ ఉన్నారు, నెవాడాలోని ఆ ల్యాబ్ (ఏరియా 51) కథ ఏంటి?' అని! కానీ అసలు నిజం ఏంటంటే, ఏరియా 51 బేస్‌మెంట్‌లో ఎలాంటి 'లిటిల్ గ్రీన్ మెన్' (ఏలియన్స్) బందీలుగా లేరు. ఒకవేళ ఉన్నా, ఆ విషయాన్ని ప్రెసిడెంట్‌కు కూడా తెలియకుండా రహస్యంగా ఉంచగలిగారని అనుకోవాలి (నవ్వుతూ). ఒక విషయం మాత్రం చెబుతున్నాను. ఆకాశంలో కొన్ని వస్తువులకు సంబంధించిన ఫుటేజ్, రికార్డులు ఉన్నాయి. నేను స్వయంగా ఎలాంటి 'ఫ్లయింగ్ సాసర్'ను చూడకపోయినా, మనం వాటి విషయమై ఆసక్తిని కలిగి ఉండాలి. ఈ విశ్వంలో మనకు అర్థం కానివి చాలా ఉన్నాయి. నిజానికి, వాటి ఉనికి ఈ భూమిపై ఉన్న మనందరినీ మరింత ఐక్యంగా ఉంచాలి.

❑ ఎడిటోరియల్ టీమ్

సమాజ మార్పునకు సాధనం

ఇన్ బాక్స్

''సైన్సేలే... జగతికి మూలం, సైన్సు లేక సాగదు కాలం... అణువణువు సైన్సూ, మన ప్రతి తనువూ సైన్సు'' అన్నాడో ప్రజాకవి. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకొంటున్నాం. 1928 ఫిబ్రవరి 28... భారత శాస్త్రవేత్త డాక్టర్ సర్ చంద్రశేఖర వెంకట రామన్ చరిత్రాత్మక 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణ చేసిన రోజు. ఈ ఆవిష్కరణ ఆధునిక స్పెక్ట్రోస్కోపీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ రంగాలలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. క్యాన్సర్ నిర్ధారణలో, మందుల నాణ్యత పరీక్షించి నకిలీ మందులను గుర్తించడంలో, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను కొలవడంలో, బంగారం, వజ్రాల నాణ్యతను గుర్తించడంలో, నీటి కాలుష్యం గుర్తించడంలో, ఇంటర్నెట్ వేగాన్ని పెంచడంలో ఈ దృగ్విషయం తోడ్పడుతుంది. 1930లో రామన్‌కు భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. ఆయన ఈ బహుమతి పొందిన మొదటి భారత శాస్త్రవేత్తే కాదు, మొదటి ఆసియా శాస్త్రవేత్త.

శాస్త్రీయ దృక్పథాన్ని సమాజంలో పెంపొందించడం, శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడం, శాస్త్ర సాంకేతిక రంగాలలో భారత ప్రయోగాలను ప్రదర్శించడం, విద్యార్థులలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమాటిక్స్ రంగాల్లో ఆసక్తి పెంచడం సైన్స్ దినోత్సవం ముఖ్యోద్దేశం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51అ (జి) ప్రకారం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ప్రతి పౌరుడి మౌలిక విధి. జాతీయ సైన్స్ దినోత్సవం ఈ విధిని గుర్తు చేస్తుంది. దేశం సుస్థిర అభివృద్ధి సాధించడంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుంది. వాతావరణ మార్పులు, నీటి కొరత, ఆహార భద్రత వంటి సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు అవసరం. 2023లో చంద్రయాన్–3 ద్వారా చంద్రుని దక్షిణ ధ్రువంపై విజయవంతమైన ల్యాండింగ్, ఆదిత్య–ఎల్1 సౌర పరిశీలన మిషన్, కోవిడ్– 19 టీకాల వంటివన్నీ సైన్స్ వల్లే సాధ్యమయ్యాయి.

అయితే పరిశోధనలకు దేశ జీడీపీలో కేవలం 0.7 శాతమే కేటాయిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో ఇది 2–3%గా ఉంది. దేశంలో గ్రామీణ ప్రాంతాలలో శాస్త్రీయ విద్యా బోధన కరవైంది. మహిళా శాస్త్రవేత్తలు తక్కువ సంఖ్యలో ఉన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం కేవలం ఒక శాస్త్రవేత్తను స్మరించడానికి మాత్రమే కాదు; ఇది భారత సమాజంలో శాస్త్రీయ ఆలోచనను నాటడానికీ, పోషించడానికీ ఒక అవకాశం. 'కష్టపడి పని చేయండి, ఆలోచించండి, కొత్తవి కనుగొనండి' అన్న రామన్ సందేశం నేటి భారత యువతకు స్ఫూర్తిగా నిలవాలి.

– బి. వీరభద్రం । పీడీఎస్‌యూ నాయకుడు
(నేడు జాతీయ సైన్స్ దినోత్సవం)

అద్దెలతోనే సరి

డేటా పాయింట్

పట్టణవాసుల సంపాదనలో అధిక భాగం ఇంటి అద్దెలకే పోతోంది. కేంద్ర ప్రభుత్వ గణాంక శాఖ నిర్వహించే 'హౌజ్‌హోల్డ్ కన్జంప్షన్ ఎక్స్‌పెండిచర్ సర్వే' ప్రకారం, పట్టణవాసుల నెలవారీ తలసరి నూరు రూపాయల ఖర్చులో 5–6 రూపాయలు ఇంటి అద్దెలకే వ్యయమవుతోంది. తలసరి నూరు రూపాయల ఖర్చులో ఇంటి అద్దెల కోసం గ్రామీణ, పట్టణ భారతీయులు సంవత్సరాలుగా ఇలా వెచ్చిస్తున్నారు...



సంవత్సరం	గ్రామాలు	పట్టణాలు
2004-05	0.48	5.38
2009-10	0.46	5.79
2011-12	0.45	6.24
2022-23	0.78	6.56
2023-24	0.56	6.58

అంకెలు రూపాయల్లో

ప్రేమకు ప్రతిరూపం

ప్రేమ సిద్ధాంతం అత్యంత విస్తృతమైంది. దాని స్వరూప స్వభావాలు చిత్ర విచిత్రాలు. ఆ ప్రేమకు ధర్మ మర్మాలు ప్రయోగాత్మకంగా చూపినవాడు క్రీస్తు. ప్రేమకు అర్థం పరమార్థం నేర్పినవాడు క్రీస్తు. బైబిల్ సారాంశమంతా ప్రేమ మయమే. ఆ ప్రేమ క్రీస్తు సందేశంలో వినిపిస్తుంది. బైబిల్‌లో చెప్పబడిన ప్రేమ భాష్యమే క్రీస్తు జీవనశైలి. అదే ప్రేమతో మనిషిని సేవించడం ద్వారా దేవుని పట్ల భక్తి అవుతుంది.

దేవుడ్ని ఆరాధించడానికైనా, మానవుణ్ణి సేవించడానికైనా ఉండవలసింది ప్రేమయే. ఆ ప్రేమ ప్రాతిపదికపై ఈ భక్తి గానీ, సేవ గానీ నిలుస్తాయి. దేవుడిని ఆరాధించని మానవ సేవా వ్యర్థమే; అలాగే మానవుడిని సేవించ లేని దైవభక్తీ నిరర్థకమే. దైవారాధన ఎంత ముఖ్యమో, మానవ సేవ కూడా అంతే ముఖ్యమైనది. అందుకే క్రైస్తవ్యంలో ఓ వంక దైవమందిర నిర్మాణాలు కనిపిస్తాయి. మరోవంక విద్యాసేవలు, వైద్యసేవలు, సామాజిక సేవలు కనిపిస్తాయి.

ఆనాటి యూదులు, పరిసయ్యులు, ధర్మశాస్త్ర ప్రవక్తలు ఓ కుట్ర చేసి క్రీస్తును ఓ దోషిగా రాజు ముందు నిలబెట్టారు. తాను నిర్దోషిననీ ప్రజల్ని తిరుగుబాటు చేయాలని రెచ్చగొట్టే సందేశాలు ఇవ్వలేదు. తనను తాను నిరూపించుకునే అవకాశాలు ఉన్నప్పటికీ మౌనంగా ఆయన తలదించుకున్నది కేవలం అమాయకులైన ప్రజల కోసమే. వారి రక్షణ కోసమే! వారిపై ఉన్న ప్రేమ వల్లనే! ఎంతటి త్యాగానికైనా సిద్ధపడింది వారి ఔన్నత్యం కోసమే! తాను సిలువ భారం మోయలేక పడిపోయిందీ, రక్త సిక్తమైపోయినా సిలువ ఎత్తుకున్నదీ కేవలం క్రీస్తుకు సాటి లోకంపై ఉన్న ప్రేమ వల్లనే. వారు హింసించినా కిమ్మనక క్షమించింది ప్రేమ వల్లనే. ఆ ప్రేమలో జాలి, దయ, కనికరం, త్యాగం అన్నీ ఉన్నాయి. అందుకే క్రీస్తు జీవితం ఓ సంచలనం.

– డా॥ దేవదాసు బెర్నార్డ్ రాజు

సముద్రంలో శత్రువులను వేటాడే హంటర్

తూర్పు నౌకాదళంలోకి ఐఎన్ఎస్ అంజాదీప్.. 'డాల్ఫిన్ హంటర్'

తక్కువ లోతుగల తీరప్రాంతాల్లోనూ సంచరిస్తుంది

అత్యాధునిక సోనార్ వ్యవస్థలతో శత్రు నౌకలు జలాంతర్గాముల పనిపడుతుంది

3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని విచ్ఛిన్నం చేసేస్తుంది

తక్కువ లోతు ఉండే తీర ప్రాంతాల్లో కూడా కాపు కాచి.. అత్యాధునిక సోనార్ వ్యవస్థలతో శత్రుదేశాల నౌకలు, జలాంత గ్గాముల కదలికలను నిరంతరం పసిగట్టడంతో పాటు ఏకంగా 3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని సైతం ఛేదించగల యుద్ధ నౌక 'డాల్ఫిన్ హంటర్'... ఐఎన్ఎస్ అంజాదీప్ భారత నావికాదళంలో భాగమయ్యింది. విశాఖ కేంద్రంగా ఉన్న తూర్పు నావికాదళంలో సేవలందించే ఈ యాంటీ సబ్‌మెరైన్ వార్ ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్‌ను కోల్‌కతాకు చెందిన జీఆర్ఎస్ఈ, ఎల్అండ్ టీ సంస్థలు నిర్మించాయి. దీనికి కర్ణాటక కార్వార్ తీరంలో ఉన్న అంజాదీప్ ద్వీపం పేరు పెట్టారు. ఈ హంటర్ గరిష్టంగా 25 నాట్స్ వేగంతో దూసుకెళ్తుంది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా నిర్మించిన ఈ నౌకను శుక్రవారం చెన్నై పోర్టులో భారత నావికా దళాధిపతి దినేష్ కె. త్రిపాఠి ఆధ్వర్యంలో జాతికి అంకితం చేశారు.

– సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం

అంజాదీప్ హైస్పీడ్ వాటర్ జెట్ ప్రొపల్షన్ సిస్టమ్ ద్వారా గంటకు 46.3 కిలోమీటర్లు (25 నాట్స్) వేగంతో కదులుతుంది. ఇందులో ఏర్పాటు చేసిన అత్యాధునిక సోనార్ వ్యవస్థతో తీరప్రాంతాల్లో శత్రువుకు చెందిన నౌకలు, జలాంతర్గాములను వెంటనే గుర్తించడంతో పాటు వాటి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది. 77 మీటర్ల పొడవు, 10.5 మీటర్ల వెడల్పు, 1,400 టన్నుల బరువు ఉండే అర్నాలా శ్రేణికి చెందిన ఈ యుద్ధ నౌక.. సముద్రంలో శత్రువు కంటపడకుండా సంచరిస్తుంది. ప్రధానంగా తీర ప్రాంతాల్లో శత్రు జలాంతర్గాములను (సబ్‌మెరైన్లు) గుర్తించి, ఎదుర్కొనేందుకు దీనిని రూపొందించారు. ఇది సముద్రంలో దాగి ఉన్న శత్రు సబ్‌మెరైన్లను గుర్తించి నిర్వీర్యం చేయగలదు. అందుకే దీనిని 'డాల్ఫిన్ హంటర్' అని పిలుస్తారు. ఏకంగా 3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని సైతం వేగంగా విచ్ఛిన్నం చేసే సామర్థ్యం దీని సొంతం. తక్కువ బరువు ఉన్న టార్పెడోలతో పాటు యాంటీ సబ్‌మెరైన్ రాకెట్లను దీని ద్వారా ప్రయోగించే వీలుంది. శత్రువు దృష్టిలో పడకుండా లక్ష్యాన్ని ఛేదించడం దీని ప్రత్యేకత. 7 మంది నేవీ అధికారులతో పాటు 50 మంది సెయిలర్స్ ఇందులో ప్రయాణించే వీలుంది. ఇప్పటికే భారత నావికాదళంలో ఉన్న ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎన్ఎస్ అరిఘాత్‌లకు ఐఎన్ఎస్ అంజాదీప్ తోడవడంతో సముద్రతీర ప్రాంతం మరింత శత్రు దుర్భేద్యంగా తయారుకానుంది.

అత్యాధునిక సోనార్ వ్యవస్థ..

వేములపల్లిలో పరువు హత్య

ప్రేమ పెళ్లి చేసుకున్న రోజే ఘాతుకం

వరుడిని బండరాయితో కొట్టి హతమార్చిన వధువు సోదరులు

కులాంతర వివాహం నచ్చకపోవడమే కారణం

ప్రేమికులిద్దరిదీ బీసీ సామాజిక వర్గంలోని వేర్వేరు కులాలు

యువతి రాయవరం ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్

హతుడు వస్త్ర వ్యాపారి

కపిలేశ్వరపురం (మండపేట): తూర్పు గోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడి గ్రామ శివారు వేములపల్లిలో పరువు హత్య కలకలం రేపింది. తమ సోదరిని వివాహం చేసుకున్నాడన్న అక్కసుతో వేరే కులం వ్యక్తిని నిందితులు హతమార్చారు. దీంతో ఆగ్రహోదగ్రులైన స్థానికులు నిందితులను పట్టుకుని స్తంభానికి కట్టి పోలీసులకు సమాచారం ఇచ్చారు. గురువారం రాత్రి జరిగిన ఈ విషాద ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు కథనం ప్రకారం.. వేములపల్లికి చెందిన పోలుపల్లి వీరవెంకట సూర్య ప్రకాశరావు(41) ద్వారపూడిలోని మహాత్మా గాంధీ హోల్‌సేల్ వస్త్ర షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాన్ని అద్దెకు నిర్వహిస్తున్నారు. అతడు, జెడ్.మేడపాడు గ్రామానికి చెందిన అయినవిల్లి సంధ్య ప్రేమించుకున్నారు. వారిద్దరూ క్లాస్‌మేట్స్. సంధ్య ప్రస్తుతం రాయవరం మండల ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్నారు. వారిద్దరివీ బీసీ సామాజికవర్గంలోనే వేర్వేరు కులాలు. వీరి వివాహానికి సంధ్య సోదరులు చంద్రపాల్, గిరిబాబు అంగీకరించలేదు. దీంతో గురువారం ప్రేమికులిద్దరూ కాకినాడ జిల్లా అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానంలో పెళ్లి చేసుకున్నారు. అదే రోజు రాత్రి 11 గంటలకు కొత్త దంపతులు వేములపల్లి పల్లవారి వీధిలోని సూర్య ప్రకాశరావు ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న చంద్రపాల్, గిరిబాబు రాత్రి 11.30 గంటలకు వేములపల్లి చేరుకున్నారు. 'వేరే కులం వాడివి మా సోదరిని పెళ్లి చేసుకుంటావా' అంటూ సూర్య ప్రకాశరావుతో వాదనకు దిగారు. ఈ క్రమంలో రోడ్డుపై కొంత దూరం నడుచుకుంటూ స్థానిక అంబేడ్కర్ నగర్ సమీపానికి చేరుకున్నారు. అక్కడ నిందితులిద్దరూ హఠాత్తుగా బండరాయితో సూర్య ప్రకాశరావు ముఖంపై తీవ్రంగా కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన సంధ్య.. అక్కడి నుంచి పరుగున ఇంటికి వెళ్లి సూర్య ప్రకాశరావు తండ్రి సత్యనారాయణకు విషయం చెప్పింది. దీంతో, ఆయన అంబేడ్కర్ నగర్ నుంచి స్థానికులను పిలుచుకుని వచ్చారు. అప్పటికే సూర్య ప్రకాశరావు రక్తపు మడుగులో చనిపోయి ఉన్నాడు. నిందితులిద్దరినీ స్థానికులు పట్టుకుని స్తంభాలకు కట్టేసి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిందితుడు చంద్రపాల్ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూండగా గిరిబాబు విజయనగరంలోని ఓ సంస్థలో ఫార్మసిస్ట్‌గా పని చేస్తున్నాడు. రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ విద్య, మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు, రూరల్ ఎస్సై వి.కిశోర్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. హతుడి తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ దొరరాజు శుక్రవారం తెలిపారు. సూర్య ప్రకాశరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సైకో రఘురామవల్లే నాకీ పరిస్థితి..

ఆయనవల్ల నియోజకవర్గంలో ఎంతో మంది నిరుపేదలు ఇళ్లు కోల్పోయారు

ఆత్మాభిమానాన్ని చంపుకోలేకే ఆమరణ దీక్ష

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటేశ్వరరాజు

ఉండి: తన ఇంటిని, టీడీపీ కార్యాలయాన్ని కూల్చివేయించిన డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు నిరంకుశ వైఖరిని తట్టుకోలేక, తన ఆత్మాభిమాన్ని చంపుకోలేక ఆమరణ దీక్షకు దిగుతున్నానని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాత్తూరి వెంకటేశ్వరరాజు (బుడ్డియ్యరాజు) తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం వెలివర్రులో కూల్చివేసిన తన ఇల్లు, టీడీపీ కార్యాలయ శిథిలాలను శుక్రవారం ఆయన పరిశీలించి కన్నీటిపర్యంతమయ్యారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చేరి ఆపరేషన్ చేయించుకున్న వెంకటేశ్వరరాజు నేరుగా ఆసుపత్రి నుంచి వెలివర్రుకు చేరుకుని..

దీక్ష చేస్తున్న వెంకటేశ్వరరాజు

తనకు జరిగిన అన్యాయాన్ని చూసి చలించిపోయారు. తన ఇంటిని, టీడీపీ కార్యాలయాన్ని నామరూపాల్లేకుండా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. పంటబోదెపై వేసుకున్న వంతెనను సైతం కూల్చివేసి పెద్ద బోదెను తవ్వేయడంతో దానిలోకి దిగి ఇల్లు, కార్యాలయ శిథిలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ. సైకో ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వల్లే తనకు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. అది కూడా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా తాను ఇటువంటి దుస్థితి చూస్తానని అనుకోలేదన్నారు. ఎమ్మెల్యే వల్ల నియోజకవర్గంలో ఎంతోమంది నిరుపేదలు ఇళ్లు కోల్పోయి రోడ్లపాలయ్యారని వెంకటేశ్వరరాజు తెలిపారు.ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మాట్లాడాననే కక్షతోనే ఆయన తనను నడిరోడ్డుపై నిలబెట్టాడని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం.. శిథిలాల మధ్యే టెంట్ వేసుకుని వెంకటేశ్వరరాజు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. కాగా, దీక్షను పోలీసులు భగ్నం చేసి వెంకటేశ్వరరాజును ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తిరుమలలో మార్చిలో విశేష పర్వదినాలు

తిరుమల: తిరుమలలో మార్చిలో నిర్వహించే విశేష పర్వదినాల వివరాలను టీటీడీ శుక్రవారం వెల్లడించింది. మార్చి 2న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల సమాప్తి, 3న కుమారధార తీర్థ ముక్కోటి, చంద్రగ్రహణం కారణంగా ఆ రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు శ్రీవారి ఆలయం మూసివేత, 15న వైష్ణవ ఏకాదశి, 19న ఉగాది ఆస్థానం, 27న శ్రీరామనవమి ఆస్థానం, 28న శ్రీరామ పట్టాభిషేక ఆస్థానం నిర్వహిస్తారు. 30న వసంతోత్సవాలు ప్రారంభం కానున్నాయి.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

'e' Procurement Tender Notice

Tender Notice No: 51/2025-26/SE(W-V)/EE-VIII/DB/GVMC, Dt. 27.02.2026

Number of Works - 03, Value of Works Rs. 495.98 Lakhs

Tender Opening Dt: 27.02.2026, Closing Date: 07.03.2026.

Note: Further details at http://www.tender.apeprocurement.gov.in

O/o the EE-VIII Cell No. 8187899151 For Commissioner

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ | ప్రధాన కార్యాలయం : గుంటూరు

టెండర్ ఆహ్వాన నోటీసు

... IRDAI ... 20-03-2026 సాయంత్రం 5.00 గంటల వరకు ... https://apgb.bank.in లేదా GeM Portal: https://bidplus.gem.gov.in/all-bids ... GEM portal Bid Number: GEM/2026/B/7301789 ...

... HP ... గుంటూరు-522002, ఫోన్: 9490158007

తాచుపాముతో కౌన్సిల్ సమావేశానికి..

నిడదవోలు మున్సిపల్ కౌన్సిలర్ వినూత్న నిరసన

నిడదవోలు: విష సర్పాల సంచారం ఎక్కువగా ఉన్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఓ కౌన్సిలర్ కౌన్సిల్ సమావేశానికి తాచుపామును తీసుకువచ్చి నిరసన తెలిపిన ఉదంతమిది. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాలను చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. 20వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ దాకే అనిల్ కుమార్ ఏకంగా తాచుపాముతో సమావేశానికి వచ్చారు. తన పరిధిలోని ఎంవీ నగర్ మదర్ థెరిస్సా మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల, పాత కమిటీ భవనాల ప్రాంతాల్లో విష సర్పాల సంచారం ఎక్కువగా ఉందని చెప్పారు. కౌన్సిల్ సమావేశాల్లో ఎన్నిసార్లు ఈ అంశాన్ని ప్రస్తావించినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం పాఠశాల సమీపంలో సంచరిస్తున్న తాచుపామును పట్టించి, ఓ తెల్లని డబ్బాలో పెట్టి, ఆ డబ్బాను సంచిలో పెట్టుకుని కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. పామును అధికారులను చూపించి, వినూత్నంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నించారు. చైర్మన్ ఆదినారాయణకు ఈ విషయం తెలిసింది. సమావేశంలో ఓ కౌన్సిలర్ పాములు తీసుకువచ్చినట్లు సమాచారం వచ్చిందని, దానిని వెంటనే బయటకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. దీంతో, కౌన్సిలర్ అనిల్ కుమార్ తాచుపాము ఉన్న సంచీని బయట పెట్టారు. సమావేశం ముగిసిన తర్వాత మున్సిపల్ కార్యాలయం బయట తాను తీసుకువచ్చిన పామును విలేకరులకు చూపిస్తూ నిరసన తెలిపారు.

పాముతో నిరసన తెలుపుతున్న కౌన్సిలర్ అనిల్ కుమార్

దైవ దర్శనానికి వెళ్తూ.. అనంతలోకాలకు..

- రాంగ్ రూట్‌లో వస్తున్న క్రేన్‌ను తప్పించబోయి పంటపొలాల్లోకి దూసుకెళ్లిన కారు
- తల్లి, కుమార్తె, కుమారుడు మృతి
- కుటుంబ యజమానికి గాయాలు
- మృతులు కర్ణాటక వాసులు
- శ్రీశైలం వెళ్తుండగా ప్రమాదం

ప్రమాదానికి గురైన కారు

డోన్ టౌన్: దైవదర్శనానికి బయలు దేరిన ఓ కుటుంబాన్ని విధి పగబట్టింది. క్రేన్ రూపంలో మృత్యువు కబళించింది. తల్లితో పాటు ఇద్దరు పిల్లలు మరణించారు. కుటుంబ పెద్ద తీవ్రగాయాలతో ప్రాణాపాయస్థితిలో కొట్టిమిట్టాడుతున్నారు. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బెంగళూరు పట్టణంలోని నందిని లేఅవుట్‌కు చెందిన సివిల్ కాంట్రాక్టర్ ప్రమోద్, అతని భార్య శాంత(36), కుమార్తె భార్గవి(09), కుమారుడు సిద్ధార్థ(03)తో కలిసి శ్రీశైలం మల్లికార్జునుడి దర్శనం కోసం శుక్రవారం ఉదయం కారులో బయలుదేరారు. శుక్రవారం మధ్యాహ్నం నంద్యాల జిల్లా డోన్ మండలం జగదుర్తి గ్రామం దగ్గర జాతీయ రహదారిపై రాంగ్‌రూట్‌లో వస్తున్న క్రేన్‌ను తప్పించే క్రమంలో వెనుకభాగం తగలడంతో కారు పక్కనున్న గుంతల మీదుగా పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో భార్య శాంత, కుమార్తె భార్గవి, కుమారుడు సిద్ధార్థ మృతిచెందారు. కారు నడుపుతున్న ప్రమోద్ సీటు బెల్టు ధరించడంతో ఎయిర్ బ్యాగ్ తెరుచుకొని గాయాలతో బయటపడ్డారు. అతన్ని చికిత్స నిమిత్తం కర్నూలు తరలించి బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం డోన్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

హథీరాంజీ మఠం కొత్త మహంత్ నియామకం వద్దు

రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు

సాక్షి, న్యూఢిల్లీ: తిరుపతిలోని చరిత్రాత్మక శ్రీ స్వామి హథీరాంజీ మఠం అధిపతి (మహంత్) పదవి నుంచి అర్జున్ దాస్‌ను తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధార్మిక పరిషత్ తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ పూర్తయ్యే వరకు ఆ స్థానంలో కొత్త వారిని ఎవరినీ నియమించవద్దని స్పష్టం చేసింది. అలాగే, మఠానికి చెందిన ఆస్తులను విక్రయించడం లేదా అన్యాక్రాంతం చేయడం లాంటి చర్యలకు పాల్పడవద్దని ప్రతివాదులైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ANDHRA PRADESH POWER GENERATION CORPORATION LIMITED

(A Govt. of A.P. Undertaking)

VIDYUT SOUDHA :: VIJAYAWADA-520004

Tender SPecification No. 610002229/CE/O&M/LSHES/EE-T/DEE-T/AEE-T1/25-26

Online tenders are invited for the work of " Construction of Shuttle Court in Mothugudem Camp."

Bid Start Date & Time : 24.02.2026 at 20.00 Hrs

Bid Submission Closing Date & Time : 10.03.2026 at 14.00 Hrs

Interested bidders may visit https://etender.apgenco.gov.in for detailed tender specifications, eligibility criteria and submission procedure. Contact No. 08864-294192

DIPR RO No.4871PP/CL/ADVT/1/1/2021-22, Dt: 27-02-2026

भारी पानी संयंत्र, मनुगुरु Heavy Water Plant, Manuguru

ई-निविदा आमंत्रित करने की सूचना Notice Inviting e-Tenders

The General Manager, HWP (M), for and on behalf of President of India, invites online item rate bids, in two bid system for the followings works(s)

eNIT No. HWPM/CIVIL/COL/NIT/2026/05.

Name of work : Repairs to the Sewer lines and chambers in HWPM colony for the year 2026-27.

Estimated Cost: Rs.29,68,000/- EMD : Rs.59,360/- Period of completion: 12 months. Dates of availability of Tender Documents : From 23/02/2026 ... Last time and date of submission of bid: Up to ... Date and time of online Opening of Technical Bid (Part A) (13/03/2026 (14:30 hrs)

The bid forms and other details can be obtained from the website https://eprocure.gov.in/eprocure/app. The notice is also available on www.hwb.gov.in

(जी श्रीनिवास G.Srinivas)

महाप्रबंधक GENERAL MANAGER

भारी पानी संयंत्र मनुगुरु Heavy Water Plant, Manuguru

CBC 48115/12/0063/2526

అరవ శ్రీధర్ మోసాలపై సాక్ష్యాలతో సహా నిరూపించా

నెలరోజులవుతోంది.. ఏం చేశారు సార్ ?

తప్పు చేసిన వాడు క్రికెట్ ఆడుకుంటున్నాడు

ఎవరూ లేని అనాథను.. ఇప్పుడు శ్రీధర్ చేతుల్లో మోసపోయి ఒంటరిదాన్ని అయ్యాను

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారూ స్పందించండి

రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాధితురాలు

సాక్షి టాస్క్‌ఫోర్స్: రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తనకు చేసిన అన్యాయంపై సాక్ష్యాలతో సహా నిరూపించి నెల అయిందని, కమిటీలు వేశారు గానీ చర్యలు తీసుకోలేదని బాధిత మహిళ తాజాగా వీడియో ఒకటి విడుదల చేశారు. 'జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై ప్రత్యేకంగా కమిటీ వేసి హడావుడి చేశారు. అయితే ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఒక మహిళకు అన్యాయం జరిగితే అధికారం అండతో చర్యలు తీసుకోవడం లేదు. అరవ శ్రీధర్‌పై కేసు నమోదు చేశారు. నాపై కేసు నమోదు చేశారు.. అయితే ఏమి చేశారు..' అని బాధిత మహిళ ప్రశ్నించింది. జనసేన పార్టీ టికెట్ ఇవ్వడం ద్వారానే అరవ శ్రీధర్ తనకు పరిచయమయ్యాడని, అతను ఎమ్మెల్యే కాకపోతే తన జీవితంలోకి వచ్చేవాడు కాదని, ఇందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి న్యాయం చేయాలని కోరారు. తాను తల్లి, తండ్రీ లేని అనాథనని, ఇప్పుడు అరవ శ్రీధర్ చేతుల్లో మోసపోయి ఎవరూ లేని ఒంటరిదాన్ని అయిపోయానని వాపోయింది. తప్పు చేసిన వాడు దర్జాగా క్రికెట్ ఆడుతున్నాడని, అధికారం అండతో అతన్ని కాపాడుతున్నారని విమర్శించింది. ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని వీడియో ద్వారా కోరారు.

కామంతో కాటేసిన జనసేన కార్యకర్త

గర్భం దాల్చిన విద్యార్థిని

రాజీకి రావాలని బాలిక కుటుంబంపై ఒత్తిడి

పోలీసుల్ని ఆశ్రయించిన బాలిక తల్లిదండ్రులు

ఈ విషయం తెలిసి పరారైన నిందితుడు

గోప్యంగా ఉంచిన నల్లపాడు పోలీసులు

మాదల నాగరాజు

గుంటూరు రూరల్: పదో తరగతి విద్యార్థినిపై కన్నేసిన జనసేన కార్యకర్త తన పశువాంఛ తీర్చుకున్నాడు. పెళ్లయి ఇద్దరు పిల్లలున్నా.. బాలికను గర్భవతిని చేశాడు. ఈ ఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఆ వివరాలు వెల్లడించకుండా పోలీసులు గోప్యత పాటిస్తున్నారు. నిందితుడు జనసేన కార్యకర్త కావటం, అధికార పార్టీ నాయకులు చేసే అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న కారణంగా పోలీసులు గోప్యత పాటిస్తున్నట్టు తెలిసింది. తనపై పోలీసులకు ఫిర్యాదు అందిందన్న సమాచారం తెలుసుకున్న జనసేన కార్యకర్త పరారైనట్టు సమాచారం. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఓబులునాయుడు పాలెం గ్రామానికి చెందిన మాదల నాగరాజు(35)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎన్నికల సమయంలో జనసేనలో చురుగ్గా పనిచేసిన అతడు చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో కీలకంగా పనిచేస్తున్నాడు. కాగా.. డంపింగ్ యార్డు సమీపంలోని ఓ కాలనీకి చెందిన ఒక మహిళతో నాగరాజుకు పరిచయం ఏర్పడింది. వారి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతోంది. మహిళ ఇంటి పరిసరాల్లో మైనార్టీ వర్గానికి చెందిన పదో తరగతి బాలికపై నాగరాజు కన్నుపడింది. అతడితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న మహిళ సైతం నాగరాజు ఇచ్చే డబ్బుకు ఆశపడి చిన్నారిని సమిధగా మార్చి అతడి కామవాంఛ తీర్చేందుకు సహకరించింది. ఈ నేపథ్యంలో బాలిక అనారోగ్యంగా కనిపించటంతో తల్లిదండ్రులు బాలికను నిలదీశారు. దీంతో అసలు విషయం బయటపడింది. బాలిక తల్లిదండ్రులకు వాస్తవం తెలిసిపోవడంతో నాగరాజు అధికార పార్టీకి చెందిన వ్యక్తులతో కలిసి రాజీ ప్రయత్నాలు చేసినట్టు సమాచారం. బాలిక తల్లిదండ్రులు నల్లపాడు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేయకపోవడంతో అతడు పరారైనట్టు తెలిసింది. బాలికను నాగరాజుతో చనువుగా ఉండేందుకు కృషిచేసిన మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం. నిందితుడికి అధికార పార్టీ పెద్దల అండ ఉండటంతో అతడిని పోలీసులు అరెస్ట్ చేయడం లేదని తెలిసింది.

ఉద్యోగాల కల్పనపై మంత్రి లోకేశ్‌వి పచ్చి అబద్ధాలు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం విమర్శ

సాక్షి,అమరావతి: రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన గురించి శాసనసభలో విద్యాశాఖ మంత్రి లోకేశ్ పచ్చి అబద్ధాలు మాట్లాడి నిరుద్యోగులను తీవ్రంగా వంచించారని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 1,587 జాబ్‌మేళాలు నిర్వహించి 1,08,747 ఉద్యోగాలు కల్పించినట్లు మంత్రి లోకేశ్ అసత్య ప్రకటనలు చేశారని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి, సీడాప్ ద్వారా 74 వేల మందికి శిక్షణ ఇచ్చి అందులో 40 వేల మందికి ఉద్యోగాలు కల్పించినట్లు మాట్లాడడం దుర్మార్గమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్స్ గుర్తించి సదస్సులు జరిపి 770 ప్రాజెక్టులతో ఒప్పందాలు జరిగినట్లు చెప్పి నిరుద్యోగులను దగా చేశారని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా లోకేశ్ చెప్పినవన్నీ అబద్ధాలు, అసత్యాలే అన్నారు. నిజంగా లోకేశ్ చెప్పినవన్నీ జరిగితే వాటికి ఆధారాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఉగాదికి జాబ్ క్యాలెండర్ ఇస్తామని నిరుద్యోగ యువతను మరోసారి దగా చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటికి మూడు బడ్జెట్ సమావేశాలు జరిగితే.. నిరుద్యోగ భృతికి చిల్లిగవ్వ కూడా కేటాయించలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పిన మంత్రి లోకేశ్ తక్షణం నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పాలన్నారు.

హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు భారీ నిధులు

హైకోర్టు భవనానికి రూ.556 కోట్లు

దీంతో రూ.1,481 కోట్లకు నిర్మాణ వ్యయం

అసెంబ్లీ భవనానికి రూ.424 కోట్ల కేటాయింపు

మొత్తం నిర్మాణ వ్యయం రూ.1,149 కోట్లకు చేరుకున్న వైనం

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వం హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు భారీగా నిధులు మంజూరు చేసింది. ఇప్పటికే వందల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఇప్పుడు మరిన్ని నిధులు మంజూరు చేయడం విస్మయం కలిగిస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కొత్తగా నిర్మించిన పార్లమెంటు భవనం నిర్మాణ వ్యయం రూ.971 కోట్లు కాగా, సుప్రీం కోర్టు కొత్తగా నిర్మించిన అదనపు భవనం నిర్మాణ వ్యయం రూ.800 కోట్లు. ఇంతకుమించి బాబు సర్కార్ హైకోర్టు, అసెంబ్లీ భవనాల నిర్మాణానికి వెచ్చిస్తోంది. ఇక వీటి నిర్మాణం పూర్తయ్యేటప్పటికి వ్యయం ఎంతకు చేరుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. రాజధాని నిర్మాణం కోసం చంద్రబాబు సర్కార్ అప్పు చేసి భారీ ఎత్తున దుబారా చేస్తోందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. తాజా వివరాలు..

- రాజధానిలో అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ (ఏజీసీ) ప్రాంతంలో 'ఎఫ్' బ్లాక్‌లో నిర్మిస్తున్న హైకోర్టు భవనానికి హైసైడ్ ఎలక్ట్రికల్, హెచ్‌వీఏసీ (హీటింగ్ వెంటిలేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్), అగ్నిమాపక వ్యవస్థ, ప్లంబింగ్, ఈఎల్‌వీ (సీసీ టీవీ, ఫైర్ అలారమ్‌తో కూడిన భద్రత వ్యవస్థ) పనులు రూ.556 కోట్లతో చేపట్టడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.
- ఏజీసీ ప్రాంతంలో 'ఈ' బ్లాక్‌లో నిర్మిస్తున్న అసెంబ్లీ భవనానికి ఎలక్ట్రికల్, హెచ్‌వీఏసీ, అగ్నిమాపక వ్యవస్థ, ప్లంబింగ్, ఈఎల్‌వీ పనులు రూ.424.34 కోట్లతో చేపట్టడానికి ఆమోదం.
- ఈ పనులను టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించడానికి ఏజీఐసీఎల్(అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్) ఎండీకి అనుమతిస్తూ శుక్రవారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు.
- హైకోర్టు భవన నిర్మాణ పనులను రూ.924.64 కోట్లు.. అసెంబ్లీ భవన నిర్మాణ పనులు రూ.724.69 కోట్లకు కాంట్రాక్టు సంస్థలకు సీఆర్‌డీఏ ఇప్పటికే అప్పగింత.
- తాజాగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను పరిగణలోకి తీసుకుంటే.. హైకోర్టు భవన నిర్మాణ వ్యయం రూ.1,480.64 కోట్లకు, అసెంబ్లీ భవన నిర్మాణ వ్యయం రూ.1,148.94 కోట్లకు పెరుగుదల.
- చదరపు అడుగు నిర్మాణ వ్యయం అసెంబ్లీ భవనానికి రూ.10,249.24, హైకోర్టు భవనానికి రూ.7,286.86కు జంప్.
- గతంలో రాజధానిలో తాత్కాలిక సచివాలయ భవనాల నిర్మాణ పనులను చదరపు అడుగుకు సగటున రూ.3,350 చొప్పున కాంట్రాక్టర్లకు అప్పగించారు. కానీ, వాటి నిర్మాణం పూర్తయ్యేసరికి చదరపు అడుగు వ్యయం రూ.19,183కు చేరింది.

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

No. GNT/C.EAUCTION CATALOGUE/2025-26, తేది: 26-02-2026

PUB/2034

'ఇ'-వేలం లీజింగ్ ద్వారా ఇచ్చే నాన్‌ఫేర్ రెవెన్యూ కాంట్రాక్ట్స్ కోసం గుంటూరు డివిజన్‌లో కంబైన్డ్ మంత్లీ కేటలాగ్

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు వారు IREPS వెబ్ పోర్టల్‌లోని ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్ ద్వారా ఇ-బిడ్లు కోరుతున్నారు. ప్రచురించబడిన కేటలాగ్స్ వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

కమర్షియల్ పబ్లిసిటీ : కేటలాగ్ నం. ADVT-10-25-26

క్ర. సం.	కాంట్రాక్ట్ రకం	స్టేషన్/లొకేషన్/ రేక్ లింక్	ఆఫర్ చేసిన విస్తీర్ణం	కాంట్రాక్ట్ కాలవ్యవధి	బయానా రూ.	వేలం ప్రారంభ తేది, సమయం
1	RDN లొకేషన్ల వద్ద బోర్డుల ద్వారా ప్రకటనలు (ప్లాట్‌ఫారాలు మరియు కంకోర్స్‌లపై)	సత్తెనపల్లి-నల్గొండ సెక్షన్‌లోని స్టేషన్ల వద్ద	2,870 చ.అ.	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 10%	16.03.2026న 11.00 గం.లు
2	RDN లొకేషన్ల వద్ద బోర్డుల ద్వారా ప్రకటనలు (ప్లాట్‌ఫారాలు మరియు కంకోర్స్‌లపై)	నరసరావుపేట-దొనకొండ సెక్షన్‌లోని స్టేషన్ల వద్ద	1314 చ.అ.	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 10%	
3	RDN లొకేషన్ల వద్ద బోర్డుల ద్వారా ప్రకటనలు (ప్లాట్‌ఫారాలు మరియు కంకోర్స్‌లపై)	మంగళగిరి-రేపల్లె సెక్షన్‌లో స్టేషన్ల వద్ద	792 చ.అ.	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 10%	
4	రైళ్లలో లోపల ల్యామినేటెడ్ బోర్డుల ద్వారా మరియు వెలుపల వినైల్ ర్యాపింగ్ ద్వారా ప్రకటన హక్కులు	Tr.Nos. 17261/17262 (రేక్‌ల సంఖ్య 2)	1410.18 చ.మీ.	5 సంవత్సరాలు	బిడ్ విలువలో 10%	

PMBJK: కేటలాగ్ నం. PMBJK-10-25-26

క్ర. సం.	కాంట్రాక్ట్ రకం	స్టేషన్/ లొకేషన్/ రేక్ లింక్	కాంట్రాక్ట్ కాలవ్యవధి	బయానా రూ.	వేలం ప్రారంభ తేది, సమయం
1	గుంటూరు డివిజన్‌లోని రైల్వే స్టేషన్ల వద్ద ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రాల నిర్వహణ	నల్గొండ	3 సంవత్సరాలు	50,000	16.03.2026న 11.00 గం.లు
2	గుంటూరు డివిజన్‌లోని రైల్వే స్టేషన్ల వద్ద ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రాల నిర్వహణ	రేపల్లె	3 సంవత్సరాలు	50,000	

ఇ-టెండర్లలో పాల్గొనుటకు ireps ఇ-వేలం లీజింగ్‌లో డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ పొందుటకు మరియు తమంతటతాము నమోదు చేసుకొనుట టెండరుదారుదే బాధ్యతగా ఉంటుంది. ireps పోర్టల్ ద్వారా ఇ-వేలం లీజింగ్‌లో నమోదు చేసుకొనుటకు మరియు పాల్గొనుటకు ముందస్తు ఆవశ్యకతలు www.ireps.gov.in పోర్టల్‌లోని మాన్యువల్ మరియు మార్గదర్శకాల క్రింద లభిస్తాయి. దిగువ సంతకందారు కోరినపుడు టెండరుదారు అవసరమైన డాక్యుమెంట్లను కార్యాలయంలో దాఖలు చేయాలి. టెండరుకు సంబంధించి చెల్లింపు సమయంలో లేదా డాక్యుమెంట్ల అప్‌లోడింగ్ సమయంలో IREPS పోర్టల్‌లో సంభవించే ఏదేని అవాంతరానికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండరు ఫారంలో నిర్దేశించిన నిబంధనలన్నింటినీ నెరవేర్చకుండా స్వీకరించిన టెండర్లు కచ్చితంగా తిరస్కరించబడును. పైన తెలిపిన టెండరు యొక్క పూర్తి వివరాలు www.ireps.gov.in పోర్టల్‌లోని ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో లభిస్తాయి.

A2581 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

మా సచ్ఛీలత రుజువైంది

మద్యం కుంభకోణం తీర్పుపై కేజ్రీవాల్ • భావోద్వేగంతో మీడియా ముందు కంటతడి

- ఆప్‌ను అంతం చేసేందుకే తప్పుడు కేసు
- దేశ చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర
- దమ్ముంటే ఢిల్లీలో తక్షణం ఎన్నికలు పెట్టండి
- బీజేపీకి 10 సీట్లొస్తే రాజకీయ సన్యాసం
- ప్రధాని మోదీకి ఆప్ అధినేత సవాల్



కేజ్రీవాల్ కంటతడి

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కోర్టు తీర్పును ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ (57) స్వాగతించారు. తాను, ఆప్ నేత మనీశ్ సిసోడియాతో పాటు తమ పార్టీ కరడుగట్టిన నిజాయితీకి మారుపేరని ఈ తీర్పుతో మరోసారి రుజువైందన్నారు. ''ప్రధాని నరేంద్ర మోదీకి దమ్ముంటే ఢిల్లీలో ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరపాలి. బీజేపీకి 10 సీట్లకు మించి వస్తే నేను రాజకీయాల నుంచే తప్పుకుంటా''అంటూ సవాలు విసిరారు! తీర్పు సమయంలో కేజ్రీవాల్ కోర్టులోనే ఉన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు. సిసోడియా ఆయన్ను ఓదార్చారు. అనంతరం కేజ్రీవాల్ గద్గద స్వరంతో మాట్లాడారు. ''కోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. దేశంలో అన్ని వ్యవస్థలూ నిరంతర దాడికి గురవుతున్న ఈ పరిస్థితుల్లో ఇలాంటి తీర్పు ఇవ్వడం ద్వారా జడ్జి గొప్ప సాహసం ప్రదర్శించారు''అంటూ అభినందించారు. తనపై నమోదైన కేసును స్వతంత్ర భారత చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్రగా కేజ్రీవాల్ అభివర్ణించారు. ఆప్‌ను రాజకీయంగా అంతం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుట్రపూరితంగా ఈ కేసును తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ''నా నిజాయితీపై, పరువు ప్రతిష్టలపై తప్పుడు కేసుతో దాడి చేశారు. దేశంలో తొలిసారిగా ఓ ముఖ్యమంత్రిని ఇంట్లోంచి లాక్కొచ్చి మరీ జైలుపాలు చేశారు. ఆప్ అగ్ర నేతలు ఐదుగురిని జైల్లో పెట్టారు. మాపై ఇష్టానికి బురదజల్లారు. టీవీల్లో నిరంతరం చర్చలు జరిపారు. కానీ ఇదంతా పూర్తిగా తప్పుడు కేసని ఇప్పుడు రుజువైంది. దేవుడు మాతో ఉన్నాడని నేనెప్పుడూ చెబుతూ వచ్చాను. ఇన్నేళ్లలో నేను సంపాదించుకున్నది నిజాయితీ ఒక్కటే''అన్నారు. అధికారం కోసం దేశంతో, రాజ్యాంగంతో ఆటలాడొద్దని మోదీకి హితవు పలికారు. ''ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, కాలుష్యం, మౌలిక సదుపాయాల లేమి వంటి సమస్యలెన్నో ఉన్నాయి. వాటిని పరిష్కరించి అధికారంలోకి రండి''అని సూచించారు. మద్యం కుంభకోణం అభియోగాలకు సంబంధించి తమపై ఈడీ కేసులను కూడా కొట్టేయాలని కోర్టును కోరతామని అనంతరం విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ చెప్పారు.

మోదీకి ఏకైక అవకాశం... నన్ను చంపించడమే!

జైలు నుంచి వచ్చాక తాను మౌనం వహించానని మాయమైపోయానని చాలామంది అన్నారని కేజ్రీవాల్ గుర్తు చేశారు. ''నేను రాజకీయ నాయకున్ని కాదు. నేతలకు తోలు మందంగా ఉంటుంది. తిట్టినా పట్టించుకోరు. కానీ నన్ను అవినీతిపరుడంటే, జైల్లో పెడితే, నా కుటుంబాన్ని ఎద్దేవా చేస్తే కచ్చితంగా బాధపడతాను. అందుకే నా నిర్దోషిత్వం దేశానికి రుజువయ్యే దాకా మౌనం వహించాలని నిర్ణయించుకున్నా. ఇప్పుడు నా హృదయం మీదినుంచి పెద్ద భారం తొలగిపోయింది''అన్నారు. ''మోదీ నాపై పోలీసులు, ఈడీ, సీబీఐ, ఐటీని ప్రయోగించారు. జైల్లో పెట్టించారు. అయినా నన్నేమీ చేయలేకపోయారు. ఇక మోదీకి మిగిలిన ఆప్షనల్లా ఒక్కటే. నన్ను చంపించడం! లేదంటే నన్ను తట్టుకోవడం ఆయన వల్ల కాదు''అని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

హైకోర్టులో సీబీఐ అప్పీల్

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితులందరినీ నిర్దోషులుగా పేర్కొంటూ కోర్టు ఇచ్చిన తీర్పును సీబీఐ సవాలు చేసింది. ఈ మేరకు శుక్రవారమే ఢిల్లీ హైకోర్టులో అప్పీలు దాఖలు చేసింది. ఈ కేసులో పలు అంశాలను కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని అందులో పేర్కొంది.

ఆనందోత్సాహాలు

తీర్పు అనంతరం కేజ్రీవాల్‌కు ఆయన నివాసంలో ఘనస్వాగతం లభించింది. భార్య సునీతను, పిల్లలను హత్తుకుని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. ఢిల్లీలో 5, ఫిరోజ్‌షా రోడ్డులోని కేజ్రీవాల్ నివాసం వద్ద పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు భారీగా గుమిగూడారు. హోలీ ముందే వచ్చిందంటూ డప్పులు మోగిస్తూ, మిఠాయిలు పంచుతూ, చిందులేస్తూ సందడి చేశారు. కేజ్రీవాల్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. తన భర్త నిజాయితీకి మారుపేరని సునీత అన్నారు.

రోడ్‌షోలో గదాధారిగా కేజ్రీవాల్

ఎప్పుడేం జరిగిందంటే...

2021 నవంబర్:	నూతన మద్యం విధానాన్ని ప్రవేశపెట్టిన ఢిల్లీ ప్రభుత్వం.
2022 జూలై:	అందులో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సీబీఐ విచారణకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనా ఆదేశాలు.
ఆగస్టు:	మద్యం కుంభకోణంపై కేసులు నమోదు చేసిన సీబీఐ, ఈడీ.
సెప్టెంబర్:	మద్యం విధానాన్ని రద్దు చేసిన ఢిల్లీ ప్రభుత్వం.
2023 మార్చి 8:	కవితకు ఈడీ సమన్లు.
2023 అక్టోబర్:	మనీ లాండరింగ్ అభియోగాలపై కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు
2024 మార్చి 15:	హైదరాబాద్‌లో కవితను అరెస్టు చేసిన ఈడీ.
మార్చి 21:	కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన ఈడీ.
మే 10:	లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు.
జూన్ 20:	కేజ్రీవాల్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన ఢిల్లీ కోర్టు.
జూన్ 21:	ఈడీ అభ్యర్థన మేరకు బెయిల్‌ను సస్పెండ్ చేసిన ఢిల్లీ హైకోర్టు.
జూన్ 25:	కేజ్రీవాల్ బెయిల్‌పై స్టే విధించిన హైకోర్టు.
జూన్ 26:	జైల్లో ఉన్న కేజ్రీవాల్‌ను లాంఛనంగా అరెస్టు చూపించిన సీబీఐ.
జూలై 12:	ఈడీ మనీ లాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్. సీబీఐ కేసు నేపథ్యంలో జైల్లోనే కేజ్రీవాల్.
జూలై 17:	సీబీఐ అరెస్టును ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసిన కేజ్రీవాల్.
ఆగస్టు 5:	సీబీఐ అరెస్టును సమర్థించిన ఢిల్లీ హైకోర్టు.
ఆగస్టు 12:	హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసిన కేజ్రీవాల్.
ఆగస్టు 27:	కవితకు బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు.
సెప్టెంబర్ 11:	కేజ్రీవాల్ కస్టడీని సెప్టెంబర్ 25 దాకా పొడిగించిన ఢిల్లీ కోర్టు.
సెప్టెంబర్ 13:	కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్.
2026 ఫిబ్రవరి 12:	మద్యం కుంభకోణం కేసులో విచారణ ముగించి తీర్పు రిజర్వు చేసిన ఢిల్లీ కోర్టు.
ఫిబ్రవరి 27:	కేజ్రీవాల్, సిసోడియా, కవిత సహా మొత్తం 23 మంది నిందితులూ నిర్దోషులని కోర్టు తీర్పు.

స్వాగతించిన విపక్షాలు

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్ తదితరులు నిర్దోషులంటూ కోర్టు ఇచ్చిన తీర్పును విపక్షాలు స్వాగతించాయి. మోదీ సర్కారు తప్పుడు ప్రచారానికి, దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తీర్పును చెంపపెట్టుగా అభివర్ణించాయి. బీజేపీ మాత్రం ఈ అంశంపై ప్రజలు ఎప్పుడో రాజకీయ తీర్పు వెలువరించారంటూ స్పందించింది.

ఊహించిన స్క్రిప్టే: కాంగ్రెస్

''బీజేపీ ఒక రాజకీయ పార్టీ కాదు. అవసరార్థం ఎప్పటికప్పుడు రూపం మార్చుకునే పాము వంటిది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఎంతకైనా దిగజారుతుంది. గుజరాత్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆప్ వంటి అవసరార్థ భాగస్వామ్య పార్టీ నేతలపై కేసులన్నీ క్రమంగా తెరచాటుకు వెళ్లిపోతాయి. ఇదంతా ఊహించిన స్క్రిప్టే''

- కాంగ్రెస్ నేత పవన్ ఖేరా

ప్రశ్నలు మిగిలే ఉన్నాయి: బీజేపీ

''మద్యం కుంభకోణానికి సంబంధించి పలు సందేహాలు ఇంకా అలాగే ఉన్నాయి. మద్యం విధానం సరైనదే అయితే విచారణ మొదలవగానే ఎందుకు రద్దు చేసినట్టు? దీనిపై న్యాయ ప్రక్రియ ఇంకా ముగియలేదు. రుజువుల్లేవని మాత్రమే కోర్టు చెప్పింది. వాటిని కేజ్రీవాల్, సిసోడియా నాశనం చేశారని సీబీఐ ఇప్పటికే పలుమార్లు పేర్కొంది. ఈ కుంభకోణంపై ఢిల్లీ ప్రజలు ఇప్పటికే రాజకీయ తీర్పు ఇచ్చేశారు. మీడియా ముందు కల్లబొల్లి ఏడ్పుల డ్రామాతో సానుభూతి పొందాలన్న కేజ్రీవాల్ ప్రయత్నాలు ఫలించబోవు. ఆయన బాలీవుడ్‌కు వెళ్తే మంచిది!''

- ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ

న్యాయవ్యవస్థే సుప్రీం

''న్యాయవ్యవస్థే సుప్రీం. కనుక కోర్టు తీర్పును అంతా అంగీకరించాలి. మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్ పాత్రపై గతంలో నేను చేసిన వ్యాఖ్యలు కోర్టు తీర్పుకు ముందు చేసినవి. ఆయన ఇకపై తన గురించి, సొంత పార్టీ గురించి కాకుండా సమాజం గురించి, దేశం గురించి పని చేయాలి''

- సామాజిక కార్యకర్త అన్నాహజారే

''ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కోర్టు సరైన తీర్పు ఇచ్చింది. రాజకీయ ప్రతీకారం కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను మోదీ సర్కారు ఎంతలా దుర్వినియోగం చేస్తోందో ఈ తీర్పు మరోసారి చాటుతోంది. విపక్ష నేతలను తప్పుడు కేసులతో వేటాడుతున్నందుకు నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర బీజేపీ నేతలు దేశానికి క్షమాపణలు చెప్పాలి.

- సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబి

''కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ బీజేపీ రాజకీయ ప్రతీకార క్రీడలో ఎలా పావులుగా మారుతున్నాయో చెప్పేందుకు ఇది మరో నిదర్శనం. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ వారిని అందుకు పూర్తిస్థాయిలో బాధ్యులను చేయాలి. ఆ మేరకు నిబంధనలు రూపొందాల్సిన అవసరముంది.''

- సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా

''తప్పుడు మద్యం కేసు వల్ల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఎంతో నష్టపోయింది. కనుక అక్కడ తాజాగా మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి. ఈడీ, సీబీఐతో పాటు రాజ్యాంగ వ్యవస్థలను కూడా బీజేపీ చెరబడుతోంది. అవి ప్రధాని కార్యాలయం చెప్పినట్లల్లా ఆడుతున్నాయి.''

- ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్

''అంతిమంగా సత్యమే గెలుస్తుందనేందుకు ఈ తీర్పు మరో నిదర్శనం.

- పంజాబ్ సీఎం భగవంత్ మాన్

''రాజ్యాంగంపై ప్రజల నమ్మకాన్ని కోర్టు తీర్పు మరోసారి రుజువు చేసింది. మేం అవినీతిపరులమని రుజువు చేసేందుకు బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా అంతిమంగా సత్యమే గెలిచింది.''

- ఆప్ నేత మనీశ్ సిసోడియా

''చివరికి సత్యమే గెలిచింది. మద్యం కేసు విచారణ సందర్భంగా మా పార్టీపై విపరీతమైన ఒత్తిళ్లు కొనసాగాయి. ఆప్ నిప్పు లాంటి పార్టీ అని అంతిమంగా తేలింది.''

- ఆప్ నేత, ఢిల్లీ మాజీ సీఎం ఆతిషి

కొనసాగనున్న ఈడీ దర్యాప్తు

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఈడీ దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. ''ఇది స్వతంత్ర దర్యాప్తు. ఈ కేసులో ఇప్పటికే విశ్వసనీయమైన ఆధారాలు లభించాయి. కుంభకోణం తాలూకు మొత్తాలను ఎక్కడెక్కడికి ఎలా తరలించిందీ, వాటితో ఏమేం చేసిందీ ఇప్పటికే వివరంగా పొందుపరిచాం''అని వారు తెలిపారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) ప్రకారం ఈడీ తనంత తానుగా క్రిమినల్ కేసు పెట్టలేదు. పోలీస్, సీబీఐ ఇతర చట్టపరమైన సంస్థల ఫిర్యాదు ఆధారంగానే చర్యలకు ఉపక్రమించాల్సి ఉంటుంది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా 2022 ఆగస్టు 22న ఈడీ కేసు నమోదు చేసింది. సుప్రీంకోర్టు గతంలో వెలువరించిన తీర్పు ప్రకారం ప్రాథమిక కేసులో నిందితునికి విముక్తి లభిస్తే దాని ఆధారంగా నమోదైన మనీలాండరింగ్ కేసు కొట్టివేతకు గురైనట్టే. దీనిపై ఈడీ అభ్యంతరం లేవనెత్తుతోంది. మనీ లాండరింగ్ కేసులను స్వతంత్ర కేసులుగా పరిగణించాలని, ప్రాథమిక కేసు తీర్పుతో వాటిని ముడిపెట్టొద్దని వాదిస్తోంది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఇప్పటిదాకా 8 చార్జిషీట్లు దాఖలు చేసింది. వాటిలో 40 సంస్థల పేర్లను పేర్కొంది. కుంభకోణానికి కేజ్రీవాలే ప్రధాన సూత్రధారి అని పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వ మంత్రులు, ఆప్ నేతలు తదితరులతో కలిసి ఈ కుట్రకు తెర తీశారని ఆరోపించింది. కేజ్రీవాల్, సిసోడియా సహా 18 మందిని అరెస్టు చేసింది.

'ప్రచండ్'లో రాష్ట్రపతి

యుద్ధ హెలికాప్టర్‌లో ప్రయాణించిన తొలి రాష్ట్రపతిగా రికార్డు

ప్రచండ్ హెలికాప్టర్‌లోకి వెళ్లే ముందు రాష్ట్రపతి ముర్ము

జైపూర్: తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ 'ప్రచండ్'కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కో–పైలట్‌గా వ్యవహరించారు. ఆలివ్ గ్రీన్ ఫ్లయింగ్ సూట్, హెల్మెట్ ధరించి, హెలికాప్టర్‌లో 25 నిమిషాల పాటు ప్రయాణించారు. రాజస్తాన్ రాష్ట్రం జైసల్మేర్ జిల్లాలో భారత్–పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో శుక్రవారం ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. రాష్ట్రపతి జైసల్మేర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను సందర్శించారు. అక్కడి నుంచి భారత వైమానిక దళానికి(ఐఏఎఫ్) చెందిన ప్రచండ్ హెలికాప్టర్‌లో బయలుదేరారు. కాక్‌పిట్‌లో కూర్చున్న తర్వాత ఐఏఎఫ్ సిబ్బందికి, అధికారులకు అభివాదం చేశారు. త్రివిధ దళాల సుప్రీం కోర్టు కమాండర్ హోదాలో కాక్‌పిట్ నుంచి ఒక సందేశం విడుదల చేశారు. భారతదేశ స్వయం స్వావలంబనకు ప్రచండ్ హెలికాప్టర్ ఒక ప్రతీక అని పేర్కొన్నారు. జైసల్మేర్ జిల్లా భూభాగంపై ప్రయాణానికి శ్రీకారం చుడుతున్నానని వెల్లడించారు. మన వీర సైనికులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని స్పష్టంచేశారు. 'జై హింద్, జై భారత్'అంటూ ఉద్ఘాటించారు. పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ మీదుగా ప్రచండ్ ప్రయాణించింది. అంతకుముందు ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ వద్ద రాష్ట్రపతి ముర్ముకు ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ ఎ.పి.సింగ్ స్వాగతం పలికారు. యుద్ధ హెలికాప్టర్‌లో ప్రయాణించిన మొట్టమొదటి రాష్ట్రపతిగా ద్రౌపదీ ముర్ము రికార్డుకెక్కారు. ఆమె గతంలో రఫేల్, సుఖోయ్ లాంటి యుద్ధ విమానాల్లో విహరించారు.

ప్రైవేట్ పెట్టుబడులు వెల్లువెత్తాలి

- నవీన ఆవిష్కరణలకు నడుం బిగించాలి
- పారిశ్రామిక వర్గాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచన

న్యూఢిల్లీ: దేశంలో మరిన్ని పెట్టుబడులు, నవీన ఆవిష్కరణలకు భారత పారిశ్రామిక వర్గాలు తక్షణమే నడుం బిగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రైవేట్ రంగం సైతం కీలక పాత్ర పోషించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వరుస బడ్జెట్‌ల ద్వారా పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సైతం పెట్టుబడి వ్యయాన్ని భారీగా పెంచుతోందని గుర్తుచేశారు. శుక్రవారం 'టెక్నాలజీ, రిఫామ్స్, ఫైనాన్స్ ఫర్ వికసిత్ భారత్'పై మొదటి పోస్ట్–బడ్జెట్ వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. 11 ఏళ్ల క్రితం ప్రభుత్వ పెట్టుబడి వ్యయం రూ.2 లక్షల కోట్లుగా ఉండేదని, ఇప్పుడు అది రూ.12 లక్షల కోట్లకు చేరిందని వెల్లడించారు. రెట్టించిన ఉత్సాహంతో ప్రైవేట్ పెట్టుబడులు వెల్లువెత్తేలా 2026–27 బడ్జెట్‌లో పలు ప్రకటనలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, పారిశ్రామిక వర్గాలు, నైపుణ్యాలు కలిగిన భాగస్వాములు కలిసి కట్టుగా పనిచేస్తే సంస్కరణలు అద్భుతమైన ఫలితాలు ఇస్తాయన్నారు. కాగితంపై ప్రకటించినవి క్షేత్రస్థాయిలో విజయాలుగా నమోదు అవుతాయన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ ప్రాధాన్య రంగాల గురించి ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రహదారులు, రైల్వేలు, ఓడ రేవులు, విమానాశ్రయాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఇంధన వ్యవస్థల్లో ప్రభుత్వం రికార్డు స్థాయిలో పెట్టుబడి వ్యయం చేస్తున్నట్లు తెలియజేశారు. ఆయా రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులకు చక్కటి అవకాశాలు ఉన్నాయన్నారు. '2047 నాటికి వికసిత్ భారత్' ఆశయాన్ని సాకారం చేసుకోవడానికి 'సంస్కరణల భాగస్వామ్య చార్టర్' రూపొందించుకుందామని మోదీ ప్రతిపాదించారు.

ముంబై విమానాశ్రయంలో కార్నీ దంపతులు

కార్నీ పర్యటన ప్రారంభం

సోమవారం మోదీతో భేటీ

న్యూఢిల్లీ: భారత్ ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని కెనడా ప్రధాని మార్క్ కార్నీ అన్నారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఆయన శుక్రవారం భారత్ చేరుకున్నారు. ఉన్నతాధికారుల బృందంతో కలిసి శుక్రవారం సాయంత్రం ముంబై విమానాశ్రయంలో దిగారు. అనంతరం పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. ఆదివారం కార్నీ ఢిల్లీ చేరుకుంటారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై పలు అంశాలపై చర్చలు జరపనున్నారు. అనంతరం విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో కూడా భేటీ అవుతారు. 2023లో కెనడాలో ఖలిస్తానీ వేర్పాటువాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యానంతరం ఇరుదేశాల సంబంధాలు బాగా దెబ్బ తిన్న విషయం తెలిసిందే. వాటిని తిరిగి బలోపేతం చేసుకోవడంతో పాటు పలు రంగాల్లో నూతన ఒప్పందాలు కుదుర్చుకోవడమే లక్ష్యంగా కార్నీ భారత్‌లో పర్యటిస్తున్నారు. భారత్, కెనడా వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా వాణిజ్యం, ఇంధనం, టెక్నాలజీ సహా పలు రంగాలపై ప్రధానులు లోతుగా చర్చలు జరుపుతారని విదేశాంగ శాఖ పేర్కొంది.

ఉప ఎన్నికలో స్టార్మర్ పార్టీకి షాక్

గ్రీన్‌పార్టీ అభ్యర్థి హన్నా స్పెన్సర్ విజయం

హన్నా స్పెన్సర్

లండన్: ఇంగ్లండ్‌లో జరిగిన ఉప ఎన్నికలో అధికార లేబర్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. గోర్టన్ డెంటన్ పార్లమెంటరీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో గ్రీన్ పార్టీ అభ్యర్థి అనూహ్యంగా గెలుపొందారు. వృత్తిరీత్యా ప్లంబర్ అయిన హన్నా స్పెన్సర్(34) 4,402 ఓట్ల మెజారిటీ సాధించారు. మొట్టమొదటిసారిగా ఎన్నికల్లో పోటీ చేసిన ఈమెకు 14,980 ఓట్లు దక్కగా, రిఫార్మ్ యూకే పార్టీకి చెందిన మాథ్యూ గుడ్విన్‌కు 10,758 ఓట్లు, అధికార లేబర్ పార్టీ అభ్యర్థి ఏంజెలికి స్టోగియాకు 9,364 ఓట్లు పడ్డాయి. ఈ విజయంతో పార్లమెంట్‌లో గ్రీన్ పార్టీ ప్రాతినిధ్యం ఐదు స్థానాలకు పెరిగింది. గోర్టన్ డెంటన్ సీటు 1931 తర్వాత లేబర్ పార్టీ నుంచి చేజారడం ఇదే మొదటిసారి. తాజా ఓటమిపై ప్రధాని స్టార్మర్ స్పందించారు. ఇది చాలా నిరుత్సాహం కలిగించిన పరిణామమన్నారు. మధ్యంతర ఎన్నికల్లో ఇటువంటి ఫలితాలు సాధారణమేనంటూ సమర్థించుకున్నారు. అయితే, ఎన్నికల వేళ భారత ప్రధాని మోదీ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూలతో స్టార్మర్ ఉన్న చిత్రాల కరపత్రాలను, ఉర్దూ వీడియోలను విడుదల చేయడం వంటి చర్యలతో అక్కడి అత్యధిక సంఖ్యలో ఉన్న బ్రిటిష్ పాకిస్తానీ ఓటర్లను గ్రీన్‌పార్టీ ప్రభావితం చేసిందన్న విమర్శలున్నాయి. 2024 ఎన్నికల్లో గోర్టన్‌డెంటన్ స్థానాన్ని లేబర్ పార్టీకి చెందిన అండ్రూ గ్విన్ 13,413 ఓట్ల భారీ మెజారిటీ సాధించారు. వేధింపుల ఆరోపణల కారణంగా ఆండ్రూ రాజీనామా చేయగా, తాజాగా ఉప ఎన్నిక నిర్వహించారు.

అఫ్గానిస్తాన్‌పై పాక్ దాడులు

- 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'లో 274 మంది తాలిబన్లు మృతి.. 400 మందికి గాయాలు
- తాలిబన్ల దాడులను తిప్పికొట్టడానికే రంగంలోకి దిగామన్న పాకిస్తాన్
- వివాదాలను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలని చైనా, రష్యా సూచన

పాక్ దాడితో కాబూల్‌లో చెలరేగిన మంటలు, పొగ

ఇస్లామాబాద్: ఒకప్పటి మిత్రదేశాలైన పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ పరస్పరం కయ్యానికి కాలు దువ్వుతున్నాయి. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. పాక్ సైన్యం గురువారం రాత్రి అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభించింది. 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'పేరిట కాబూల్, కాందహార్, పాక్తియా తదితర ప్రాంతాలపై విరుచుకుపడింది. ఈ దాడుల్లో కనీసం 274 మంది తాలిబన్లు మరణించారు. మరో 400 మందికిపైగా గాయపడ్డారు. తాలిబన్లకు చెందిన 27 సైనిక పోస్టులు ధ్వంసమయ్యాయి. తొమ్మిది సైనిక పోస్టులను పాక్ సైన్యం స్వాధీనం చేసుకుంది. అలాగే అఫ్గాన్‌లో పలు యుద్ధ ట్యాంకులు సైతం ధ్వంసమైనట్లు సమాచారం. తాలిబన్ల సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పాక్ వైమానిక దాడులు జరిగాయి. సరిహద్దుల్లో తాలిబన్ల దాడులను తిప్పికొట్టడానికే తాము రంగంలోకి దిగాల్సి వచ్చినట్లు పాక్ తేల్చిచెప్పింది. అఫ్గాన్‌పై బహిరంగ యుద్ధం ప్రారంభించామని పాకిస్తాన్ రక్షణ శాఖమంత్రి అసిఫ్ ఖవాజా ప్రకటించారు. తమ ఓపిక పూర్తిగా నశించిందని, రెండు దేశాల మధ్య బహిరంగ యుద్ధం సాగుతోందని పేర్కొన్నారు. పొరుగుదేశం గుట్టుమట్లు తమకు తెలుసంటూ శుక్రవారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. 'దమా దమ్ మస్త్ ఖలందర్'అనే సూఫీ ఆధ్యాత్మిక గీతాన్ని సైతం ప్రస్తావించారు. తదుపరి పరిణామాల గురించి ఆలోచించకుండా తాము చేయాల్సింది చేసి చూపిస్తామని పరోక్షంగా హెచ్చరించారు.

ఉద్రిక్తతలపై చైనా, రష్యా ఆందోళన

పాక్, అఫ్గాన్ మధ్య 2,611 కిలోమీటర్ల మేర సుదీర్ఘ సరిహద్దు ఉంది. దీన్ని డ్యూరాండ్ లైన్ అని పిలుస్తుంటారు. అయితే, ఈ సరిహద్దును తాలిబన్లు గుర్తించడం లేదు. ఇటీవల డ్యూరాండ్ లైన్ వద్ద అఫ్గాన్ దళాల కాల్పుల్లో 55 మంది తమ సైనికులు మృతి చెందినట్లు పాకిస్తాన్ రక్షణశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. తాలిబన్లు ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండానే దాడులకు దిగుతున్నారని, తమను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించింది. తమ చెక్‌పోస్టులను కూడా స్వాధీనం చేసుకున్నారని పేర్కొంది. పాక్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ తుర్కియే, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులతో ఫోన్‌లో మాట్లాడారు. తాజా పరిణామాలను వారికి వివరించారు. పాక్, అఫ్గాన్ సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వాన్ని కోరుకుంటున్నామని ఆయా మంత్రులు స్పష్టంచేశారు. మరోవైపు పాక్–అఫ్గాన్ ఉద్రిక్తతలు పెచ్చరిల్లడంపై చైనా, రష్యా ఆందోళన వ్యక్తంచేశాయి. వివాదాలను దౌత్య మార్గాల్లో సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని ఇరుదేశాలకు సూచించాయి. ఇరుపక్షాలు సంయమనం పాటించాలని చైనా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. పరిస్థితి మరింత విషమించకముందే సాధ్యమైనంత త్వరగా కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలని కోరింది.

పాక్ జోలికి వస్తే తీవ్ర పరిణామాలుంటాయి

అఫ్గాన్ తాలిబన్ల తీరుపై పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహిసిన్ నఖ్వీ ఆగ్రహం వ్యక్తంచేశారు. రాత్రిపూట పిరికిపందల్లా పాక్‌పై దాడులకు దిగారని మండిపడ్డారు. సాధారణ పౌరులపై కాల్పులు జరిపారని ఆరోపించారు. శత్రువులకు తగిన రీతిలో బుద్ధి చెప్పామని స్పష్టంచేశారు. తమ దేశభద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. మరోసారి పాక్ జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని తాలిబన్లను హెచ్చరించారు.

శాంతి పట్ల ఆకాంక్ష బలహీనత కాదు

పాకిస్తాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ, ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ సైతం స్పందించారు. శాంతి, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకొనే విషయంలో రాజీ పడబోమని ప్రకటించారు. తాలిబన్ల దుశ్చర్య పట్ల తమ సైనిక దళాలు సమగ్రంగా, నిర్ణయాత్మకంగా ప్రతిస్పందించాయని తెలిపారు. శాంతి పట్ల తమ ఆకాంక్షను బలహీనతగా భావించవద్దని అఫ్గాన్ పాలకులకు సూచించారు. తమ వైపు కన్నెత్తి చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. 'అందనంత దూరంలో ఎవరూ లేరు'అంటూ ఉద్ఘాటించారు. ఎలాంటి దాడులైనా ఎదుర్కొనే సత్తా పాకిస్తాన్ సైన్యానికి ఉందని తేల్చిచెప్పారు.

డీఎంకేలో చేరిన పన్నీర్ సెల్వం

- మాతృ సంస్థలో చేరడం సంతోషంగా ఉందన్న నేత
- సీఎం స్టాలిన్‌పై ప్రశంసల జల్లు



పన్నీర్ సెల్వం, స్టాలిన్

చెన్నై: అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమిళనాడు రాజకీయాల్లో సంచలనాత్మకమైన మార్పులు జరుగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, ఏఐఏడీఎంకే బహిష్కృత నేత ఓ.పన్నీర్ సెల్వం (ఓపీఎస్) డీఎంకేలో చేరారు. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సమక్షంలో ఆయన డీఎంకే కండువాను కప్పుకొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీఎంకేలో చేరడం తన సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందన్నారు. సీఎం స్టాలిన్ అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని, అన్నాదురై, కరుణానిధి చూపిన దారిలో ప్రతి ఒక్కరినీ కలుపుకొనిపోతూ పార్టీని, ప్రభుత్వాన్ని ఆదర్శంగా నడిపిస్తున్నారని కొనియాడారు. 'దేశం మొత్తం స్టాలిన్ నాయకత్వాన్ని నిశితంగా గమనిస్తోంది. రాజకీయ పార్టీని ఎలా నడపాలో ఆయన కొత్త వ్యాకరణం నిర్దేశించారు. తమిళనాడు ప్రజలకు సమర్థవంతమైన, గొప్ప ప్రశంసనీయమైన పరిపాలనను అందిస్తున్నారు'అని కొనియాడారు.

క్లుప్తంగా...

నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీ

- 14 ఏళ్లు పైబడిన బాలికలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న కేంద్రం

సాక్షి, అమరావతి: సర్వైకల్ క్యాన్సర్ నివారణ చర్యల్లో భాగంగా హ్యూమన్ పాపిలోమా వైరస్(హెచ్‌పీవీ) వ్యాక్సిన్ ఉచిత పంపిణీని శనివారం నుంచి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రారంభించనుంది. రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి జాతీయ స్థాయి వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 14 ఏళ్లు పైబడిన 3.45 లక్షల మంది బాలికలకు వ్యాక్సిన్ పంపిణీకి వైద్య శాఖ ఏర్పాట్లు చేపట్టింది. 1,645 ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సినేషన్ చేపట్టనున్నారు. ఈ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమైందని వైద్య శాఖ స్పష్టం చేసింది.

ఉద్యోగులకందని వైద్య సేవలు

సాక్షి, అమరావతి: ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులను నెట్‌వర్క్ ఆస్పత్రులు అంగీకరించడం లేదని, ఈ కారణంగా తక్కువ జీతానికి పనిచేసే తాము నగదు వైద్య సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు వాపోయారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘం నేతలు ఆ శాఖ డైరెక్టర్ శివప్రసాద్‌కు సమస్యను వివరించగా ఆయన శుక్రవారం ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సీఈవోకు లేఖ రాశారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

రాఘవేంద్ర (ఫైల్)

ఆస్పరి: కర్నూలు జిల్లాలో అప్పుల బాధ తాళలేక కౌలు రైతు రాఘవేంద్ర (32) ఉరేసుకుని శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఆస్పరి మండలంలోని బైలుపత్తికొండ–డి.కోటకొండ గ్రామాల మధ్య చోటు చేసుకుంది. ఆస్పరి సీఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం... గోనెగండ్ల మండలం బి.అగ్రహారం గ్రామానికి చెందిన రాఘవేంద్ర ఆటో నడుపుకుంటూ మూడు ఎకరాల పొలాన్ని కౌలుకు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య సువర్ణమ్మ, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. మూడేళ్లుగా కౌలుకు చేసుకున్న మూడెకరాల్లో పత్తి పంట సాగు చేశాడు. అయితే పంట దిగుబడి, పెట్టుబడులకు కూడా సరిగా రాకపోవడం, ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకపోవడంతో రూ.5లక్షలు ప్రైవేట్ వ్యక్తులవద్ద అప్పు చేశాడు. వారి నుంచి ఒత్తిళ్లు ఎక్కువవడం, అప్పు తీర్చలేకపోతున్నానని మథనపడేవాడు. ఈక్రమంలో శుక్రవారం ఆస్పరి మండలంలోని దొడగొండ గ్రామంలో బంధువుల పెళ్లికి వెళ్లాడు. అనంతరం స్వగ్రామానికి తిరుగు ప్రయాణమై బైలుపత్తికొండ–డీకోటకొండ గ్రామాల మధ్య ఆటో ఆపి, తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

పద్మశేఖర్ రెడ్డికి జేడీగా పదోన్నతి

సాక్షి, అమరావతి: పశుసంవర్ధక డైరెక్టరేట్ పరిపాలన విభాగం డిప్యూటీ డైరెక్టర్ కె.పద్మశేఖర్ రెడ్డికి జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి లభించింది. కాగా ఆయన అదే విభాగంలో జేడీ హోదాలో కొనసాగుతారని ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

'జీఎస్‌డీపీ- 2047' ప్రణాళికకు రూ.40.72 లక్షలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) 2047 లక్ష్యాలు సాధించడానికి అవసరమైన ప్రణాళిక రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.40.72 లక్షలు కేటాయించింది. ఈ రోడ్ మ్యాప్ రూపొందించేందుకు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్)నుంచి పరిశోధన బృందాన్ని నియమించింది. ఈ బృందానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.40.72 లక్షలు చెల్లించేందుకు వీలుగా అదనపు బడ్జెట్‌తో పరిపాలన అనుమతి మంజూరు చేస్తూ ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

తొలగించిన సర్వీస్ పునరుద్ధరిస్తే తప్పు

సాక్షి, అమరావతి: విద్యుత్ సర్వీసు తొలగించిన తరువాత విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)ల ప్రమేయం లేకుండా వినియోగదారులే ఆ సర్వీసును పునరుద్ధరించుకోవడం తప్పని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) స్పష్టం చేసింది. అలా ఎవరైనా చేస్తే అనధికార విద్యుత్ వినియోగంగా పరిగణించి, చర్యలు తీసుకోవచ్చని డిస్కంలకు తెలిపింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం..ఎల్‌టీ సర్వీసుల విషయంలో ఇది అనధికార వినియోగంగా, హెచ్‌టీ సర్వీసుల విషయంలో విద్యుత్ దొంగతనంగా పరిగణించే అవకాశం ఉంది. అయితే క్షేత్ర స్థాయి తనిఖీల్లో అధికారులకు ఈ విషయంలో ఇబ్బంది ఎదురవుతున్నందున స్పష్టత ఇవ్వాలని ఏపీఈఆర్‌సీని ఏపీఈపీడీసీఎల్ కోరింది. డిస్కం అభ్యర్థనను పరిశీలించిన ఏపీఈఆర్‌సీ, ఎల్‌టీ, హెచ్‌టీ రెండింటిలోనూ డిస్కనెక్షన్ సమయంలో అక్రమ పునరుద్ధరణ జరిగితే దానిని 'అనధికార వినియోగం'గానే వర్గీకరించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఏపీఈఆర్‌సీ ఆదేశాలు జారీ చేసింది.

బాబుదే మహాపచారం!

ఇందాపూర్‌కు అవి'నేతి' విందు

హెరిటేజ్ ఫుడ్స్ అనుబంధ సంస్థ ఇందాపూర్‌కు టీటీడీ నిధుల కైంకర్యం

- ఆన్‌లైన్, బహిరంగ మార్కెట్ కంటే అధిక ధరకు కాంట్రాక్టు ఖరారు
- ఇందాపూర్ డెయిరీ ఆన్‌లైన్‌లో కిలో నెయ్యి ధర రూ.529
- టీటీడీకి మాత్రం ఏకంగా కిలో రూ.638 చొప్పున సరఫరా
- ఆన్‌లైన్‌లో కంటే కిలోకు ఏకంగా రూ.109 అధిక ధరతో విక్రయం
- ఆన్‌లైన్‌లో విక్రయానికి ప్యాకింగ్, మార్కెటింగ్, ట్రాన్స్‌పోర్ట్, హోల్‌సేల్, రిటైల్ డీలర్ల కమీషన్ ఖర్చు ఎక్కువ
- టీటీడీకి మాత్రం నేరుగా ట్యాంకర్ల ద్వారా సరఫరాతో పై ఖర్చులు ఆదా
- దోపిడీ జరుగుతోందనడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనం
- టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్లకు చెందిన సంగం డెయిరీకీ అడ్డగోలు కాంట్రాక్టులు
- 5 లక్షల కిలోల నెయ్యి సరఫరా కాంట్రాక్టు కట్టబెట్టిన చంద్రబాబు
- జాతీయ డెయిరీలను బెదిరించి మరీ దందా
- కల్తీ కేసులో సీబీఐ కేసు పెట్టిన 'వైష్ణవి'కి సంగంకు వ్యాపార బంధం
- బంధం బయట పడడంతో హడావుడిగా గేట్ల రంగులు మార్చేసిన ముఠా..
- కల్తీ కేసులో వైష్ణవి డెయిరీ సీఈఓను అరెస్టు చేసిన సీబీఐ
- బాబు హయాంలోనే కల్తీ ట్యాంకర్లు టీటీడీకి సరఫరా చేసినట్లు గుర్తించిన సీబీఐ
- ఇదీ చంద్రబాబు నిర్వాకం... నివ్వెరపోతున్న భక్తులు

To approve the L-1 rate of Rs.599.00 Ps per Kg quoted by M/s. SANGAM MILK PRODUCER COMPANY LIMITED, Guntur and to place supply orders on single participant bidder viz., M/s. SANGAM MILK PRODUCER COMPANY LIMITED, Guntur for supply of 5,00,000 Kgs of Cow Ghee through tankers at the L-1 rate of Rs 599.00 Ps per kg for a period of six months inclusive of all taxes and FOR delivery to Tirumala and PAT Tiruchanoor.

సంగం డెయిరీకి 5 లక్షల కిలోల నెయ్యి సరఫరా టెండరు ఖరారు చేస్తూ టీటీడీ పాలక మండలి ఆమోదించిన తీర్మానం

6. Accordingly, e-tenders were invited (1st to 3rd calls) and the same was cancelled due to non-participation.

7. Further, e-Tenders were invited (4th call) with due date on 04-09-2025 adopting tender document revised by the

మూడుసార్లు జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్లు రద్దు చేసి నాలుగోసారి నోటిఫికేషన్ జారీ చేసినట్లు వెల్లడిస్తున్న టీటీడీ పత్రాలు

11. The technical ghee committee has inspected the plant on 06-09-2025 and evaluated the plant as per FSSAI Audit report check list. The Technical Committee has made the following recommendations:

టెండరు దాఖలుకు గడువు ముగిసిన రెండు రోజుల్లోనే సంగం డెయిరీని పరిశీలించి ఆమోదించినట్లు వెల్లడిస్తున్న కాపీ

వైష్ణవి, సంగం డెయిరీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న అవుట్‌లెట్

నిన్న..

తిరుపతి జిల్లా పెనుబాకలోని వైష్ణవి డెయిరీ గేటు మీద ఉన్న వైష్ణవి, సంగం డెయిరీల లోగోలు

నేడు

బంధం బయటపడడంతో రెండు సంస్థల లోగోలు కనపడకుండా రంగు వేసిన దృశ్యం

సాక్షి, అమరావతి: నెయ్యి సరఫరా మాటున చంద్రబాబు అండ్ కో తిరుమల శ్రీవారి నిధులను కొల్లగొడుతోంది. ఆ కలియుగ దైవానికి భక్తులు కానుకల రూపంలో సమర్పించే నిధులను నిస్సిగ్గుగా దోచుకుంటోంది. హెరిటేజ్ ఫుడ్స్ అనుబంధ సంస్థ ఇందాపూర్ డెయిరీ ఆన్‌లైన్‌లో కిలో నెయ్యి రూ.529 చొప్పున విక్రయిస్తోంది. మరి ఇదే ఇందాపూర్ డెయిరీ తిరుమల లడ్డూ ప్రసాదం తయారీ, ఇతర అవసరాల కోసం టీటీడీకి కిలో ఏకంగా రూ.638 చొప్పున సరఫరా చేస్తోంది. అంటే ఆన్‌లైన్‌లో కంటే టీటీడీకి కిలోకు రూ.109 అధిక ధరకు విక్రయిస్తోంది. వాస్తవానికి ఆన్‌లైన్‌లో విక్రయించే నెయ్యిని ప్యాకింగ్ చేసి మరీ వినియోగదారులకు డోర్ డెలివరీ విధానంలో సరఫరా చేస్తారు. దాంతో ప్యాకేజీ, మార్కెటింగ్ ఖర్చులు, డోర్ డెలివరీ రవాణా ఖర్చు అదనంగా వస్తుంది. కానీ టీటీడీకి ట్యాంకర్ల ద్వారా భారీ స్థాయిలో నెయ్యిని సరఫరా చేస్తారు. దాంతో ప్యాకేజీ ఖర్చులు ఉండవు. ఒకే ప్రదేశానికి భారీ పరిమాణంలో నెయ్యిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడంలో రవాణా వ్యయం తగ్గుతుంది. ఈ లెక్కన ఆన్‌లైన్‌లో ధర కంటే టీటీడీకి సరఫరా చేసే నెయ్యి ధర తక్కువగా ఉండాలి. కానీ కిలోకు ఏకంగా రూ.109 అధికంగా వసూలు చేస్తున్నారు. పోనీ బహిరంగ మార్కెట్‌తో పోల్చి చూసినా సరే హెరిటేజ్ ఫుడ్స్ అనుబంధ సంస్థ ఇందాపూర్ డెయిరీ బహిరంగ మార్కెట్‌లో ఏపీలో కిలో రూ.541 చొప్పున, హైదరాబాద్‌లో కిలో రూ.560 చొప్పున విక్రయిస్తోంది. బహిరంగ మార్కెట్ విధానంలో.. నెయ్యిని ప్యాకింగ్ చేసి, డెయిరీ హోల్‌సేల్ ఏజెన్సీ ద్వారా రిటైల్ దుకాణాలకు సరఫరా చేస్తుంది. అంటే ప్యాకింగ్ చార్జీలు, రవాణా చార్జీలతోపాటు హోల్‌సేల్ ఏజెన్సీ లాభం, రిటైల్ దుకాణదారు లాభం కలుపుకుని మరీ ధరను నిర్ణయిస్తారు. కానీ టీటీడీకి డెయిరీనే నేరుగా నెయ్యిని సరఫరా చేస్తుంది. కాబట్టి ఈ ప్రక్రియలో హోల్‌సేల్ ఏజెన్సీ, రిటైల్ దుకాణదారు ఉండరు. దాంతో మొత్తం సరుకు మార్కెటింగ్, రవాణా వ్యయం తగ్గుతుంది. అందుకే బహిరంగ మార్కెట్ కంటే టీటీడీకి సరఫరా చేసే నెయ్యి ధర తక్కువగా ఉండాలి. కానీ ఇందాపూర్ డెయిరీ బహిరంగ మార్కెట్ కంటే టీటీడీకి నెయ్యిని కిలోకు రూ.97 అధిక ధరకు విక్రయిస్తోంది. అంటే ఆ విధంగా లక్షల లీటర్ల నెయ్యి సరఫరా కాంట్రాక్టు దక్కించుకుంది. అంటే ఏ స్థాయిలో దోపిడీ చేస్తోందనేది విభ్రాంతి కలిగిస్తోంది. ఈ దందా బయట పడగానే చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఇందాపూర్ డెయిరీ అనే విషయాన్ని వెబ్‌సైట్‌లో తొలగించి, కో మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థగా ఎడిట్ చేసింది.

తమ దోపిడీని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు పడరాని పాట్లు పడుతున్నారు. టీటీడీకి నెయ్యి కిలో రూ.325 చొప్పున సరఫరా చేయగా ఆ ధరను టీడీపీ కూటమి ప్రభుత్వం రూ.638కి పెంచింది. ఎందుకంటే కల్తీ నెయ్యి సరఫరాను అరికట్టడానికి ఇలా చేశామని వితండవాదం లేవనెత్తింది. రూ.638 చొప్పున అయితేనే నాణ్యతతో కూడిన నెయ్యిని సరఫరా చేయగలమని చెబుతోంది. మరి అదే ఇందాపూర్ డెయిరీ ఆన్‌లైన్‌లో కిలో రూ.529 చొప్పున

ఏది కల్తీ...ఏది దోపిడీ చంద్రబాబూ..

బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.541 చొప్పున ఎలా విక్రయిస్తున్నట్టు? అంటే ఆన్‌లైన్, బహిరంగ మార్కెట్లో విక్రయిస్తోంది కల్తీ నెయ్యి అని ఆ డెయిరీ ఒప్పుకుంటున్నట్టా? కాదు.. తిరుమల శ్రీవారి నిధులు కదా... బరితెగించి దోపిడీ చేసేందుకే కిలో నెయ్యి ఏకంగా రూ.638 చొప్పున ధర నిర్ణయించినట్టు సమ్మతించినట్టే కదా. అదే చంద్రబాబు ముఠా దోపిడీ పన్నాగం. తిరుమల శ్రీవారి దివ్యక్షేత్రం వేదికగా చంద్రబాబు ముఠా బరితెగించి సాగిస్తున్న అవినీతి దందాతో యావత్ భక్తులు నివ్వెరపోతున్నారు.

ఇందాపూర్' రూటులోనే సంగం కల్తీ 'వైష్ణవి'తో వ్యాపార బంధం

☛ తిరుమల శ్రీవారి నిధులు కొల్లగొట్టేందుకు టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకు ముఖ్యమంత్రి చంద్రబాబు తలుపులు బార్లా తెరిచారు. అయిదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ధూళిపాళ్ల టీడీపీ గోబెల్స్ ప్రచార టీమ్‌లో ముఖ్యుడిగా ఉన్న సంగతి తెల్సిందే. ఆయన సేవలకు మెచ్చి టీటీడీ నెయ్యి కాంట్రాక్టును బహుమతిగా ఇచ్చారు. సంగం డెయిరీకి కూడా కిలో రూ.599 చొప్పున కాంట్రాక్టు ఖరారు చేశారు. అంటే కిలోకు రూ.58 అధిక ధరకే కట్టబెట్టారు. ఆ విధంగా సంగం డెయిరీకి రూ.29.95 కోట్ల విలువైన 5 లక్షల కిలోల నెయ్యి సరఫరా కాంట్రాక్టు కట్టబెట్టారు.

☛ ఇంతటి దోపిడీ సాగించేందుకే ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు ముందస్తు కుట్రతోనే తిరుమల లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం చేశారన్నది స్పష్టమవుతోంది. 2024లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే టీటీడీ నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేశారు. 5 లక్షల కిలోల నెయ్యి సరఫరా కోసం టీటీడీ పిలిచిన టెండర్లను సంగం డెయిరీకి కట్టబెట్టాలని నిర్ణయించారు. బిడ్లు దాఖలు చేసేందుకు సానుకూలత వ్యక్తం చేసిన ఇతర డెయిరీల యాజమాన్యాలను ప్రభుత్వ పెద్దలు బెదిరించారన్న ఆరోపణలున్నాయి. అందుకే టీటీడీ మూడు సార్లు టెండర్లు పిలిచినా ఏ డెయిరీ కూడా బిడ్లు దాఖలు చేయలేదని వినిపిస్తోంది. ఈ కారణం సాకుగా చూపి ఆ టెండర్ నోటిఫికేషన్లను టీటీడీ రద్దు చేసింది.

☛ తిరుమల లడ్డూ ప్రసాదం కోసం నెయ్యి సరఫరా అంశంపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో సీబీఐ దర్యాప్తులో కీలక విషయాలు బయటపడ్డాయి. గతంలో తిరస్కరించిన భోలేబాబా డెయిరీ అడ్డదారిలో టీటీడీకి నెయ్యి సరఫరా చేసినట్టు వెల్లడైంది. తమ నెయ్యి ట్యాంకర్లను తిరుపతి జిల్లాలోని పెనుబాకలో ఉన్న వైష్ణవి డెయిరీకి పంపించి... అక్కడ నుంచి తమిళనాడులోని ఏఆర్ డెయిరీ ద్వారా టీటీడీకి సరఫరా చేసినట్టు వెలుగు చూసింది.

☛ టీటీడీ ల్యాబ్ పరీక్షల్లో నాణ్యత లేవని వెల్లడైనా సరే అవే ట్యాంకర్లను కొన్ని రోజుల తరువాత తిరుమలకు పంపినట్టు కూడా వెల్లడైంది. దాంతో ఏఆర్ డెయిరీ, భోలే బాబా డెయిరీ ప్రతినిధులతోపాటు వైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ వినయకాంత్ చద్వాను అరెస్టు చేశారు. 2024లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే ఈ వ్యవహారం బరితెగించి సాగించారు. అంటే ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో అంతా చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే సాగిందన్నది స్పష్టమైంది.

☛ తిరుపతి జిల్లా పెనుబాకలో ఉన్న వైష్ణవి డెయిరీ ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో కీలక పాత్ర పోషించిందని సీబీఐనే నిగ్గు తేల్చింది. అసలు వైష్ణవి డెయిరీకి అంత అనుకూలంగా టీడీపీ కూటమి ప్రభుత్వం ఎందుకు వ్యవహరించిందంటే... వైష్ణవి డెయిరీ టీడీపీ సిండికేట్‌లో సభ్య డెయిరీనే. టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చైర్మన్‌గా ఉన్న గుంటూరు జిల్లాలోని సంగం డెయిరీ, వైష్ణవి డెయిరీ వ్యాపార భాగస్వాములు. ఆ రెండింటి మధ్య దృఢమైన వ్యాపార బంధం ఉందని తాజాగా వెల్లడైంది. వైష్ణవి డెయిరీ వెబ్‌సైటే ఆ విషయాలను పేర్కొనడం గమనార్హం. తిరుపతి జిల్లా పెనుబాకలోని వైష్ణవి డెయిరీ ప్రధాన ద్వారంపై సంగం డెయిరీ ఎంబ్లమ్ కూడా ముద్రించి ఉంది. సంగం డెయిరీ ట్యాంకర్లు వైష్ణవి డెయిరీలోకి వెళ్తున్న వీడియోలు కూడా బయటపడ్డాయి.

☛ చాలా జిల్లాల్లో వైష్ణవి, సంగం డెయిరీలు ఉమ్మడిగా రిటైల్ అవుట్ లెట్లను నిర్వహిస్తున్నాయి. ఇక చంద్రబాబు ప్రభుత్వ హయాంలో సంగం డెయిరీకే టీటీడీ నెయ్యి సరఫరా కాంట్రాక్టులు అడ్డగోలుగా కట్టబెట్టిన వ్యవహారం కూడా వెలుగులోకి వచ్చింది. అంటే గతంలో భోలేబాబా డెయిరీ కల్తీ నెయ్యిని వైష్ణవి డెయిరీ ద్వారా సరఫరా చేశారు. భోలేబాబా డెయిరీ వ్యవహారం బయటపడటంతో ప్రస్తుతం సంగం డెయిరీ ద్వారా కథ నడపించాలని ఎత్తుగడ వేసినట్టు స్పష్టమవుతోంది.

☛ అందుకోసం టీడీపీ కూటమి ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా సాగించిన బాగోతం ఇలా ఉంది... కాగా వైష్ణవి – సంగం డెయిరీల బంధం బయటపడడంతో ఎంబ్లమ్ లు కనపడకుండా వైష్ణవి గేట్ల రంగులు మార్చేయడం గమనార్హం. అంతేకాకుండా రెండు డెయిరీల వెబ్‌సైట్లను కూడా తాత్కాలికంగా నిలుపుదల చేయడాన్ని చూస్తే.. వాటి మధ్య బంధం మరింతగా బట్టబయలైందని స్పష్టమవుతోంది.

ప్రభుత్వ పెద్దల బెదిరింపులకు తలొగ్గిన జాతీయ డెయిరీలు

☛ సంగం డెయిరీకి అనుకూలంగా నాలుగోసారి నోటిఫికేషన్ జారీ చేశారు. సంగం డెయిరీకి అనుకూలంగా నిబంధనలు విధించారు. అయిదేళ్ల అనుభవం ఉండాలి...వార్షిక టర్నోవర్ రూ.100 కోట్లు ఉండాలన్న నిబంధనలే అందుకు తార్కాణం. పోటీలో ఉండకుండా ఇతర డెయిరీలను బెదిరించారు. ముందే రింగ్‌గా ఏర్పడి సంగం డెయిరీకి అనుకూలంగా సిండికేట్ వ్యవహారం నడిపారు.

☛ సంగం డెయిరీకి ఏకపక్షంగా టెండర్లు కట్టబెట్టాలని ప్రభుత్వం మొండి పట్టుదలతో ఉందని జాతీయ డెయిరీ సంస్థలకు అర్థమైంది. కాదని తాము బరిలో ఉంటే తమపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తారని కూడా ఆ డెయిరీల యాజమాన్యాలు భయపడ్డాయి. దాంతో ప్రభుత్వ బెదిరింపులకు తలొగ్గి పోటీ నుంచి తప్పుకున్నాయి. ప్రభుత్వ పెద్దలు ఆదేశించిన ధరకు బిడ్లు దాఖలు చేసి సంగం డెయిరీకి మార్గం సుగమం చేశాయి. ఎంత పక్కాగా కథ నడిపారు అంటే.. బిడ్లు దాఖలు చేసేందుకు గడువు తేదీ 2025, సెప్టెంబరు 4 తో ముగిసిన రెండు రోజుల్లోనే అంటే సెప్టెంబరు 6నే టీటీడీ టెక్నికల్ కమిటీ సభ్యులు సంగం డెయిరీని సందర్శించి సానుకూలంగా నివేదిక సమర్పించారు.

☛ అంటే సంగం డెయిరీకి నెయ్యి సరఫరా కాంట్రాక్టు కట్టబెట్టాలని ముందే నిర్ణయించినట్టు స్పష్టమవుతోంది. కర్ణాటక సహకార పాడి రైతుల ఫెడరేషన్‌ను పక్కనపెట్టేశారు. ఇక జాతీయస్థాయి డెయిరీలు కిలో నెయ్యి రూ.600 చొప్పున సరఫరా చేసేందుకు కోట్ చేశాయి. ముందే నిర్ణయించిన స్క్రిప్ట్ ప్రకారం సంగం డెయిరీ ఒక్క రూపాయి తక్కువకు అంటే కిలో నెయ్యి రూ.599 చొప్పున సరఫరాకు బిడ్ దాఖలు చేసింది. దాంతో సంగం డెయిరీకి 5 లక్షల కిలోల నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఖరారు చేసింది. టీటీడీ పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడు తోపాటు టీటీడీ పాలకమండలి అందుకు ఆమోదముద్ర వేసింది.

ఇందాపూర్ నెయ్యి ధర ఆన్‌లైన్‌లో రూ.529 అని చూపుతున్న దృశ్యం

ఇందాపూర్ డెయిరీ రూపంలో బయటపడ్డ చంద్రబాబు కుట్ర

గుట్టు బయటపడకముందు...



10-2-2026న హెరిటేజ్ వెబ్‌సైట్‌లో హెరిటేజ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌గా ఉన్న ఇందాపూర్ డెయిరీ

గుట్టు బయటపడ్డాక...

15-2-2026న హెరిటేజ్ వెబ్‌సైట్‌లోనే కో-మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్‌గా మారిన ఇందాపూర్ డెయిరీ

'పడితేనే రెండు ఎముకలు విరిగాయి..

కొడితే ఎన్ని ఎముకలు విరిగేవి అధ్యక్షా!'

- డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజుకు ఎముకలు విరగటంపై సీనియర్ ఐపీఎస్ సునీల్‌కుమార్
- రెండు ఎక్స్‌రే రిపోర్టులను సోషల్ మీడియాలో షేర్ చేసి 'కస్టోడియల్ టార్చర్ కథ' అబద్ధమంటూ పోస్టులు

పీవీ సునీల్ కుమార్ తన సోషల్ మీడియా ఖాతా లో పెట్టిన పోస్టు

సాక్షి, అమరావతి: 'కస్టోడియల్ టార్చర్ కథ అబద్ధం. ఆటలో పడిపోతేనే రెండు ఎముకలు విరిగే వ్యక్తిని.. నిజంగా కొట్టి ఉంటే ఎన్ని ఎముకలు విరిగేవి అధ్యక్షా!' అని సీనియర్ ఐపీఎస్ పీవీ సునీల్‌కుమార్ ప్రశ్నించారు. ఆ రెండు ఘటనలకు సంబంధించిన ఎక్స్‌రే కాపీలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేస్తూ ఆయన శుక్రవారం పెట్టిన రెండు వేర్వేరు పోస్టులు వైరల్‌గా మారాయి. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు క్రికెట్ ఆడుతూ పొరపాటున కింద పడటంతో ఆయన చేతి ఎముకలు విరిగాయి. దీంతో ఆయనను హైదరాబాద్ తరలించి ఆస్పత్రిలో వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పీవీ సునీల్‌కుమార్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'రఘురామకృష్ణరాజు పొరపాటున కింద పడితేనే ఆయన చేతి ఎముకలు రెండు విరిగాయి. నిజంగా ఆయన్ని ఆనాడు కస్టడీలో కొట్టి ఉంటే ఎన్ని ఫ్రాక్చర్లు ఉండాలి. అది కూడా ఆయన వర్ణించినంత దారుణంగా కొడితే' అని సునీల్‌కుమార్ ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం క్రికెట్ ఆడుతూ కిందపడటంతో రఘురామ కృష్ణరాజు చేతికి ఫ్రాక్చర్ అయిన ఎక్స్‌రే కాపీని ఆయన పోస్టు చేశారు. అందులో ఆయన చేతి ఎముకలు విరిగిన దృశ్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఇక రఘురామకృష్ణరాజు ఆరోపించినట్టు గతంలో కస్టోడియల్ టార్చర్ అనంతరం వైద్య పరీక్షలు చేసి తీసిన ఎక్స్‌రే కాపీని కూడా పీవీ సునీల్‌కుమార్ సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. తన కాలు ఎముకలు విరిగేలా సీఐడీ పోలీసులు చిత్రహింసలు పెట్టారని ఆయన ఆరోపించిన సంగతి తెలిసిందే. కానీ ఆ ఎక్స్‌రేలో ఆయన కాలు ఎముక విరిగినట్టు ఏమీ లేదు. ఆయన కాలికి ఎటువంటి గాయాలు లేనే లేవన్నది స్పష్టంగా కనిపిస్తోంది. ఆ రెండు ఎక్స్‌రే కాపీలను పక్కపక్కనే పెట్టి పోస్టు చేసి పీవీ సునీల్‌కుమార్ సోషల్ మీడియాలో సంధించిన ప్రశ్నలు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి.

మరింతగా విజృంభిస్తున్న డయేరియా

- శ్రీకాకుళంలో వెలుగులోకి కొత్త కేసులు
- మరిన్ని కాలనీలకు విస్తరించిన డయేరియా
- ఇల్లీసుపురం బీసీ హాస్టల్‌లో ముగ్గురు విద్యార్థులు ఆస్పత్రి పాలు
- అధికారిక గణాంకాల ప్రకారం ఇప్పటికే 158 కేసులు
- మన్యం జిల్లా కురుపాంలో గిరిజన గురుకులానికీ విస్తరించిన వ్యాధి

శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బీసీ హాస్టల్ విద్యార్థి

శ్రీకాకుళం: శ్రీకాకుళం నగరంలో డయేరియా విజృంభణ కొనసాగుతోంది. మరిన్ని కాలనీలలో కొత్త కేసులు వెలుగులోకి వస్తున్నాయి. ఇల్లీసుపురం బీసీ హాస్టల్‌లో ముగ్గురు విద్యార్థులు డయేరియా బారినపడి ఆస్పత్రి పాలయ్యారు. అధికారిక గణాంకాల ప్రకారం ఇప్పటికే 158 కేసులు నమోదవగా.. 47 మంది ఆస్పత్రిల నుంచి డిశ్చార్జి అయ్యారు. కేసులు అదుపులోకి వచ్చాయని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ పరిస్థితి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉంది. నగరంలో కొత్తగా బలగ, డీసీసీబీ కాలనీల్లోనూ డయేరియా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇల్లీసుపురం వెల్లవీధిలోని బీసీ హాస్టల్‌లో బుధవారం సాయంత్రం ముగ్గురు విద్యార్థులు మహమ్మారి బారిన పడ్డారు. వీరిలో ఇద్దరిని డిశ్చార్జి చేయగా.. జి.రాజేష్ అనే విద్యార్థి మాత్రం ఇప్పటికీ రిమ్స్‌లోనే ఉన్నాడు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న సబ్లా మ్యాగీ అనే విద్యార్థిని కూడా డయేరియా బారిన పడి రిమ్స్‌లో చికిత్స పొందుతోంది.

గిరిజన గురుకులం విద్యార్థులకు డయేరియా

కురుపాం: పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మరోసారి డయేరియా కలకలం రేగింది. పలువురు విద్యార్థినులు కడుపు నొప్పి, వాంతులతో ఆస్పత్రిలో చేరడం ఆందోళన కలిగించింది. ఆరో తరగతి విద్యార్థినులు మండంగి హేమలత, కోలక అనసూయ, కొండగొర్రె అనుశ్రీ, ఆరిక ప్రణవి, జుహితా దేవి అస్వస్థతకు గురయ్యారు. కొందరికి డయేరియా లక్షణాలు ఉండటంతో కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు.

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం
1800 2125 9899

మీడియా పాయింట్

చర్చ కోసం ధర్నాలు చేసిందే వైఎస్సార్‌సీపీ..

లడ్డూపై చర్చకు ప్రభుత్వం భయపడిపోతోంది. చైర్మన్‌ను అగౌరవపరిచేలా అధికార పార్టీ సభ్యులు వ్యవహరించారు. చర్చకు మేం పట్టుబడితే పారిపోతున్నామంటూ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు. శ్రీవారి ప్రతిష్టను కాపాడటానికి వైఎస్సార్‌సీపీ ఉద్యమిస్తుంది. – లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ

మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నారు

రాజకీయ స్వార్థం కోసం తిరుమల శ్రీవారిని చంద్రబాబు రాజకీయాల్లోకి లాగారు. ఇందాపూర్ డెయిరీ ముసుగులో హెరిటేజ్‌కి టీటీడీ నిధులు దోచిపెట్టారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేక చంద్రబాబు మతాల పేరుతో రాజకీయాలు మొదలుపెట్టారు. – రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ

శ్రీవారిని రాజకీయాల్లోకి లాగిందే చంద్రబాబు..

హెరిటేజ్ అవినీతి బయటకొస్తుందనే భయంతో స్టేట్‌మెంట్ ఇచ్చేసి తప్పించుకోవాలనే మంత్రి పయ్యావుల కుట్ర పన్నారు. రాజకీయాల కోసం దేవుళ్లను రాజకీయాల్లోకి లాగిన చంద్రబాబు.. తన కుట్రలు బయటపడటంతో సమాధానం చెప్పలేక పారిపోతున్నారు.

– మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్సీ

హెరిటేజ్‌కి టీటీడీ నిధులు దోచిపెట్టారు..

కల్తీనెయ్యి పేరుతో చంద్రబాబు చేసిన కుట్రలన్నీ హెరిటేజ్‌కి టీటీడీ నిధులు దోచిపెట్టారు. ఆధారాలను బయటపెడుతుంటే కూటమి సభ్యులు చర్చ జరగకుండా అడ్డుపడుతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోతోంది. చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి.

– కుంభా రవిబాబు, ఎమ్మెల్సీ

చంద్రబాబు భయపడుతున్నారు..

ప్రభుత్వ తప్పులపై నిలదీస్తుంటే చర్చకు అడ్డుపడుతున్నారు. నిజాలు బయటకొస్తే ప్రజలు చెప్పులతో కొడతారనే భయం పట్టుకుంది. శాసనసభను టీడీపీ కార్యాలయంగా మార్చేశారు. శాసనసభలో మాట్లాడిన చంద్రబాబు, మండలికి రావడానికి భయపడిపోతున్నారు.

– పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ

సభలో గందరగోళం సృష్టిస్తున్నారు..

ఇందాపూర్–హెరిటేజ్ బంధంపై చర్చకు అధికార పార్టీ సభ్యులు అడ్డుపడుతున్నారు. హెరిటేజ్ అవినీతి బాగోతం బయటకు రాకుండా సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ మాట్లాడుతుంటే మైకులు కట్ చేస్తున్నారు. లడ్డూపై చర్చించాలని ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. – ఎంవీ రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ

అక్రమాలకు పాల్పడకపోయుంటే భయం దేనికి?

కల్తీనెయ్యి పేరుతో ఎలాంటి అక్రమాలకు పాల్పడకపోతే చర్చకు రావడానికి ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది? ఇందాపూర్ పేరెత్తితే ప్రభుత్వం ఎందుకు పారిపోతోంది? చంద్రబాబు హయాంలో హిందూ మతానికి జరిగిన ద్రోహం గురించి బయటపెడతామని టీడీపీ భయపడిపోతోంది.

– వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ

లఘు చర్చలో స్టేట్‌మెంట్ ఏంటి?

లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వ్యాఖ్యలకు ప్రభుత్వం ఇప్పటికీ కట్టుబడి ఉందా లేదా చెప్పాలి. మంత్రి పయ్యావుల సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. లఘు చర్చలో స్టేట్‌మెంట్ ఇవ్వడమనేది సభా సంప్రదాయాలకు విరుద్ధం. – కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ

అసెంబ్లీలో చంద్రబాబు కట్టుకథలు..

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలపై చంద్రబాబు ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. సిట్ రిపోర్టు తమకు అనుకూలంగా రాలేదనే ఆవేదన ఆయనలో కనిపిస్తోంది. అసెంబ్లీలో కూడా కట్టుకథలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. అధికార పార్టీలో చర్చకు వచ్చే ధైర్యం లేదు. – బొమ్మి ఇజ్రాయేల్, ఎమ్మెల్సీ

పేపర్లో చూసి మాట్లాడామని ఎలా అంటారు?

ఉన్నత స్థానంలో ఉన్న నాయకులు 'ఎవరో చెప్పారని.. పేపర్లో వచ్చిందని' మాట్లాడటం తప్పు. చంద్రబాబు శ్రీవారి భక్తులను క్షమాపణలు కోరాలి. మార్చి 4న జరిగే చర్చలో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తాం.

– సిపాయి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ

లడ్డూ వివాదం సృష్టించింది చంద్రబాబే..

భక్తుల మనోభావాలను దెబ్బతీసిన చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. రాజకీయ లబ్ధి కోసం ఆయన తప్పుడు ప్రచారం చేశారని మేం ఆధారాలతో సహా నిలదీస్తుంటే ప్రభుత్వం సమాధానం చెప్పుకోలేక పారిపోతోంది. సభలో చర్చ జరగకుండా కూటమి సభ్యులు అడ్డుపడుతున్నారు.

– కవురు శ్రీనివాస్, ఎమ్మెల్సీ

ప్రతిపక్షం గొంతు నొక్కుతున్నారు..

మండలిలో ప్రజాస్వామ్య విలువల పతనం జరుగుతోంది. ప్రజా సమస్యలు చర్చకు రాకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు. అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీన్ని వైఎస్సార్‌సీపీ సహించే ప్రసక్తే లేదు. – వంకా రవీంద్రనాథ్, ఎమ్మెల్సీ

చర్చించే వరకు పోరాటం ఆపం..

హెరిటేజ్‌కి టీటీడీ నిధులు దోచిపెట్టారని ఆధారాలు చూపిస్తే వాటికి సమాధానం చెప్పలేక పారిపోతున్నారు. కల్తీనెయ్యి పేరుతో ఎలాంటి అక్రమాలకు పాల్పడకపోయుంటే ప్రభుత్వం చర్చకు ఎందుకు భయపడుతోంది? ఈ అంశంపై మండలిలో చర్చించే వరకు మా పోరాటం ఆపం.

– డాక్టర్ అలంపూర్ మధుసూదన్, ఎమ్మెల్సీ

చర్చ జరగాల్సిందే

▶ మొదటి పేజీ తరువాయి

వైఎస్సార్‌సీపీ సభ్యులు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. సభను స్తంభింపజేశారు. వాయిదా పడినా సభలోనే రెండుగంటలకు పైగా ఆందోళన చేశారు. అంతకుముందు అసెంబ్లీకి వచ్చే సమయంలో కూడా ఇవే డిమాండ్లతో వైఎస్సార్‌సీపీ సభ్యులు పెద్ద పెట్టున నినాదాలు చేసుకుంటూ ప్రదర్శనగా వచ్చారు. ప్రభుత్వ తీరును ఎండగడుతూ నినాదాలతో హోరెత్తించారు. అసెంబ్లీ వద్ద మండుటెండలోనే ధర్నాకు దిగారు. కాగా సభలో అధికారపక్ష సభ్యుల తీరుపై మండలి చైర్మన్ మోషేన్ రాజు మనస్తాపానికి గురయ్యారు. అధికారపక్షం చర్చకు అడ్డుపడడం విచారకరమని వ్యాఖ్యానించారు. అనుమతిలేకుండా స్టేట్‌మెంట్‌కు సిద్ధపడడం చైర్‌ను అవమానించడమేనని స్పష్టం చేశారు.

చర్చిద్దామంటూనే అధికారపక్షం పలాయనం

తిరుమల లడ్డూకి ఇందాపూర్ డెయిరీ ద్వారా చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు పట్టుబట్టడంతో శాసన మండలి శుక్రవారం వేడెక్కింది. ఈ అంశంపై చర్చించాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆర్.రమేష్‌యాదవ్, కేఆర్‌జే భరత్, సిపాయి సుబ్రమణ్యం ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తిరస్కరించారు. దీంతో చర్చకు పట్టుబడుతూ వైఎస్సార్‌సీపీ సభ్యులు పోడియం ఎక్కి నిరసనకు దిగారు. లడ్డూపై చర్చకు అధికారపక్షం భయపడుతోందని, బీఏసీలో అంగీకరించి ఇప్పుడు ఎందుకు భయపడుతున్నారని వైఎస్సార్‌సీపీ సభ్యులు గట్టిగా నిలదీశారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. మార్చి 4వ తేదీన చర్చిద్దామని, అప్పటికి సరిపోకపోతే ఐదు, ఆరు తేదీల్లో కూడా చర్చిద్దామన్నారు. గురువారం లఘు చర్చ అని చెప్పి అధికారపక్షం భయపడి పారిపోయిందని, స్టేట్‌మెంట్ ఇస్తే సరిపోదని, చర్చ జరపాల్సిందేనని ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ పట్టుబట్టింది. చర్చకు సిద్ధమంటూనే అధికారపక్షం ఎందుకు పారిపోతోందని వైఎస్సార్‌సీపీ సభ్యులు నిలదీశారు. అధికార టీడీపీ సభ్యులు కూడా వెల్‌లోకి వచ్చి వైఎస్సార్‌సీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో

మండలి ప్రాంగణంలో గేటు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు

10:19గంటలకు చైర్మన్ కొద్దిసేపు వాయిదా వేశారు.

రెండు గంటలకు పైగా సభలోనే ఆందోళన..

సభ వాయిదా పడిన అనంతరం కూడా చర్చపై పట్టువీడని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు దాదాపు రెండు గంటలకుపైగా ఆందోళనను కొనసాగించారు. పోడియం ఎదురుగా వెల్‌లో నేలపై కూర్చొని ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ నిరసనను కొనసాగించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, రుహుల్లా, వరుదు కళ్యాణి, కల్పలత, మొండితోక అరుణ్‌కుమార్, ఇసాక్, రమేష్‌యాదవ్, తూమాటి మాధవరావు, పాలవలస విక్రాంత్, వంకా రవీంద్రనాథ్, ఎంవీ రామచంద్రారెడ్డి, ఇజ్రాయేల్, కేఆర్‌జే భరత్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఆందోళన కొనసాగించారు. 'హెరిటేజ్ నెయ్యి కల్తీ.. కూటమి పాలన కల్తీ, లడ్డూపై చర్చకు పారిపోయిన ప్రభుత్వం సిగ్గు సిగ్గు, స్వామివారిని కించపరిచిన ప్రభుత్వం, లడ్డూ చర్చపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం' అంటూ నినాదాలు చేశారు. అనంతరం 12:53 నిముషాలకు మళ్లీ సమావేశమైన సభను బుధవారం నాటికి వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు. మళ్లీ సభ వాయిదా పడిన తర్వాత కూడా పది నిముషాలపాటు వైఎస్సార్‌సీపీ సభ్యులు మండలి వెల్‌లోనే ఆందోళన చేశారు.

వైఎస్సార్‌సీపీ నిరసనతో అట్టుడికిన అసెంబ్లీ ప్రాంతం..

అంతకు ముందు శుక్రవారం ఉదయం శాసన మండలి ప్రారంభ సమయంలో వైఎస్సార్‌సీపీ శాసన మండలి సభ్యులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. తొలుత వారంతా అసెంబ్లీ సమీపంలోని ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవా సాధికారత సంస్థ భవన్ కి ఉదయం 9.50 గంటలకు చేరుకొన్నారు. పెద్ద బ్యానర్లు, ప్లకార్డులు చేత పట్టుకొని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ''టీటీడీ లడ్డూ ప్రసాదం పై చర్చ అంటే భయమెందుకు? .. ఇందాపూర్ పేరుతో హెరిటేజ్ దోపిడీ బయటపడుతుందన్న భయమా? .. టీటీడీలో ఇందాపూర్ పేరుతో హెరిటేజ్ పాత్రపై వెంటనే సభలో చర్చ జరగాలి'' అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. ''ప్రకటన కాదు...చర్చ జరపాలి, లడ్డూపై చర్చ జరిగితే...నిజాలు ప్రజలకు తెలుస్తాయని భయమా ? లడ్డూ అంశంపై చర్చ అంటే..పాలకపక్షానికి భయమెందుకు? చర్చ అంటేనే పారిపోయిన ప్రభుత్వం...సిగ్గు సిగ్గు, చర్చ జరగాలి...హెరిటేజ్ దోపిడీ ప్రజలకు తెలియాలి, చర్చ జరిగితే మీ హెరిటేజ్ దోపిడీ బయటపడుతుందని భయమా ?, దైవం పవిత్రతను దెబ్బతీసి...హెరిటేజ్ దోపిడీకి బాటలు వేసుకుంటారా?'' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బ్యానర్లు, ప్లకార్డులు చేతబట్టుకుని అసెంబ్లీ గేట్ నెంబర్ 4 వరకు ప్రదర్శనగా వచ్చి గేటు వద్ద బైఠాయించారు. ఎమ్మెల్సీల నినాదాలతో అసెంబ్లీ సమీప ప్రాంతం మార్మోగిపోయింది. అనంతరం అక్కడి నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకొంటూ సభ్యులంతా శాసనమండలిలోకి వెళ్లారు.

మండుటెండలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీల ధర్నా

వైఎస్సార్‌సీపీ శాసన మండలి సభ్యులు శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు శాసన మండలి నుంచి ప్రదర్శనగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకొంటూ అసెంబ్లీ గేట్ – 2 వద్దకు వచ్చారు. గేటు బయట రోడ్డుపై మండుటెండలో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా సభ్యులందరూ టీటీడీ లో హెరిటేజ్ పాత్రపై విచారణ జరపాలి, మీ హెరిటేజ్ కోసం దైవం పై నిందలా.. సిగ్గు సిగ్గు, భోలే బాబా వెనుక ఉన్న అలీ బాబా..చంద్ర బాబే, ఇందాపూర్ పేరుతో హెరిటేజ్ దోపిడీ నశించాలి, మీ రాజకీయాల కోసం దైవం పవిత్రతను అవమానించిన చంద్రబాబు... వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలి, భోలే బాబాను తెచ్చింది..హెరిటేజ్ బాబే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్సీల నినాదాలతో అసెంబ్లీ ఆవరణ మార్మోగిపోయింది.

స్టేట్‌మెంట్ ఇచ్చేసి తప్పించుకునే పన్నాగం..

లడ్డూ గురించి చర్చ జరిగితే హెరిటేజ్ అవినీతి బయటకొస్తుందనే భయంతో స్టేట్‌మెంట్ ఇచ్చేసి తప్పించుకోవాలనే పన్నాగానికి మంత్రి పయ్యావుల కేశవ్ తెరదీశారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ విమర్శించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ ''రాజకీయాల కోసం దేవుళ్లను రాజకీయాల్లోకి లాగిన చంద్రబాబు.. తన కుట్రలు బయటకు రావడంతో సమాధానం చెప్పలేక పారిపోతున్నారు. చేసిన తప్పుని అంగీకరించి భక్తులకు సమాధానం చెప్పాల్సిందిపోయి మరింత దిగజారి ప్రవర్తించడం రాష్ట్ర ప్రజలంతా చూశారు.'' అని అరుణ్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ''కలలో కూడా ఎవరూ వినకూడని మాటలతో తిరుమల పవిత్రతను, స్వామి వారి ప్రతిష్టను చంద్రబాబు దిగజార్చాడు. కల్తీ నెయ్యి పేరుతో వైఎస్సార్‌సీపీ మీద నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన చంద్రబాబు, సీబీఐ సిట్ చార్జిషీట్‌తో అడ్డంగా దొరికిపోయాడు. వారి హయాంలో జరిగిన తప్పులకు బాధ్యత తీసుకోకుండా వైఎస్సార్‌సీపీ మీద నిందలు మోపడం సిగ్గుచేటు.'' అని విమర్శించారు.

అనుమతిలేకుండా స్టేట్‌మెంట్.. చైర్‌ను అవమానించడమే..

టీడీపీ సభ్యుల తీరుపై మండలి చైర్మన్ మనస్తాపం

మండలిలో లడ్డూపై చర్చను అధికారపక్షం అడ్డుకోవడం విచారకరమని, తన అనుమతి లేకుండా సభలో ఆర్థిక మంత్రి స్టేట్‌మెంట్ పెట్టేందుకు సిద్ధపడటం చైర్‌ను అవమానించడమేనని మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం మండలి సమావేశం ప్రారంభం కాగానే చైర్మన్ మాట్లాడుతూ.. గురువారం సభలో చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావించి అధికారపక్ష సభ్యుల తీరుపై మనస్తాపం చెందారు. మోషేన్ రాజు ఏమన్నారంటే.. ''నిన్న లడ్డూ ప్రసాదంపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా సభ పునఃప్రారంభమైనప్పుడు క్వశ్చన్ అవర్‌ను డీమ్డ్ చేసిన తర్వాత కూడా అధికార పార్టీ సభ్యులు రూల్స్‌కు విరుద్ధంగా క్వశ్చన్ అవర్‌ను జరిపించాలన్నారు. లడ్డూ ప్రసాదం చర్చను అడ్డుకునే యత్నం చేయడం విచారకరం. అదే సందర్భంలో ఆర్థిక శాఖ మంత్రి నాపై కొన్ని ఆరోపణలు చేశారు. షార్ట్ డిస్కషన్ కోసం జరిపే సన్నాహక చర్యల్లో భాగంగా సెక్రటరీ జనరల్ ఆ సంబంధిత శాఖ ముఖ్య కార్యదర్శికి షార్ట్ డిస్కషన్ టాపిక్‌పై నోట్స్ పంపించారు. ఆ ప్రతిని చూపించి.. నేను అంగీకారం తెలిపిన పత్రంగా నమ్మబలికేందుకు టీడీపీ సభ్యులు యత్నించారు. సభను తప్పుదోవ పట్టించే యత్నం చేశారు. ఇది కూడా కరెక్టు కాదు. ఈ విధంగా అధికార పక్ష సభ్యులే సభలో చర్చను అడ్డుకోవడం మంచి సంప్రదాయం కాదు. సభా గౌరవాన్ని కాపాడాల్సిన ఇరు పక్షాల సభ్యులు సభ గౌరవం పెంచేలా నడుచుకోవాలని తెలియజేస్తున్నా'' అని చైర్మన్ మోషేన్‌రాజు పేర్కొన్నారు. చైర్మన్ మాటలకు అడ్డుతగులుతూ మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. అదే విషయాన్ని ఇంకా పొడిగించి చైర్‌ను అవమానించాలనుకోవడం సరికాదంటూ చైర్మన్ తేల్చిచెప్పారు. ఆ తర్వాత చైర్మన్ అనుమతించడంతో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ప్రతిపక్షం ముందుగా నోటీసు ఇవ్వకపోయినా బీఏసీలో అంగీకరించాం కాబట్టి చర్చకు సిద్ధమయ్యామని, ఆ ముందు రోజునే తమ శాసన సభ్యుడితో నోటీసు ఇప్పించి శాసన సభలో చర్చించామని, అక్కడ జరిగిందే.. మండలిలో జరిగేలా చేశామన్నారు. దీనికి చైర్మన్ స్పందిస్తూ మండలిలో ప్రొసీడింగ్స్ వేరని, స్టేట్‌మెంట్ ఇచ్చాక చర్చ కాదని, చర్చ వేరు స్టేట్‌మెంట్ వేరని స్పష్టం చేశారు. అనంతరం సభను కొద్దిసేపు వాయిదా వేశారు. తర్వాత చైర్మన్ చాంబర్‌కు పలువురు మంత్రులు వెళ్లి మాట్లాడినట్టు సమాచారం. సభలో చైర్మన్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేసినట్టు తెలిసింది. సభలో అధికారపక్షం వ్యవహరించిన తీరు సరికాదని, అందుకే అలా మాట్లాడాల్సి వచ్చిందని మంత్రుల వద్ద చైర్మన్ మళ్లీ తేల్చి చెప్పినట్టు విశ్వసనీయ సమాచారం.

అధికారపక్షం పలాయనమంత్రం

తిరుమల లడ్డూకు ఇందాపూర్ ద్వారా హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చించేందుకు సిద్ధమేనంటూ పైకి గంభీరమైన మాటలు చెబుతున్న అధికారపక్షం తీరా చర్చ సమయానికి పలాయనం చిత్తగిస్తోంది. తిరుమల లడ్డూలో ఇందాపూర్ నెయ్యి సరఫరాపై చర్చకు వైఎస్సార్‌సీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడంతో గత ఐదు రోజులుగా మండలి కార్యకలాపాలు స్థంభించాయి. దీంతో ప్రభుత్వ బిజినెస్ ఆమోదించుకోవడం మెట్టు దిగిన అధికారపక్షం ఈ నెల 26న లడ్డూపై స్వల్పకాలిక చర్చకు సిద్ధమని చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అధ్యక్షతన సోమవారం జరిగిన బీఏసీలో అంగీకరించింది. తీరా గురువారం ప్రశ్నోత్తరాల అనంతరం జరగాల్సిన చర్చ సమయం వచ్చే సరికి అధికార పక్షం మాట మార్చింది. చర్చ కాదు.. ప్రభుత్వం తరపున స్టేట్‌మెంట్ ఇస్తామని మెలికపెట్టింది. నిబంధనలు అంగీకరించవని చైర్మన్ చెప్పినా.. వినని శాసనసభ వ్యవహారాలు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటన చేసిన తర్వాతనే చర్చను మొదలుపెట్టాలని పట్టుబట్టారు. దీంతో చర్చను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించిన చైర్మన్ మోషేన్‌రాజు వైఎస్సార్‌సీపీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడంతో మంత్రి కేశవ్ స్టేట్‌మెంట్‌తో బుల్డోజ్ చేసే ప్రయత్నం చేశారు. ముందుగా మంత్రి స్టేట్‌మెంట్ సరికాదని, చర్చ అంటే సభ్యులు మాట్లాడతారని చైర్మన్ స్పష్టం చేశారు. ఆ స్టేట్‌మెంట్ మీరు అనుమతి ఇచ్చిందేనని మంత్రి కేశవ్ గురువారం సభలో చైర్మన్‌తో ప్రస్తావించారు. అసలు ఆ స్టేట్‌మెంట్ విషయం నాకు తెలియదని, అది సరికాదని చైర్మన్ అభ్యంతరం తెలిపారు. స్టేట్‌మెంట్ అని అధికార టీడీపీ, చర్చ కోసం ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ పట్టుబట్టాయి. గందరగోళ పరిస్థితుల మధ్య గురువారం మండలి చర్చ మధ్యలోనే ఆపి సభను శుక్రవారం నాటికి వాయిదా వేశారు. గురువారం చర్చను ప్రారంభించినందున శుక్రవారం అదే చర్చను కొనసాగించాలని శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ చైర్మన్ మోషేన్‌రాజుకు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్‌కు లేఖ రాశారు. అయినా శుక్రవారం మళ్లీ చర్చకు అవకాశం లేకుండా ఎజెండాలో సైతం పెట్టకుండా నీటిపారుదల అంశాన్ని లఘు చర్చకు పెట్టారు. శుక్రవారం వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడంతో మళ్లీ రగడ రేగింది. గురువారం నాటి సభలో అధికారపక్షం వ్యవహరించిన తీరుపై మనస్తాపం చెందిన చైర్మన్ మోషేన్‌రాజు శుక్రవారం సభ ప్రారంభంకాగానే ముందు రోజు పరిణామాలు సరికాదని తప్పుబట్టారు. చర్చ కోసం మళ్లీ వాయిదా తీర్మానం తిరస్కరించడంతో వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. మండలిలో పలాయనమంత్రం పఠిస్తున్న అధికార టీడీపీ మాత్రం మార్చి 4న చర్చను చేపడతామంటూ మళ్లీ కొత్తరాగం అందుకుంది. మొత్తానికి మండలిలో పరిణామాలు అధికారపక్షానికి చెమటలు పట్టిస్తున్నాయి. ప్రజల్లో పాలకపక్షం పరువును పలచన చేస్తున్నాయి.

కౌలు రైతులు పరిమితులు పెట్టుకోవాలి

- భారీస్థాయిలో సాగు చెయ్యొద్దు
- ఈ సంవత్సరం వర్షపాతం తగ్గనుంది
- శాసనసభలో సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: పంటల సాగులో కౌలు రైతులు పరిమితులు పెట్టుకోవాలని.. భారీస్థాయిలో సాగు చెయ్యొద్దని సీఎం చంద్రబాబునాయుడు సూచించారు. అసెంబ్లీలో శుక్రవారం వ్యవసాయ, గృహ నిర్మాణ పద్దులపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ ఆత్మహత్య చేసుకోవడానికి వీల్లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సంవత్సరం వర్షపాతం తగ్గుతుందన్న అంచనాలున్నాయన్నారు. రాయలసీమలో వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నుల ఉద్యాన పంటల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 2029 నాటికి రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మిస్తామని.. గత ప్రభుత్వంలో పేదల ఇళ్ల నిర్మాణంలో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మాకన్నా రూ.ఆరు వేలు ఎక్కువ ఇచ్చారు..

2014–19 మధ్య తాము మత్స్యకారులకు వేట నిషేధ భృతి రూ.నాలుగు వేలు ఇచ్చామని.. దాన్ని గత ప్రభుత్వం 2019–24 మధ్య రూ.10 వేలు చేశారని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గతేడాది యూరియా కోసం రైతులు ఇబ్బందులుపడ్డారని.. పండించిన ఐదారు పంటలకు మద్దతు ధర దక్కక ఇబ్బందిపడ్డారని ఆయన అంగీకరించారు. ఖరీఫ్‌ను రెండు నెలలు ముందుకు తీసుకురావాలని మంత్రి రైతులకు సూచించారు. అనంతరం.. వ్యవసాయ, మత్స్య, పశు సంవర్థక, గృహ, సమాచార, పౌర సంబంధాల శాఖ పద్దులకు శాసనసభ ఆమోదం తెలిపింది. సభను నాలుగో తేదీకి వాయిదా వేసినట్లు ప్యానల్ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ ప్రకటించారు.

మనం మనం గోదారోళ్లం!

మండలిలో వీర్రాజుతో ఇజ్రాయెల్ సరదా సన్నివేశం

సాక్షి, అమరావతి: మనం మనం గోదారోళ్లం.. అంటూ బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ మాటామంతి ఆకట్టుకుంది. శుక్రవారం శాసన మండలి విరామంలో తిరుమల లడ్డూకు ఇందాపూర్ డెయిరీ నుంచి నెయ్యి సరఫరాపై చర్చకు పట్టుబడుతూ వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆందోళన చేస్తున్న సమయంలో ఈ సన్నివేశం చోటుచేసుకుంది. గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం తానే ఆపినట్టు తెలంగాణ సీఎం రేవంత్ చేసిన ప్రకటనను చంద్రబాబు ఎందుకు ఖండించలేదని, ఆ ప్రాజెక్టును కొనసాగిస్తారో లేదో చెప్పాలంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు సభలో డిమాండ్ చేస్తున్న సమయంలో సోము వీర్రాజుపై ఇజ్రాయెల్ దాడికి యత్నించినట్లు ప్రచారం జరిగింది. శుక్రవారం ఆందోళన చేస్తున్న వైఎస్సార్‌సీపీ సభ్యుల వద్దకు వచ్చిన వీర్రాజుతో అదే అంశాన్ని ఇజ్రాయెల్ నమస్కరిస్తూ ప్రస్తావించారు. వీర్రాజు అన్నా.. నేను మీపై ఎందుకు దాడికి వస్తాను? నిజం చెప్పండి అని అడిగారు. మనం మనం గోదారోళ్లం అన్నా.. మీపై నేనెందుకు దాడికి వస్తానన్నా.. అని వ్యాఖ్యానించారు. దీంతో వీర్రాజు కూడా ప్రతి నమస్కారం చేస్తూ చిరునవ్వుతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సరదా సన్నివేశం అందర్నీ ఆకట్టుకుంది.

కేంద్రమంత్రి మనవాడని చెప్పుకోవడానికి తప్ప.. ఉపయోగం లేదు

- మన రాష్ట్రానికి ఒక్క కొత్త విమాన సర్వీసు కూడా తీసుకురాలేదు
- టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమా

సాక్షి, అమరావతి: 'కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మన పార్టీకి చెందిన వాడే అయినా.. రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం కలగడం లేదు' అని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా ఆరోపించారు. అసెంబ్లీలో శుక్రవారం జీరో అవర్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే బొండా ఉమా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గన్నవరం ఎయిర్‌పోర్టు పేరుకే అంతర్జాతీయ విమానాశ్రయమని, ఇక్కడ నుంచి చెప్పుకోదగ్గ స్థాయిలో విమాన సర్వీసుల్లేవన్నారు. హైదరాబాద్‌కు ఐదు, వైజాగ్‌కు 2, వైఎస్సార్ కడప, కర్నూలుకు వారానికొకటి చొప్పున మొత్తంగా చూస్తే 14 నుంచి 15 సర్వీసులకు మించి లేవన్నారు. దేశంలోని కాశీ, గోవా, షిర్డీ, కోల్‌కతా, జైపూర్, మైసూర్ ప్రాంతాలకే కాదు..దుబాయ్, దోహా వంటి దేశాలకు కూడా ఒక్క సర్వీసు కూడా లేదన్నారు. విజయవాడ, మచిలీపట్నం, ఏలూరు ఎంపీలు ఎన్నిసార్లు లేఖలు రాసినా, వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేసినా మన కేంద్ర మంత్రి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కేంద్ర మంత్రి మనవాడని చెప్పుకోవడమే తప్ప రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదన్నారు. 20 నెలలుగా రాష్ట్రం నుంచి కొత్తగా ఒక్క సర్వీసు కూడా గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రారంభం కాలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కేంద్ర మంత్రిపై ఒత్తిడి తీసుకొచ్చి గన్నవరం ఎయిర్‌పోర్టుకు కొత్త విమాన సర్వీసులు తేవాలని కోరారు.

సభ్యులు లేరు.. సమాధానం ఇచ్చినట్టు భావించండి: స్పీకర్

వైఎస్సార్‌సీపీ హయాంలో ఐదేళ్లలో కల్పించిన మొత్తం ఉద్యోగాల సంఖ్యపై ప్రశ్న

సాక్షి, అమరావతి: కూటమి ప్రభుత్వం పారదర్శక సమాచార పంపిణీకి తూట్లు పొడుస్తోంది. సాక్షాత్తూ చట్టసభల సాక్షిగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. శాసనసభ సభ్యులు అడిగిన ప్రశ్నలకు బాధ్యతాయుతంగా సమాధానం ఇవ్వాల్సిన ప్రభుత్వం 'సభ్యులు సభలో లేరని' సాకును చూపించి సమాధానాలు చెప్పకుండా దాటవేస్తోంది. శుక్రవారం శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, వై.బాలనాగిరెడ్డి 2019–24 వరకు ప్రభుత్వంలో శాశ్వత, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు, 2024 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం కల్పించిన ఉద్యోగ అవకాశాలపై వేసిన ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంది. సభాపతి సైతం సమాధానం ఇచ్చినట్టు భావించాలని ప్రకటించినా.. ప్రభుత్వం ఇచ్చే జవాబు పత్రాల్లో ఎక్కడా ఈ ప్రశ్నకు సమాధానం లేకపోవడం గమనార్హం. వాస్తవానికి 2019–24 మధ్య భారీ సంఖ్యలో ప్రభుత్వం యువతకు శాశ్వత ఉద్యోగాలు కల్పించింది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారానే 1.34 లక్షల మందికి ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. దాదాపు శాశ్వత, అవుట్ సోర్సింగ్ విధానంలో కలిపి 6.38 లక్షల ఉద్యోగాలు కల్పించింది. ఎంఎస్‌ఎంఈల్లో 33 లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పనకు కృషి చేసింది. ఈ విషయాన్ని ఎక్కడ చెప్పాల్సి వస్తోందోనని కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా సమాధానం దాచేసింది. పైగా ఎన్నికల సమయంలో యువతకు నిరుద్యోగభృతి ఇస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత ఎగనామం పెట్టింది. పైగా ఏడాది నాలుగు లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ 'ప్రతిపక్ష సభ్యుల ప్రశ్న'తో ఒట్టిమాటేనని తేలిపోతుందనే భయంతో చట్టసభనే తప్పుదారి పట్టించి అప్రతిష్ట మూటగట్టుకుంది.

Tenth Class English Model Paper

THIRD LANGUAGE - ENGLISH

Class: X **Max. Marks : 100** **Time: 3 hrs 15 min**

Instructions:

1. *The question paper has 37 questions in three sections (A, B & C)*
2. *Answer all the questions on a separate answer book supplied to you.*
3. *15 minutes is allotted exclusively for reading the question paper and 3.00 hours for writing the answers.*
4. *Answer all the questions of SECTION - B (Grammar & Vocabulary) in the same order at one place in your answer book.*

SECTION - A (READING COMPREHENSION)

Questions (1 - 5):

Read the following passage carefully.

"Now we're really going to get some water, woman." The woman who was preparing supper, replied, "Yes, God willing". The older boys were working in the field, while the smaller ones were playing near the house until the woman called to them all, "Come for dinner". It was during the meal that, just as Lencho had predicted, big drops of rain began to fall. In the north-east huge mountains of clouds could be seen approaching. The air was fresh and sweet. The man went out for no other reason than to have the pleasure of feeling the rain on his body, and when he returned he exclaimed, "These aren't raindrops falling from the sky, they are new coins. The big drops are ten cent pieces and the little ones are fives."

(A Letter To God)

Now, answer the following questions **5×2 = 10M**

1. **Why did Lencho go out of the house during the rain?**
2. **What could be seen approaching in the north-east during the meal?**
3. **Who was preparing supper?**
   a) Lencho b) The older boys c) The woman
4. **What were the older boys doing?**
   a) Playing near the house
   b) Working in the field c) Sleeping
5. **How did Lencho describe the raindrops?**
   a) As pearls b) As diamonds c) As new coins

Questions (6-10):

Read the following stanza carefully.

Custard the dragon had big sharp teeth,
And spikes on top of him and scales underneath,
Mouth like a fireplace, chimney for a nose,
And realio, trulio daggers on his toes.
Belinda was as brave as a barrel full of bears,
And Ink and Blink chased lions down the stairs,
Mustard was as brave as a tiger in a rage,
But Custard cried for a nice safe cage

Now, answer the following questions **5×1 = 5M**

6. **What kind of teeth did Custard the dragon have?**
7. **Why did Custard cry, even though the others were brave?**
8. **What was Custard's mouth compared to?**
   a) A cave b) A fireplace c) A tunnel
9. **Who chased lions down the stairs?**
   a) Belinda b) Mustard c) Ink and Blink
10. **What did Custard cry for?**
    a) A sword b) A friend c) A nice safe cage

Questions (11 - 15):

Read the following passage carefully.

Brilliant scientist though he was, Griffin was rather a lawless person. His landlord disliked him and tried to eject him. In revenge Griffin set fire to the house. To get away without being seen he had to remove his clothes. Thus it was that he became a homeless wanderer, without clothes, without money, and quite invisible - until he happened to step in some mud, and left footprints as he walked!

Now choose the right answer **5×1 = 5M**

11. **What kind of person was Griffin despite being a brilliant scientist?**
    a) Lawless b) Honest c) Friendly
12. **Why did Griffin set fire to the house?**
    a) By accident b) To get insurance money
    c) In revenge against his landlord
13. **Why did Griffin remove his clothes?**
    a) They were dirty b) To swim in a river
    c) To avoid being seen
14. **After leaving the house, Griffin became a homeless wanderer without…….**
    a) friends and food b) clothes and money
    c) family and job
15. **How were Griffin's footprints discovered?**
    a) He walked in sand
    b) He stepped in paint
    c) He stepped in mud
16. **Study the following table carefully.**

Now answer the following **5×1 = 5 M**

i. What is the table about ?
ii. How many total marks did Vijay's group score in the English quiz?
iii. In which round did Vijay's group score 17 marks?
   a) Spelling b) Grammar c) Articles
iv. How many marks did Vijay's group score in Synonyms?
   a) 15 b) 16 c) 18
v. Choose the right answer from the following statements
   a) The team should improve their knowledge in articles. b) They got excellent performance in grammar round . c) The team's performance is very poor in Spelling round.

(Question :17)

Read the following passage carefully.

Kavya, a student of Class IX, was known for her self-discipline and commitment. She woke up every morning at 5 a.m., revised her lessons, and prepared a clear plan for the day. While her classmates sometimes postponed their work, Kavya completed her assignments on time and never missed a deadline. She listened carefully in class, took neat notes, and clarified her doubts without hesitation.

Apart from academics, Kavya was equally dedicated to sports and cultural activities. She balanced her studies and hobbies with perfect time management. When exams approached, she did not panic because she had already prepared well in advance. Her teachers appreciated her sincerity, and her friends admired her consistency. Kavya believed that success was not about luck but about regular effort and determination. By the end of the year, she stood first in her class, proving that discipline and commitment always lead to achievement.

Now, arrange the following jumbled sentences into a meaningful order. **5×1 = 5M**

a. She balances her studies and other activities well.
b. She wakes up early and completes her work on time.
c. She stands first in her class because of her hard work.
d. Kavya is a disciplined and committed student of Class IX.
e. She listens carefully in class and studies regularly.

SECTION - B : GRAMMAR & VOCABULARY

18. **Combine the sentences using the relative pronouns in the brackets.** **2M**
    The dog barked loudly. It scared the children a lot. (which)
19. **Change the following sentence into 'passive voice'** **2M**
    Who discovered the wrist watch?
20. **Change the following into Reported Spee** **2M**
    Padma said, "What a beautiful day it is!"
21. **Fill in the blanks with suitable prepositions given in brackets** **2X1=2M**
    (i) One should take care ___ one's health. (of / for / with)
    (ii) I have been teaching English ___ 35 years. (since / for / from)
22. **Edit the following passage.** **4 ×1 = 4M**
    Writing a story creatively required (a) ………….. imagination, clarity, and a sense of purpose. The first step are (b) ………….. to choose an interesting theme or idea that inspires you. It could is (c) ………… based on real experiences, dreams, or completely imaginary situations. Next, create meaningfully(d) ………… characters with unique traits, goals, and emotions.
23. **Fill in the blanks with suitable articles.** **2 × 1 = 2M**
    (i) Scientists discovered ___ new species of insects in the Himalayas.
    (ii) Ashok is ……….. M.B.B.S. student
24. **Change the following into Reported action in the past using 'would/used to'** **2 X 1 = 2M**
    (i) Vani woke up early when she was a student.
    (ii) On rainy days Jessy baked cookies in the kitchen.
25. **Rewrite the sentences into a single sentence using Noun-modifiers.** **2 X1 = 2M**
    (i) Sankar created a painting. The painting was vibrant and abstract.
    (ii) Lakshmi found a kitten. The kitten was tiny and injured.
26. **Give a suitable advice for the situation given below.** **2 X1 = 2M**
    Your little sister, Manisha has a fever but she wants to play outside. Advise her to take rest.
27. **Read the following and write the synonyms of the underlined words, choosing the words from the box .** **4X1=4M**
    Put out, tired, wore, shone, existed, rained
    Kisa Gotami became **weary** (a) and hopeless, and sat down at the wayside watching the lights of the city, as they **flickered (b)** up and were **extinguished** (c) again. At last the darkness of the night reigned (d) everywhere.
28. **Read the following paragraph and write the antonyms of the underlined words.** **4X1=4M**
    The baker made his musical entry (a) on the scene with the 'jhang, jhang' sound of his specially (b) made bamboo staff. One hand supported the basket on his head and the other banged the bamboo on the ground. He would greet the lady of the house with "Good morning" and then place his basket on the vertical (c) bamboo. We kids would be pushed aside with a mild (d) rebuke and the loaves would be delivered to the servant.
29. **Fill in the blanks with the right form of words given in the bracket** **2X1= 2M**
    Valli would stare ………. (a) (wistful, wistfully, wistfulness) at the people who got on or off the bus when it stopped at the street corner. Their faces would kindle in her longings, dreams, and hopes. If one of her friends happened to ride the bus and tried to describe the sights of the town to her, Valli would be too ………… (b) (jealous, jealously, jealousy) to listen
30. **Complete the words with correct prefixes and suffixes given in the brackets.** **2X1=2M**
    (i) Her grief left her ..... (ir / in) rational in the beginning.
    (ii) Even today any person with a jackfruit-like

Continued on next page..

physical appear……… (ence / ance) is easily compared to a baker.

31. Find the wrongly spelt word and write the correct spelling. **2X1=2M**

(i) solitary, comunication , privilege Magazine

(ii) amiable, inauguration , emancipation , beseiged

32. Read the following dictionary entry of the word given below.

Awfully Adv. ***/ˈɔː.fəl.i/*** SYN Very; extremely, In a very bad or unpleasant way. OPP : Slightly, Mildly 1. She was awfully tired after the long journey. 2. The food tasted awfully bitter.

Answer the following questions **2×1 = 2M**

1. What part of speech is the word 'Awfully'
2. Write one antonym of the given word in the dictionary entry.

33. Use the following expressions in sentences of your own. **2X 1 = 2M**

(i) Phrasal Verb : put away

(ii) Idiomatic Expression : break the ice

34. Match the following . **4 X ½ = 2 M**

Part - A		**Part - B**
i) Move up	( )	a. missing home and family very much
ii) Right away	( )	b. obeying and respecting the law
iii) Homesick	( )	c. be promoted
iv) Law-abiding	( )	d. immediately

SECTION - C : CREATIVE EXPRESSION

35 (a) From the lesson 'The Sermon at Benares', you have understood the grief of Kisa Gotami on the loss of her only son. Then she approached Buddha and begged him to save his dead son. She was in grief and could not know what she was asking. Finally, Buddha made her realise that death is common to all. Think that your friend is grieving over his failure to get a job and has become pale and sick. Knowing this, you have approached your friend to console him and also encourage him for future endeavors. Now, write a conversation between you and your friend based on the above-given context. **10M**

OR

(b) In the lesson, = From the Diary of Anne Frank', Anne wrote an essay on the instruction of Mr Keesing, her teacher. Mr Keesing laughed at Anne's clever essay, Anne returned home proudly. Write a diary entry on Anne's thoughts on how humour helped her to overcome a serious situation

36 (a) Last weekend, you had the opportunity to visit a popular hill station with your family. The trip was a refreshing break from your routine, and the natural beauty of the place left you in awe. You spent time trekking, enjoying local delicacies, and relaxing in the serene environment. The cool breeze, picturesque landscapes, and peaceful atmosphere made it a trip to remember. Write an informal letter to your friend, Priya, sharing your experiences from the trip, describing the scenic beauty of the hill station, and expressing how much you wish she could have been there to enjoy it with you. **10M**

OR

(b) You have read the lesson in which Maxwell had an otter as a pet. It is pleasure to have pets. Pets live with us and we feel happy in their company. Now prepare a speech on why and how to rear pet animals and precautions to be taken related to their diet, vaccination, exercising etc .,

37 (a) In the lesson "The Making of a Scientist", Richard Ebright, a curious and hardworking boy, grows up to become a great scientist. His mother supports him by encouraging his interests and giving him books and tools to learn. Now, describe the feelings of Ebright towards his mother's guidance and the importance of curiosity, hard work, and encouragement in a child's success. **10M**

OR

(b) Study the following tree diagram and write a meaningful paragraph.

ANSWERS

1. Lencho went out to feel the rain on his body / to have the pleasure of feeling the rain on his body
2. Huge mountains of clouds could be seen approaching in the north-east.
3. C   4. B   5. C
6. Custard had big sharp teeth.
7. Custard cried for a nice safe cage because he was not as brave as the others and felt afraid.
8. B   9. C   10. C   11. a) Lawless
12. c) In revenge against his landlord
13. c) To avoid being seen   14. b) Clothes and money
15. c) He stepped in mud
16. (i) The table is about the English Quiz Performance by Vijay's team (ii) 80 Marks (iii) b (iv) c (v) a
17.

1	2	3	4	5
d	b	e	a	c

18. The dog barked loudly which scared the children a lot.
19. By whom was the wrist watch discovered?
20. Padma exclaimed that it was a beautiful day.
21. (i) of (ii) for
22. (a) requires (b) is (c) be (d) meaningful
23. (i) a (ii) an
24. (i) Vani used to wake up early when she was a student. (ii) On rainy days Jessy would bake cookies in the kitchen.
25. (i) Sankar created a vibrant and abstract painting. (ii) Lakshmi found a tiny and injured kitten.
26. Manisha, you should take rest as you are suffering from a fever.
27. (a) tired (b) shone (c) put out (d) existed
28. (a) Entry X Exit (b) Specially X Generally (c) Vertical X Horizontal (d) Mild X Severe
29. (a) wistfully (b) jealous
30. (i) irrational (ii) appearance
31. (i) communication (ii) besieged
32. 1. Adverb 2. Slightly, Mildly
33. (i) **Put away :** Please put away your toys after playing. (ii) **Break the ice :** She told a joke to break the ice.
34. (i) c (ii) d (iii) a (iv) b

35. (a) Conversation

I: Hello, my friend. You look very pale and worried. What happened?

Friend: I did not get the job. I worked so hard, but I failed. I feel hopeless.

I: I understand your pain. But please don't lose heart. Failure is common in everyone's life.

Friend: I feel ashamed. I think I am not capable.

I : No, that is not true. Remember the lesson The Sermon at Benares. Just as Kisa Gotami learnt that death is common to all, we must understand that failure is also common to all.

Friend: Do you really think I can succeed one day?

I : Of course. Every successful person has faced failure. This is not the end. It is a new beginning.

Friend: Thank you for encouraging me. I feel better now.

I : Stay confident. Try again with more determination. I am always with you.

OR

(b) Diary Entry

26, February, 2026

Thursday

8.00pm

Dear Kitty,

Today I felt truly happy and proud of myself. Mr Keesing had asked me to write an essay as a punishment for talking too much in class. Instead of feeling upset, I decided to use humour in my writing. I wrote the essay in a funny and clever way. When Mr Keesing read it, he could not control his laughter. His anger disappeared, and he even appreciated my work.

I realised that humour is a powerful tool. It can change a serious situation into a pleasant one. Instead of arguing or feeling sad, I chose to express my thoughts in a light-hearted manner. This not only saved me from further punishment but also made my teacher understand me better. Today I learnt that a smile and a little wit can solve many problems. I returned home proudly, feeling confident and cheerful.

Anne Frank

36 (a) Letter Writing

Nethaji Colony,
26, February, 2026

Dear Priya,

Hope you are doing well. I am very excited to share my wonderful experience from last weekend. I went to a beautiful hill station with my family, and it was truly a refreshing break from our busy routine. The place was full of natural beauty. The green hills, misty mountains, and flowing streams looked like a painting. The cool breeze and fresh air made us feel relaxed and happy. We went trekking in the morning and enjoyed the breathtaking views from the top of the hill. It was such an amazing sight! We also tasted some delicious local delicacies which were very special and unique. In the evenings, we sat quietly and enjoyed the peaceful atmosphere around us. The calm and serene environment made the trip unforgettable.

I missed you a lot during the trip. I truly wish you had been there with me to enjoy the scenic beauty and fun moments. Let us plan a trip together soon. Convey my regards to your parents.

Yours lovingly,
Padma

OR

(b) Script For Speech

Good morning everyone, Today I would like to speak about why and how we should rear pet animals and the precautions we must take. In the lesson Mijbil the Otter, we read how Maxwell loved his pet otter and enjoyed its playful company. Pets truly bring joy, love, and companionship into our lives.

Pets are not just animals; they become part of our family. They reduce our stress, keep us active, and teach us responsibility and kindness. Caring for a pet also helps children develop compassion and discipline. However, rearing a pet is a great responsibility. We must provide proper food according to the animal's age and breed. Clean drinking water should always be available. Vaccination is very important to protect pets from dangerous diseases. Regular visits to a veterinarian ensure that they remain healthy.

Pets also need daily exercise and playtime to stay fit and happy. Clean surroundings and proper hygiene prevent infections. Above all, pets need love, patience, and attention. If we care for them properly, pets will reward us with loyalty and unconditional love.

Thank you everyone for the wonderful opportunity.

37 (a) Description

In the lesson The Making of a Scientist, we learn about Richard H. Ebright, a curious and hardworking boy who later became a successful scientist. From a young age, Ebright was deeply interested in collecting butterflies and learning about science. His mother played a very important role in shaping his future. She encouraged his interests, bought him books, and gave him the tools he needed to explore and experiment.

Ebright must have felt grateful and thankful for his mother's constant guidance and support. He understood that her encouragement gave him confidence and direction. Her patience and motivation helped him turn his curiosity into meaningful scientific research.

This lesson clearly shows that curiosity is the first step towards knowledge. Hard work turns dreams into reality. Encouragement from parents and teachers builds confidence and determination in a child. When curiosity, hard work, and proper guidance come together, a child can achieve great success in life.

B.S.Padmavathy,
SA- English
ZPHS Motakatla,
Annamayya District

సాక్షి బిజినెస్
శనివారం
28-2-2026

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
961	318
81,287	25,179

విదేశీ సూచీలు

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	22,689	▽	189
డోజోన్స్	48,919	▽	580
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,922	△	76
డాక్స్	25,326	△	36
షాంఘై	4,163	△	16
నికాయ్	58,850	△	267

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	థామస్‌కుక్	89.11	92.13
£	బ్రిటన్ పౌండ్	థామస్‌కుక్	120.52	124.92
€	యూరో	థామస్‌కుక్	104.96	108.93
¥	జపాన్ యెన్ (100)	థామస్‌కుక్	47.00	60.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	థామస్‌కుక్	62.16	66.10
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	69.58	73.33
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.36	24.86
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.87	25.13
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.36	14.19

జీడీపీకి కొత్త జోష్!

న్యూ బేస్ ఎఫెక్ట్‌తో పరుగు

- క్యూ3లో వృద్ధి 7.8%గా నమోదు
- పూర్తి ఆర్థిక సంవత్సరానికి 7.6 శాతంగా అంచనా

న్యూఢిల్లీ: తయారీ, సేవల రంగాల రాణింపుతో దేశ జీడీపీ వృద్ధి రేటు డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 7.8 శాతంగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో వృద్ధి రేటు 8.4 శాతంతో పోల్చితే కీలకమైన పండుగల సీజన్‌లో, అది కూడా జీఎస్‌టీ రేట్ల తగ్గింపు తర్వాత వృద్ధి వేగం నిదానించడం గమనార్హం. త్రైమాసికంగా నీరసించినప్పటికీ, 2024–25 సంవత్సరం డిసెంబర్ త్రైమాసికం జీడీపీ వృద్ధి 7.4 శాతంతో పోల్చితే మెరుగుపడింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి రేటు అంచనా 7.4 శాతం నుంచి 7.6 శాతానికి పెరిగింది. ఇప్పటి వరకు జీడీపీ గణాంకాలకు 2011–12 బేస్ సంవత్సరంగా ఉండేది. దీన్ని 2022–23కు మార్చారు. అలాగే, జీఎస్‌టీ, ఈ–వాహన్ పోర్టల్‌పై రిజిస్ట్రేషన్ల డేటా, పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పీఎఫ్ఎంఎస్) డేటాను కొత్తగా జీడీపీ గణనలోకి చేర్చారు. దీంతో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) ఈ వివరాలు విడుదల చేసింది. పాత కాలం నాటి గణనపై విమర్శలకు సమాధానంగా.. ఆర్థిక వ్యవస్థలో కీలకమైన డేటాకు చోటు కల్పిస్తూ, వాస్తవ వృద్ధిని ప్రతిఫలించేలా కేంద్రం సవరణలు తీసుకొచ్చింది.

➤ కొత్త బేస్ సంవత్సరం ఆధారంగా ఈ ఆర్థిక సంవత్సరం క్యూ1 జీడీపీ వృద్ధి అంచనా 7.8% నుంచి 6.7 శాతానికి తగ్గింది.

➤ క్యూ 2 (సెప్టెంబర్ క్వార్టర్) జీడీపీ వృద్ధి అంచనాను పాత బేస్ సంవత్సరం ఆధారంగా 8.2 శాతంగా అంచనా వేయగా, కొత్త బేస్ సంవత్సరం ఆధారంగా 8.4 శాతానికి సవరించారు.

➤ 2025–26లో రియల్ జీడీపీ (స్థిర ధరల వద్ద) రూ.322.58 లక్షల కోట్లుగా ఉంటుంది. 2024–25 అంచనా రూ.299.89 లక్షల కోట్లతో పోల్చితే వృద్ధి రేటు 7.6%గా ఉంటుంది. 2025–26 సంవత్సరం నామినల్ జీడీపీ వృద్ధి 8.6 శాతంగా ఉంటుంది.

➤ కొత్త బేస్ సంవత్సరం ఆధారంగా 2023–24లో రియల్ జీడీపీ 7.2 శాతం, 2024–25లో 7.1 శాతానికి సవరించారు.

➤ తయారీ రంగం 2025–26లో డబుల్ డిజిట్ వృద్ధిని సాధిస్తుంది. వాణిజ్యం, రిపెయిర్, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ సేవలు, స్టోరేజ్ రంగాల్లో వృద్ధి 10.1 శాతంగా ఉంటుంది.

అంచనాలను మించే..

జీడీపీ వృద్ధి గణాంకాలు తమ అంచనాలకు మించి ఉన్నట్టు ఇక్రా ముఖ్య ఆర్థికవేత్త అదితి నాయర్ పేర్కొన్నారు. 'వ్యవసాయం, మైనింగ్, విద్యుత్, నిర్మాణ రంగాల వల్లే జీడీపీ వృద్ధి మోస్తరు స్థాయికి పరిమితమైంది. తయారీ జీవీఏ మాత్రం వరుసగా ఐదో త్రైమాసికంలోనూ డబుల్ డిజిట్ వృద్ధి చెందింది. సేవల రంగం జీవీఏ వృద్ధి 7 త్రైమాసికాల గరిష్ట స్థాయి అయిన 9.5%కి మెరుగుపడింది. అంతక్రితం త్రైమాసికంలో (సెప్టెంబర్ క్వార్టర్) ఇది 9.3%గా ఉంది' అని నాయర్ వివరించారు.

4 ట్రిలియన్ డాలర్లు దాటుతుంది..

వచ్చే ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి **అంచనాలను** కొత్త సిరీస్ ఆధారంగా, 20 **బేసిస్ పాయింట్లు** పెంచి (0.20 శాతం) **7–7.4 శాతానికి** సవరించినట్టు.. జీడీపీ 4 **ట్రిలియన్ డాలర్ల** మార్కును అధిగమిస్తుందని **కేంద్ర ప్రభుత్వ** ముఖ్య ఆర్థిక సలహాదారు **వి.అనంత నాగేశ్వరన్** తెలిపారు. 2026–27 **ఆర్థిక సర్వేలో** 6.8–7.2%గా అంచనా **వేయడం** గమనార్హం. నామినల్ **జీడీపీ** వృద్ధి 11 శాతానికి చేరుకో **వచ్చ**న్నారు. గత మూడేళ్లలో **తల**సరి ఆదాయం వాస్తవంగా 6.3–6.4 శాతం పెరిగిందని.. అదే నామమాత్ర ప్రమాణంలో 3% కంటే ఎక్కువే ఉంటుందన్నారు. **గణాంకాలు,** ప్రణాళికల అమలు శాఖ కార్యదర్శి సౌరబ్ గార్గ్ మాట్లాడుతూ.. జీడీపీ గణనలోకి డేటా వనరులను పెంచడం వల్లే బేస్ సంవత్సరాన్ని 2022–23కు మార్చాల్సి వచ్చినట్టు వివరించారు. ఆర్థిక వ్యవస్థలో గత పదేళ్లలో ఎన్నో నిర్మాణాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, డిజిటల్ ఆర్థిక లావాదేవీలు గణనీయంగా పెరిగాయని, దీంతో ఎన్నో డేటా వనరులు అందుబాటులోకి వచ్చినట్టు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.3 శాతంగా ఉండొచ్చన్నారు.

గిఫ్ట్ సిటీలో తొలి ఐపీవో

- ఎక్స్‌ఈడీ ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ రెడీ
- ధరల శ్రేణి షేరుకి 10–10.5 డాలర్లు

న్యూఢిల్లీ: దేశీయంగా ఏర్పాటైన ఐఎఫ్ఎస్‌సీ.. గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్‌సిటీ(గిఫ్ట్ సిటీ) ద్వారా ఎక్స్‌ఈడీ ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ తొలిసారి పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఎగ్జిక్యూటివ్ లెర్నింగ్ సొల్యూషన్లు అందించే కంపెనీ ఇందుకు షేరుకి 10–10.5 డాలర్ల ధరల శ్రేణి నిర్ణయించింది. పబ్లిక్ ఇష్యూ మార్చి 6న ప్రారంభమై 18న ముగియనుంది. తద్వారా 1.2 కోట్ల డాలర్లు సమీకరించే యోచనలో ఉంది. వెరసి ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ(ఐఎఫ్ఎస్‌సీఏ) మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటైన గిఫ్ట్ సిటీ ద్వారా తొలి ఐపీవో వెలువడనుంది. ఈ మార్గదర్శకాల ప్రకారం అర్హతగల ఎన్ఆర్ఐసహా విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు, సంస్థాగత ఇన్వెస్టర్లు, అనుమతిగల ఇతర విదేశీ ఇన్వెస్టర్లు ఇష్యూకి దరఖాస్తు చేసుకునేందుకు వీలుంటుంది. గ్లోబల్ ప్రోగ్రామ్ విస్తరణ, లోతైన యూనివర్సిటీ భాగస్వామ్యాలు, కీలక మార్కెట్లలో డెలివరీ సామర్థ్యాలపై పెట్టుబడుల కోసం నిధుల సమీకరణ చేపడుతున్నట్లు ఎక్స్‌ఈడీ వ్యవస్థాపకుడు, ఎండీ జాన్ కలెలిల్ పేర్కొన్నారు. ఐఎఫ్ఎస్‌సీ ఎకోసిస్టిమ్‌కు తాజా ఐపీవో చెప్పుకోదగ్గ మైలురాయిగా నిలవనున్నట్లు ఎన్ఎస్ఈ ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజ్ (ఐఎక్స్) ఎండీ, సీఈవో వి.బాలసుబ్రమణ్యం తెలియజేశారు. దీంతో అంతర్జాతీయ దృష్టిగల కంపెనీలు విదేశాలలో పెట్టుబడుల సమీకరణకు తగిన ప్లాట్‌ఫామ్‌గా గిఫ్ట్ సిటీని గుర్తించనున్నట్లు అభిప్రాయపడ్డారు.

అమ్మకాల సునామీ

- పశ్చిమాసియాలో తారస్థాయికి యుద్ధ ఉద్రిక్తత
- ఈక్విటీ మార్కెట్లను వీడని 'ఏఐ' ఎఫెక్ట్
- 82 వేలదిగువకు సెన్సెక్స్.. 961 పాయింట్లు డౌన్
- 318 పాయింట్లు పడిన నిఫ్టీ.. 25,200 కిందికి
- ఒక్కరోజులో ఇన్వెస్టర్లకు 4.98 లక్షల కోట్ల నష్టం

ముంబై: అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరడంతో శుక్రవారం ఈక్విటీ మార్కెట్లు నేలచూపులు చూశాయి. అమెరికా–ఇరాన్‌ల మధ్య జరుగుతున్న అణు ఒప్పంద చర్చల్లో ఎలాంటి పురోగతి లేకపోవడంతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మునుపెన్నడూ లేనంతగా వేడెక్కింది. మరోవైపు కృత్రిమ మేధ ఆందోళనతో సెంటిమెంట్ మరింత బలహీనపడింది. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్ 1% పైగా నష్టపోయింది. సెన్సెక్స్ 961 పాయింట్లు పతనమై 82,000 స్థాయి దిగువన 81,287 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 318 పాయింట్లు కోల్పోయి 25,179 వద్ద నిలిచింది. విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు, రూపాయి బలహీన అంశాలు సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీశాయి. ప్రపంచ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో ప్రారంభం నుంచి ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూపారు. ట్రేడింగ్ చివర్లో అమ్మకాల తీవ్రత మరింత పెరగడంతో సెన్సెక్స్ 1,089 పాయింట్లు పతనమై 81,159 వద్ద, నిఫ్టీ 356 పాయింట్లు క్షీణించి 25,141 వద్ద ఇంట్రాడే కనిష్టాలు నమోదు చేశాయి.

నష్టాల్లో అంతర్జాతీయ మార్కెట్లు: ఆసియాలో దక్షిణ కొరియా 1.01%, హాంగ్‌కాంగ్ 1.01%, థాయ్‌లాండ్ 1.5% పతనమయ్యాయి. యూరప్‌లో జర్మనీ డాక్స్, ఫ్రాన్స్ సీఏసీ ఇండెక్సులు 0.50%కి పైగా నష్టపోయాయి. బ్రిటన్ ఎఫ్‌టీఎస్‌ఈ ఇండెక్స్ 0.22% పెరిగింది. టెక్ షేర్ల పతనం కొనసాగడంతో గురువారం అమెరికా మార్కెట్లు 1% పతనమయ్యాయి. శుక్రవారం అరశాతానికి పైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

➜ ఐటీ షేర్లకు మాత్రమే కొనుగోళ్ల మద్దతు లభించింది. ఆటో, ఎఫ్ఎంసీజీ, ఫార్మా షేర్లలో పెద్ద ఎత్తున లాభాల స్వీకరణ చోటు చేసుకుంది. బీఎస్ఈలో రంగాల వారీ ఇండెక్సుల్లో రియల్టీ 2.25%, టెలికం 1.83%, ఆటో 1.8%, మెటల్ 1.57% నష్టపోయాయి

➜ సెన్సెక్స్ సూచీలో హెచ్‌సీఎల్ టెక్ (1.22%), ట్రెంట్ (1.10%), ఇన్ఫోసిస్ (0.82%), ఎటర్నల్ (0.2%), ఎన్‌టీపీసీ(0.01%) మాత్రమే లాభపడ్డాయి. మిగిలిన 25 షేర్లూ నష్టపోయాయి. సన్‌ఫార్మా(–2.61%), భారతీ ఎయిర్‌టెల్ (–2.53%), ఎంఅండ్ఎం(–2.42%), బజాజ్ ఫిన్‌సర్వ్ (–2.38%), ఇండిగో(–2.32%) నష్టపోయాయి.

➜ శుక్రవారం ఒక్కరోజే రూ.4.98 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. దీంతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలోని కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.463.50 లక్షల కోట్లకు దిగివచ్చింది.

ఫెర్టిలిటీ సేవల సంస్థ గౌడియం ఐవీఎఫ్ అండ్ విమెన్ హెల్త్ లిమిటెడ్ లిస్టింగ్ అంతంత మాత్రపు లాభాలు పంచింది. బీఎస్ఈలో ఇష్యూ ధర (రూ.79)తో పోలిస్తే 5% ప్రీమియంతో రూ.83 వద్ద లిస్టయ్యింది. ఇంట్రాడేలో 10% ర్యాలీ చేసి రూ.87 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. లాభాల స్వీకరణతో చివరికి 2% పెరిగి రూ.80.50 వద్ద ముగిసింది.

విశాల్ మెగా మార్ట్‌లో వాటా విక్రయం

డీల్ విలువ రూ. 7,636 కోట్లు

సూపర్ మార్కెట్ చైన్ కంపెనీ విశాల్ మెగా మార్ట్‌లో సమయత్‌సర్వీసెస్ తాజాగా 14 శాతం వాటా విక్రయించింది. పీఈ దిగ్గజం కేదార క్యాపిటల్, స్విట్జర్లాండ్ కంపెనీ పార్ట్‌నర్స్ గ్రూప్ ఏర్పాటు చేసిన ఎస్‌పీవీ ఇది. షేరుకి రూ. 117 సగటు ధరలో 13.96 శాతం వాటాకు సమానమైన 65.25 కోట్ల షేర్లను అమ్మివేసింది. వీటి విలువ దాదాపు రూ. 7,636 కోట్లుకాగా.. విశాల్‌లో సమయత్ వాటా 54.09 శాతం నుంచి 40.13 శాతానికి దిగివచ్చింది. ఈ నేపథ్యంలో విశాల్ మెగా మార్ట్ షేరు ఎన్ఎస్ఈలో 8 శాతం పతనమై రూ. 118 వద్ద ముగిసింది.

ట్రూజాన్ సోలార్ రూ. 650 కోట్ల ఆదాయ లక్ష్యం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: సౌర విద్యుత్ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో కార్యకలాపాలను గణనీయంగా విస్తరిస్తున్నట్లు ట్రూజాన్ సోలార్ పేరిట సౌర విద్యుదుత్పత్తుల సేవలందించే సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ వ్యవస్థాపకుడు సీహెచ్ భవానీ సురేష్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ. 300–350 కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో దీనికి రెట్టింపు స్థాయిలో రూ. 600–650 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్, కమర్షియల్ తదితర విభాగాల్లో 10,000కు పైగా రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్స్ చేసినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం 600 మంది పైగా సిబ్బందితో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు 5 రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నామని సురేష్ తెలిపారు. వచ్చే నాలుగైదు నెలల్లో తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్ తదితర 4 రాష్ట్రాలకు విస్తరిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు దాదాపు రూ. 80 కోట్లు ఇన్వెస్ట్ చేశామన్నారు.

సాక్షి స్పోర్ట్స్

రింకూ సింగ్‌కు పితృవియోగం

అలీగఢ్: టి20 వరల్డ్ కప్‌లో భారత జట్టులో సభ్యుడిగా ఉన్న రింకూ సింగ్ శుక్రవారం తన తండ్రిని కోల్పోయాడు. రింకూ తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో కన్నుమూశారు. చాలా కాలంగా ఆయన కాలేయ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో ఈ నెల 21న ఆస్పత్రిలో చేర్పించగా అప్పటి నుంచి చికిత్స కొనసాగుతోంది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్ ముగిసిన తర్వాత తండ్రిని చూసేందుకు జట్టును వీడిన రింకూ ఆ తర్వాత మళ్లీ తిరిగొచ్చి టీమ్‌తో కలిశాడు. గత నాలుగు రోజులుగా వెంటిలేటర్‌పై ఉన్న ఖాన్‌చంద్ మృతితో చెన్నై నుంచి వెంటనే స్వస్థలం చేరుకున్న రింకూ తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తూ కుటుంబాన్ని పోషించిన ఖాన్‌చంద్... ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటూనే కొడుకు క్రికెటర్ కావాలనే స్వప్నాన్ని పూర్తి చేసేందుకు శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

హర్మన్‌ప్రీత్

ప్రతీక

వన్డే సిరీస్ చేజారె...

- రెండో మ్యాచ్‌లోనూ భారత మహిళల జట్టు ఓటమి
- సెంచరీతో ఆస్ట్రేలియాను గెలిపించిన జార్జియా వోల్

జార్జియా వోల్

హోబర్ట్: మిడిలార్డర్‌లో తడబాటు... పసలేని బౌలింగ్... వెరసి ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత మహిళల జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే చేజార్చుకుంది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో ఆస్ట్రేలియా జట్టు ఐదు వికెట్ల తేడాతో భారత్‌పై నెగ్గి సిరీస్‌ను 2–0తో సొంతం చేసుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 251 పరుగులు చేసింది. ప్రతీక రావల్, హర్మన్‌ప్రీత్ అర్ధ సెంచరీలు చేశారు. అనంతరం ఆస్ట్రేలియా ఆడుతూ పాడుతూ 36.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 252 పరుగులు చేసి గెలిచింది. వన్‌డౌన్ బ్యాటర్ జార్జియా వోల్ (82 బంతుల్లో 101; 13 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో కదంతొక్కగా... ఓపెనర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (62 బంతుల్లో 80; 11 ఫోర్లు, 1 సిక్స్) కూడా దూకుడుగా ఆడింది. వోల్, లిచ్‌ఫీల్డ్ రెండో వికెట్‌కు 119 పరుగులు జత చేశారు. లిచ్‌ఫీల్డ్ అవుటయ్యాక బెత్ మూనీ (34 బంతుల్లో 31; 5 ఫోర్లు)తో కలిసి వోల్ మూడో వికెట్‌కు 82 పరుగులు జోడించింది. అంతకుముందు ఓపెనర్లు ప్రతీక రావల్ (81 బంతుల్లో 52; 6 ఫోర్లు), స్మృతి మంధాన (37 బంతుల్లో 31; 4 ఫోర్లు) తొలి వికెట్‌కు 78 పరుగులు జతచేసి భారత్‌కు శుభారంభం అందించారు. స్మృతి అవుటయ్యాక జెమీమాతో కలిసి ప్రతీక భారత స్కోరు బోర్డును ముందుకు నడిపించింది. టీమిండియా 98/1తో పటిష్టంగా కనిపిస్తున్న దశలో ఐదు పరుగుల తేడాలో జెమీమా, ప్రతీక, దీప్తి శర్మ పెవిలియన్ చేరడంతో భారత్ కష్టాల్లో పడింది. ఈ దశలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (70 బంతుల్లో 54; 2 ఫోర్లు, 1 సిక్స్) లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సహకారంతో భారత్ స్కోరును 200 పరుగులు దాటించింది. చివర్లో కాశ్వీ గౌతమ్, క్రాంతి గౌడ్, వైష్ణవి శర్మ ధాటిగా ఆడటంతో భారత్ గౌరవప్రద స్కోరు సాధించింది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆసీస్ ఐదో ఓవర్లోనే కెప్టెన్ అలీసా హీలీ (6) వికెట్ కోల్పోయింది. అయితే లిచ్‌ఫీల్డ్, వోల్ భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి చకచకా పరుగులు సాధించి ఆసీస్‌ను లక్ష్యంవైపు నడిపించారు. జార్జియా వోల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. సిరీస్‌లోని చివరిదైన మూడో వన్డే ఆదివారం హోబర్ట్‌లోనే జరుగుతుంది. అంతకుముందు టి20 సిరీస్‌ను భారత్ 2–1తో దక్కించుకోగా... రెండు జట్ల మధ్య ఏకైక టెస్టు మార్చి 6 నుంచి పెర్త్‌లో జరుగుతుంది.

158 ఎడంచేతి వాటం స్పిన్నర్ వైష్ణవి శర్మ భారత్ తరఫున వన్డేల్లో అరంగేట్రం చేసింది. ఇప్పటికే ఐదు అంతర్జాతీయ టి20 మ్యాచ్‌లు ఆడిన వైష్ణవి భారత్ తరఫున వన్డేల్లో బరిలోకి దిగిన 158వ ప్లేయర్‌గా గుర్తింపు పొందింది.

ఇంగ్లండ్ హ్యాట్రిక్

'సూపర్-8'లో మూడో గెలుపు • 4 వికెట్లతో ఓడిన న్యూజిలాండ్ • విల్ జాక్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శన

విల్ జాక్స్

కొలంబో: న్యూజిలాండ్‌తో 'సూపర్ ఎయిట్స్' మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయానికి చివరి 3 ఓవర్లలో 43 పరుగులు కావాలి. స్పిన్‌కు బాగా అనుకూలిస్తూ బ్యాటింగ్‌కు కష్టంగా మారిన పిచ్‌పై ఇది అంత సులువు కాదనిపించింది. కానీ ఫిలిప్స్ వేసిన 18వ ఓవర్లో జాక్స్, రేహాన్ కలిసి 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో సహా 22 పరుగులు రాబట్టి లెక్కను సులువు చేశారు. తర్వాతి 9 బంతుల్లో మరో 22 పరుగులు సాధించి మ్యాచ్‌ను ముగించారు. దాంతో 'సూపర్ ఎయిట్స్'లో ఆడిన మూడు మ్యాచ్‌లూ గెలిచి ఇంగ్లండ్ అగ్రస్థానంతో ముగించగా... గెలిస్తే నేరుగా సెమీస్ చేరే అవకాశాన్ని కివీస్ పోగొట్టుకుంది. శుక్రవారం జరిగిన పోరులో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (28 బంతుల్లో 39; 4 ఫోర్లు, 1 సిక్స్), టిమ్ సీఫెర్ట్ (25 బంతుల్లో 35; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు. అనంతరం ఇంగ్లండ్ 19.3 ఓవర్లలో 6 వికెట్లకు 161 పరుగులు చేసి గెలిచింది. టామ్ బాంటన్ (24 బంతుల్లో 33; 3 ఫోర్లు, 1 సిక్స్), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' విల్ జాక్స్ (18 బంతుల్లో 32 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) కీలక ప్రదర్శన కనబర్చారు.

ఓపెనర్లు మినహా...

తొలి వికెట్‌కు 42 బంతుల్లోనే 64 పరుగులు జోడించి ఓపెనర్లు సీఫెర్ట్, ఫిన్ అలెన్ (19 బంతుల్లో 29; 3 సిక్స్‌లు) కివీస్‌కు శుభారంభం అందించారు. ఆర్చర్ ఓవర్లో సీఫెర్ట్ వరుసగా 4, 4, 6 బాదడంతో పవర్‌ప్లేలో జట్టు 54 పరుగులు చేసింది. అయితే రెండు పరుగుల వ్యవధిలో ఓపెనర్లు వెనుదిరగ్గా, తర్వాతి బ్యాటర్లలో ఫిలిప్స్ ఒక్కడే చెప్పుకోదగ్గ పరుగులు సాధించాడు. ఇతర బ్యాటర్లంతా విఫలం కావడంతో న్యూజిలాండ్ తక్కువ స్కోరుకే పరిమితమైంది. తొలి వరల్డ్ కప్ మ్యాచ్ ఆడిన రేహన్ అహ్మద్ తన తొలి బంతికే రచిన్ రవీంద్ర (11)ను అవుట్ చేయడంతో జట్టు పతనం మొదలైంది. 38 పరుగుల వ్యవధిలో కివీస్ మిడిలార్డర్‌లో నాలుగు వికెట్లు కోల్పోయింది. ఆఖరి నాలుగు ఓవర్లలో జట్టు 27 పరుగులు మాత్రమే చేయగలిగింది.



న్యూజిలాండ్ కెప్టెన్ సాంట్నర్

సమష్టి ప్రదర్శన...

ఛేదనలో ఇంగ్లండ్ ఓపెనర్లు సాల్ట్ (2), బట్లర్ (0) మరోసారి విఫలమయ్యారు. అయితే ఆ తర్వాత హ్యారీ బ్రూక్ (24 బంతుల్లో 26; 3 ఫోర్లు, 1 సిక్స్), బెతెల్ (16 బంతుల్లో 21; 4 ఫోర్లు) కలిసి కీలక పరుగులు జోడించారు. వీరిద్దరి తర్వాత బాంటన్ బాధ్యత తీసుకోగా, స్యామ్ కరన్ (22 బంతుల్లో 24; 2 ఫోర్లు, 1 సిక్స్) అండగా నిలిచాడు. అయితే ఈ ఇద్దరినీ కూడా తక్కువ వ్యవధిలో అవుట్ చేసి కివీస్ విజయంపై ఆశలు పెంచుకుంది. కానీ జాక్స్, రేహాన్ అహ్మద్ (7 బంతుల్లో 19 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్స్‌లు) కలిసి అంతా మార్చేశారు. 16 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో అభేద్యంగా 44 పరుగులు జోడించి జట్టును గెలిపించారు.

స్వదేశానికి మ్యాట్ హెన్రీ...

కొలంబో: న్యూజిలాండ్ ప్రధాన పేస్ బౌలర్ మ్యాట్ హెన్రీ వ్యక్తిగత కారణాలతో స్వదేశానికి పయనమయ్యాడు. తన భార్య హాలీ రెండో బిడ్డకు జన్మనివ్వనుండటంతో ఆ సమయంలో కుటుంబంతో ఉండేందుకు హెన్రీ ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఇంగ్లండ్‌తో మ్యాచ్ తర్వాత అతను న్యూజిలాండ్‌కు బయల్దేరాడు. జట్టు హెడ్ కోచ్ రాబ్ వాల్టర్ ఈ విషయాన్ని వెల్లడించాడు. నేడు జరిగే పాక్, శ్రీలంక మ్యాచ్ ఫలితం తర్వాత కివీస్ సెమీస్‌కు చేరితే హెన్రీ మళ్లీ తిరిగి వచ్చి జట్టుతో కలుస్తాడు.

'సూపర్-8' గ్రూప్-2 పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	రద్దు	పా	నె.ర.రే
ఇంగ్లండ్	3	3	0	0	6	1.096
న్యూజిలాండ్	3	1	1	1	3	1.390
పాకిస్తాన్	2	0	1	1	1	-0.461
శ్రీలంక	2	0	2	0	0	-2.800

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

పాక్ సెమీస్ చేరాలంటే...

నేడు పాకిస్తాన్, శ్రీలంక మధ్య జరిగే 'గ్రూప్-2' సూపర్-8 మ్యాచ్ మూడో సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేస్తుంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక గెలిస్తే న్యూజిలాండ్ సెమీఫైనల్ చేరుకుంటుంది. పాకిస్తాన్ సెమీస్ చేరాలంటే మ్యాచ్‌లో గెలవడంతో పాటు రన్‌రేట్‌లో కూడా కివీస్‌ను వెనక్కి నెట్టాల్సి ఉంటుంది. పాక్ ముందుగా బ్యాటింగ్ చేస్తే కనీసం 64 పరుగుల తేడాతో గెలవాలి లేదా శ్రీలంక నిర్దేశించిన లక్ష్యాన్ని 13.1 ఓవర్లలో ఛేదించాల్సి ఉంటుంది.

టి20 ప్రపంచకప్‌లో నేడు

శ్రీలంక X పాకిస్తాన్

వేదిక: పల్లెకెలె, రాత్రి 7 గంటల నుంచి

స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

స్కోరు వివరాలు

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: సీఫెర్ట్ (స్టంప్డ్) బట్లర్ (బి) రషీద్ 35; అలెన్ (సి) బెతెల్ (బి) జాక్స్ 29; రచిన్ (సి) బెతెల్ (బి) రేహాన్ 11; ఫిలిప్స్ (బి) జాక్స్ 39; చాప్‌మన్ (స్టంప్డ్) బట్లర్ (బి) రషీద్ 15; మిచెల్ (సి) జాక్స్ (బి) డాసన్ 3; సాంట్నర్ (నాటౌట్) 9; మెక్‌కోన్‌కీ (బి) రేహాన్ 14; హెన్రీ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 159. వికెట్ల పతనం:** 1-64, 2-66, 3-97, 4-123, 5-133, 6-135, 7-152. **బౌలింగ్:** ఆర్చర్ 3-1-24-0, డాసన్ 4-0-32-1, కరన్ 1-0-10-0, రషీద్ 4-0-28-2, జాక్స్ 4-0-23-2, బెతెల్ 1-0-13-0, రేహాన్ 3-0-28-2.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: సాల్ట్ (సి) సీఫెర్ట్ (బి) హెన్రీ 2; బట్లర్ (సి) సీఫెర్ట్ (బి) ఫెర్గూసన్ 0; బ్రూక్ (సి) మిచెల్ (బి) ఫిలిప్స్ 26; బెతెల్ (సి) ఫిలిప్స్ (బి) రచిన్ 21; బాంటన్ (సి) చాప్‌మన్ (బి) రచిన్ 33; కరన్ (సి) ఫిలిప్స్ (బి) రచిన్ 24; జాక్స్ (నాటౌట్) 32; రేహాన్ (నాటౌట్) 19; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (19.3 ఓవర్లలో 6 వికెట్లకు) 161. వికెట్ల పతనం:** 1-2, 2-2, 3-50, 4-58, 5-100, 6-117. **బౌలింగ్:** హెన్రీ 2.3-0-19-1, ఫెర్గూసన్ 2-0-14-1, సాంట్నర్ 4-0-29-0, మెక్‌కోన్‌కీ 1-0-13-0, ఫిలిప్స్ 4-0-43-1, రచిన్ 4-0-19-3, సోధి 2-0-21-0.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

వేషధారణే కాదు... వ్యక్తిత్వమూ ముఖ్యమే

నలుగురిలో ప్రత్యేకంగా కనిపించాలనుకోవడం అనేది కేవలం బాహ్య సౌందర్యం మీద మాత్రమే ఆధారపడి ఉండదు. మనం ఇతరులతో ప్రవర్తించే తీరులోనూ ఉంటుంది. ఒక చిన్న నవ్వు, ఒక చిన్న పలకరింపు చాలు.. మనల్ని అందరిలో ప్రత్యేకంగా నిలబెడతాయి. మీపై గౌరవాన్నీ రెట్టింపు చేస్తాయి.

సంభాషణ: నిదానంగా, స్పష్టంగా మాట్లాడటం అనేది ఆకర్షణీయమైన వ్యక్తిత్వానికి ఒక ముఖ్యమైన పునాది. తొందరపడకుండా, ప్రతి మాటను ఆలోచించి చెప్పినప్పుడు ఆ సంభాషణ మరింత హుందాగా ఉంటుంది. ఏం చెబుతున్నాం అన్నదాని కంటే, ఎలా చెబుతున్నాం అన్నదే మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది. మనుషుల మధ్య సంబంధాలు మెరుగుపడటానికి ఈ సౌమ్యమైన సంభాషణ ఎంతో అవసరం.

ఓపిగ్గా వినడం: మాట్లాడటం కంటే వినడం అనేది ఒక అద్భుతమైన వ్యక్తిత్వ లక్షణం. మాట్లాడటం ఎంత ముఖ్యమో ఎదుటివారు చెప్పేది పూర్తిస్థాయిలో వినడం కూడా అంతే ముఖ్యం. ఎదుటివారు చెప్పాలనుకున్నది పూర్తి చేసే వరకు వేచి ఉండటం వల్ల ఆ సంభాషణ ఆసక్తిగా సాగుతుంది. వారు ఏం చెప్పాలనుకుంటున్నారో మనం పూర్తిగా అర్థం చేసుకున్నప్పుడే, మన సమాధానం అర్థవంతంగా ఉంటుంది.

ప్రశాంతమైన స్వరం: మనం ఏ విషయాన్ని చెబుతున్నాం అనేదాని కంటే, ఏ స్వరంతో చెబుతున్నాం అనేది ముఖ్యం. గట్టిగా అరుస్తూ చెబితే వినేవారు ఆందోళనకు గురవుతారు. ప్రశాంతంగా మాట్లాడితే మీరు చెప్పేది కఠినమైన నిజమే అయినప్పటికీ ఎదుటివారు అర్థంచేసుకోగలుగుతారు.

హావభావాలు: మనం చెప్పాలనుకునే విషయం మాటల్లోనే కాదు, మన హావభావాల ద్వారా కూడా వ్యక్తపరచవచ్చు. నిటారుగా, ప్రశాంతంగా కూర్చోవడం, భుజాలను రిలాక్స్‌గా ఉంచడం వంటివి అవతలి వ్యక్తికి సానుకూల సంకేతాలను పంపిస్తాయి.

నమ్మకమే పునాది: పెద్ద పెద్ద మాటలను చెప్పడం కంటే .. చేసే చిన్న పనులే అవతలి వ్యక్తికి మీపై నమ్మకాన్ని కలిగిస్తాయి. కాల్ చేస్తానన్న సమయానికి చేయడం, కలుస్తానన్న సమయానికి కలవడం వంటివి అవతలి వ్యక్తికి మీపై గౌరవాన్ని కలిగిస్తాయి.

క్రమశిక్షణ: ఏ పనిలోనైనా క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం. ప్రతీది ఆకర్షణీయంగా లేకపోయినప్పటికీ ఒక క్రమపద్ధతి, క్రమశిక్షణ పాటిస్తే మీపై ఇతరులకు నమ్మకం కలుగుతుంది.

ముగింపు: ఒక సంభాషణను ఎలా మొదలుపెట్టాము అనే దానికంటే ఎలా ముగించాము అనేది చాలా ముఖ్యం. కొన్నిసార్లు సంభాషణలు సీరియస్‌గా సాగినప్పటికీ .. ముగింపు ఆహ్లాదకరంగా ఉంటే మళ్లీ కలిసినపుడు మాట్లాడేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఇవన్నీ చిన్న చిన్న మార్పులే అయినప్పటికీ నలుగురిలో మిమ్మల్ని ఆకర్షణీయంగానే కాదు.. ఒక మంచి వ్యక్తిగా కూడా నిలబెడతాయి. అయితే ఇవి కృత్రిమంగా చేసేవి కాదు. మనసు లోపలి నుంచి వచ్చే సహజమైన మార్పులు.

చిరునవ్వు

మాటల కంటే వేగంగా ఒక్క చిన్న నవ్వే మనసులను చేరుకుంటుంది. ముఖంపై ఒక చిన్న సహజమైన చిరునవ్వును చేరిస్తే, ఆ సంభాషణ ప్రభావం రెట్టింపు అవుతుంది. ఇది ఒక చిన్న అలవాటే కానీ, ఎదుటి వారికి మనం ఫ్రెండ్లీ అని తెలియజేస్తుంది. ఉద్రిక్తంగా ఉన్న వాతావరణాన్ని కూడా ఒక చిన్న చిరునవ్వు తేలిక పరుస్తుంది.

టైమ్ మేనేజ్‌మెంట్

ఇది ఎవరి జీవితంలోనైనా ముఖ్యమైన అంశం. చెప్పిన సమయం కంటే కాస్త ముందుగానే చేరుకోవడం అవతలి వ్యక్తికి మీరిచ్చే గౌరవాన్ని తెలియజేస్తుంది. సమయం దాటితే ఆందోళనను పెంచుతుంది. గందరగోళానికి దారితీస్తుంది. ప్రశాంతంగా ఉన్నపుడే సంభాషణ మృదువుగా సాగుతుంది.

● స్లీప్‌వెల్

దిండుతో కళ్లపై ఒత్తిడి!

దిండు లేకుండా నిద్రపోవడం వల్ల కంటిపై ఒత్తిడి తగ్గి గ్లాకోమా తీవ్రత తగ్గే అవకాశం ఉందని తాజా అధ్యయనం తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా శాశ్వత అంధత్వానికి దారితీసే కారణాలలో గ్లాకోమా ఒకటి. దీనికి ప్రధాన కారణం కంటిలో ఉండే అధిక ఒత్తిడి దృష్టి నరాన్ని దెబ్బతీయడం. ఎత్తైన దిండ్లు లేదా ఒకటి కంటే ఎక్కువ దిండ్లను వాడటం వల్ల మెడలోని జుగులార్

వెయిన్‌పై ఒత్తిడి పడుతుంది. దీనివల్ల కంటి ద్రవం సరిగ్గా బయటకు వెళ్లలేక, కంటి లోపల ఒత్తిడి పెరుగుతుంది. ఈ ఒత్తిడి దృష్టి నరాన్ని (ఆప్టిక్ నెర్వ్)ప్రభావితం చేస్తుంది. ఇది గ్లాకోమా రావడానికి కారణం అవుతుంది. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీలో ప్రచురించిన ప్రకారం, ఈ అధ్యయనం కోసం శాస్త్రవేత్తలు 144 మంది గ్లాకోమా రోగులను పరీక్షించారు. కూర్చున్నప్పుడు, రెండు దిండ్లతో పడుకున్నప్పుడు, దిండు లేకుండా పడుకున్నప్పుడు వారి కంటి లోపల ఉండే ఒత్తిడిని ప్రతి రెండు గంటలకు ఒకసారి 24 గంటలపాటు పరిశీలించారు. దిండ్లతో తల ఎత్తుగా పెట్టి పడుకున్నప్పుడు, దాదాపు మూడింట రెండు వంతుల మంది రోగులలో కంటిలో ఒత్తిడి పెరిగినట్లు వారు గమనించారు. యువకులు, ప్రైమరీ ఓపెన్-యాంగిల్ గ్లాకోమా ఉన్నవారిపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందని పరిశోధకులు తెలిపారు. ఈ ఫలితాలు ప్రాథమికమైనవే అయినప్పటికీ, గ్లాకోమా ఉన్నవారు తాము నిద్రించే విధానంలో జాగ్రత్త వహించడం మంచిదని పరిశోధకులు సూచిస్తున్నారు.

కోపమా? ఇలా కంట్రోల్ చేసుకోండి!

కోపం వలన గుండె సంబంధిత జబ్బులు రావచ్చని ఇటీవలి పరిశోధనలో వెల్లడైంది. చిన్నపాటి కోపమైనా సరే అది రక్తనాళాలను ప్రభావితం చేయడం వల్ల రక్తప్రసరణపై ప్రభావం పడి గుండెపోటు లేదా స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని ఒక అధ్యయనంలో తెలిసింది.

నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆధునిక జీవన శైలి వలన ఇప్పటికే పలు రకాల గుండె జబ్బులు వస్తున్నాయి. సీటులో నుంచి కదలకుండా ఒకేచోట స్థిరంగా కూర్చోవడం, నిద్రలేమి, దీర్ఘకాలిక ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారం వంటి కారణాల వలన గుండె సంబంధిత సమస్యలు వస్తున్నాయి. అనుకోకుండా వచ్చే కోపం వల్ల గుండెపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.

కేవలం ఎనిమిది నిమిషాల పాటు ఉండే కోపం అనే భావోద్వేగం వల్ల రక్త నాళాలు విస్తరించే సామర్థ్యం దాదాపు సగానికి తగ్గిపోతుంది. అంతే కాదు కేవలం 8 నిమిషాల పాటు వచ్చే కోపం వలన దాని ప్రభావం 40 నిమిషాల వరకు ఉంటుందని గుర్తించారు. దీనితో పాటు ఎక్కువ కోపంగా ఉండటం వలన గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని ఈ పరిశోధనలో వెల్లడైంది.

పరిశోధనలో అసలేం తెలుసుకున్నారు?

అమెరికాలోని వివిధ సంస్థల నిపుణులు చేసిన పరిశోధనలో దాదాపు 300 మంది ఆరోగ్యంగా ఉన్నటువంటి పెద్దవయస్సు వారిని ఎనిమిది నిమిషాల పాటు కోపంగా ఉన్న జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకోవాలని కోరుతూ అధ్యయనం చేశారు. దీని ద్వారా వారు పొందిన ఫలితాలను బట్టి ఈ అధ్యయనం చేశారు. అయితే, విచారం లేదా ఆందోళన వంటి భావోద్వేగాలు గుండె ఆరోగ్యంపై ఇలాంటి ప్రభావాన్ని చూపలేదు.

కోపాన్ని అదుపులో ఉంచుకోవాలంటే...

- బాగా కోపం వచ్చినప్పుడు లోతుగా డీప్ బ్రీత్ తీసుకోవడం లేదా 10 వరకు అంకెలు లెక్కపెట్టడం బెటర్.
- కోపం కలిగించే వ్యక్తులకు, పరిస్థితులకు దూరంగా ఉండాలి.
- రెగ్యులర్‌గా వాకింగ్, ఎక్సర్‌సైజ్ చేయండి.
- రోజుకు కనీసం 8 నుంచి 9 గంటలు మంచి నిద్ర, విశ్రాంతి అవసరం.
- స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- ధ్యానం లేదా యోగా రెగ్యులర్‌గా చేయడం అలవాటు చేసుకోవాలి.
- మీ కొలెస్ట్రాల్ లెవల్స్ మేనేజ్ చేసుకోండి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోండి.

● యోగా

శక్తిని ఇచ్చే ఉత్కటాసనం

రోజూ ఎకువసేపు కూర్చుని పనిచేసేవారిని క్రమంగా నడుం నొప్పులు వెంటాడుతుంటాయి. ఈ నొప్పి నుంచి ఉపశమనం అందించే ఆసనాల్లో సాధన చేయదగిన ముఖ్యమైన శ్రేణిలో నిలిచే ఆసనం ఉత్కటాసనం. 'ఉత్కట' అంటే శక్తిమంతమైన/తీవ్రమైన అని అర్థం. ఈ ఆసనం శరీరానికి బలాన్ని, స్థైర్యాన్నీ ఇస్తుంది.

ప్రయోజనాలు...

- కాళ్ల కండరాలు, తొడలు కండరాలు బలపడతాయి.
- రక్తప్రసరణ, శ్వాసక్రియ మెరుగుపడతాయి.
- శరీరంలో మెటబాలిజం పెరిగి అధికబరువు సమస్య తగ్గు ముఖం పడుతుంది.
- కోర్ స్ట్రెంగ్త్ పెరుగుతుంది. పొట్ట భాగం, వెన్నెముకకు సపోర్ట్ పెరుగుతుంది.
- బ్యాలెన్స్ – స్టెబిలిటీ మెరుగుపడుతుంది.– శరీర సమతుల్యత పెంపొందుతుంది.
- మెటబాలిజం ఉత్తేజం అవుతుంది – బరువు తగ్గడానికి సహాయపడుతుంది.
- రక్తప్రసరణ మెరుగుపడుతుంది – శరీరానికి ఉత్సాహం వస్తుంది.
- మనసుకు ఏకాగ్రత – ఫోకస్ పెరుగుతాయి.

జాగ్రత్తలు...

- మోకాళ్ల నొప్పి/ వెన్నునొప్పి / డిస్క్ సమస్య ఉన్నవారు డాక్టర్ లేదా యోగా గురువు పర్యవేక్షణలో చేయాలి.
- బీపీ లేదా హార్ట్ ప్రాబ్లమ్ ఉన్నవారు ఎక్కువసేపు హోల్డ్ చేయొద్దు.
- మోకాళ్లు పాదాల వేళ్లకు ముందుకు వెళ్లకూడదు.
- వెన్నెముక నిటారుగా ఉంచాలి – వంగిపోవద్దు.
- గర్భిణులు తప్పనిసరిగా గైడెన్స్‌తో మాత్రమే చేయాలి.
- మొదట 10–20 సెకండ్లు హోల్డ్ చేయండి. తర్వాత 3–5 రిపిటేషన్స్ చేయాలి. శ్వాస నెమ్మదిగా, సమంగా ఉంచాలి.

చేసే విధానం...

- ముందుగా నిటారుగా నిలబడాలి. పాదాలు రెండూ దగ్గరగా ఉంచి, చేతులను పైకి ఎత్తాలి.
- కుర్చీలో కూర్చున్నట్టు మోకాళ్లను ముడుచుకుని కిందకు వంగాలి.
- మోకాళ్లు ముందుకు పడకుండా జాగ్రత్త పడాలి.
- చేతులను నమస్కార భంగిమలో ఉంచాలి.
- ఈ స్థితిలో పొట్ట భాగాన్ని లోపలికి తీసుకుంటూ, వెన్నెముకను నిటారుగా ఉంచాలి.
- దృష్టి నాసికా పుటాలపై లేదా ముందు ఉన్న ఒక బిందువుపై కేంద్రీకరించాలి.
- 5 నుంచి 6 సార్లు ఈ ఆసనాన్ని ప్రాక్టీస్ చేయడం ద్వారా కండరాలు బలపడతాయి.

పాతర్ల అనిత, యోగా ట్రైనర్

సాక్షి సినిమా

చిరంజీవి, నయనతార హీరో హీరోయిన్లుగా కీలక పాత్రలో వెంకటేశ్ నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఫిబ్రవరి 28న సాయంత్రం 5:30 గంటలకు... మీ జీ తెలుగులో, జీ5లోనూ అందుబాటులో...

చిరంజీవి హీరోగా నటించిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ 'మన శంకర వరప్రసాద్ గారు' మళ్లీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుంది. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ హై-యాక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ థియేట్రికల్ రన్‌లో భారీ వసూళ్లు సాధించి, ప్రశంసలు అందుకుంది. 'మన శంకర వరప్రసాద్ గారు' గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఫిబ్రవరి 28 శనివారం సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో తప్పక చూడండి.

ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'మన శంకర వరప్రసాద్ గారు' ఫిబ్రవరి 11 నుంచి డిజిటల్ ప్లాట్‌ఫాం జీ5 వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుష్మితా కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాని నిర్మించారు. శంకర వరప్రసాద్ పాత్రలో చిరంజీవి కనిపించగా, నయనతార, వెంకటేశ్ దగ్గుబాటి, కేథరిన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం, తమ్మిరాజు ఎడిటింగ్‌తో ఈ సినిమా మరింత ఆకర్షణీయంగా మారింది. హృదయాన్ని హత్తుకునే కుటుంబ భావోద్వేగాలు, నవ్వులు పూయించే కామెడీ, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లతో అన్ని వయసుల ప్రేక్షకులకు పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీగా ఈ చిత్రం నిలిచింది. డిజిటల్ వేదికపై కూడా సెన్సేషన్ సృష్టించిన ఈ చిత్రం జీ5లో సంచలనాత్మకంగా 500 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి ప్రేక్షకాదరణను మరింతగా చాటుకుంది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని జీ5, జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూసేయండి!

మెగా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు'... జీ5లో ఫిబ్రవరి 11 నుంచి, వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఫిబ్రవరి 28 సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో మిస్ కాకుండా చూసేయండి!

● మృణాల్, అడివి శేష్

నా ప్రాణమే ఆగనంటోందిగా...

అడివి శేష్ హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'డెకాయిట్'. షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ తెలుగు, హిందీ భాషల్లో నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమా ఏప్రిల్ 10న విడుదల కానుంది. భీమ్స్ సంగీతం అందించిన ఈ చిత్రం నుంచి 'రూబరూ....' అంటూ సాగే పాటని శుక్రవారం విడుదల చేశారు. 'మళ్లీ మళ్లీ నిన్నే చూడాలని అంటున్నది మనసే, కాసేపు నువ్వు నేను కలిసె క్షణంలో లోకమంత తెలిసే, నువ్వే నాకు దాదాపుగా అయిపోయావే అలవాటుగా, ఎంత ఎంత నేనాపినా.. నా ప్రాణమే ఆగనంటోందిగా.... రూబరూ...' అంటూ ఈ పాట సాగుతుంది. భాస్కర్‌భట్ల రవికుమార్ సాహిత్యం అందించిన ఈ పాటని భీమ్స్, చిన్మయి పాడారు. ''ఒక యువకుడి ప్రేమను, ఆ ప్రేమ తర్వాత జరిగిన ద్రోహంతో అతని జీవితంలో వచ్చిన మార్పును ఈ పాట చూపిస్తుంది. శేష్–మృణాల్ జంట మధ్య ఉన్న కెమిస్ట్రీ ఈ పాటకు ఎమోషనల్ పవర్. ప్రేమ, బాధల కలయికగా అందర్నీ హత్తుకునేలా ఈ పాట ఉంది'' అని యూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి కెమెరా: ధనుష్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: జ్ఞాని.

పవర్‌ఫుల్ రోల్‌లో...

● వివేక్, ఐశ్వర్యా దేశాయ్

'ది రాజా సాబ్' వంటి హిట్ మూవీ తర్వాత ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న మరో పాన్ ఇండియన్ మూవీ 'స్పిరిట్'. 'అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్' చిత్రాల ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నారు. 'యానిమల్' మూవీ ఫేమ్ త్రిప్తీ దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ఐశ్వర్యా దేశాయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్ బ్యానర్స్‌పై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వివేక్ ఒబెరాయ్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించి, ఫస్ట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ''విభిన్నమైన పాత్రలతో తనదైన ముద్ర వేసుకున్న వివేక్ ఒబెరాయ్ రాకతో కథలో కొత్త డైనమిక్ చేరింది. అలాగే ఈ కథలో ఐశ్వర్యా దేశాయ్ పాత్ర కీలకంగా ఉంటుంది. భారీ స్థాయిలో, అద్భుతమైన ఎమోషన్స్‌తో రూపొందుతోన్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించేలా ఉంటుంది. 2027 మార్చి 5న 8 భాషల్లో విడుదల కానున్న ఈ పాన్-వరల్డ్ ఎంటర్‌టైనర్‌ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నాం'' అని చిత్రయూనిట్ తెలిపింది.

● సుహాసిని

ఓ మాట అనుకుందామా!

సుహాసినీ మణిరత్నం, వినోద్ కుమార్, ఇంద్రజ కీలక పాత్రల్లో, శ్రీనివాస్ అనంతనేని, మోనికా మిశ్రా జోడీగా నటిస్తున్న చిత్రం 'ఓ మాట అనుకుందామా!'. భీమ్‌జీ దర్శకత్వంలో మాస్టర్ కనిష్క్ మహబలాహ్ సమర్పణలో పెంటి నాగరాజు, పెంటి నీరజ్ సందీప్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ గ్లింప్స్‌ని సుహాసినీ మణిరత్నం, వినోద్ కుమార్ విడుదల చేసి, మాట్లాడుతూ– ''ఈ సినిమాలో మేం మంచి పాత్రలు చేస్తున్నాం. ఈ చిత్రం మంచి విజయం సాధించి, టీమ్‌కి మంచి పేరు తీసుకురావాలి'' అని పేర్కొన్నారు. భీమ్‌జీ మాట్లాడుతూ– ''లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం 'ఓ మాట అనుకుందామా!'. సరికొత్త ప్రేమకథని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా మా సినిమా ఉంటుంది'' అని తెలిపారు. ''మా బ్యానర్ నుంచి 'ఓ మాట అనుకుందామా!' వంటి మంచి చిత్రాన్ని ప్రేక్షకులకు ఇవ్వబోతున్నందుకు చాలా సంతోషంగా ఉంది'' అని పెంటి నాగరాజు, పెంటి నీరజ్ సందీప్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: సుకృత్ కేవస్, సంగీతం: అలోష్య పీటర్–వినోద్ యజమాన్య.

ప్రధానికి ఆహ్వానం... వైరల్

భారత ప్రధాని నరేంద్ర మోదీని గత వారం విజయ్–రష్మిక స్వయంగా కలిసి, తమ వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ జంటను ఆశీర్వదిస్తూ... మోదీ సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్ట్ కూడా వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. కాగా... మోదీని విజయ్–రష్మిక కలిసిన ఫొటోలు తాజాగా బయటకు రాగా... అవి కూడా వైరల్‌గా మారాయి.

విరోష్... ఓ రికార్డ్

బాక్సాఫీస్ దగ్గర భారీ సినిమాలు వసూళ్ల పరంగా రికార్డ్ బ్రేక్ చేయడం కామన్. అయితే ఇప్పుడు 'విరోష్' (విజయ్ దేవరకొండ–రష్మికా మందన్నా) వివాహం ఓ రికార్డ్ బ్రేక్ చేసింది. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో గల మెమెంటోస్ ప్యాలెస్ వేదికగా ఉయం 10 గంటల 10 నిమిషాలకు విరోష్ వివాహం జరిగిన విషయం తెలిసిందే. ఈ పెళ్లి ఫొటోలను 'విరోష్' సోషల్ మీడియా వేదికగా షేర్ చేసి, ఒకరిపట్ల మరొకరికి ఉన్న ప్రేమను చెబుతూ, ఓ పోస్ట్‌ని కూడా షేర్ చేశారు. కాగా... రష్మికా మందన్నా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలకు అత్యధిక లైక్స్ దక్కాయి. దీంతో 'విరోష్' వివాహ ఫొటోలు రికార్డ్



సాధించాయి. బాలీవుడ్ కపుల్ పిద్ధార్థ్ మల్హోత్రా–కియారా అద్వానీల పెళ్లి ఫొటోలు అత్యధిక లైక్స్ దక్కించుకున్న రికార్డ్‌ని సొంతం చేసుకున్నాయి. ఆ రికార్డ్‌ని తాజాగా విరోష్ ఫొటోలు బ్రేక్ చేశాయి. షేర్ చేసిన తక్కువ సమయంలో ఎక్కువ లైక్స్ (15.8 మిలియన్లు) సాధించిన సిద్ధార్థ్–కియారాల రికార్డ్‌ని 18.5 మిలియన్ల లైక్స్‌తో 'విరోష్' పెళ్లి ఫొటోలు బ్రేక్ చేశాయి. ఈ నంబర్ ఇంతటితో ఆగలేదు... లైక్స్ సంఖ్య పెరుగుతూ వస్తోంది. శుక్రవారం సాయంత్రం దాటుతున్న సమయంలో ఈ సంఖ్య 20 మిలియన్లకు పైగా దాటింది. అంటే... దాదాపు రెండు కోట్లకు పైనే లైక్స్ దక్కాయి. దీన్నిబట్టి విజయ్–రష్మికల జోడీకి ఎంత క్రేజ్ ఉందో ఊహించుకోవచ్చు.

ఎయిర్‌పోర్టులో 'విరోష్'

ఉదయ్‌పూర్ టు హైదరాబాద్: పెళ్లి ఫొటోల్లో బ్యూటిఫుల్ కపుల్‌లా కనిపించిన విజయ్–రష్మిక శుక్రవారం ఎయిర్‌పోర్టులో క్యూట్‌గా కనిపించి, ఆకట్టుకున్నారు. శుక్రవారం ఈ నూతన జంట హైదరాబాద్ చేరుకుంది. కాగా ఎయిర్‌పోర్టులో ఈ జంటని చూసి, 'కంగ్రాచ్యులేషన్స్' అంటూ ఫ్యాన్స్ అభిమానం చాటుకోగా... 'విరోష్' శిరస్సు వంచి నమస్కరించడంతో పాటు ఫ్లయింగ్ కిస్‌లు ఇస్తూ... చిరునవ్వులు చిందించారు. మార్చి 4న హైదరాబాద్‌లో వీరి వివాహ రిసెప్షన్ జరగనుంది.

ఫీజు బకాయిల విడుదల కోసం
గళమెత్తిన విద్యార్థిలోకం

అధికారం చేపట్టి 20 నెలలైనా హామీలు అమలు చేయవా లోకేశ్ ?

తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలి

డిమాండ్ చేసిన విద్యార్థులు

విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ ప్రతినిధులు, విద్యార్థులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలని, ఎన్నికల హామీల అమల్లో విఫలమైన విద్యాశాఖ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలని విద్యార్థి లోకం నినదించింది. అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లిస్తామని, జీవో 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు గుర్తు లేవా లోకేశ్ అని ప్రశ్నించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం విద్యార్థులు విజయవాడ ధర్నా చౌక్‌లో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.

హామీల అమలెప్పుడు?

యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయని లోకేశ్ నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రూ.6,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని నినదించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో 4,200 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో వర్సిటీల్లో బోధన గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీల భర్తీకి రోస్టర్ విధానం పాటించకపోవడం వల్ల అభ్యర్థులు కోర్టులను ఆశ్రయిస్తున్నారన్నారు. ఫలితంగా విశ్వవిద్యాలయాల్లో ఏళ్ల తరబడి ఖాళీలు భర్తీ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూజీసీ ముసాయిదా డ్రాఫ్ట్ సవరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, యూజీసీ సవరించిన ఈక్విటీసెల్ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. భాస్కర్, ఎం.వినోద్, ఉపాధ్యక్షుడు ఎల్. రాజశేఖర్, ఎం.సునీల్, అంకన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.రాజేష్, కె.నాని, వీరేంద్ర ప్రసాద్, రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణ, అఖండ, శంకర్, ప్రసాద్, షారుక్, ఆశిర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బాబు సర్కారుకు
బిహార్ ఝలక్!

ఐజీ సునీల్‌నాయక్‌కు బిహార్ ప్రభుత్వం అండ

- బీఎన్ఎస్ఎస్–218 కింద రక్షణ
- తమ అనుమతిలేకుండా ఆయనపై చర్యలు తీసుకోకూడదని స్పష్టీకరణ
- కేంద్ర బలగాల అధికారులకు నిర్దేశించిన రక్షణ వర్తింపు..
- నోటిఫికేషన్ జారీచేసిన ఆ రాష్ట్ర హోంశాఖ

సాక్షి, అమరావతి : చంద్రబాబు రెడ్‌బుక్ రాజ్యాంగ అరాచకానికి బిహార్ ప్రభుత్వం చెంపపెట్టులాంటి గట్టి ఝలక్ ఇచ్చింది. ఏపీ పోలీసు అధికారులు బిహార్ కేడర్ ఐజీ సునీల్‌నాయక్‌ను అరెస్టుచేసేందుకు ఆ రాష్ట్ర రాజధానిలో హంగామా చేయడంపై తీవ్రంగా స్పందించింది. తమ రాష్ట్ర కేడర్‌కు చెందిన పోలీసు అధికారులపై ఇతర రాష్ట్రాలు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా తమ ప్రభుత్వ ముందస్తు అనుమతి తప్పనిసరని తేల్చిచెప్పింది. ఈ మేరకు ఆ రాష్ట్ర హోంశాఖ శుక్రవారం నోటిఫికేషన్ జారీచేసింది. బిహార్ కేడర్ అధికారులు డెప్యుటేషన్‌పై ఇతర రాష్ట్రాల్లో నిర్వహించిన విధులపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఏమైనా కేసులు నమోదు చేయాలనుకుంటే తమ అనుమతి తప్పనిసరని ఆ నోటిఫికేషన్‌లో స్పష్టంచేసింది. అంతేకాదు.. ఆ అధికారులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా తాము అనుమతించాలంటే పాటించాల్సిన నిబంధనలను కూడా వెల్లడించింది. కేంద్ర పోలీసు బలగాలకు చెందిన అధికారులకు వర్తించే అన్ని రకాల రక్షణ చర్యలు బిహార్ ప్రభుత్వ అధికారులకు వర్తిస్తాయని పేర్కొంది. అంటే.. కేంద్ర బలగాలకు చెందిన అధికారులపై ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా కేసు నమోదుచేయాలంటే అనుసరించాల్సిన నిబంధనలను తమ అధికారుల విషయంలోనూ పాటించాల్సిందేనని తేల్చిచెప్పింది. అంతేగానీ.. ఇతర రాష్ట్రాల పోలీసులు బిహార్ వచ్చి తమ అధికారులను ఏకపక్షంగా అరెస్టు చేయడం, ఇతరత్రా చర్యలు తీసుకోడానికి వీల్లేదని కుండబద్దలు కొట్టింది. అందుకోసం బిహార్ కేడర్ అధికారులకు బీఎన్ఎస్ఎస్ చట్టం 218 కింద రక్షణ కల్పిస్తున్నట్లు ఆ నోటిఫికేషన్‌లో ప్రకటించింది.

చంద్రబాబు ప్రభుత్వానికి చెంపపెట్టు..

బిహార్ ప్రభుత్వ చర్య చంద్రబాబు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదే. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు తప్పుడు ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన అక్రమ కేసులో ఐజీ సునీల్‌నాయక్‌ను వేధించేందుకు ఏపీ పోలీసులు తెగబడ్డారు. ఈ కేసు దర్యాప్తు అధికారి ఎస్పీ దామోదర్ తన బృందంతో పాట్నా వెళ్లి ఏకంగా ప్రస్తుతం బిహార్‌లో అగ్నిమాపక, హోంగార్డుల విభాగం ఐజీగా ఉన్న సునీల్‌నాయక్ నివాసంలోకి గోడదూకి వెళ్లి అక్రమంగా అరెస్టు చేసేందుకు యత్నించింది. అయితే ఆ రాష్ట్ర పోలీసులు వీరి ప్రయత్నాలను తిప్పికొట్టారు. ఈ కేసును విచారించిన పాట్నా సివిల్ కోర్టు ఏపీ పోలీసులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సునీల్‌నాయక్‌ను అరెస్టుచేసి తీసుకువెళ్లేందుకు ట్రాన్సిట్ వారెంట్ జారీకి నిరాకరించింది. అయినా.. ఎస్పీ దామోదర్ టీడీపీ అనుకూల మీడియా ద్వారా దుష్ప్రచారం సాగించారు. సునీల్‌నాయ క్‌ను తాము అరెస్టుచేసినట్లు ప్రకటించారు. మరోవైపు న్యాయస్థానం తిరస్కరించినా సునీల్‌నాయక్‌ను ఏపీకి తీసుకొచ్చేందుకు దామోదర్ తనబృందంతో పాట్నాలోనే మకాం వేయడం గమనార్హం. అంతేకాదు.. ఆయన నివాసం, ఆఫీసుపై ఏపీ పోలీసులు నిఘా పెట్టారు. సునీల్ నాయక్ ఆఫీసుకు రావడంలేదని, ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకున్నారని టీడీపీ అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేశారు.

రంగంలోకి బిహార్ సీఎం..

ఈ పరిణామాలపై బిహార్ పోలీసు ఉన్నతాధికారులు రగిలిపోయారు. నిబంధనలకు విరుద్ధంగా ఏపీ పోలీసులు బిహార్‌లో మాటు వేసి మరీ అరాచకానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇదే విషయాన్ని తమ సీఎం నితీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారం యావత్ బిహార్ పోలీసు శాఖ ప్రతిష్టకు సంబంధించినదిగా ఆయన భావించారు. దీంతో బిహార్ పోలీసు అధికారులపై ఇతర రాష్ట్రాలు అక్రమంగా చర్యలు తీసుకోకుండా తగిన ఆదేశాలు జారీచేయాలని ఆదేశించారు. ఫలితంగా.. బీఎన్ఎస్ఎస్–218 కింద బిహార్ పోలీసు అధికారులకు రక్షణ కల్పిస్తూ ఆ రాష్ట్ర హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ పరిణామాలతో ఎస్పీ దామోదర్ తన బృందంతో వెనుదిరుగుతారా.. లేక అక్కడే మాటువేసి మళ్లీ దుస్సాహసానికి తెగబడతారా అన్నది చూడాలి.

జనసేన ప్రధాన కార్యాలయంలో
యువకుడి హల్‌చల్

పార్టీ కార్యాలయంలోకి ప్రవేశించి కారు అద్దాలు ధ్వంసం

నీలాద్రి

ధ్వంసం చేసిన కారు

సాక్షి, అమరావతి/మంగళగిరి టౌన్ : మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలోకి శుక్రవారం ఓ యువకుడు ప్రవేశించి కారు అద్దాలను పగలగొట్టడం సంచలనం కలిగించింది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో అతను కార్యాలయంలో చొరబడ్డాడు. సాధారణంగా పార్టీ కార్యక్రమాలు ఉంటేనో.. లేదంటే పార్టీ కార్యాలయ సిబ్బంది ముందస్తు అనుమతి తీసుకుంటే తప్ప మీడియా ప్రతినిధులను సైతం భద్రతా సిబ్బంది జనసేన పార్టీ కార్యాలయంలోకి అనుమతించరు. అయితే ఆ వ్యక్తి ఎలా లోపలకు ప్రవేశించాడన్న దానిపై పార్టీ నేతలే విస్మయం వ్యక్తం చేశారు. భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని పట్టుకుని మంగళగిరి పోలీసులకు అప్పగించినట్టు సమాచారం. ఘటన జరిగిన సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కార్యాలయంలోనే ఉన్నారు. ఈ ఘటనపై గుంటూరు ఐజీ, ఎస్పీ ప్రత్యేక విచారణ జరుపుతున్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. శుక్రవారం సాయంత్రం అడిషనల్ డీజీ మహేశ్ చంద్ర లడ్డా భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఘటనకు పాల్పడిన వ్యక్తి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతానికి చెందిన 35 ఏళ్ల నారం నీలాద్రిగా సమాచారం. అతనికి మతిస్థిమితం లేదని.. పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ పనులు కొనసాగుతుండగా, ఆ వ్యక్తి నిర్మాణ పనులకొచ్చిన కార్మికుడిగా భద్రతా సిబ్బంది భావించడం వల్లే లోపలకు రాగలిగాడని చెబుతున్నారు. గత ఏడాది మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంపై డ్రోన్ కలకలం రేపింది. మూడు రోజుల క్రితం మంగళగిరి నియోజకవర్గానికి చెందిన ఓ జనసేన నేత 'జనసేన పార్టీని మంగళగిరి నియోజకవర్గంలో ఎదగనీయకుండా ఉండేందుకు కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని, దానికి జనసేన పార్టీలో కొందరు మద్దతు ఇస్తున్నారని ఆరోపణలు చేయడం గమనార్హం.

మునిసిపల్ ఉద్యోగులకు ప్రత్యేక సర్వీస్ రూల్స్ ఇవ్వాలి

అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రత్యేక సర్వీస్ రూల్స్ ఏర్పాటుపై సూచనలు ఇస్తున్న అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, తిమ్మసర్తి నాగేశ్వరరావు

పటమట(విజయవాడ తూర్పు): నగర పాలక సంస్థ ఉద్యోగులకు వేరుగా ప్రత్యేక సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలని అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్‌కు, మునిసిపల్ సర్వీస్ రూల్స్ ఫ్రేమింగ్ కమిటీ చైర్మన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ సంపత్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. శుక్రవారం సచివాలయంలో ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తిమ్మసర్తి నాగేశ్వరరావుతో కలిసిన ఆయన మున్సిపల్ ఉద్యోగుల సర్వీస్ రూల్స్‌పై పలు సూచనలు చేశారు. బొప్పరాజు మాట్లాడుతూ.. జీవీఎంసీలో ఇప్పటికే అమలులో ఉన్న సర్వీస్ రూల్స్ (జీవో–40) మాదిరిగా కొన్ని స్వల్ప మార్పులు చేసి వాటినే రాష్ట్రంలోని ఇతర మునిసిపల్ కార్పొరేషన్‌లకు వర్తించేలా వేరుగా సర్వీస్ రూల్స్ ఇవ్వాలని కోరామన్నారు.

సైనిక్ స్కూల్ ఫలితాల్లో సత్తా చాటిన గీతిక

తెలుగు రాష్ట్రాల్లో ప్రథమ ర్యాంక్

గీతికను అభినందిస్తున్న విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథరెడ్డి

తిరుపతి అర్బన్: సైనిక్ స్కూల్ ఫలితాల్లో తిరుపతి విశ్వం స్కూల్ విద్యార్థిని గీతిక సత్తా చాటింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో 2026 ఫలితాల్లో ఆమె ప్రథమ ర్యాంక్ సాధించింది. ఈ ఏడాది జనవరి 18న దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఫలితాల్లో తిరుపతికి చెందిన గీతిక 300 మార్కులకుగాను 285 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విశ్వం విద్యాసంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ.. అనేకమంది విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడం విశ్వం విద్యాసంస్థల విద్యా ప్రమాణాలకు నిదర్శనమన్నారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, విశ్వాసంతో సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు శివప్రియ, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కులమతాల పేరుతో చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి ధ్వజం

సాక్షి, అమరావతి: హిందూ మతానికి చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నాడని, తన పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నాడని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి విమర్శించారు. ఆమె శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తన రాజకీయ అవసరాల కోసం చంద్రబాబు ఉన్మాదిలా మారిపోయి కులమత విద్వేషాలు రెచ్చగొడుతున్నాడని ధ్వజమెత్తారు. ఆయన చెప్పేవన్నీ అబద్ధాలని తెలిసే వైవీ సుబ్బారెడ్డి, భూమన కుటుంబాలపై క్రిస్టియన్ ఆరోపణలు చేశాడని చెప్పారు. చంద్రబాబు తన కుటుంబ సంస్థ హెరిటేజ్‌కి టీటీడీ నిధులు దోచిపెట్టాడని వైఎస్సార్‌సీపీ ఆధారాలు చూపించడంతో సమాధానం చెప్పలేక కులమత రాజకీయాలతో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడన్నారు. 'బీజేపీని ప్రసన్నం చేసుకోవడం కోసం దేవుడి జపం చేస్తున్నాడు. 2024లో ఈవీఎంలు మేనేజ్ చేసి చంద్రబాబు ఎలా అధికారంలోకి వచ్చాడో పరకాల ప్రభాకర్ ఆధారాలతో చెబుతున్నా టీడీపీ నేతలు స్పందించడం లేదు. అవినీతి సొమ్ముతో వ్యవస్థలను మేనేజ్ చేసి ఆయనపై నమోదైన కేసులను ఎత్తేయించుకుంటున్నాడు' అని చెప్పారు.

ఎంఎస్ఎంఈ రివైవల్ పాలసీ

సాక్షి, అమరావతి: ఖాయిలా పడిన, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎంఎస్ఎంఈలకు తోడ్పాటు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిక్ అండ్ స్ట్రెస్డ్ ఎంఎస్ఎంఈ రివైవల్ పాలసీ 2026–31ని ప్రవేశపెట్టింది. ఆర్థిక కష్టాల్లో ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థికసాయం అందించడానికి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

క్లుప్తంగా...

పాలిసెట్‌కు 120 సెంటర్లు
ఏప్రిల్ 20 వరకు రిజిస్ట్రేషన్లు, మే 13న ఎంట్రన్స్

సాక్షి, అమరావతి: పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్, నాన్– ఇంజినీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన పాలిసెట్–2026ను రాష్ట్ర వ్యాప్తంగా 120 సెంటర్లలో నిర్వహించనున్నారు. 73 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలు పరీక్షల సమన్వయ కేంద్రాలుగా వ్యవహరించనున్నాయి. ఈ నెల 2న ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు ఏప్రిల్ 20 వరకు కొనసాగుతాయి. రూ.100 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 21 వరకు, రూ.300 తత్కాల్ ఫీజుతో ఏప్రిల్ 22 వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. మే 13న పరీక్ష నిర్వహిస్తారు.

నేటి నుంచి విజ్ఞాన వారోత్సవాలు

సాక్షి, అమరావతి: విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన, ఉత్సాహాన్ని పెంపొందించడానికి సెకండరీ, సీనియర్ సెకండరీ (8–12) పాఠశాలల్లో విజ్ఞాన వారోత్సవాలు నిర్వహించాలని సమగ్ర శిక్ష రాష్ట్ర విభాగం ఆదేశించింది. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నుంచి మార్చి 6 వరకు వారోత్సవాలు నిర్వహించాలని ఎస్పీడీ బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'సైన్స్ రంగంలో మహిళలు–వికసిత్ భారత్‌లో పాత్ర' ఇతివృత్తంగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులతో పాటు ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో సైన్స్ ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటి నిర్వహణ కోసం నిధులతో పాటు క్షేత్రస్థాయి అధికారులకు రాష్ట్ర విద్యాశాఖకు పలు సూచనలతో మార్గదర్శకాలు విడుదల చేశారు.

21 మంది పాలిటెక్నిక్ లెక్చరర్ల ఎంపిక

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల(లిమిటెడ్ రిక్రూట్‌మెంట్)కు 21 మంది ఎంపికైనట్టు ఏపీపీఎస్సీ తెలిపింది. ఆటోమొబైల్, మెకానికల్, కంప్యూటర్ ఇంజినీరింగ్, ఫార్మసీ విభాగాల్లో వీరిని ఎంపిక చేసినట్లు ప్రకటించింది. అభ్యర్థుల వివరాలు సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచినట్టు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది.

టీవీకే అధినేత విజయ్ భార్య విడాకుల పిటిషన్

తమిళసినిమా(చెన్నై): తమిళ నటుడు, తమిళగ వెట్రికళగం (టీవీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్ సతీమణి సంగీత విడాకులు కోరుతూ శుక్రవారం చెంగల్పట్టు కుటుంబ సంక్షేమ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, విజయ్‌కు సమన్లు జారీ చేసింది. ఏప్రిల్ 20న కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. విజయ్, సంగీత మనస్పర్థల వల్ల చాలాకాలంగా దూరంగా ఉంటున్నారని సమాచారం. అయితే దీనిపై విజయ్‌గానీ, సంగీతగానీ గతంలో స్పందించలేదు. ఈ నేపథ్యంలో సంగీత విడాకులు కోరుతూ కోర్టుకెళ్లడం సంచలనం రేపింది. వీరిద్దరిది పెద్దలు కుదిర్చిన ప్రేమ వివాహం అన్నది తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల వేళ ఈ వ్యవహారం విజయ్‌కు సంకటంగా మారింది. విజయ్‌కు ఓ సినీ నటితో ఉన్న సంబంధాల వల్ల తమ మధ్య దూరం పెరిగిందని సంగీత పిటిషన్‌లో పేర్కొనడం గమనార్హం.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

సీజేఐ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు

సాక్షి, అమరావతి/సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లీసా గిల్ రానున్నారు. పంజాబ్, హరియాణ హైకోర్టులో మూడోస్థానంలో కొనసాగుతున్న ఆమెను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీజేగా సిఫారసు చేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మొదట జస్టిస్ లీసా గిల్‌ను న్యాయమూర్తిగా ఏపీ హైకోర్టుకు బదిలీ చేస్తున్నారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఏప్రిల్ 24 పదవీ విరమణ చేయనున్నారు. ఆయన పదవీ విరమణ చేసిన వెంటనే జస్టిస్ లీసా గిల్ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులవుతారు. ఆమె ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి అవుతారు. సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ పదోన్నతిపై సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందని కూడా న్యాయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒకవేళ ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వెళితే ఆ వెంటనే జస్టిస్ లీసా గిల్ హైకోర్టు సీజేగా నియమితులవుతారు.

2028లో జస్టిస్ లీసా గిల్ పదవీ విరమణ.. ఆలోపు సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం

జస్టిస్ లీసా గిల్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా 2028 నవంబర్‌లో పదవీ విరమణ చేస్తారు. ఆ లోపు పంజాబ్, హరియాణ రాష్ట్ర కోటాలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో పంజాబ్, హరియాణ నుంచి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో సహా మొత్తం ముగ్గురు న్యాయమూర్తులున్నారు. వీరిలో జస్టిస్ సూర్యకాంత్ 2027లో, జస్టిస్ రాజేష్ బిందాల్ ఈ ఏడాది ఏప్రిల్‌లో, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ 2028 మార్చిలో పదవీ విరమణ చేస్తారు. ఈ నేపథ్యంలో జస్టిస్ లీసా గిల్ హైకోర్టు సీజేగా పదవీ విరమణకు ముందే సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వెళ్లే అవకాశం ఉంది.

కొత్త విధాన నిర్ణయం తీసుకున్న కొలీజియం

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేష్‌లతో కూడిన కొలీజియం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల నియామకం విషయంలో కొత్త విధాననిర్ణయం తీసుకుంది. న్యాయపాలన సామర్థ్యాన్ని, నాణ్యతను బలోపేతం చేయడానికి కొత్త విధానాన్ని అనుసరించాలని నిర్ణయించినట్లు కొలీజియం తెలిపింది. ఒక హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని నిర్ణయించిన న్యాయమూర్తిని సదరు హైకోర్టులో ఆ ఖాళీ ఏర్పడటానికి కనీసం రెండునెలల ముందే న్యాయమూర్తిగా బదిలీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. దీనివల్ల సదరు న్యాయమూర్తికి ఆ హైకోర్టు వ్యవహారాలపై పూర్తి అవగాహన పెంచుకోవడానికి ఆస్కారం ఉంటుందని, అక్కడ ప్రధాన న్యాయమూర్తి పోస్టు ఖాళీ అయిన వెంటనే సీజేగా బాధ్యతలు స్వీకరించడానికి వీలుంటుందని కొలీజియం పేర్కొంది. గతంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ చేయగానే, అదే హైకోర్టులో రెండోస్థానంలో ఉన్న న్యాయమూర్తిని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమించేవారు. కొద్దినెలల తరువాత వేరే హైకోర్టు నుంచి పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తిని నియమించేవారు. చాలా సందర్భాల్లో హైకోర్టులో రెండోస్థానంలో ఉన్న న్యాయమూర్తిని మాతృ హైకోర్టు కోటా నుంచి వేరే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతిపై నియమిస్తుండేవారు. ఆ న్యాయమూర్తి తాత్కాలిక సీజేగా కొంత అనుభవం గడిస్తారన్న ఉద్దేశంతో గతంలో సుప్రీంకోర్టు కొలీజియం ఆ నిర్ణయం తీసుకుంది. తాత్కాలిక సీజే అదే హోదాలో పదవీ విరమణ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు సీజే నియామకం విషయంలో సుప్రీంకోర్టు కొత్త విధాననిర్ణయం తీసుకుంది.

జస్టిస్ లీసా గిల్ నేపథ్యం..

1966 నవంబర్ 15న జన్మించిన ఆమె చండీగఢ్‌లోని సెక్టార్ 9లో ఉన్న కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో పాఠశాల విద్య పూర్తిచేశారు. హ్యూమానిటీస్ విభాగంలో గ్రాడ్యుయేషన్ చేశారు. పంజాబ్ యూనివర్సిటీ నుంచి బీఏ, ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం పూర్తిచేశారు. 1990లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయిన ఆమె పంజాబ్, హరియాణ హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. క్రిమినల్, సివిల్, సర్వీస్, రెవెన్యూ, రాజ్యాంగపరమైన అనేక రకాల కేసులను ఆమె వాదించారు. చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతంతోపాటు పలు బోర్డులు, కార్పొరేషన్లకు ప్రాతినిధ్యం వహించారు. 2014 మార్చి 31న పంజాబ్, హరియాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆ హైకోర్టులో మూడో స్థానంలో కొనసాగుతున్నారు.

మద్రాసు హైకోర్టు సీజేగా జస్టిస్ ఎస్.ఎ.ధర్మాధికారి

ప్రస్తుతం కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఎస్.ఎ.ధర్మాధికారిని మద్రాసు హైకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా సుప్రీంకోర్టు కొలీజియం ప్రతిపాదించింది. మద్రాసు హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ మణీంద్రమోహన్ శ్రీవాస్తవ మార్చి 5న పదవీ విరమణ చేయనున్నారు. మార్చి 6వ తేదీ నుంచి జస్టిస్ ధర్మాధికారి సీజే బాధ్యతలు స్వీకరిస్తారని కొలీజియం తెలిపింది.

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ కన్నుమూత

మొయినాబాద్/సాక్షి, అమరావతి: చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు, ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ (90) కన్నుమూశారు. అనారోగ్యం బారిన పడిన ఆయన ఐదేళ్లుగా ఇంటికే పరిమితమయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం అస్వస్థతకు గురికాగా, భాస్కర ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు, అప్పటికే ఆయన తుదిశ్వాస విడిచినట్టు తెలిపారు. వెంకటరాఘవాచారి–కోమలమ్మ దంపతులకు 1938 జూలై 4న సౌందర్ రాజన్ జన్మించారు. ఆయన బాల్యం చెన్నైలో గడిచింది. ఎంకామ్, ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసిన ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ అనంతరం అక్కడే ప్రొఫెసర్‌గా చేరారు. వర్సిటీ రిజిస్ట్రార్‌గా 1999 వరకు పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. సౌందర్ రాజన్‌కు లక్ష్మీనరసింహన్, రంగరాజన్, మురళీధరన్ కుమారులు. ఆయన భార్య వసుమతి 2018లో మరణించారు. జీర్ణ దేవాలయాల పరిరక్షణకు ఉద్యమాన్నే నడిపారు. శనివారం సౌందరరాజన్ భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

సౌందర్ రాజన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చెవిరెడ్డి

వైఎస్సార్‌సీపీ తరపున చెవిరెడ్డి నివాళి

సౌందర్‌రాజన్ భౌతికకాయానికి వైఎస్సార్‌సీపీ తరపున ఆ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. చిలుకూరులో నివాసముంటున్న సౌందర్ రాజన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సౌందర్ రాజన్ మరణం హిందూ సమాజానికి తీరని లోటని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

గొప్ప ఆధ్యాత్మికవేత్త సౌందర్ రాజన్
వైఎస్ జగన్ సంతాపం

సాక్షి,అమరావతి: తెలంగాణలో ప్రసిద్ధి చెందిన చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ (90) కన్నుమూయడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాలపాటు చిలుకూరు బాలాజీ స్వామి సేవలో అంకితభావంతో పనిచేసిన సౌందర్ రాజన్ భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టిన గొప్ప ఆధ్యాత్మికవేత్తగా గుర్తింపు పొందారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. సంప్రదాయాలను కాపాడుతూ ఆలయ పరిపాలనలోనూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించడంలోనూ ఆయన విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. వారి మరణం ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. సౌందర్ రాజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

కల్తీ.. అవినీతి.. దౌర్జన్యం

- రాష్ట్రంలో మితిమీరిపోయాయన్న జనసేన నేతలు
- ఒంగోలులో భూకబ్జాలకు బాధ్యులెవరో తేల్చాలన్న బాలినేని
- లంచమివ్వనిదే పనులు కావడం లేదన్న గుంటూరు నేత గాదె
- ఆళ్లగడ్డలో మితిమీరిన ఎమ్మెల్యే అఖిలప్రియ ఆగడాలు : కిలారి రోశయ్య

ఒంగోలు టౌన్/గుంటూరు ఎడ్యుకేషన్/ఆళ్లగడ్డ: టీడీపీ కూటమి పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ, అవినీతి, దౌర్జన్యాలు మితిమీరిపోయాయని జనసేన పార్టీ నేతలు మండిపడ్డారు. రాష్ట్రం యావత్తు కల్తీలకు అడ్డాగా మారిపోయిందని.. లంచాలు ముట్టనిదే ఎమ్మెల్యేలు ఏ పనులూ చేయడం లేదని.. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో ఏ వ్యవస్థా సక్రమంగా పనిచేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ లంచావతారాలు పెరిగిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులో జనసేన నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, గుంటూరులో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో జనసేన నేత కిలారి రోశయ్య శుక్రవారం చేసిన బహిరంగ వ్యాఖ్యలే టీడీపీ కూటమి పాలనకు అద్దం పట్టాయి. ఆ ముగ్గురూ నేతలూ ఏమన్నారంటే...

భూ కబ్జాలు చేస్తున్నది ఎవరో తేల్చాలి



ఒంగోలులో భూ కబ్జాలు, మెప్మా అవినీతి, ఇసుక, మట్టి మాఫియా నిగ్గు తేల్చాలి. వైఎస్సార్‌సీపీ హయాంలో ఒంగోలులో బ్రాహ్మణుల భూమిని తన కుమారుడు ప్రణీత్ రెడ్డి ఆక్రమించినట్టు ఆరోపణలు చేయించారు. ఇప్పుడు ఆ భూమిని ఎవరు ఆక్రమించుకున్నారో తేల్చాలి. మరికొన్ని కబ్జాలకూ ఎవరు పాల్పడ్డారో (పరోక్షంగా టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను ఉద్దేశించి) ప్రభుత్వం విచారణ జరపాలి. ఒంగోలులో భూ కబ్జాలు, మెప్మాలో అవినీతి, ఇసుక, మట్టి లూటీలపై సీఎం చంద్రబాబుకు వినతి పత్రాలు ఇస్తూనే ఉంటాను.

– ఒంగోలులో మీడియాతో మాజీమంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డి

కూటమి పాలనలో రాజ్యమేలుతున్న అవినీతి



కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతోంది. లంచం ఇవ్వనిదే పనులు జరగడం లేదు. ప్రజలకు కల్తీ భయం పట్టుకుంది. అధికారుల నుంచి కొందరు ఎమ్మెల్యేలు లంచాలు తీసుకుంటున్నారని చెప్పడానికి సిగ్గేస్తోంది. వాస్తవం మాట్లాడుకోవాలంటే రాష్ట్రంలో ఏ వ్యవస్థా సక్రమంగా లేదు. పట్టాదారు పాస్ పుస్తకంలో తప్పులను సరిదిద్దుకునే పరిస్థితి రైతులకు లేదు. రెవెన్యూ అధికారుల తప్పిదాల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాష్ట్రంలో ప్రతిదీ కల్తీ అవుతోంది. పాలు తెచ్చుకోవాలన్నా భయమేస్తోంది.

– గుంటూరులో టీడీపీ అనుకూల మీడియాతో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

ఎమ్మెల్యే అఖిలప్రియ ఆగడాలు మితిమీరాయి

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే అఖిలప్రియ ఆగడాలు మితిమీరిపోయాయి. జనసేన పార్టీ సహకారం లేనిదే కూటమిలో ఏ ఒక్క పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదన్నది వాస్తవం. ఒప్పందంలో భాగంగా ఆళ్లగడ్డ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించగా మైలేరి సురేఖ ఎంపికయ్యారు. ఆమెను ప్రమాణ స్వీకారం చేయనివ్వకుండా ఎమ్మెల్యే అడ్డుపడుతున్నారు. జీవో విడుదలై 7 నెలలైనా ఎమ్మెల్యే డైరెక్టర్ల జాబితా ఇవ్వకపోవడం ఏంటి? జనసేన నేతలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తాను.

– ఆళ్లగడ్డలో జనసేన కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ నేత కిలారి రోశయ్య

క్విడ్ ప్రో కో కు ఆధారాల్లేవ్!

- ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్ తదితరులకు ఊరట
- సీబీఐ నమోదు చేసిన కేసు నుంచి వారిని తప్పించిన ఢిల్లీ సీబీఐ కోర్టు
- పాలసీ రూపకల్పన, అమలులో ఎలాంటి నేరపూరిత కుట్ర లేదన్న కోర్టు
- ప్రైవేటు వ్యక్తులకు లాభం జరిగినా నేరంగా పరిగణించలేం..
- ప్రభుత్వ విధానాలపై క్రిమినల్ కేసులు పెట్టలేం..
- ఎవరెవరిని ఈ కేసులోకి లాగవచ్చా అన్నట్లు మీ దర్యాప్తు ఉంది...
- సీబీఐపై నిప్పులు చెరిగిన న్యాయస్థానం

తీర్పు అనంతరం కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ ఆనందోత్సాహం

సాక్షి, అమరావతి: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలులో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ అప్పటి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఆయన మంత్రివర్గ సహచరులు, తెలంగాణ అప్పటి సీఎం కె.చంద్రశేఖరరావు కుమార్తె కవితలతో సహా మొత్తం 23 మందికి ఢిల్లీ సీబీఐ కోర్టులో భారీ ఊరట లభించింది. వారందరినీ ఈ కేసు నుంచి తప్పిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. కేజ్రీవాల్ తదితరులపై మోపిన ఆరోపణలను నిరూపించేందుకు సీబీఐ తగిన ఆధారాలు చూపలేదని కోర్టు తేల్చి చెప్పింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలులో ఎలాంటి నేరపూరిత కుట్ర లేదని స్పష్టం చేసింది. అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని పేర్కొంది. కొందరు ప్రభుత్వ పెద్దలు, అధికారులు, ప్రైవేటు వ్యక్తులు, మద్యం వ్యాపారులు కలిపి తాము కోరుకున్న వ్యక్తులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా కుట్ర పన్నారన్న సీబీఐ ఆరోపణలను కోర్టు తోసిపుచ్చింది. నిందితుల మధ్య ముందస్తు ఒప్పందం, నేరపూరిత కుట్ర జరిగినట్లు రుజువు చేసే బలమైన ఆధారాలను ప్రాసిక్యూషన్ సమర్పించలేకపోయిందని కోర్టు పేర్కొంది. ఈ కేసు ప్రధానంగా దినేష్ అరోరా వంటి అప్రూవర్ల సాక్ష్యాలపై ఆధారపడి ఉందని, అయితే వారికి ఇతర స్వతంత్ర సాక్షుల మద్దతు లేదని, అందువల్ల వారి సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని ఢిల్లీ సీబీఐ కోర్టు తేల్చి చెప్పింది. అదే రకంగా హోల్‌సేల్ లాభాల మార్జిన్‌ను 5% నుండి 12% కి పెంచడం అనేది విధానపరమైన నిర్ణయమే తప్ప, అది కేవలం ఒక వర్గానికి లాభం చేకూర్చడానికే చేశారన్న ఆరోపణలకు తగిన ఆధారాలను చూపలేకపోయిందని పేర్కొంది. ప్రభుత్వ విధానం తప్పుగా ఉండటం నేరం కిందకు రాదని తేల్చి చెప్పింది. అంతేకాక ఈ మొత్తం వ్యవహారంలో క్విడ్ ప్రో కో జరిగిందన్న సీబీఐ వాదనను కోర్టు తోసిపుచ్చింది. పాలసీలో మార్పుల కోసం కేజ్రీవాల్ నేరుగా నగదు డిమాండ్ చేసినట్లు లేదా కుట్రలో పాల్గొన్నట్లు సీబీఐ చూపిన ఆధారాలు 'అనుమానాల' స్థాయిలోనే ఉన్నాయని, అవి అభియోగాలుగా నమోదుకు సరిపోవని కోర్టు పేర్కొంది. మద్యం పాలసీని మనీష్ సిసోడియా మార్చారని చెప్పలేమని, ఫైళ్ల కదలికలు, నోటింగ్స్ అన్నీ అధికారిక నిబంధనల ప్రకారమే ఉన్నాయని కోర్టు పేర్కొంది. కల్వకుంట్ల కవితను కీలక కుట్రదారుగా పేర్కొన్నప్పటికీ, ఆమె ద్వారా రూ.100 కోట్ల ముందస్తు నగదు బదిలీ జరిగిందన్న ఆరోపణలపై సమర్పించిన ఆధారాలు ఎంత మాత్రం సరిపోవని కోర్టు భావించింది. విజయ్ నాయర్‌కు ప్రభుత్వంలో ఎలాంటి అధికారిక హోదా లేదని, పాలసీ రూపకల్పనలో ఇతను కీలక పాత్ర పోషించాడనడానికి తగిన ఆధారాలు లేవని ఢిల్లీ సీబీఐ కోర్టు పేర్కొంది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన ఒక పద్ధతి ప్రకారం, వివిధ విభాగాల మధ్య చర్చల తర్వాత జరిగిందని తేల్చింది. లెఫ్టినెంట్ గవర్నర్ పర్యవేక్షణలోనే జరిగిందని కోర్టు అభిప్రాయపడింది.

ఎన్నికల ఆరోపణలపై దర్యాప్తు సంస్థలు జోక్యం చేసుకోలేవు

ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఖర్చు చేసే నిధుల విషయంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలను పరిశీలించే ప్రాథమిక అధికారం కేవలం కేంద్ర ఎన్నికల సంఘానికి ఉందని సీబీఐ కోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల్లో పరిమితికి మించి ఖర్చు చేశారంటూ వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి 'ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951' కింద 'ఎన్నికల పిటిషన్' దాఖలు చేసుకోవడమే చట్టబద్ధమైన మార్గమని కోర్టు పేర్కొంది. అవినీతి నిరోధక, మనీ లాండరింగ్ వంటి కఠినమైన చట్టాలను, ఎన్నికల చట్టాల పరిధిలోకి వచ్చే అంశాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యామ్నాయంగా వాడకూడదని కోర్టు తేల్చి చెప్పింది. రాజకీయ ఆరోపణలను నేరాలుగా మార్చకూడదంది. ఒకవేళ దర్యాప్తు చేయాల్సి వస్తే.. అది ఎన్నికల చట్ట ఉల్లంఘనలకు సంబంధం లేకుండా, స్వతంత్రంగా రుజువయ్యే స్పష్టమైన నేరమై ఉండాలని తెలిపింది. ఎన్నికల వేళ వచ్చే ఆరోపణలపై దర్యాప్తు సంస్థలు జోక్యం చేసుకుంటే, అది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుందని, చట్ట పాలనను, ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షికతను ప్రమాదంలోకి నెట్టేస్తుందని సీబీఐ కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

వ్యాపార అవకాశవాదం నేరం కిందకు రాదు

ప్రభుత్వం ఏదైనా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినప్పుడు, ప్రైవేటు సంస్థలు అందులోని సడలింపులను వాడుకుని లాభపడాలని చూడటం సహజమని కోర్టు పేర్కొంది. ఇలాంటి 'వ్యాపార అవకాశవాదం' ఎప్పుడూ నేరం కిందకు రాదని తెలిపింది. ఒకవేళ నేరంగా పరిగణించాలంటే, అందులో మోసం, ఫోర్జరీ, లంచం, క్విడ్ ప్రో కో, నిధుల దుర్వినియోగం, అధికార దుర్వినియోగం వంటి అంశాలు ఖచ్చితంగా ఉండాలని కోర్టు స్పష్టం చేసింది. 2002 నాటి సుప్రీం కోర్టు తీర్పును ఉటంకించిన సీబీఐ కోర్టు, ప్రభుత్వం తీసుకునే ఆర్థిక నిర్ణయాల వల్ల ప్రైవేటు వ్యక్తులకు లాభం చేకూరినా, అందులో దురుద్దేశం, చట్ట ఉల్లంఘన లేకుంటే నేరంగా పరిగణించలేమని కోర్టు వివరించింది. ప్రభుత్వానికి ఆర్థిక నష్టం వాటిల్లినంత మాత్రాన లేదా ఒక ప్రైవేట్ వ్యక్తి లాభపడినంత మాత్రాన దానిని నేరంగా పరిగణించలేమంది. అక్కడ అవినీతి, అక్రమ సంపాదన జరిగినట్లు ఆధారాలు ఉంటేనే అది నేరపూరిత చర్య అవుతుందని తెలిపింది.

విధానాల రూపకల్పన, అమలు బాధ్యత పాలకులదే..

ప్రజా విధానాలను రూపొందించడం, మార్చడం లేదా పాతవాటి స్థానంలో కొత్తవి తీసుకురావడం అనేది పూర్తిగా శాసన కార్యనిర్వాహక వ్యవస్థల రాజ్యాంగబద్ధమైన హక్కు అని తెలిపింది. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన వారు కాబట్టి, సామాజిక అవసరాలను గుర్తించే అధికారం శాసనకర్తలకు ఉంటుందని తెలిపింది. న్యాయస్థానాలు సాధారణంగా ప్రభుత్వ విధాన నిర్ణయాలలో జోక్యం చేసుకోవని గుర్తు చేసింది. ఒక కొత్త చట్టం లేదా విధానం వచ్చేటప్పుడు ప్రభుత్వం ఈ కింది అంశాలను పరిశీలిస్తుంది. ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను విశ్లేషించడం, వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించడం, పాత విధానం వల్ల కలిగే లాభ నష్టాలను బేరీజు వేయడం, ఆ విధానం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని చర్చించడం వంటివి ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో భాగం.

నిర్ణయాలను నేరపూరిత చర్యలుగా చూడకూడదు...

ప్రభుత్వం పాత విధానంలోని లోపాలను సవరించి కొత్త విధానాన్ని తెచ్చినప్పుడు, దాన్ని కేవలం 'కుట్ర' లేదా 'నేరపూరిత దురుద్దేశం'తో చూడకూడదని సీబీఐ కోర్టు తెలిపింది. పాత విధానంలోని లోపాల వల్ల లాభపడిన వ్యక్తులు, కొత్త విధానంలోని మార్పులను అడ్డుకోవడానికి ఫిర్యాదులు, ఆరోపణలు చేయవచ్చునంది. కేవలం ఫిర్యాదుల్లో రాసిన భాషను బట్టి లేదా ఊహించిన కుట్రలను బట్టి విధాన నిర్ణయాలను నేరాలుగా పరిగణించడానికి వీల్లేదంది. నిజాయితీగా తీసుకున్న విధాన నిర్ణయాలను నేరపూరిత చర్యలుగా చూడరాదంది. ఇలాంటి చర్యల వల్ల పాలకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ కొత్త సంస్కరణలు తీసుకురావడానికి వెనకాడతారని తెలిపింది. పరిపాలనలో కొత్త ప్రయోగాలు చేయడానికి ఎవరూ ముందుకు రారని తేల్చి చెప్పింది. ప్రభుత్వాలు విధులను సక్రమంగా నిర్వహించకుండా ఇలాంటి చర్యలు అడ్డుకుంటాయంది.

ఎవరెవరిని ఈ కేసులోకి లాగవచ్చుననే కోణంలో సీబీఐ దర్యాప్తు సాగింది

ఈ కేసులో దర్యాప్తు జరిగిన తీరును మొదటి నుండి చివరి వరకు పరిశీలించిన తర్వాత, సీబీఐ దర్యాప్తులో తీవ్రమైన లోపాలు ఉన్నాయని కోర్టు తేల్చి చెప్పింది. దర్యాప్తు అనేది నిష్పక్షపాతంగా జరగాలని, కానీ ఇక్కడ దర్యాప్తు సంస్థ ఒక నిర్ణీత లక్ష్యంతో ముందే ఊహించుకున్న నేరారోపణలతో ముందుకు వెళ్లినట్లుగా కనిపిస్తోందని తెలిపింది. దర్యాప్తు సంస్థ తన దృష్టిని మధ్యలో మార్చుకుంటూ, ఎవరెవరిని ఈ కేసులోకి లాగవచ్చు అనే కోణంలో దర్యాప్తు సాగించిందని కోర్టు తెలిపింది. ప్రచార సంస్థలు , చిన్న వ్యాపారులు, అంగడియాలు (నగదు బదిలీ చేసేవారు), ఇంటి యజమానులు, హోటల్ నిర్వాహకులు, రాజకీయ కార్యకర్తలు, రాష్ట్ర స్థాయి నేతలు చివరకు జాతీయ నాయకత్వాన్ని ఈ కేసులో ఇరికించారంది. ఎక్కడో ఒకచోట ఏదో ఒకటి జరిగి ఉంటుందన్న ముందస్తు ఊహతో దర్యాప్తు సాగించిందని తెలిపింది. ఏ ఒక్క విభాగాన్ని వదలకుండా అందరినీ లాగాలన్న ఉద్దేశంతో ఈ దర్యాప్తు జరిగినట్లు కనిపిస్తోందని కోర్టు వ్యాఖ్యానించింది. ఒక విధాన నిర్ణయం తీసుకున్నప్పుడు లేదా దానిని అమలు చేసినప్పుడు అందులో నేరం ఉందని నిరూపించడానికి బలమైన సాక్ష్యం ఉండాలంది. కేవలం రాజకీయంగా, పరిపాలనాపరంగా ఎవరికైనా లాభం చేకూరిందని భావించి, అందరినీ నేరస్తులుగా చిత్రించడం తగదని కోర్టు తేల్చి చెప్పింది. ఒక వ్యవస్థీకృత నేరం జరుగుతున్నప్పుడు, ఆ నేరాన్ని నడుపుతున్న అసలు వ్యక్తులను వదిలేసి, వారిని రాజకీయ లేదా ఉన్నత స్థాయి అధికారులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడానికి ఉపయోగించుకోవడం సరైన దర్యాప్తు అనిపించుకోదని పేర్కొంది.

ప్రభుత్వ నిర్ణయాలను దర్యాప్తు సంస్థలు విశ్లేషించజాలవు

సీబీఐ గానీ, ఇతర దర్యాప్తు సంస్థలకు గానీ ప్రభుత్వ నిర్ణయాలను విశ్లేషించే అధికారం లేదని తెలిపింది. ఒక నిర్ణయం వల్ల ఆర్థికంగా లాభం జరిగిందా లేదా నష్టం జరిగిందా అని లెక్కలు వేయడం వారి పని కాదంది. ఆ నిర్ణయం పరిపాలనాపరంగా సరైనదా కాదా అని వారు తీర్పు చెప్పలేరంది. ప్రభుత్వం ఒక పాలసీని ఎందుకు తెచ్చింది? అసలు ఆ పాలసీ అవసరమా? అని ప్రశ్నించే హక్కు కూడా వారికి లేదని తెలిపింది. దర్యాప్తు సంస్థల పని కేవలం చట్టం ప్రకారం నేరం జరిగిందా లేదా? అని చూడటం మాత్రమేనంది. ప్రభుత్వ నిర్ణయాల్లో మంచి చెడులు చూడటం దర్యాప్తు సంస్థల పని కాదని తేల్చి చెప్పింది.

ప్రైవేటు సంస్థకు లాభం కలిగినంత మాత్రాన అది నేరం అయిపోదు

ప్రభుత్వం తీసుకొచ్చిన ఒక కొత్త విధానం వల్ల ఏదైనా ప్రైవేట్ సంస్థకు అనుకోకుండా లాభం చేకూరవచ్చునని, అంత మాత్రాన అది నేరం అయిపోదని సీబీఐ కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ దర్యాప్తు సంస్థలు ప్రతి నిర్ణయాన్ని క్రిమినల్ కేసుగా మార్చడం మొదలుపెడితే, నిజాయితీగా పనిచేసే అధికారులు నిర్ణయాలు తీసుకోవడానికి భయపడతారంది. ఏ నిర్ణయం తీసుకుంటే ఏ కేసులో ఇరుక్కుంటామో అన్న భయంతో పాలన ఆగిపోతుందని తెలిపింది. రాజకీయ నాయకత్వం ఆదేశాల మేరకు, నిబంధనల ప్రకారం పనిచేసే అధికారులను వేధించడం వల్ల వ్యవస్థ కుప్పకూలుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

ప్రభుత్వ విధానాలపై క్రిమినల్ కేసులు పెట్టలేవు

ఒక అధికారి తీసుకున్న నిర్ణయంలో ఎటువంటి చెడు ఉద్దేశం లేనప్పుడు అలాంటి వారిని శిక్షించడం తగదని తెలిపింది. అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలంటే, దర్యాప్తు సంస్థల అనవసరపు వేధింపుల నుండి వారికి రక్షణ ఉండాలని తెలిపింది. ప్రభుత్వం తీసుకొచ్చిన విధానం సరైందా కాదా అనేది అసెంబ్లీ లేదా పార్లమెంటులో చర్చించాలే తప్ప, దానికి బదులుగా క్రిమినల్ చట్టాన్ని ఉపయోగించి ఆ విధానాన్ని ప్రశ్నించడం రాజ్యాంగ విరుద్ధమంది. ప్రభుత్వం తీసుకొచ్చిన విధానం ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందనే అంశంపై దర్యాప్తు సంస్థలు క్రిమినల్ కేసులు పెట్టలేవంది. అభివృద్ధి చెందుతున్న ఓ దేశానికి అధికారుల నిర్ణయాలలో స్థిరత్వం, నిశ్చయత చాలా ముఖ్యమంది. ఏళ్ళ క్రితం నిజాయితీతో తీసుకున్న నిర్ణయాలను ఇప్పుడు నేరాలుగా పరిగణించి విచారిస్తే, భవిష్యత్తులో ఏ అధికారి కూడా కొత్త నిర్ణయాలు తీసుకోవడానికి సాహసించదని తేల్చి చెప్పింది. ఆర్థిక విధానాల విషయంలో కోర్టులు లేదా దర్యాప్తు సంస్థలు జోక్యం చేసుకోకూడదని, అవి ప్రభుత్వ ప్రత్యేక పరిధిలోకి వస్తాయంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఢిల్లీ సీబీఐ కోర్టు తన తీర్పులో ఉదహరించింది.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Jagati Publications Limited, Sakshi Press, Sy.No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. A.P., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి గుంటూరు

శనివారం । 28 । ఫిబ్రవరి । 2026

సామూహిక కుంకుమార్చన

తెనాలి: స్థానిక బాలాజీరావు పేటలోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.



సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురి సౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 539.00 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 19,411 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో శుక్రవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.8,000, గరిష్ట ధర రూ.10,000, మోడల్ ధర రూ.9,000 వరకు పలికింది.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (శని)	సహరి (ఆది)
గుంటూరు	6.20	5.09
నరసరావుపేట	6.22	5.11
బాపట్ల	6.20	5.09

న్యూస్‌రీల్

ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలి

11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.శ్రీనివాసులు

తెనాలిరూరల్: మార్చి 14వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ డి. శ్రీనివాసులు న్యాయవాదులకు సూచించారు. న్యాయవాదులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. మోటారు వాహన చట్టంలో సుప్రీంకోర్టు చేసిన సవరణల గురించి వివరించారు. సివిల్ అప్పీల్ 9322/2022 కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలు రోడ్డు ప్రమాద బాధితులకు, వారి కుటుంబసభ్యులకు నష్టపరిహారం త్వరితగతిన అందేలా, కేసులు సత్వర పరిష్కారినికి దోహదపడుతోందని తెలిపారు. కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ చక్కటి వేదిక అని, తద్వారా కక్షిదారుల సమయం, ధనం ఆదా అవుతుందని చెప్పారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవడం ద్వారా ఇరు పక్షాలకు మేలు జరుగుతుందన్నారు. వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా న్యాయవాదులు చొరవ చూపాలని కోరారు.

స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

మంగళగిరి టౌన్: తాడేపల్లి పట్టణ పరిధిలోని కేఎల్‌రావు కాలనీ బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న స్టీలు బ్రిడ్జి నిర్మాణ పనులను మంత్రి నారాయణ శుక్రవారం పరిశీలించారు. కాంక్రీట్ పిల్లర్లపై స్టీలు గడ్డర్లు ఏర్పాటు చేస్తున్న పనుల గురించి ఇంజినీర్‌లను అడిగి తెలుసుకున్నారు. 88 గడ్డర్లకు గానూ 20 గడ్డర్ల ఏర్పాటు పూర్తి అయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. బ్రిడ్జి నిర్మాణం రూ.70 కోట్ల వ్యయంతో 110 మీటర్ల పొడవు, 9 మీటర్ల వెడల్పుతో అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్‌ను పాత గుంటూరు హైవేకు అనుసంధానం చేస్తూ నాలుగు లైన్ల రహదారిగా ఈ బ్రిడ్జి రూపుదాల్చనుందని పేర్కొన్నారు. నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

నేటితో ముగియనున్న మెడికల్ ఎగ్జిబిషన్

గుంటూరు మెడికల్: గుంటూరు మెడికల్ కాలేజీలో 30 సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న మెడికల్ ఎగ్జిబిషన్ శనివారంతో ముగియనుంది. ఫిబ్రవరి 4న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ప్రారంభం నుంచి ప్రతిరోజూ పలువురు ప్రముఖులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తూ, వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన అనేక ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. ప్రతి రోజూ ప్రాంగణం సందర్శకులతో కిటకిటలాడుతూ ఉత్సాహభరితంగా సాగింది. ఇప్పటి వరకు సుమారు 80 వేల మంది ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు. సందర్శకులు మరుపురాని వైద్య విజ్ఞాన అనుభూతిని పొందినట్లు పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, విజయవంతంగా నిర్వహించినందుకు గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి. సుందరాచారిని అభినందించారు. ఫిబ్రవరి 28 చివరి రోజు కావున గుంటూరు ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి విజ్ఞప్తి చేశారు.

డ్యామెక్కిన హామీ

- ఎన్నికల ప్రచారంలో పవన్ కళ్యాణ్ హామీలు
- గెలిచిన వెంటనే కొల్లిపర వద్ద కృష్ణానదిపై చెక్‌డ్యామ్ నిర్మిస్తామంటూ నాడు వాగ్దానం
- ఇరవై నెలలవుతున్నా పట్టించుకోకుండా మౌనం

ఎన్నికల్లో గెలుపు కోసం సూపర్ సిక్స్ హామీల తరహాలోనే కూటమి నేతలు నియోజకవర్గాల్లోనూ స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు వాగ్దానాలు చేశారు. అందులో కొల్లిపర వద్ద కృష్ణానదిపై చెక్‌డ్యామ్ నిర్మాణం ఒకటి. అధికారంలోకి వచ్చి ఇరవై నెలలవుతోంది. కూటమి నాయకులు కీలకమైన ఆ హామీ ఊసే ఎత్తటం లేదు. నియోజకవర్గం నుంచి కేంద్రం, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులున్నా చెక్‌డ్యామ్ గురించి మాట్లాడితే ఒట్టు...అన్నట్టు ఉన్నారు. - తెనాలి

- తెనాలి నియోజకవర్గంలోని మండల కేంద్రం కొల్లిపర వద్ద కృష్ణానదిపై చెక్ డ్యామ్‌ను నిర్మించి ఆ ప్రాంత వాసుల తాగు, సాగునీటి ఇక్కట్లను తీరుస్తామని జనసేన పార్టీ అధినేత వన్‌కళ్యాణ్ హామీనిచ్చారు. 2024 ఏప్రిల్ 14న తెనాలి మార్కెట్ సెంటర్లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో అప్పుడు గుంటూరు ఎంపీగా పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి ఎమ్మెల్యే బరిలో నిలిచిన నాదెండ్ల మనోహర్ సమక్షంలో పవన్‌కళ్యాణ్ నియోజకవర్గ ప్రజలకు ఈ హామీనిచ్చారు. ఎన్నికల్లో గెలిపించిన వెంటనే చెక్‌డ్యామ్ నిర్మిస్తామని స్పష్టంగా చెప్పారు. ఈ హామీతో కొల్లిపర మండల వాసులు కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు చేశారు.
- ఎన్నికల్లో మనోహర్‌కు భారీ మెజారిటీ లభించింది. అధికారంలోకి వచ్చాక పవన్‌కళ్యాణ్ డెప్యూటీ ముఖ్యమంత్రి అయ్యారు. గుంటూరు ఎంపీగా గెలిచిన పెమ్మసాని చంద్రచేఖర్ కేంద్ర సహాయమంత్రిగా, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

నదికి వరద వస్తే పడవ ప్రయాణమే దిక్కు (ఫైల్)

కృష్ణానదిలో కొల్లిపర వద్ద తాత్కాలిక రహదారి

- 'అన్నీ ఉన్నా...అల్లుడి నోట్లో శని' అన్నట్టుగా కృష్ణానదిని ఆనుకుని ఉన్న మండల కేంద్రం కొల్లిపరకు నీటి కష్టాలు వెన్నాడుతున్నాయి. భూగర్భ జలాలు తగ్గిపోయి, నదికి వంద మీటర్ల దూరంలోని పంటపొలాలకూ నీరందటం లేదు. మోటార్లతో తోడుకోవాల్సిన అగత్యం వచ్చింది.
- కొల్లిపరలో ఆరిమండ శివకుమారి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు 2022లో వాటర్ ప్లాంట్ నిర్మించారు. తాగునీరు అవసరమైనవారు క్యాన్లలో ఉచితంగా తీసుకెళ్లే సదుపాయం కల్పించారు.
- నీటి సంగతిలా ఉంటే నదీగర్భంలోని లంక గ్రామాలకు వెళ్లటానికి రైతులు, రైతుకూలీలు నానా అవస్థలు పడుతుంటారు.
- కొల్లిపర మండల వాసులకు నదికి అవతల వైపున గల కృష్ణాజిల్లా గ్రామాలతో బంధుత్వాలున్నాయి. ఇక్కడివారు కృష్ణాజిల్లాకు వెళ్లాలంటే మూడు నీటి పాయలు దాటి వెళ్లాల్సి వస్తోంది. కృష్ణానది నిండుగా ఉండి, పడవ ప్రయాణం సాధ్యం కానపుడు విజయవాడ మీదుగా 70 కి.మీ. ప్రయాణించాల్సి వస్తుంది.
- కొల్లిపర వద్ద కృష్ణానదిపై చెక్‌డ్యామ్‌ను నిర్మిస్తే ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుంది. భూగర్భజలాలు పెరిగి సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు తొలగిపోతాయి. పంట ఉత్పత్తుల రవాణాకు రైతులు, రైతుకూలీలకు సులువైన మార్గం ఏర్పడుతుంది. దాదాపు 65 కిలోమీటర్ల ప్రయాణ భారం తగ్గిపోతుంది.
- ఇంతటి కీలక అంశంపై తాను ఇచ్చిన హామీపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్‌కళ్యాణ్ పట్టించుకోవటం లేదు. ఆ హామీపై మెజారిటీని దక్కించుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడటం లేదు.
- సూపర్‌సిక్స్ హామీల్లానే చెక్‌డ్యామ్ నీటిపై రాతలా కనిపించదేమోనని ప్రజలు ఆందోళన పడుతున్నారు.

సింహ వాహనంపై బ్రహ్మాండ నాయకుడు

- గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు
- ఉదయం చిన శేషవాహనంపై విహరించిన నారసింహుడు

సింహ వాహనంపై నారసింహుడు

మంగళగిరి టౌన్ : మంగళాద్రిలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి గ్రామోత్సంలో స్వామివారు సింహ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. సింహవాహనంలో కొలువుతీరిన బ్రహ్మాండ నాయకుడు నృసింహ స్వామిని భక్తులు దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చారు. హింసించే స్వభావం గలవారిని హింసించేవాడు నారసింహుడు. నరుల్లో సింహం వంటి వాడు నరసింహ స్వరూపుడైన స్వామి సింహ వాహనోత్సవం తిలకించిన వారికి దుర్మార్గుల వల్ల కలిగే భయం తొలగుతుందని భక్తుల నమ్మకం. సాధు జనులకు అభయాన్నిస్తూ దుర్మార్గాన్ని పారద్రోలుటకు స్వామివారు సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పక్షుల్లో గరుత్మంతుడు, మృగాల్లో సింహం తానేనని స్వామివారు చెప్పినట్లు అర్చకులు ఉత్సవ విశిష్టతను వివరించారు. ఉత్సవాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి సునీల్ కుమార్ పర్యవేక్షించారు. ఉత్సవ కైంకర్యపరులుగా మాల్యవంతం వెంకట కృష్ణమాచార్యులు మనుమలు వ్యవహరించారు.

ఉదయం చిన్నశేషవాహనంపై..

స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం చిన్నశేష వాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కైంకర్య పరులుగా దేవతి భగవన్నారాయణ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

నేడు హంస, గజ వాహన సేవలు

గ్రామోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం హంస వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. రాత్రి గజ వాహనంపై స్వామికి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. భక్తులు స్వామిని దర్శించుకుని ఆయన కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు.

చిన్న శేషవాహనంపై ఊరేగుతున్న స్వామి వారు

స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

టెన్త్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

- మార్చి 16 నుంచి పరీక్షలు
- 149 కేంద్రాల్లో 26,699 మంది హాజరయ్యేలా ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్: జిల్లాలో 10వ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పరీక్ష కేంద్రాలకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పదో తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ అధికారులకు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16వ తేది నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 149 పరీక్ష కేంద్రాల్లో 26,699 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్ట్రాంగ్ రూముల నుంచి ఎస్కార్ట్స్ ద్వారా పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలు తీసుకురావడంతో పాటు నిర్ణీత సమయంలో ఇన్విజిలేటర్లకు సక్రమంగా పంపిణీ జరిగేలా చీఫ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేలా కేంద్రాల్లో ఏర్పాట్లను ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. పరీక్షల సమయంలో వదంతులు వ్యాప్తి చెందకుండా పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజూ పరీక్ష ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సక్రమంగా ప్యాకింగ్ చేసి పూర్తి భద్రత మధ్య సకాలంలో పోస్ట్ ఆఫీస్‌కు అందించాలన్నారు. విద్యాశాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు నిర్లక్ష్యం లేకుండా శిక్షణలో తెలిపిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ పదో తరగతి పరీక్షల విధులు నిర్వహించాలన్నారు. పదో తరగతి పరీక్షలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు నిర్వర్తించాల్సిన ప్రక్రియలపై రిసోర్స్ పర్సన్స్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. సమావేశంలో ప్రాంతీయ సంచాలకులు లింగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాష, డైరెక్టర్ కామన్ బోర్డు తిరుమలేష్, ఎంఈఓలు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి యువకుడి బలి

- విద్యుత్ సరఫరా ఉన్న స్తంభం ఎక్కి ప్రాణాలు పోగొట్టుకున్న యువకుడు
- లైన్ ఇన్‌స్పెక్టర్, ఏఈలపై చర్యలు తీసుకోవాలని బంధువుల డిమాండ్
- మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిన కాంట్రాక్టర్

అరండల్ పేట పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, కార్మికులు

లక్ష్మీపురం: విద్యుత్ శాఖకు సంబంధించిన లైనుల మరమ్మతులు చేపడుతున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురైన యువకుడు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన పగటిపాటి అనిల్‌కుమార్ (22) ఎలక్ట్రీషియన్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య శ్రావణి, ఒక బాబు ఉన్నారు. రెండు సంవత్సరాలుగా విద్యుత్ కాంట్రాక్టర్ వద్ద అనిల్‌కుమార్ పని చేస్తున్నాడు. అరండల్‌పేట 15/2వ లైనులో గురువారం విద్యుత్ తీగల మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో సరఫరా నిలిపివేశారు. ఆ సమయంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ నుంచి సరఫరా ఆగిపోయినా, రెండో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి సరఫరా అయింది. అనిల్‌కుమార్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. గమనించిన తోటి కార్మికులు వెంటనే సరఫరా నిలిపివేసి మృతదేహాన్ని కిందకు దించారు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ అక్కిరెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సంబంధిత సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాంట్రాక్టర్ వచ్చి మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తానని కాంట్రాక్టరు హామీ ఇచ్చారు. మృతుని భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో కుటుంబ సభ్యులు స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు వెంటనే జీజీహెచ్‌కు చేరుకున్నారు. పోస్ట్‌మార్టం చేసిన వైద్యులు అప్పటికే వెళ్లిపోయారు. మృతుని కుటుంబ సభ్యులు జీజీహెచ్‌లో పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. అరండల్‌పేట సీఐ ఆరోగ్య రాజు వచ్చి వైద్యులతో మాట్లాడి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు

అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె.లత

మాట్లాడుతున్న జడ్జి లత

నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినమైన శిక్షలు తప్పవని ఐదో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె.లత అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సాయికళ్యాణ్‌చక్రవర్తి ఆదేశాల మేరకు శుక్రవారం నగరంపాలెం పోలీస్ కల్యాణ మండపంలో ట్రాఫిక్ రూల్స్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కె.లత మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తారని తెలిపారు. లైసెన్స్‌లు, బీమా లేకున్నా, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా నేరాలుగా పరిగణిస్తారని అన్నారు. లైసెన్స్ లేనివారికి వాహనాలు అప్పగించడం నేరమని స్పష్టం చేశారు. మోటారు వాహనాల చట్టంలోని నేరాలు, శిక్షలు, మద్యం/ డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. సదస్సులో ఏపీపీ అల్లంశెట్టి పవన్ కుమార్, గుంటూరు పశ్చిమ ట్రాఫిక్ పీఎస్ సీఐ సింగయ్య పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి



పెదపాములయ్య(ఫైల్)

తెనాలి: రూరల్ మండల గ్రామం అంగలకుదురుకు చెందిన శతాధిక వృద్ధుడు కన్నెగంటి పెదపాములయ్య(110) శుక్రవారం ఉదయం మృతిచెందారు. 1915లో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన వ్యవసాయం చేస్తూ, తనకున్న పరిజ్ఞానాన్ని తోటి రైతులకు పంచుతూ ఆదర్శ రైతుగా గుర్తింపు పొందారు. ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా నూట పదేళ్లు జీవించారు. ఆయన సతీమణి అన్నపూర్ణమ్మ 22 ఏళ్ల క్రితమే మృతిచెందారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె, మనవ సంతానం ఉన్నారు. కుటుంబసభ్యులు వీర రాఘవయ్య, వెంకటేశ్వరరావు, కుమార్తె విజయలక్ష్మి, మనవలు, మునిమనవలు అంతా కలిసే వున్నారు. పాములయ్య మేనల్లుడు అశోక్ బాటిల్ కంపెనీ అధినేత ఉన్నవ శాయిబాబు. తదితర గ్రామపెద్దలు పాములయ్య అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.

గుంటూరులో ఏపీటీఎఫ్ ధర్నా

12వ పీఆర్సీ కమిషన్ నియమించి, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్

ధర్నా చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఉగ్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను టీడీపీ ప్రభుత్వం అమలు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.బసవ లింగారావు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిల చెల్లింపుతో పాటు 12వ పీఆర్సీ కమిటీ నియామకం, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం బ్రాడీపేటలోని గుంటూరు పశ్చిమ తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు.

- ఈ సందర్భంగా బసవలింగారావు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘ పిలుపులో భాగంగా అన్ని పాత తాలుకా కేంద్రాల్లో ఉపాధ్యాయులతో ధర్నా కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.
- టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చిందని, వాటిని నెరవేర్చడంలో సాచివేత ధోరణిని అవలంబిస్తూ ఉద్యోగులు దాచుకున్న పీఎఫ్, సీపీఎస్ బకాయిలు అరకొరగా చెల్లించి పండగ చేసుకోమనడం దారుణమన్నారు.
- 12వ పీఆర్సీ జీతాలు పొందాల్సిన సమయంలో కనీసం చైర్మన్ నియమించుకోలేని దుస్థితిలో ఉన్నామన్నారు. తక్షణమే 12వ పీఆర్సీ చైర్మన్‌ను నియమించి, మధ్యంతర భృతితో పాటు 11వ పీఆర్సీ బకాయిలు అన్నింటినీ చెల్లించాలని డిమాండ్ చేశారు.
- ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు గత 20 నెలలకు పైగా గ్రాట్యుటీ చెల్లించలేదని, ఉద్యోగ విరమణ రోజునే అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలు మంజూరు చేయడంతో పాటు నాలుగు పెండింగ్ డీఏలు చెల్లించలన్నారు.
- ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే 10వ తరగతి పరీక్షలు ముగిసిన తరువాత అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, రాష్ట్ర స్థాయిలో మహా ధర్నా నిర్వహిస్తామన్నారు.
- ఏపీటీఎఫ్ జీఓ కమిటీ రాష్ట్ర కమిటీ కన్వీనర్ సయ్యద్ చాంద్ బాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో టెట్ నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చేవిధంగా చట్ట సవరణ చేసేందుకు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో మార్చి 10న చలో ఢిల్లీ చేపట్టామన్నారు.
- ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్ మాట్లాడుతూ విద్యాశాఖాధికారుల విచిత్ర పోకడలతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.
- టెన్త్ పబ్లిక్ పరీక్షల సీఎస్, డీవోల నియామకంలో కొత్త పోకడలు అవలంబిస్తున్నారని, గతంలో ఎన్నడూ ఇన్విజిలేషన్ విధులను చేయనివారిని నియమించారన్నారు. జూనియర్లను కీలకమైన చీఫ్ సూపరింటెండెంట్‌గాను, సీనియర్‌లను డిపార్టుమెంటల్ అధికారులుగా నియమించడం విడ్డూరంగా ఉందన్నారు.
- అనంతరం తహసీల్దార్ సుభానీకి మెమోరాండం సమర్పించారు. ధర్నా కార్యక్రమంలో ఏపీటీఎఫ్ గుంటూరు జోన్ కన్వీనర్ పి.నాగశివన్నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు జి.దాస్. పి.లక్ష్మీనారాయణ, చక్కా వేంకటేశ్వరరావు, పి.శివరామకృష్ణ, కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్లు కె.రమేష్, బి.సాయి లక్ష్మి, , కిశోర్, బాలరాజు, మూర్తి, జహంగీర్, భాస్కర్, అప్పారావు, కృష్ణారావు, కోటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

'తులసి సీడ్స్' చేయూత

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు, అమరావతి రోడ్‌లోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం గత సంవత్సరం జూన్ మాసంలో తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు రూ.33 లక్షల వ్యయంతో 55 సీట్ల కెపాసిటీ కలిగిన బస్సును కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా విరాళంగా ఇచ్చారు. భద్రత కోసం మరో రూ.మూడు లక్షల ఖర్చుతో ఎఫ్‌డీఎస్ఎస్, ఎఫ్ఏపీఎస్ అగ్నిమాపక సిలిండర్లు, అత్యవసర ద్వారానికి అలారం తదితర ఏర్పాట్లు చేయించారు. తులసి రామచంద్ర ప్రభు, మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర ఆ బస్సును తిరిగి నర్సింగ్ కాలేజీ యాజమాన్యానికి శుక్రవారం అందజేశారు. ఏపీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వేమూరి వసుంధర, స్లీవమ్మలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రూనీస్లక్ష్మీ బాయ్, సత్యనారాయణ బాయ్, వై.పద్మజ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకట్రావు, సీనియర్ అసిస్టెంట్లు ఎల్.శ్రీనివాస్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ లాజిస్టిక్స్‌కు ఏఐ ఊతం

లక్ష్మీపురం: పెద్ద స్థాయి లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఊతం అందిస్తోందని, ఇందులో అమెజాన్ సంస్థ ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సం ఏఐ సప్లై చైన్ మేనేజర్ తేజా భరత్ నెల్లూరి అన్నారు. గ్లోబల్ సప్లై చైన్ ఎలా పునర్నిర్మిస్తుందో, భవిష్యత్తులో ఇది ఎటువంటి ప్రభావం చూపబోతుందో తన అభిప్రాయాలను శుక్రవారం వెల్లడించారు. సంప్రదాయ వ్యవస్థలను ఏఐ మించిపోతుందన్నారు. ముందస్తు హెచ్చరికలు కంపెనీలకు రీరూటింగ్, రీషెడ్యూలింగ్, ఇన్వెంటరీ బ్యాలెన్సింగ్ లాంటి చర్యలు తీసుకునే అవకాశం కల్పిస్తాయన్నారు.

చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్‌లోనే అంబటిపై దాడి

మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్) : చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్‌లోనే మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడి జరిగిందని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు విమర్శించారు. గుంటూరు సిద్ధార్థనగర్‌లోని అంబటి నివాసంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. అంబటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రక్షించాల్సిన వారినే అడ్డుపెట్టుకుని దాడులు చేయటాన్ని చూసి రాష్ట్ర ప్రజలంతా ఉలిక్కిపడ్డారన్నారు. ఇది కూటమి పతనానికి నాంది అని స్పష్టం చేశారు. చంద్రబాబుకు దేవుడిపై భక్తి, గౌరవం రెండు లేవని తేలిపోయిందన్నారు. ఎంపీ వైవీ సుబ్బారెడ్డి భార్య బైబిల్ పట్టుకున్నారని అంటున్నారని, ఏదైనా సభలకో, ఎక్కడైనా వెళ్లినప్పుడు వారు ఇస్తే పట్టుకోవటం తప్పా అని ప్రశ్నించారు. భిన్నత్వంలో ఏకత్వంగా నిలిచే భారతదేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. పరమతాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయిపోయిందని, ఆ ఘోరాన్ని వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆపాదించాలని చూశారన్నారు. దీనిని ప్రజలతో పాటు భగవంతుడు కూడా చూశాడని కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు మూల్యం చెల్లించుకునే రోజు వస్తాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు పలువురు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న జగన్మోహనరావు, పక్కన అంబటి, పార్టీ నేతలు

రాష్ట్రంలో నీచమైన పాలన

అంబటిని పరామర్శించిన లక్ష్మీపార్వతి

నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్) : రాష్ట్రంలో నారా లోకేష్, చంద్రబాబునాయుడు డైరెక్షన్‌లో నీచమైన పాలన కొనసాగిస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి పేర్కొన్నారు. అంబటి రాంబాబు ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం రాంబాబును పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకుల ఇళ్లపై దాడులు చేసే సంస్కృతి గతంలో ఎప్పుడు చూడలేదన్నారు. పెట్రోల్ బాంబులు వేసి ఇళ్లను తగలబెట్టే దృశ్యాలను సినిమాల్లోనే చూసేవాళ్లం..కాని ఇప్పుడు ఇప్పుడు చంద్రబాబు పాలనలో చూస్తున్నామన్నారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై జరిగిన దాడులు చూస్తుంటే ఎవరో ఒకరిని చంపేసే ఉద్దేశంతోనే చేసినట్లుగా ఉందన్నారు. రాష్ట్రానికి పట్టిన తండ్రి, కొడుకుల పీడ విరగడ కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

ముగిసిన ఆయేషా మీరా అవశేషాల అంత్యక్రియలు

- పటిష్ట భద్రత నడుమ విజయవాడ నుంచి తీసుకువచ్చిన సీబీఐ బృందం
- సీబీఐ, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఖననం

తెనాలిరూరల్: తెనాలికి చెందిన ఆయేషామీరా హత్య కేసును మూసివేసిన సీబీఐ కోర్టు దర్యాప్తు కోసం తన దగ్గరున్న ఆమె అవశేషాలను శుక్రవారం విజయవాడలో తల్లిదండ్రులకు అందజేశారు. అనంతరం అవశేషాలను తెనాలిలోని ఈద్గాలో గల ఆయేషా మీరా సమాధిలో అంత్యక్రియలు చేశారు. కార్యక్రమంలో వందలాదిగా ప్రజలు పాల్గొన్నారు. అవశేషాలు తీసుకువస్తున్న కాన్వాయ్‌ను వీఎస్సార్ కళాశాల వద్ద నుంచి తోడ్కొని ఈద్గా మైదానానికి తీసుకువచ్చి వారి మతాచారం ప్రకారం అంత్యక్రియలు జరిపించారు. ఆయేషా మీరా హత్య కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు ఆమె మృతదేహానికి 2019లో రెండో సారి పోస్టుమార్టం నిర్వహించిన సంగతి తెలిసిందే. తెనాలి చెంచుపేటలోని కబరస్తాన్‌లోని ఆయేషా సమాధిని తవ్వించి, కేసు దర్యాప్తుకు అవసరమవుతాయన్న భావనతో కింది దవడ ఎముక, ఉరోస్థి(స్టెర్నమ్), మోచేతి పైఎముక(హుమెరస్), పుర్రె ఎముకలను సేకరించి సీల్డు కవర్లు, బాక్సుల్లో భద్రపరచి, పరీక్షల కోసం హైదరాబాద్‌లోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ(సీఎఫ్ఎస్ఎల్)కి అప్పట్లో తరలించారు. హైదరాబాద్ గాంధీ వైద్యశాల ఫోరెన్సిక్ నిపుణుల అభిప్రాయం తీసుకున్న అనంతరం ఆమె అవశేషాలను సీబీఐ కోర్టు ముందు ఉంచారు. అనంతరం ఈనెల 20న కేసును మూసివేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. సీబీఐ దర్యాప్తు అధికారి, మృతురాలి తల్లిదండ్రులు కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. ఆ ప్రకారం విజయవాడలోని సీబీఐ కోర్టుకు వెళ్లిన ఆయేషా మీరా తల్లిదండ్రులు షంషద్ బేగం, ఇక్బాల్ బాషాలకు వారి కుమార్తె అవశేషాలను అప్పగించారు. కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ అధికారుల బృందం భారీ భద్రత నడుమ తెనాలికి తరలించారు. వీఎస్సార్ కాలేజీ దగ్గర నుండి ప్రజలు, ఆయేషా బంధువులు, ముస్లింలు ర్యాలీగా అవశేషాలను చెంచుపేటలోని ఈద్గా మైదానానికి తీసుకువచ్చారు. ముస్లింల ఆచారం ప్రకారం మత పెద్దలు దువా నిర్వహించిన అనంతరం కబరస్తాన్‌లో అప్పటికే తవ్వించి ఉంచిన ఆయేషా సమాధిలో అవశేషాలను సీబీఐ, రెవిన్యూ అధికారుల సమక్షంలో ఖననం చేశారు. దారి పొడవునా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. డీఎస్పీ బి.జనార్ధనరావు, త్రీ టౌన్ సీఐ ఎస్.సాంబశివరావు, వన్ టౌన్ సీఐ వి.మల్లికార్జునరావు బందోబస్తును పర్యవేక్షించారు. తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ పంచనామా నిర్వహించారు.

ఆయేషా మీరా అవశేషాలున్న పెట్టెకు ప్రార్థనలు చేస్తున్న ఆమె తండ్రి ఇక్బాల్ బాషా, ముస్లింలు

మేం బతికుండగా ఆయేషా కేసు ముగియదు..

ఆయేషా అవశేషాలను ఖననం చేసిన అనంతరం ఆమె తండ్రి ఇక్బాల్ బాషా మీడియాతో మాట్లాడారు. ఆయేషా కేసు ముగిసిందంటున్నారని, తల్లిదండ్రులమైన తాము బతికి ఉన్నంత వరకు కేసు ముగియదన్నారు. ఆయేషాకు సీబీఐ, సిట్ అధికారులు అన్యాయం చేశారని ఆరోపించారు. కేసులో ఆధారాలు లేవంటున్నారని, దర్యాప్తు చేసిన అధికారులే ఆధారాలన్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయించాలని డిమాండ్ చేశారు. త్వరలో సీఎం చంద్రబాబునాయుడును కలుస్తామని, ఆయన ఇచ్చిన హామీ మేరకు తమకు న్యాయం చేయాలన్నారు. నిందితులకు శిక్ష పడినప్పుడే ఆయేషా మీరా ఆత్మకు శాంతి కలుగుతుందని స్పష్టం చేశారు.

జీడీసీఎంఎస్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి

జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు జిల్లా కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ(జీడీసీఎంఎస్)ని అన్ని రంగాల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పేర్కొన్నారు. స్థానిక కన్నావారితోటలోని జీడీసీఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన జీడీసీఎంఎస్ మహాజన సభ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్)ను లాభాల్లో నడిపించాలన్నారు. ముందుగా బిజినెస్ మేనేజర్ డి.హరిగోపాలం 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.10.10 కోట్లతో అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ డీసీఎంఎస్ ఆస్తుల పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. డీసీఎంఎస్‌కు ప్రతి నెలా ఒక స్థిరమైన ఆదాయం లభించేందుకు ప్రణాళికలు రూపొందించి, భవిష్యత్‌లో ఉద్యోగుల జీతాలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. గుంటూరు నగరంలో ఒక కల్యాణమండపం నిర్మించనున్నట్లు వెల్లడించారు. 2025లో జిల్లాలోని 53 జీడీసీఎంఎస్ బ్రాంచీలు, పలు పీఏసీఎస్‌ల ద్వారా రూ.100.54 కోట్లు విలువైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, నోటు పుస్తకాలు, స్టేషనరీ, ప్రొవిజన్స్ తదితర వ్యాపారాలు చేసినట్లు పేర్కొన్నారు. 2025–26 ఖరీఫ్ సీజన్‌లో ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలలోని 12 మండలాల్లో రూ.531.03 కోట్ల విలువ గల 2.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. బిజినెస్ మేనేజర్ హరిగోపాలం మాట్లాడారు.

ఏఎన్‌యూ దూరవిద్యలో నూతనంగా 5 ఎంబీఏ కోర్సులు

ఏఎన్‌యూ (పెదకాకాని): నూతన కోర్సులు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం చేయడంతోపాటు ఉపాధి అవకాశాలను విస్తరింపజేస్తాయని వర్సిటీ వీసీ ఆచార్య కె. గంగాధరరావు తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం 2026 క్యాలెండర్‌కు సంబంధించి మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) ప్రోగ్రాంలో నూతనంగా ఐదు స్పెషలైజేషన్లకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్) నుంచి అధికారిక అనుమతి లభించినట్లు సీడీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సమకాలీన అవసరాలకు అనుగుణంగా కోర్సుల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు.

జెడ్పీలో నలుగురు సీనియర్ అసిస్టెంట్లకు ఏవోలుగా ఉద్యోగోన్నతి

గుంటూరు ఎడ్యుకేషన్: జెడ్పీ కార్యాలయంలో పనిచేస్తున్న నలుగురు సీనియర్ అసిస్టెంట్లు పరిపాలనాధికారులుగా ఉద్యోగోన్నతి పొందారు. జెడ్పీ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సీఈవో వి.జ్యోతిబసు, డిప్యూటీ సీఈఓ సీహెచ్ కృష్ణ ఏవోలుగా ఉద్యోగోన్నతులు పొందిన కె.సురేష్‌బాబు, పాండురంగస్వామి, బి.శ్రీనివాసమూర్తి, వి.శ్రీనివాసరావు ఉద్యోగోన్నతి పత్రాలు అందజేశారు.

ఎంబీఏ సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ(పెదకాకాని): ఏఎన్‌యూ పరిధిలో 2025 నవంబరులో జరిగిన ఎంబీఏ (హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్) మూడో సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలను శుక్రవారం సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. పరీక్షలకు మొత్తం 91 మంది హాజరు కాగా వారిలో 70 మంది ఉత్తీర్ణులయ్యారు. రీవాల్యుయేషన్‌కు మార్చి 9వ తేదీలోగా ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.1860 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తును 10 తేదీలోగా పీజీ కోఆర్డినేటర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. పర్సనల్ వెరిఫికేషన్‌కు రూ.2190 చెల్లించాలని తెలిపారు.

ఐజీ అరెస్టు వారంట్ వాయిదా

గుంటూరు లీగల్: శాసనసభ ఉపసభాపతి, నరసాపురం మాజీ ఎంపీ రఘురామకృష్ణంరాజు కేసులో నిందితుడిగా ఉన్న బిహార్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ అరెస్టు వారెంట్‌పై తీర్పు మార్చి రెండో తేదీకి వాయిదా వేసినట్టు స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి శుక్రవారం వెల్లడించినట్లు సమాచారం.

ఏజీపీగా నాగేంద్రబాబు

గుంటూరు లీగల్: గుంటూరులోని జూనియర్ సివిల్ కోర్టులలో ప్రభుత్వం తరపున సివిల్ కేసులను వాదించేందుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాది మేత్ర నాగేంద్రబాబు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి జి.ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

జేఏసీ నూతన కమిటీ ఎన్నిక సన్నాహక సమావేశం

గుంటూరు మెడికల్: గుంటూరు జిల్లా ఏపీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక సన్నాహక సమావేశం శుక్రవారం గుంటూరు నగరంలోని ఏపీఎన్జీజీవో సంఘ కార్యాలయంలో జరిగింది. ఏపీఎన్జీ జీవో గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు అధ్యక్షత జరిగిన సమావేశంలో జిల్లా స్థాయి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, అధ్యక్షులు, కార్యదర్శులు జిల్లా జేఏసీ నూతన కార్యవర్గ ఏర్పాటుపై చర్చించారు. ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, విధుల నిర్వహణలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం, ప్రభుత్వంతో సమన్వయంపై సమర్థవంతమైన చర్యలు చేపట్టడం జేఏసీ ప్రధాన లక్ష్యమన్నారు. బసవలింగారావు, కళాధర్, గౌస్ రబ్బాని, కే పిచ్చయ్య, ఖలీద్, బాజీ, యశోద, పద్మజ, అంకమ్మ రావు లతో పాటు పలు సంఘాల నాయకులు పాల్గొని నూతన కమిటీ ఏర్పాటుకై, సంఘ ఐక్యతతో జిల్లాలో శక్తివంతమైన జేఏసీ నిర్మాణానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

కొత్తపేటలో కార్డన్ సెర్చ్

పట్నంబజారు: నగరంలోని ఈస్ట్ సబ్‌డివిజన్ కొత్తపేట పోలీసుస్టేషన్ పరిధిలోని వెంకటాద్రిపేటలో కార్డన్‌సెర్చ్ శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్, ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్‌అజీజ్, పలువురు సీఐలు, ఎస్సైలు తనిఖీల్లో పాల్గొన్నారు. ధ్రువపత్రాలు సరిగా లేని 51 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలను సీజ్ చేసి కొత్తపేట పీఎస్‌కు తరలించారు. అనంతరం మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.

జర్మనీలో ఉద్యోగావకాశాలు

గుంటూరు ఎడ్యుకేషన్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జర్మనీలో అసిస్టెంట్ నర్సుగా పని చేసేందుకు ఆసక్తి గల నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు 'ఆన్‌లైన్ జర్మన్ లాంగ్వేజ్ అండ్ ట్రెనింగ్, ప్లేస్‌మెంట్స్ ప్రోగ్రామ్' కోసం దరఖాస్తు చేయాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు సంబంధిత రంగంలో ఏడాదిపాటు పని చేసిన అనుభవం ఉండాలని సూచించారు. ఆసక్తి కలిగిన 39 ఏళ్ల లోపు వయసు గల పురుష, మహిళా అభ్యర్థులకు జర్మన్ భాషలో ఏఐ నుంచి బీ2 స్థాయి వరకు ఎనిమిది నెలల పాటు ఆన్‌లైన్‌లో శిక్షణ కల్పిస్తారని తెలిపారు. జర్మనీలో ఉద్యోగం పొందిన తరువాత నెలకు రూ.రెండు లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో రూ.30వేలు టీఎన్ఏఐ సంస్థకు చెల్లించాల్సి ఉంటుందని, జర్మనీలో ఉద్యోగంలో చేరిన తరువాత తిరిగి చెల్లిస్తారని తెలిపారు. వీసా, విమాన టిక్కెట్, పరీక్ష ఫీజులను ముందుగా అభ్యర్థులే భరించాలని, యజమాన్య నిబంధనలకు అనుగుణంగా వాటిని రీ–యింబర్స్ చేస్తారని తెలిపారు.

Bank of Baroda | బ్యాంక్ ఆఫ్ బరోడా | గుంటూరు మెయిన్ బ్రాంచి

రాజీవ్ గాంధీ భవన్, హిందు కాలేజ్‌దగ్గర, గుంటూరు-522004. ఫోన్:0863-2220244, E-mail: GUNTUR@bankofbaroda.bank.in

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) భౌతికంగా స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏది ఉంటే అది" మరియు "సహాయం లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

I	ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. మెస్సర్స్ ధన లక్ష్మి సిండికేట్,(ప్రొప్రయిటర్: శ్రీ ముక్తా విజయ కుమార్. ఫ్యాక్టరీ చిరునామా: శ్రీ సాయి శ్రీ శ్రీనివాస జిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం. 19-9-178/బి, ప్లాట్ నెం. 255, రెవెన్యూ వార్డు నెం. 22, ఎన్.హెచ్-5, బొంతపాడు రోడ్డు, గుంటూరు-522003. 2. శ్రీ ముక్తా విజయ కుమార్, తండ్రి: ముక్తా సత్యనారాయణ, డోర్ నెం. 7-17-220, 2వ లైన్, శ్రీనగర్, గుంటూరు-522003. 3. శ్రీమతి ముక్తా పద్మావతి, భర్త: శ్రీ ముక్తా సత్యనారాయణ, డి. నెం. 1-113, అనంతవరప్పాడు, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా-522017. 4. శ్రీ ముక్తా సత్యనారాయణ, తండ్రి: శ్రీ సాంబయ్య, డి.నెం. 1-113, అనంతవరప్పాడు, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా-522017. బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బకాయి: రూ. 78,60,117.20 (అక్షరాలా డెబ్బై ఎనిమిది లక్షల అరవై వేల నూట పదిహేడు రూపాయల ఇరవై పైసలు మాత్రమే) 31.03.2021 నాటికి + 01-04-2021 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు ఏవైనా ఉంటే కలిపి రియలైజేషన్ వరకు.

స్థిరాస్తి యొక్క వివరములు

గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గోరంట్ల గ్రామం, డి.నెం. 159లో మొత్తం విస్తీర్ణం ఎకరా 19-93 సెంట్లలలో ఎకరా 1-00 సెంట్లలలో మొత్తం 849.3/9 చదరపు గజములలో గల 499.3/9 చదరపు గజముల విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం 1. శ్రీమతి ముక్తా పద్మావతి, భర్త: ముక్తా సత్యనారాయణ, 2. శ్రీ ముక్తా విజయ కుమార్, తండ్రి: ముక్తా సత్యనారాయణ గార్ల పేరున కలదు. హద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు–107.00 అడుగులు, పడమర: తియ్యగూర శేషి రెడ్డి గారు ఇతరులకు విక్రయించిన స్థలం – 42.00 అడుగులు, దక్షిణం: ఇతరుల ఆస్తి – 107.00 అడుగులు, ఉత్తరం: కన్నెగంటి పార్వతి గారి ఆస్తి – 42.00 అడుగులు ఈ హద్దులలో మొత్తం 849.3/9 చదరపు గజములలో నుండి కేవలం 499.3/9 చదరపు గజముల విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం మాత్రమే.

రిజర్వు ధర: రూ. 44,91,000/- | ధరావత్తు: రూ. 4,49,100/- | బిడ్ పెంపుదల: రూ. 1,00,000/-

ఈ-వేలం తేది & సమయం: 17-03-2026, మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు

వేలం ముగిసే వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: 11-03-2026 నుండి 16.03.2026 వరకు, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు (ముందస్తు అపాయింట్‌మెంట్‌తో మాత్రమే)

అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ లింక్: https://bankofbaroda.bank.in/e-auction మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క ఫోన్ నెం. 0863-2220244, మొబైల్ నెం. 8977513906 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం: గుంటూరు, తేది: 27.02.2026 | అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda | బ్యాంక్ ఆఫ్ బరోడా - గుంటూరు బ్రాంచి

రాజీవ్‌గాంధీ భవన్, హిందూ కాలేజి దగ్గర, గుంటూరు. ఫోన్ : 0863-2220244 Mail: GUNTUR@bankofbaroda.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-4ఎ (రూల్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియుఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) /తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడిన ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" మరియు "రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తి(లు)/బకాయి మొత్తము/ రిజర్వు ధర/ ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఋణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తము	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/ భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం
ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడింగ్ కంపెనీ తరుపున యజమాని: శ్రీ యర్రబోయిన వెంకటేశ్వరరావు, నివాసము: డోర్ నెం. 20-18-402/ఎ, 2వ లైను, డి.ఎస్. నగర్, ఏటుకూరు రోడ్, గుంటూరు- 522003, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీ యర్రబోయిన వెంకటేశ్వరరావు, నివాసము: డోర్ నెం. 20-18-402/ఎ, 2వ లైను, డి.ఎస్. నగర్, ఏటుకూరు రోడ్, గుంటూరు- 522003, ఆంధ్రప్రదేశ్, హామీదారు: శ్రీ ఇడపలపాటి వెంకటేశ్వర్లు, తండ్రి: శ్రీ పోతురాజు, డి.నెం. 4-6-168/1, 1వ లైను, గణపతినగర్, సాయిబాబా రోడ్, రింగ్ రోడ్, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్	ఆస్తి నెం.1 : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామచంద్రపుర అగ్రహారం 1053 పైమైష నెం.75 రామచంద్రపుర అగ్రహారం డి.నెం. 38/1 నందలి మొత్తం ఎ.19.70 సెంట్లలోని ఎ.1.63 సెంట్లు అందులో శ్రీ యర్రబోయిన వెంకటేశ్వరరావు పేరుతో గల 121 చ॥గ॥లు లేదా 101.16 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ఇతరుల యొక్క ఆస్తి - 20'.00"అ॥లు, దక్షిణం: అలెక్సర్ రెడ్డికి చెందిన ఆస్తి-54'.05" అ॥లు, పడమర: 25 అడుగులు వెడల్పు గల రోడ్డు -20.00" అ॥లు, ఉత్తరం: యర్రబోయిన వెంకటేశ్వరరావుకు చెందిన ఆస్తి - 54'.05" అ॥లు. ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామచంద్రపుర అగ్రహారం 1053 పైమైష నెం.75 రామచంద్రపుర అగ్రహారం డి.నెం. 38/1 నందలి మొత్తం ఎ.19.70 సెంట్లలోని ఎ.1.63 సెంట్లు అందులో శ్రీ యర్రబోయిన వెంకటేశ్వరరావు పేరుతో గల 94 చ॥గ॥లు లేదా 78.59 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి.	తేది.09.08.2025 నాటికి రూ.32,55,851.73 (అక్షరాల ముప్పై రెండు లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల యాభై ఒక రూపాయలు మరియు పైసలు డెబ్బై మూడు మాత్రమే) ప్లస్ ది.09.08.2025 నుండి వర్తించని వడ్డీ ప్లస్ ఇతర ఛార్జీలు కలుపుకొని మరియు చెల్లించేనాటికి అయ్యే ఇతర ఖర్చులు మొ॥నవి.	28-03-2026 మ॥02.00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు	రిజర్వు ధర : ఆస్తి నెం.1 : రూ.13,06,000/- ఆస్తి నెం.2 : రూ.10,15,000/- ఆస్తి నెం.3 : రూ.12,31,000/- ధరావత్తు: ఆస్తి నెం.1 : రూ.1,30,600/- ఆస్తి నెం.2 : రూ.1,01,500/- ఆస్తి నెం.3 : రూ.1,23,100/- బిడ్ పెంపుదల: ఆస్తి నెం.1 : రూ.20,000/- ఆస్తి నెం.2 : రూ.20,000/- ఆస్తి నెం.3 : రూ.20,000/-	(భౌతిక)	23.03.2026 నుండి 28.03.2026 వరకు ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు (ముందస్తు అపాయింట్‌మెంట్ తో మాత్రమే) ఇతర వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.

దీనికి హద్దులు: తూర్పు: ఇతరుల యొక్క ఆస్తి - 16.06"అ॥లు, దక్షిణం: యర్రబోయిన వెంకటేశ్వరరావుకు చెందిన ఆస్తి-54'.05' అ॥లు, పడమర: 25 అడుగులు వెడల్పు గల రోడ్డు -16'.05" అ॥లు, ఉత్తరం: ఏసుగంటి శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి - 54'.05" అ॥లు.

ఆస్తి నెం.3: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామచంద్రపుర అగ్రహారం 1053 పైమైష నెం.75 రామచంద్రపుర అగ్రహారం డి.నెం. 38/1ఎ, తరువాత డి.05-11-2020 నాటి గుంటూరు జి.ఎం.సి రీ-సర్వే 165626/202-21/టి3 నందు మొత్తం ఎ.19.70 సెంట్లలోని ఎ.1.63 సెంట్లు అందులో శ్రీ ఇడపలపాటి వెంకటేశ్వర్లు పేరుతో గల 114 చ॥గ॥లు లేదా 95.31 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: టి.జి.టి. సంస్థ యొక్క స్థలం ఆస్తి - 16.09"అ॥లు, దక్షిణం: ఇడపలపాటి వెంకటేశ్వర్లుకు చెందిన ఆస్తి-61'.00' అ॥లు, పడమర: 25 అడుగులు రోడ్డు -16'.09" అ॥లు, ఉత్తరం: బొల్లి వెంకయ్యకు చెందిన స్థలం ఆస్తి - 61'.06" అ॥లు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ : https://bankofbaroda.bank.in/e-auction మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : https://Baanknet.com లింకును చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని ఫోన్ : 0863-2220244, మొబైల్ నెం.: 8977513906 నందు సంప్రదించగలరు.

ప్రదేశం : గుంటూరు, తేది : 26-02-2026 | సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLAT FOR SALE

- గుంటూరు నగరంపాలెం మెయిన్‌రోడ్ opp రిలయన్స్ స్మార్ట్ ముళ్ళపూడి ఎన్‌క్లేవ్ ఫ్లాట్ నెం. 304 అమ్మకమునకు కలదు. 9603053455, 9177399776

HOUSE FOR SALE

- చీరాల కొత్తపేట RTC కాలనీలో 9సెంట్లు విస్తీర్ణములో కల 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. వివరాలకు సం॥ ✆ 91776 44898, 70933 21399.
- గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీ నల్లపాడు రోడ్డులో వెస్ట్ ఫేసింగ్ 217 Sq.yd ఇల్లు అమ్మకానికి ఉంది. కాల్: 6302549602.

PROPERTY FOR SALE

- మంగళగిరి మం॥ నవులూరు గ్రా॥ 280Y క్లియర్ టైటిల్ ప్లాట్ అమ్మకానికి కలదు. ఫోన్: 9920063735

PLOT FOR SALE

- గుంటూరు 16వ డివిజన్లో వెంచర్, నారాకోడూరు వెళ్లే రోడ్డుకి దగ్గర్లో, 30అ.రోడ్లు, ఫెన్సింగ్, ఎంట్రన్స్ గేట్లు, చ. గజం రూ. 13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192

TO-LET COMMERCIAL

- 3000చ॥అ॥ల కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు / హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. రిషీ వాల్యు హోమ్స్, జి.టి.రోడ్ ✆9394101244, 9390827957

SERVICES

GOLD FINANCE

- బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు లో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం ✆ 83338 33368
- బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

WANTED

- గుంటూరు ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. స్త్రీ / పురుషులు కావలెను. 10th పాస్ జీతం: 15000/-వరకు+బోనస్. ✆ 94408 70099
- గుంటూరులోని హాస్పిటల్ నందు ANM, GNM నర్సింగ్‌స్టాఫ్ Pharmacist అనుభవం కలిగిన M/F వారు మరియు ఆయా కావలెను. Accommodation సౌకర్యం కలదు. ✆ 799 7777 108
- మా సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ సేల్స్‌గర్ల్స్ కావలెను. జీతం: 10,000/- వరకు, పార్ట్ టైం సౌకర్యం కలదు. సంప్రదించగలరు: 93904 03143
- ప్రముఖ కంపెనీ గుంటూరు నందు ఉచితంగా ఏ.సి మరియు ఎలక్ట్రానిక్ రిపేరు కొరకు శిక్షణ ఇవ్వబడును. సర్టిఫికెట్ & ఏ ప్రదేశంలో అయినా ఉద్యోగం కల్పించబడును. భోజనం & వసతి కలదు. ✆ 9701363586, 7382343839
- గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీలో ఉద్యోగ ఖాళీలు: సీనియర్ బ్యాచ్ ఇన్‌ఛార్జీలు, లింగం: పురుషులు మాత్రమే, విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య ఉండవలెను. నెలకు జీతము: 16000/- వరకు ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 92487 22246
- గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు క్లాస్ ఇన్‌ఛార్జీస్ గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 33320
- గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 30సం॥ వయస్సు వారు కావలెను. 9177988077
- సెక్యూరిటీ గార్డ్స్ రాజధాని ఏరియాలలో అర్జెంటుగా కావలెను డ్యూ 12 గం Q. టెన్త్ పాస్ వ: 50 లోపు భోజనం+ రూమ్ సౌకర్యం. 94902 48039, 9490 380213
- మంగళగిరి ఏరియాలలో ప్రముఖ పురుగు మందుల కంపెనీకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ, జీతం: 15,000+3000 సంప్ర॥ 9121469383
- జయభారత్ సోలార్ కంపెనీ గుంటూరు కొరకు టెక్నీషియన్ కమ్ హెల్పర్, వాన్‌డ్రైవర్ కావలెను. వసతి కలదు. సంప్ర॥ 8499896093, 9392227337
- ఆఫీస్ స్టాఫ్, నర్సెస్ (MPHW) కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 92464 27459
- Wanted Experienced Accountant in a company at Autonagar, Guntur. Salary Package Follows Experience. 9063183834
- నరసరావుపేటలో పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగి, కంప్యూటర్ అనుభవం ఉన్న అభ్యర్థి కారు డ్రైవర్‌గా కావలెను. నరసరావుపేట మరియు పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 9347313558
- Lady Staff Wanted B.Tech/ MBA, Study Abroad Consultancy Salary upto 15k, Good Communication Skills Exp./ Freshers. 93819 85468
- మందాడి, మాచర్ల, నాగార్జునసాగర్ ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 14000/- సంప్ర: ✆ 7569673994
- స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పని చేయుటకు వాచ్‌మెన్ ఫ్యామిలి (వసతి కలదు) ఆయమ్మలు కావలెను. ✆ 81214 00100
- Wanted Lady Telecallers,Age:25+, Salary: 10k,Timing 10:00 a.m - 6:00 p.m. and recovery executives part time or full time Guntur Locals only Cont: 9480419685, 8121502699
- బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 9398991579
- LTD కంపెనీల్లో రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, అకౌంటెంట్స్, సూ॥వైజర్స్, ఆఫీస్ అడ్మిన్, HR అసిస్టెంట్స్, ఆఫీస్‌బాయ్స్, హెల్పర్స్, జీ: 10-30వేలు. Ph: 79939 76590
- గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేయుటకు స్త్రీలు మరియు పురుషులు కావలెను. జీతము: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91546 93478
- గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్ గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 22 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 89784 80429
- గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 33329
- గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 50సం॥ వయస్సు వారు కావలెను. 7036761665
- మంగళగిరి DGP office సమీపంలో పని చేయుటకు సెక్యూరిటి guards కావలెను. జీ: 16000/- , pf & esi కటింగ్ పోను,Qul : 10th ,age :45 below ✆ 88014 97437
- తాడేపల్లి ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన సెక్యూరిటీ గార్డ్స్ & ఆయాలు కావలెను ✆ 8247 66 22 99, 9866614236
- చీరాల ITC డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచేయుటకు సిగరెట్, ఫుడ్ సేల్స్‌మెన్స్ డెలివరీ బాయ్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. చీరాల వారికి ప్రాధాన్యం ✆ 95736 75527
- ఏ.పీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారిగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా. ఫోన్: 9246363624. ఇమెయిల్ : jobsimfl@gmail.com

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ఎడిషన్ రూ.475 ... ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే

గుంటూరు 7075167663 7075167541

క్లుప్తంగా

దివ్యాంగుల ప్రత్యేక ఫిర్యాదుల దినోత్సవం నేడు

మంగళగిరి టౌన్‌: దివ్యాంగుల ప్రత్యేక ఫిర్యాదుల దినోత్సవం శనివారం జరుగనుందని.. దివ్యాంగులు దీనిని వినియోగించుకోవాలని ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ శకుంతల శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం, దివ్యాంగుల హక్కు చట్టం అమలులో ఉందని.. గుంటూరు జిల్లాలో ప్రతి నాలుగో శనివారం ఈ ప్రత్యేక ఫిర్యాదుల దినోత్సవం ఏర్పాటు చేస్తామని అన్నారు. గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో ఈ ప్రత్యేక ఫిర్యాదుల విభాగం నందు ఉదయం 10 గంటలకు దివ్యాంగుల ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

వినోబా భావే ఆశయాలు మార్గదర్శకం

మంగళగిరి టౌన్‌: ఆచార్య వినోబా భావే ఆశయాలు మార్గదర్శకమని ఆచార్య వినోబా భావే భూదాన భూములు రైతు పరిరక్షణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. యర్రబాలెంలోని అమ్మ వృద్ధాశ్రమంలో ప్రపంచ స్వచ్ఛంద సేవా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మానవతా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ.. సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందాలనేదే వినోబా భావే లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం పరిరక్షణ కమిటీ సభ్యులు శ్రీనివాస్, రాఘవయ్యలు వృద్ధాశ్రమానికి నగదు సహాయం అందజేశారు. కార్యక్రమంలో వినోబా సంస్థ రాష్ట్ర ప్రతినిధి షేక్ హుస్సేన్, వృద్ధాశ్రమ నిర్వాహకులు మస్తానమ్మ, సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంథోని ఆశయాలను కొనసాగిద్దాం

మంగళగిరి టౌన్‌: కామ్రేడ్ ఆంథోని ఆశయాలను కొనసాగిద్దామని ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు పిలుపునిచ్చారు. తాడేపల్లి పరిధిలోని నులకపేట ఆటో యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఆంథోని సంస్మరణ సభకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. కామ్రేడ్ ఆంథోని గత 45 ఏళ్లుగా కార్మిక ఉద్యమంలో కొనసాగుతూ గ్రామీణ సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని పేర్కొన్నారు. గత నెలలో కారు ప్రమాదానికి గురైన ఆంథోని చికిత్స పొందుతూ మృతి చెందారని.. ఆయన పోరాట స్ఫూర్తి కార్మిక వర్గానికి ఆదర్శమని అన్నారు. మార్చి 4న గుంటూరులో జరిగే ఆయన సంస్మరణ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంస్మరణ సభకు ఏఐసీటీయూ జాతీయ నాయకులు ప్రసాద్ స్మారకోపన్యాసం ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ కైసు, ఉపాధ్యక్షులు ఎస్కే జాన్ సైదా, కాశిం, బాబు, కరీమ్ పాల్గొన్నారు.

చెత్త బుట్టలు పంపిణీ

ఫిరంగిపురం: గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ చేసేందుకు వీలుగా ట్రైసైకిళ్లు, డస్ట్‌బిన్లు గ్రామ మిత్రులకు శుక్రవారం అందజేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ విజయవాడ వారితో అందించిన వీటిని మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి అందజేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి [illegible] తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్.వెంకటేశ్వర్లు, విస్తరణాధికారి, స్థానిక నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరోగ్యకేంద్ర నూతన భవనానికి శంకుస్థాపన

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని సచివాలయం సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.2.25 కోట్ల వ్యయంతో నూతనంగా భవనం నిర్మించనున్నట్లు ఆమె తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు త్వరితగతిన చికిత్స అందేలా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.ప్రకాశరావు, డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్.వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు చైర్మన్ టి.శివరావు, కె.కోటేశ్వరరావు, ఎం.రవి, నరసింహారావు, వైద్యాధికారి శ్రీలత పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు తప్పనిసరి

ఫిరంగిపురం: మండలంలోని మేరికపూడి గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. శనగ పైరులో వచ్చే ఎండు తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు మోహనరావు తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో వాసంతి, వ్యవసాయ విస్తరణాధికారి సుజాని, సిబ్బంది మల్లిక్, హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

వైభవం.. శ్రీహరి కల్యాణం

దుగ్గిరాల: స్థానిక పసుపు యార్డు సమీపంలోని రైలుపేట నందు గల శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో నిర్వహిస్తున్న తృతీయ వార్షికోత్సవాలు శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. అర్చకులు శ్రీ భాష్యం నరసింహ [illegible], వేంకట రామచంద్ర ఉదయం సుప్రభాత సేవతో మొదలు పలు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం బ్రహ్మోత్సవ నాయకుడు గరుడ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

ఎన్‌సీసీ విద్యార్థులతో దొంతిరెడ్డి వేమారెడ్డి

సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి

మంగళగిరి టౌన్‌: విద్యార్థులు విద్యతో పాటు మంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి విద్యార్థులకు సూచించారు. తాడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ, స్కౌట్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులను ఉద్దేశించి ఆయన శుక్రవారం ప్రసంగించారు. ఎన్‌సీసీ, స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎన్‌సీసీ సైనిక శిక్షణ, ఆయుధ నిర్వహణపై దృష్టి పెడితే స్కౌట్ బహిరంగ కార్యకలాపాలు, సేవాభావం, జీవన నైపుణ్యాలను అలవర్చుకోవడంలో సహాయపడుతుందని వివరించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులకు కిట్లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారి మృతికి కారకులను శిక్షించాలి

మంగళగిరి టౌన్‌: నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులపై దాడిచేసి చిన్నారి మృతికి కారకులైన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మున్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. మంగళగిరి పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం వృత్తి సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరయ్య మాట్లాడుతూ.. ఈనెల 18న జరిగిన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు దర్శనం కోసం ఆలయంలోకి ప్రవేశించారని పేర్కొన్నారు. టికెట్ లేకుండా ఆలయంలోకి ప్రవేశించారనే సాకుతో రజక దంపతులపై గణేష్, చంద్రశేఖర్‌లు విచక్షణా రహితంగా దాడిచేయడం హేయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో రజక దంపతుల పసి బిడ్డను కాళ్లతో తన్నడంతో దూరంగా పడిపోయిందని.. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు తెలిపారు. మృతికి కారకులైన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీస్ యంత్రాంగం కూడా బాధితుల పక్షాన కేసు నమోదు చేయకుండా బాధితులపై తిరిగి కేసు నమోదు చేశారని, అక్రమ కేసులు పెట్టిందన్నారు. [illegible] సమావేశంలో నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, వి.వెంకటరావు, దయాకర్, శ్రీరాములు తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

మంగళగిరి టౌన్‌: బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఏఐఎస్ఎఫ్ నాయకురాలు ముసునూరు లక్ష్మీ ప్రియాంక విమర్శించారు. ఈ మేరకు తాడేపల్లిలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి అనుకూలంగా ఉంటే భారత్‌కు అనుకూలమని.. మోదీకి వ్యతిరేకంగా ఉంటే భారత్‌కు వ్యతిరేకం అనే వ్యాఖ్య ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం దేశాన్ని వ్యతిరేకించడం కాదని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటే వాటిని ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని వివరించారు. ప్రశ్నించిన వారిని దేశానికి వ్యతిరేకులుగా ముద్రవేయడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే అని, ప్రమాదకర ధోరణి అని విమర్శించారు. [illegible] తక్షణమే బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులు పథకాలను వినియోగించుకోవాలి

మంగళగిరి టౌన్‌: పెదవడ్లపూడిలో శుక్రవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ, హిందుస్తాన్ కోకో కోలా ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారిణి రాజకుమారి ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి సాగు, మెరుగైన నీటి నిర్వహణపై అవగాహన కల్పించారు. డ్రోన్ల ద్వారా పురుగుమందు పిచికారీ చేసే విధానంలో శిక్షణ ఇచ్చారు. మంగళగిరి మండల వ్యవసాయ అధికారిణి శైలజారాణి మాట్లాడుతూ.. ఏపీ ఎంఐపీ, ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్, స్ప్రింకర్లు, మల్చింగ్, ఉద్యానవన శాఖలో అమలులో ఉన్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యానవన అధికారి దీపిక, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, కోకో కోలా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పోస్ట్‌మార్టం కోసం ముడుపులు డిమాండ్!

మేడికొండూరు: మండల పరిధిలోని కొర్రపాడు గ్రామానికి చెందిన పగిడిపాటి అనిల్‌కుమార్ విద్యుత్ షాక్‌కు గురై గురువారం మృతిచెందారు. బాధితుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కొర్రపాడు గ్రామానికి చెందిన అనిల్‌కుమార్ విద్యుత్ పనుల నిమిత్తం గుంటూరు వెళ్లారు. అక్కడ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందారు. మృతదేహం పోస్ట్‌మార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు మేడికొండూరు పోలీసులు తీసుకు వెళ్లారు. కాగా పోస్ట్‌మార్టం చేయడానికి రూ.1.50 లక్షలు మృతుని కుటుంబ సభ్యులను డిమాండ్ చేసినట్లు బంధువులు ఆరోపించారు. ముడుపులు చెల్లిస్తేనే పోస్ట్‌మార్టం చేస్తామని పోలీసులు చెప్పినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు.

శుక్రవారం సాయంత్రమైనా మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు ఆగ్రహానికి లోనయ్యి కొర్రపాడు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వాహనాలు రాకపోకలకు తీవ్రంగా అంతరాయం కలుగడంతో మేడికొండూరు పోలీసులు వారికి నచ్చజెప్పి రాస్తారోకో విరమింపజేయించారు.

వంతెన ప్రతిపాదన విరమించుకోవాలి

నిర్మాణాలు చేపడితే అడ్డుకుంటాం
ఖబరస్తాన్ పరిరక్షణ కమిటీ

మంగళగిరి టౌన్‌: శతాబ్దాల నాటి ముస్లింల ఖబరస్తాన్‌పై నుంచి బ్రిడ్జి నిర్మించాలనే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని ఖబరస్తాన్ పరిరక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళగిరి జామియా మసీదు వద్ద శుక్రవారం కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ఖబరస్తాన్‌ను ధ్వంసం చేసే ప్రయత్నాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ముస్లిం సమాజంపై దాడిగా దీనిని భావిస్తామని హెచ్చరించారు. ఖబరస్తాన్‌పై ఒక్క అంగుళం స్థలం కూడా ఇచ్చే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిర్మాణం చేపడితే అడ్డుకుంటామన్నారు. ఖబరస్తాన్, ఇతర అంజుమన్ ఆస్తుల రక్షణ కోసం ఎన్నుకున్న ట్రస్ట్‌బోర్డు బాధ్యత మరచిందని ఆరోపించారు. [illegible] నియంతృత్వ విధానాలకు విరుద్ధంగా అధికారులు తీసుకునే ఏ నిర్ణయం అయినా చట్టపరమైన సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. కమిటీ కన్వీనర్ యూనుస్, అహ్లె సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మునీర్, జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు అజీమ్, తబ్లీగ్ జమాత్ అధ్యక్షులు రఫీ, జమీయతె ఉలమా [illegible] అధ్యక్షులు ఇక్బాల్ అహ్మద్, ముస్లిం యువసేన అధ్యక్షులు ఇస్మాయిల్, ముస్లిం ఫ్రంట్ అధ్యక్షులు మస్తాన్‌వలీ రఫీ, జామియా మసీదు పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐసీఐఎస్‌డీ-26

తాడికొండ: వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం, వీఐటీ-ఏపీ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో శుక్రవారం యూనివర్సిటీ ఆఫ్ న్యూ క్యాజిల్, హెరియట్ వాట్ యూనివర్సిటీ, బర్మింగ్‌హామ్ సిటీ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో "డిజిటల్ యుగంలో నూతన ఆవిష్కరణ, స్థిరమైన వ్యాపార పద్ధతులు (ఐసీఐఎస్‌డీ-26)" అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆర్.వెంకటేశ్వర్ల పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గౌరవ అతిథులు డాక్టర్ ఫ్రాన్సిస్కో పోలార్సి, న్యూకాసిల్ బిజినెస్ స్కూల్, ఆస్ట్రేలియా ప్రొఫెసర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డీన్, ఎడ్‌బర్గ్ బిజినెస్ స్కూల్, హెరియట్-వాట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎడ్వర్డ్ స్విస్, ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.అరుళ్మొళివర్మన్, [illegible] డాక్టర్ శివకుమార్, సదస్సు కన్వీనర్ డాక్టర్ మధుస్మిత మొహంతి, బర్మింగ్‌హామ్ సిటీ యూనివర్సిటీ ప్రొఫెసర్ అరుణ్ సుకుమార్, డాక్టర్ నవనీత కృష్ణన్, డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ ముకీత్ మాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ విద్యార్థులకు అవగాహన సదస్సు

మంగళగిరి టౌన్‌: వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలోని బిజినెస్ స్కూల్‌లో ఫ్యూచర్ రెడీ గ్లోబల్ స్కిల్స్ [illegible] రెజిలెన్స్, రిస్క్, ఎమర్జింగ్ ట్రేడ్ డైనమిక్స్ అనే అంశంపై ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు [illegible] లాజిస్టిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కిషన్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కేఎల్ బిజినెస్ స్కూల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.కిషోర్‌బాబు, పీజీ చైర్మన్ డాక్టర్ జి.ప్రవీణ్‌కుమార్ వర్మ, ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC మంగళగిరి బ్రాంచ్, 1వ అంతస్తు, CA-5, CFC ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (2002 నందు నెం.3) యొక్క 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను & హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు & హామీదారులు బకాయి సొమ్మును సదరు సమయములోపు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13, సబ్-సెక్షన్ (4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 సంబంధి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తులను తేది 26.02.2026 న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. ముఖ్యంగా ఋణగ్రహీతలు & హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా వారి పేర్ల ఎదురుగా పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్టప్రకారము ఋణగ్రహీతలు & హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఋణగ్రహీతలు, బకాయి, డిమాండ్ నోటీసు & స్వాధీనత నోటీసు తేదీలు మరియు ఆస్తుల వివరాలు

1. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి కుర్రా నాగలక్ష్మి, భర్త. నాగేశ్వరరావు, హెచ్.నెం.4-107, కొండ బజార్, నీరు కొండ, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40747981597. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ.4,35,286/- (అక్షరాల నాలుగు లక్షల ముప్పై ఐదు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నిడమర్రు ఏరియా, సర్వే నెం. 217 & 218 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 3.95 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం.A-2, పడమర : బ్లాక్ నెం. B-2, దక్షిణం : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.B-4.
షెడ్యూల్-బి : అమరావతి, నిడమర్రు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.217 & 218 నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19.00 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B3 లోని ఫ్లాట్ నెం.FF-2 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-2 యొక్క హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం.A-2, పడమర : ఫ్లాట్ నెం.FF-3, దక్షిణం: బ్లాక్ నెం.B-2, తూర్పు : ఫ్లాట్ నెం.FF-5.

2. ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి మిక్కిలి బుజ్జి, భర్త: దేవిడ్ కుమార్, హెచ్.నెం. 3-67, ఐనవోలు, తుళ్లూరు, గుంటూరు జిల్లా-522237. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40605116625. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,66,790 /- (అక్షరాల నాలుగు లక్షల అరవై ఆరు వేల ఏడు వందల తొంభై రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 01.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, అమరావతి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, ఐనవోలు సర్వే నెం.131/3 (భాగం), 131/5 (భాగం), 131/6A (భాగం), 132/1 (భాగం), 132/3A (భాగం), 132/4A (భాగం) నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 5.138 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం. A2, పడమర : బ్లాక్ నెం.C5, దక్షిణం : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : ఓపెన్ స్పేస్.
షెడ్యూల్-బి : అమరావతి, ఐనవోలు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.131/3 (భాగం), 131/5 (భాగం), 131/6A (భాగం), 132/1 (భాగం), 132/3A (భాగం), 132/4A (భాగం) నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C6 లోని ఫ్లాట్ నెం.FF-2 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-2 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.FF-3, పడమర : బ్లాక్ నెం.C5, దక్షిణం : ఫ్లాట్ నెం.FF-1, తూర్పు : ఫ్లాట్ నెం.FF-7.

3. ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి మొద్దుల కనకదుర్గ, భర్త: నాగరాజు, హెచ్.నెం. 9-98, యిదవపాలెం, వినాయకపాలెం, యర్రబాలెం, టీవీ శానటోరియం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40600795825. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,94,290/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై నాలుగు వేల రెండు వందల తొంభై రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: 9 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.C-7, తూర్పు : 9 మీ॥ల వెడల్పు రోడ్డు.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C8 లోని ఫ్లాట్ నెం.SF-6 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-6 యొక్క హద్దులు : ఉత్తరం: ఫ్లాట్ నెం.SF-5, దక్షిణం: ఫ్లాట్ నెం.SF-7, పడమర: ఫ్లాట్ నెం.SF-3, తూర్పు: శూన్యాకాశం.

4. ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి మొహమ్మద్ నబియా, భర్త. అమీర్ ఖాన్, హెచ్.నెం. 11-43, శ్రీరామ్ నగర్, యర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40648618988. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 3,84,579/- (అక్షరాల మూడు లక్షల ఎనభై నాలుగు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం: బహిరంగ ప్రదేశం, పడమర : బహిరంగ ప్రదేశం, దక్షిణం: 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.C-8.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C7 లోని ఫ్లాట్ నెం.FF-7 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-7 యొక్క హద్దులు : ఉత్తరం: ఫ్లాట్ నెం.FF-6, పడమర: ఫ్లాట్ నెం.FF-2, దక్షిణం: ఫ్లాట్ నెం.FF-8, తూర్పు: బ్లాక్ నెం.C-8.

5. ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి పదాల దుర్గాభవాని, భర్త: శ్రీనివాసరావు, హెచ్.నెం. 5-235, శ్రీరామనగర్, యర్రబాలెం మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40725007889. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,41,780/- (అక్షరాల నాలుగు లక్షలు నలభై ఒక వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం: 9 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.B-1, దక్షిణం: పార్కింగ్ ఏరియా, తూర్పు : బహిరంగ ప్రదేశం.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B2 లోని ఫ్లాట్ నెం. SF-7 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. SF-7 యొక్క హద్దులు : ఉత్తరం: ఫ్లాట్ నెం.SF-8, పడమర: బ్లాక్ నెం.B-1, దక్షిణం: ఫ్లాట్ నెం.SF-6, తూర్పు: ఫ్లాట్ నెం.SF-2.

6. ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి పొదర్తి భారతి లక్ష్మి, భర్త: వెంకట సత్యనారాయణ, హెచ్.నెం. 9-437, శివాలయం ఎదురుగా, యర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40656340668. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,35,964/- (అక్షరాల నాలుగు లక్షల ముప్పై ఐదు వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం: 9 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ఓపెన్ స్పేస్, దక్షిణం: పార్కింగ్ ఏరియా, తూర్పు : బ్లాక్ నెం.B-2.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B1 లోని ఫ్లాట్ నెం. FF-1 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. FF-1 యొక్క హద్దులు : ఉత్తరం: శూన్యాకాశం, పడమర: ఫ్లాట్ నెం.FF-8, దక్షిణం: ఫ్లాట్ నెం.FF-2, తూర్పు: బ్లాక్ నెం.B-2.

7. ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి పైలా సంధ్య, భర్త: అజయ్, హెచ్.నెం. 8-53-1, SC.కాలనీ, 1వ వార్డు, యర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40656222883. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,88,512/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం: ఓపెన్ స్పేస్, పడమర : బ్లాక్ నెం. C7, దక్షిణం: 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : 9 మీ॥ల వెడల్పు రోడ్డు.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం C8 లోని ఫ్లాట్ నెం. TF-8 తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. TF-8 యొక్క హద్దులు : ఉత్తరం: ఫ్లాట్ నెం.TF-7, పడమర: ఫ్లాట్ నెం.TF-1, దక్షిణం: శూన్యాకాశం, తూర్పు: శూన్యాకాశం.

8 ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి పంచల పరమేశ్వరి, భర్త: నరేష్ బాబు, హెచ్.నెం. 11-51 B/b, లాస్ట్ లైన్, కొప్పురావు కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40700240937. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 3,87,742/- (అక్షరాల మూడు లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 04.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్ప ఏరియా, సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) యొక్క మంగళగిరి నందు మొత్తం విస్తీర్ణం ఎ. 14.70 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: 9.00 మీ॥ వెడల్పు రోడ్డు, పడమర: బ్లాక్ నెం – C2, తూర్పు: బ్లాక్ నెం – C2.
షెడ్యూల్-బి : మంగళగిరి, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్ వద్ద రాజీవ్ గృహకల్ప కాలనీ యొక్క సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) నందు మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు గ్రౌండు ఫ్లోర్‌లోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C3 లోని ఫ్లాట్ నెం.GF-3 తో ఉన్న ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. GF-3 యొక్క హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం.GF-4, దక్షిణం : ఫ్లాట్ నెం.GF-2, పడమర : బ్లాక్ నెం.C-2, తూర్పు : ఫ్లాట్ నెం.GF-6.

9 ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి పాతబత్తుల సుజాత, భర్త: వెంకటేశ్వరరావు, హెచ్.నెం. 8-31, రాజీవ్ గాంధీ సెంటర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40592186332. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 3,62,706/- (అక్షరాల మూడు లక్షల అరవై రెండు వేల ఏడు వందల ఆరు రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 04.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్ప ఏరియా, సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) యొక్క మంగళగిరి నందు మొత్తం విస్తీర్ణం ఎ. 14.70 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం: బ్లాక్ నెం – B15, దక్షిణం: 9.00 మీ॥ వెడల్పు రోడ్డు, పడమర: బ్లాక్ నెం – B6, తూర్పు: బ్లాక్ నెం – B8.
షెడ్యూల్-బి : మంగళగిరి, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్ వద్ద రాజీవ్ గృహకల్ప కాలనీ యొక్క సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) నందు మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు గ్రౌండు ఫ్లోర్‌లోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B7 లోని ఫ్లాట్ నెం.GF-5 తో ఉన్న ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. GF-5 యొక్క హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం.B-15, దక్షిణం : ఫ్లాట్ నెం.GF-6, పడమర : ఫ్లాట్ నెం.GF-4, తూర్పు : బ్లాక్ నెం.B-8.

10 ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి పఠాన్ అబీదా, భర్త: ఫజురుల్ రెహమాన్ ఖాన్, హెచ్.నెం. 11-181, శ్రీరామ నగర్, యర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40800629554. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,85,313/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల పదమూడు రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 6.733 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం: ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, దక్షిణం: 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం. C9.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C7 లోని ఫ్లాట్ నెం.GF-4 తో ఉన్న ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.GF-4 యొక్క హద్దులు : ఉత్తరం: ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఫ్లాట్ నెం.GF-3, తూర్పు: ఫ్లాట్ నెం.GF-5.

11 ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి పాతూరి కళ్యాణి, భర్త: సురేష్, హెచ్.నెం. 7-270, ఆర్‌సీఎం చర్చి దగ్గర, తాడేపల్లి (మం), పెనుమాక, గుంటూరు జిల్లా-522501. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40794193883. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,26,548/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై ఆరు వేల ఐదు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నిడమర్రు ఏరియా, సర్వే నెం. 217 & 218 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 3.95 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం.A-3, పడమర : బ్లాక్ నెం. B-3, దక్షిణం : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.B-5.
షెడ్యూల్-బి : అమరావతి, నిడమర్రు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.217 & 218 నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19.00 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B4 లోని ఫ్లాట్ నెం.SF-7 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-7 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.SF-6, పడమర : ఫ్లాట్ నెం.SF-2, దక్షిణం: ఫ్లాట్ నెం.SF-8, తూర్పు : బ్లాక్ నెం.B-5.

12 ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి పొలగంగు అన్నపూర్ణ, భర్త: బాల్షి, హెచ్.నెం. 8-69-17, తాళ్లాయపాలెం, మందడం, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40605030779. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,95,550/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 01.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, అమరావతి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, ఐనవోలు సర్వే నెం.131/3 (భాగం), 131/5 (భాగం), 131/6A (భాగం), 132/1 (భాగం), 132/3A (భాగం), 132/4A (భాగం) నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 5.138 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 17 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : బ్లాక్ నెం.C5, తూర్పు : బ్లాక్ నెం.A2.
షెడ్యూల్-బి : అమరావతి, ఐనవోలు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.131/3 (భాగం), 131/5 (భాగం), 131/6A (భాగం), 132/1 (భాగం), 132/3A (భాగం), 132/4A (భాగం) నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C10 లోని ఫ్లాట్ నెం.FF-7 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-7 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.FF-8, పడమర : శూన్యాకాశం, దక్షిణం : ఫ్లాట్ నెం.FF-6, తూర్పు : ఫ్లాట్ నెం.FF-2.

13 ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి పులి యెస్తేరు, భర్త: పులి రాజు, హెచ్.నెం. 1- 237, వెంకటపాలెం, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40612246704. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,35,325/- (అక్షరాల నాలుగు లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 01.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, అమరావతి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, ఐనవోలు సర్వే నెం.131/3 (భాగం), 131/5 (భాగం), 131/6A (భాగం), 132/1 (భాగం), 132/3A (భాగం), 132/4A (భాగం) నందు మొత్తం విస్తీర్ణం ఎ. 5.138 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.B4, దక్షిణం : ఓపెన్ స్పేస్, తూర్పు : బ్లాక్ నెం.B6.
షెడ్యూల్-బి : అమరావతి, ఐనవోలు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.131/3 (భాగం), 131/5 (భాగం), 131/6A (భాగం), 132/1 (భాగం), 132/3A (భాగం), 132/4A (భాగం) నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B5 లోని ఫ్లాట్ నెం.TF-4 తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.TF-4 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.TF-3, పడమర : ఫ్లాట్ నెం.TF-5, దక్షిణం : శూన్యాకాశం, తూర్పు : బ్లాక్ నెం.B-6.

14 ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి షేక్ చంటూరా, భర్త: మతీన్ వలీ, హెచ్.నెం. 3-55, వెంకటపాలెం, గుంటూరు జిల్లా- 522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40604088585. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,98,493/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 01.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, అమరావతి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, ఐనవోలు సర్వే నెం.131/3 (భాగం), 131/5 (భాగం), 131/6A (భాగం), 132/1 (భాగం), 132/3A (భాగం), 132/4A (భాగం) నందు మొత్తం విస్తీర్ణం ఎ. 5.138 సెంట్లులోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, దక్షిణం : 17 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.C12.
షెడ్యూల్-బి : అమరావతి, ఐనవోలు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.131/3 (భాగం), 131/5 (భాగం), 131/6A (భాగం), 132/1 (భాగం), 132/3A (భాగం), 132/4A (భాగం) నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C11 లోని ఫ్లాట్ నెం.GF-3 తో ఉన్న ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.GF-3 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.GF-4, పడమర : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఫ్లాట్ నెం.GF-2, తూర్పు : ఫ్లాట్ నెం.GF-6.

15 ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి షేక్ గౌసియా, భర్త: రెహమాన్, హెచ్.నెం. 4-700, ఉదా కాలనీ, నౌలూరు(రూరల్), గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40648531890. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 4,82,466/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం: ఓపెన్ స్పేస్, పడమర : బ్లాక్ నెం.C-7, దక్షిణం: 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : 9 మీ॥ల వెడల్పు రోడ్డు.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C8 లోని ఫ్లాట్ నెం.TF-4 తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.TF-4 యొక్క హద్దులు : ఉత్తరం: శూన్యాకాశం, పడమర: బ్లాక్ నెం.C-7, దక్షిణం: ఫ్లాట్ నెం.TF-3, తూర్పు: ఫ్లాట్ నెం.TF-5.

16 ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి షేక్ రేష్మా, భర్త: షేక్ నజీర్, హెచ్.నెం. 4-324, పుల్ల కోట, మంగళగిరి మండలం, నవులూరు నౌలూరు (రూరల్), గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40836818484. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది 22.10.2025 నాటికి రూ. 5,17,289/- (అక్షరాల ఐదు లక్షల పదిహేడు వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది. 23.10.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లు. బ్లాక్ హద్దులు : ఉత్తరం: ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, దక్షిణం: 9 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.C-8.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/6, 203/B, 209/2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C7 లోని ఫ్లాట్ నెం.TF-1 తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.TF-1 యొక్క హద్దులు : ఉత్తరం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, దక్షిణం: ఫ్లాట్ నెం.FF-2, తూర్పు: ఫ్లాట్ నెం.TF-8.

తేది: 26.02.2026, ప్రదేశం : మంగళగిరి
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

● నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

పరిశోధనల్లో దారి దీపాలు

'ఈసురోమని మనుషులుంటే ఇస్రో వరకు వెళ్లగలమా!' అనేది సరదా పేరడీ అయితే కావచ్చుగానీ... అక్షరాలా నిజం. సైన్స్‌లో 'రాణి'ంచాలంటే ఆసక్తి అనే శక్తి ఉండాలి. ఆ శక్తికి ఉత్సాహశక్తి తోడైతే 'అన్వేషణ' అనే భవన నిర్మాణం జరుగుతుంది. ఆ భవనంలో ఎన్నో పరిశోధన చిత్రాలను ఆవిష్కరించారు మన మహిళా శాస్త్రవేత్తలు. 'సైన్స్ అనేది పురుషుల రంగం' అనే మాటకు కాలం చెల్లిందని తమ ప్రతిభ ద్వారా చెప్పకనే చెబుతున్నారు. సైన్స్ సామ్రాజ్యంలో సగర్వంగా విజయ పతాకం ఎగరేస్తున్నారు...

శాస్త్రరంగంలో 'షా'జీ

ఆదిత్య ఎల్ 1 విజయవంతంగా ప్రారంభించిన తరువాత అక్కడి మిషన్ కంట్రోల్ సెంటర్ పోడియం దగ్గర నిలబడి 'ఒక ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్ట్‌కు సంబంధించిన కల నిజమైంది' అన్నారు ఆదిత్య ఎల్ 1 ప్రాజెక్ట్ డైరెక్టర్ నిగర్ షాజీ. 'కల నిజమైంది' అనుకోవడం ఆమెకు ఇదే మొదటిసారి కాదు. తొలిసారిగా ఇంజినీరింగ్ కాలేజీలోకి అడుగుపెట్టినప్పుడు, ఇస్రోలోకి అడుగు పెట్టినప్పుడు 'నా కల నిజమైంది' అనుకున్నారు. ఎప్పటికప్పుడు కొత్త కలలు కంటూ వాటిని సాకారం చేసుకుంటూ వస్తున్నారు. 1987లో షాజీ ఇస్రోలోకి అడుగు పెట్టారు. 'వీనస్ మిషన్'కు అధ్యయన డైరెక్టర్‌గా, రిసోర్స్‌సా-2 ఏకి అసోసియేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేయడంతో పాటు ఎన్నో ఉపగ్రహ కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. భారతదేశపు మొట్టమొదటి సౌరమిషన్ 'ఆదిత్య–ఎల్1'కి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా సేవలందించడం ఆమె కెరీర్‌లో మైలు రాయి. శాస్త్ర రంగంలో దశాబ్దాల అనుభవం ఉన్న షాజీ ఇమేజ్ కంప్రెషన్, సిస్టమ్ ఇంజినీరింగ్‌లపై రచనలు చేశారు.

ఆకాశదేశాన...

చిన్నతనంలో అన్నపూర్ణి ఆకాశంలోని నక్షత్రాలను ఆసక్తిగా చూసేవారు. నక్షత్రాలు, ఖగోళ విషయాలపై అమితాసక్తి ఆమెను ఎక్కడి వరకు తీసుకు వెళ్లిందంటే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ డైరెక్టర్‌గా పనిచేసేవరకు. 'సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్ట్‌ల గురించి చాలా మంది పిల్లలు భయపడతారు. ముందు ఆ భయాలను వదిలి వేయండి. నిస్సంకోచంగా, నిర్భయంగా వాటిని అధిగమించి దగ్గరకు వచ్చేయండి. ఆ తరువాత అవి మీకు ఆత్మీయ నేస్తాలు అవుతాయి' అంటారు డా.అన్నపూర్ణి సుబ్రమణ్యమ్.

సైంటిఫిక్ ఫిలాసఫీ

కంప్యుటేషనల్ బయాలజీలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న శాస్త్రవేత్త సంఘమిత్ర బందోపాధ్యాయ. ఎవల్యూషనరీ కంప్యుటేషన్, మెషిన్ లెర్నింగ్, బయో ఇన్ఫర్మేటిక్స్‌లో ఆమె పరిశోధనలు చేశారు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ) తొలి మహిళా డైరెక్టర్‌గా పనిచేసిన సంఘమిత్ర ప్రస్తుతం ప్రైమ్ మినిస్టర్స్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అడ్వైజరీ కౌన్సిల్‌లో పనిచేస్తున్నారు. పాఠశాల రోజుల్లో సంఘమిత్ర జీవశాస్త్రం అంటేనే భయపడేవారు. ఆ తరువాత కాలంలో ఆ భయాన్ని పోగొట్టుకొని ఇష్టాన్ని పెంచుకున్నారు. శాస్త్రరంగంలో అద్భుతాలు సాధిస్తున్నారు. 'అంకితభావంతో పనిచేసినప్పుడు అద్భుతాలు సాధించవచ్చు' అనేది ఆమె సైంటిఫిక్ ఫిలాసఫీ. 'ఇంజినీరింగ్ అండ్ కంప్యూటర్ సైన్స్' విభాగంలో ఇన్ఫోసిస్ ప్రైజ్, శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డ్‌లు గెల్చుకున్నారు.

.....శాస్త్రరంగంలో సత్తాచాటుతున్న మహిళల్లో వీరు కొందరు మాత్రమే. అందరికీ వందనాలు.

అప్పడే మహిళల పురోగతి

గౌరవప్రదమైన వాతావరణంలోనే సైన్స్ రంగంలో మహిళల పురోగతి సాధ్యం అవుతుందని నమ్ముతున్నాను. నాయకత్వ సామర్థ్యం, సంస్థాగత సంస్కృతి వ్యక్తిగత అభివృద్ధిని గణనీయంగా ఎలా ప్రభావితం చేస్తాయో స్వయంగా చూశాను. నా పీహెచ్‌డీ తరువాత పరిశోధనలను విలువైనవిగా భావించినప్పటికీ, శాస్త్రీయ సమాజానికి మద్దతు ఇవ్వడం ద్వారా విస్తృత ప్రభావాన్ని కలిగించవచ్చని గ్రహించాను. ఐకేపీ నాలెడ్జ్ పార్క్‌లో బయో–ఇంక్యుబేషన్ పర్యావరణ వ్యవస్థను స్థాపించడం, స్కేలింగ్ చేయడం అనేది నా వరకు ఒక మైలురాయిగా మారింది. నా దృష్టిలో 'సైన్స్‌లో పురోగతి' అంటే జ్ఞానం నుంచి ఆవిష్కరణల వరకు నా ప్రభావ పరిధిని విస్తరించడం.

- డా. ప్రియాంకన ముఖర్జీ, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్–బయోనెస్ట్, ఐకేపీ నాలెడ్జ్ పార్క్

వారి ప్రోత్సాహమే నా బలం

సైన్స్ రంగంలో మహిళల ప్రయాణం సంవత్సరాలుగా సాగుతుంది. అద్భుతంగా అభివృద్ధి చెందుతోంది. ఈ పురోగతిలో నేను భాగం అయినందుకు గర్వపడుతున్నాను. మహిళలు శాస్త్రీయరంగంలోకి ఎలా అడుగు పెడుతున్నారు అనేదానికి నిదర్శనమే నా ప్రయాణం. సైన్స్‌లో చాలామంది మహిళల మాదిరిగానే వృత్తిపరమైన బాధ్యతలను కుటుంబ బాధ్యతలతో సమన్వయం చేసుకున్నాను. మైక్రోబయాలజీలో ఎం.ఎస్‌సీ. పూర్తి చేసిన తరువాత రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో నా కెరీర్ ప్రారంభించాను. ఇతరులతో కలిసి పనిచేస్తూనే మైక్రోబయాలజీలో పీహెచ్‌డీని విజయవంతంగా పూర్తి చేశాను. శాస్త్రీయ ఆలోచనలను సంస్థలుగా రూపాంతరం చెందేలా చేయడంలో సాయం చేస్తున్నాను.

- డాక్టర్ సుధా కళ్యాణి, సీనియర్ మేనేజర్ అండ్ హెడ్, లైఫ్ సైన్స్ ఇంక్యుబేటర్, ఏకేపీ నాలెడ్జ్ పార్క్

కాదంబిని గంగూలీ

కలకత్తా మెడికల్ కాలేజీ (1884)లో ప్రవేశం సాధించిన తొలి భారతీయ మహిళ కాదంబిని. తొలి మహిళా డాక్టర్, ప్రాక్టిషనర్‌గా చరిత్ర సృష్టించారు. ప్రెసిడెన్సీ నుండి యూఎస్‌కు వెళ్లి పాశ్చాత్య వైద్యంలో రెండేళ్ల డిగ్రీ చేశారు.

మేరీ పూనెన్ లూకోస్

భారతదేశంలో తొలి మహిళా సర్జన్ జనరల్ మేరీ పూనెన్ లూకోస్. మన దేశంలో తొలి మహిళా ప్రసూతి వైద్యురాలు.

ఆనందీ బాయి జోషి

పాశ్చాత్య వైద్యంలో పట్టా పుచ్చుకున్న తొలి మహిళా వైద్యురాలు ఆనందీ బాయి. బాంబే

జానకీ అమ్మాల్

ఎడవలత్ కక్కట్ జానకి అమ్మాల్ ప్రసిద్ధ బోటనిస్ట్. మొక్కల పెంపకం, సైటోజెనెటిక్స్, ఫైటోజియోగ్రాఫీలో పరిశోధనలు చేశారు. అలహాబాద్‌లోని సెంట్రల్ బొటానికల్ లేబొరేటరీ తొలి డైరెక్టర్ (1952)



కమలా సోహోనీ

కమలా సోహోనీ ప్రఖ్యాత జీవ రసాయన శాస్త్రవేత్త. 1939లో శాస్త్రీయ విభాగంలో పీహెచ్‌డీ చేసిన తొలి మహిళ.

అసిమా ఛటర్జీ

అసిమా ఛటర్జీ ప్రముఖ సేంద్రియ రసాయన శాస్త్రవేత్త. కలకత్తాలోని ఇండియన్ యూనివర్శిటీ నుండి 1944లో సైన్స్‌లో డాక్టరేట్ పొందిన తొలి మహిళ.

కమల్ జయసింగ్ రణదివే

కమల్ రణదివే ప్రసిద్ధ బయోమెడికల్ పరిశోధకురాలు. ఇండియన్ ఉమెన్ సైంటిస్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యురాలు. ముంబైలోని ఇండియన్ క్యాన్సర్ రిసెర్చ్ సెంటర్‌లో తొలిసారిగా టిష్యూ కల్చర్ రిసెర్చ్ ల్యాబ్‌ని ప్రారంభించారు.

బీబా చౌదరి

భారతదేశంలోని తొలి మహిళా భౌతిక శాస్త్రవేత్తలలో బీబా చౌదరి ఒకరు. ఎన్నో విలువైన పరిశోధనలు చేసినప్పటికీ మహిళా శాస్త్రవేత్తగా ఆమెకు రావల్సిన గుర్తింపు రాలేదు.

పూర్ణిమా సిన్హా

భౌతికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన మొదటి బెంగాలీ మహిళలలో పూర్ణిమా సిన్హా ఒకరు. ఎక్స్–రే క్రిస్టలాగ్రఫీ రంగంలో విశేష కృషి చేశారు.

అన్నా మణి

అన్నా మణి ప్రఖ్యాత భౌతికశాస్త్రవేత్త, వాతావరణ శాస్త్రవేత్త. భారత వాతావరణ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేశారు. పుణేలోని వాతావరణశాస్త్ర విభాగంలో చేరిన తొలి మహిళ. విండ్ ఎనర్జీ ఇన్‌స్ట్రుమెంట్‌కు సంబంధించి విశేష కృషి చేశారు.

బ్యూటిప్స్

● గోళ్లు అందంగా ఉండాలంటే దేహం ఆరోగ్యంగా ఉండాలి. గోళ్లలో చీలికలు, పొడిబారిపోవడం కనిపిస్తే విటమిన్ లోపం ఉన్నట్లు అర్థం ● తెల్ల చుక్కలు కనిపిస్తే ఎప్పుడూ నెయిల్ పాలిష్ వేస్తుంటారని లేదా మీకు గోళ్లు కొరికే అలవాటుందని అర్థం చేసుకోవాలి ● అడ్డంగా గీతలు, గాడి ఏర్పడినట్లు ఉంటే విపరీతమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లు, తీవ్రమైన జ్వరం బారిన పడినట్లు అర్థం ● ఉబ్బెత్తుగా ఉండాల్సిన గోరు గుంట పడినట్లు పలుచగా మారితే అది ఐరన్ లోపానికి గుర్తు. సమతుల ఆహారం తీసుకుంటూ, దేహం డీ హైడ్రేషన్‌కు గురి కాకుండా తగినంత నీటిని తీసుకుంటూ ఉండాలి. దాంతోపాటు కొన్ని చుక్కల ఆల్మండ్ ఆయిల్/ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరినూనె వేసి వలయాకారంలో రుద్దుతూ ఉండాలి. అప్పుడు గోరు గులాబీరంగులో ఆరోగ్యంగా మెరుస్తూ ఉంటుంది.

● హ్యూమరమరాలు

కూరగాయ హీరోల 'పోకిరి'కిరి



''ఎవరు కోశాక... లోపలంతా బ్లాక్ అయి పోద్దో... వాడే పండు గాడు... ఆపిల్ పండుగాడు'' అని పంచ్ డైలాగ్ విసిరింది ఆపిల్.

ఈమధ్య మార్కెట్ నుంచి తెచ్చాక... కాసేపవి బయటే ఉండటం, ఫ్రిజ్ నుంచి తీశాక మళ్లీ బయటకు రావడం... ఇలా బయట ఉన్న సమయంలో టీవీలో వచ్చే సినిమాలు చూడటం మన కూరగాయలూ, పండ్లూ వీటన్నింటికీ పరిపాటి అయ్యింది.



దాంతో వాటికీ మన తెలుగు హీరోల డైలాగులు నోటికే వచ్చేస్తున్నాయి. పైగా అన్నీ మన మహేష్‌బాబు పంచ్ డైలాగులు చెప్పడానికే ప్రిఫర్ చేస్తున్నాయి. బేసిక్‌గానే మనమూ, మన సమాజమంతా సినిమా పిచ్చోళ్లమే కాబట్టి మన దారిలోనే అవి కూడా నడుస్తున్నాయంటూ సరిపెట్టుకున్నా.

●●●

ఈలోపు టొమాటో ఓ డైలాగ్ కొట్టిందిలా! (అన్నట్టు వీడి పేరు కూడా పండుగాడేనట. నిజానికి... అసలు పండుగాడు వీడేనట. అదీ వాడి క్లెయిము).

''ఏదీ... నిన్నొకసారి చూడనీ. నిన్న నాతో కూర్చుని 'టమాట ఆలుగడ్డ' కూర డీల్ సెట్ చేసుకుని... ఇవాళ్ల మళ్లీ వాళ్లలో కలిసి నాతోనే మీటింగ్‌లో కూర్చుంటావా?'' (టొమాటో) పండును అడిగింది ఆలుగడ్డ.



''నాకు వాడూ... వీడూ అనే తేడా లేదు. ఇప్పుడు కందిపప్పుగాడు అడిగాడనుకో... వెంటనే 'టమాట పప్పు' కాంబినేషన్‌గా వస్తా. ఒక్కసారి కమిట్ అయితే నా షేపులో నేనే ఉండను'' అన్నాడు టొమాటో పండుగాడు.

''ఏయ్... నీకు కాంబినేషన్ నీతీ న్యాయమంటూ ఏమీ లేవా?'' అడిగింది వాంప్ మిస్ మిరపకాయ్.

''లేవు... టమాటా పప్పే కాదు... జస్ట్ కూరగాయలతోనే కాదు... రవ్వతో కలిసి కూడా 'టొమాటో బాత్' అయిపోతాన్నేను'' అంది టొమాటో.

''అందుకేరా నువ్వంటే నాకిష్టం'' అంటూ... ''వీణ్ణి మన దగ్గర పెట్టుకుంటే 'వంకాయ్–టమాటా', 'టమాట–కోడిగుడ్డు కూర', 'టమాట రైస్' కూడా చేసుకోవచ్చు. ఆఖరికి మన పండుగాడు టమాట పచ్చడీ, పులుసూ, సలాడ్‌గా కూడా పనికొస్తాడు'' సలహా ఇవ్వడంతోపాటు... అలా వగలు పోతూ ''దీంతో కోసుకుపో'' అంటూ ఓ కత్తిని సర్రుర్రున విసిరేసింది మిస్ మిరప.



అలా కత్తి గాల్లో ఉండగానే... ఇలా దాన్ని ఆనుకొని... ముందు ముక్కలుముక్కలుగా, తర్వాత ప్యూరీలాగా జ్యూసుగా, అంతలోనే టొమాటో కెచప్‌గా, ఇంతలోనే సాస్‌గా... ఇలా రకరకాల విన్యాసాలు చేశాడు పండుగాడు.

''కత్తి బాగా అలవాటా? చకచకా ఇన్నిరకాలుగా మారిపోయావ్'' అడిగాడు కూరగాయల గంపలోని క్యాబేజీగాడు.

''వంటల ప్రోగ్రాములు చూడ్డం లేదేటి'' నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు (టొమాటో) పండుగాడు.

●●●

ఇక ప్రతి చిన్నాచితకా కూరగాయ్‌గాడూ, కోన్‌కిస్కా వెజిటబుల్‌గాడూ రకరకాల పంచ్ డైలాగులు కొట్టేస్తుండటంతో చికాకు పడుతూ... చిట్టచివరిగా చేతికి అందిన కొరియాండర్ గాణ్ణి పట్టుకుని... ''ఇంత లేట్‌గా నువ్వా చేతికి అందడం?!'' అంటూ చివాట్లు పెట్టబోయాడు డైరెక్టర్ 'షెఫ్'గారు. అందుకు కొత్తిమీర చెప్పిన సమాధానంతో నోట్లోంచి మాట కూడా రానంతగా అవాక్కయ్యాడు.



ఇంతకూ కొత్తిమీర కట్టగాడన్న డైలాగేమిటో తెల్సా?

''ఎప్పుడొచ్చామని కాదన్నయ్యా... గార్నిష్ అయ్యామా లేదా?''

- యాసీన్

● హెల్త్ టిప్

ఈ సీజన్‌లో విరివిగా దొరికే ఫ్రూట్ స్ట్రాబెర్రీ. ఇవి ఎంతో రుచికరమైనవి, ఆరోగ్యకరమైనవి కూడా. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. అయితే, ఇవి నేలకు దగ్గరగా పెరగడం, వీటి ఉపరితలం చాలా మెత్తగా ఉండటం వల్ల, ఈ పండ్లపై మట్టి, చిన్న చిన్న పురుగులు, వాటి లార్వాలు, పురుగుమందుల అవశేషాలు ఉండే అవకాశం ఉంది. అందువల్ల వీటిని తినేముందు జాగ్రత్తగా శుభ్రపరచడం చాలా ముఖ్యం.

● స్ట్రాబెర్రీలను శుభ్రం చేసేముందు వాటిని ఒక రంధ్రాలున్న పాత్రలోకి తీసుకుని పంపు ధార కింద 20 నుంచి 30 సెకన్‌ల పాటు ఉంచాలి. దీనివల్ల ఈ పండ్ల ఉపరితలంపై పేరుకు పోయిన దుమ్ము, బ్యాక్టీరియా, పురుగు మందుల అవశేషాలు తొలగిపోతాయి. తరువాత వీటిని ఒక కాటన్ క్లాత్‌పై వేసి గాలికి ఆరనివ్వాలి.

● స్ట్రాబెర్రీలలో దాగి ఉన్న చిన్న చిన్న పురుగులను బయటకు పంపడానికి ఉప్పు నీరు ఉత్తమమైన మార్గం. ఒక గిన్నె నీటిలో ఒక టీస్పూన్ ఉప్పు కలిపి, 5 నిమిషాలపాటు పండ్లను ఆ నీటిలో ఉంచాలి. పండ్ల కణుపులలో ఉండిపోయిన పురుగులు ఉప్పునీటివల్ల అసౌకర్యానికి గురై బయటకు వచ్చేస్తాయి. తరువాత పండ్లను మంచినీటితో కడగడం మరచిపోవద్దు.

● వెనిగర్ కూడా బ్యాక్టీరియాను చంపడానికి, పురుగుమందులను తొలగించడానికి బాగా పనిచేస్తుంది. ఒక గిన్నెలో మూడు వంతుల నీరు, ఒక వంతు వైట్ వెనిగర్ తీసుకొని అందులో పండ్లను 5 నుంచి 10 నిమిషాల పాటు ఉంచాలి. తరువాత శుభ్రమైన నీటితో కడిగి ఆరబెట్టాలి.

● అయితే స్ట్రాబెర్రీలను కడిగి నిల్వ చేస్తే అవి త్వరగా పాడై పోతాయి. కాబట్టి తినేముందు మాత్రమే శుభ్రం చేయాలి. అలాగే వాటి కాడలను ముందుగానే తొలగించవద్దు. దీనివల్ల నీరు లోపలికి వెళ్లకుండా, పండు రుచి దెబ్బతినకుండా ఉంటుంది.

ముప్పై ఏళ్లకే గుల్లబారుతున్నాయి

మహిళల ఆరోగ్యంలో ఎముకల క్షీణత (ఆస్టియోపోరోసిస్) ఒక ప్రధాన సంక్షోభంగా మారుతోంది. ఒకప్పుడు మెనోపాజ్ దాటిన మహిళల్లో మాత్రమే కనిపించే ఈ వ్యాధి నేడు 30 ఏళ్లకే ముంచుకొస్తుంది. ప్రీ-మెనోపాజల్ ఆస్టియోపోరోసిస్‌గా పిలిచే ఈ ఎముకల బలహీనత గత దశాబ్దంతో పోలిస్తే గణనీయంగా పెరిగిందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.



30 ఏళ్లకే...

ఒక మహిళ తన జీవితంలో అత్యధిక ఎముక సాంద్రతను (బోన్ డెన్సిటీ) 25 నుంచి 30 ఏళ్ల మధ్యే సాధిస్తుంది. ఒకసారి 30 ఏళ్లు దాటాక, కొత్త ఎముక ఏర్పడే వేగం కంటే పాత ఎముక అరిగిపోయే వేగం పెరుగుతుంది.

80%

భారతదేశంలో సుమారు 6.1 కోట్ల మంది ఆస్టియోపోరోసిస్‌తో బాధపడుతున్నారు. వీరిలో సుమారు 80% మంది మహిళలే కావడం ఆందోళన కలిగించే అంశం.

20-25%

పట్టణ ప్రాంతాల్లో నివసించే 30 ఏళ్ల పైబడిన మహిళల్లో సుమారు 20% నుంచి 25% మందికి ఆస్టియో పీనియా (ఎముకలు పల్చబడటం – ఇది ఆస్టియో పోరోసిస్‌కు ముందు దశ) ఉన్నట్లు గుర్తించారు.

70-80%

● భారతదేశంలోని మెట్రో నగరాల్లో 30 ఏళ్ల మహిళల్లో దాదాపు 70% నుంచి 80% మంది విటమిన్–డి లోపంతో బాధపడుతున్నారు. ఇది ఎముకలు కాల్షియంను గ్రహించకుండా అడ్డుకుంటుంది.

15%

● ఒక మహిళ తన జీవితంలో అత్యధిక ఎముక సాంద్రతను 30 ఏళ్ల నాటికి చేరుకోవాల్సి ఉన్నా.. సరైన పోషకాహారం లేకపోవడం వల్ల 15% మంది మహిళలు అసలు గరిష్ట సాంద్రతను చేరుకోవడంలో విఫలమవుతున్నారు, దీనివల్ల వీరికి 45 ఏళ్లకే ఎముకలు విరిగే ప్రమాదం పెరుగుతోంది.

2040

● ప్రస్తుతం 30 ఏళ్ల వయసులో ఉన్న మహిళలు, తమ ఎముకల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే, 2040 నాటికి దేశంలో హిప్ ఫ్రాక్చర్ల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

50 ఏళ్లు

● 50 ఏళ్లు దాటిన ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు తమ జీవితకాలంలో ఒక్కసారైనా ఎముక విరుపునకు గురవుతున్నారు.

20%

● మెనోపాజ్ ప్రారంభమైన మొదటి 5 నుంచి 7 ఏళ్లలోనే మహిళలు తమ శరీరంలోని మొత్తం ఎముక ద్రవ్యరాశిలో 20% వరకు కోల్పోతున్నారు.

21.2%

● ప్రపంచవ్యాప్తంగా 50 ఏళ్లు పైబడిన మహిళల్లో సుమారు 21.2% మందికి ఆస్టియోపోరోసిస్ ఉంది

ముందు జాగ్రత్తలే ముఖ్యం

● ప్రతిరోజూ శరీరానికి కాల్షియం అందేలా చూసుకోవాలి. పాలు, పెరుగు, రాగులు వంటివి తీసుకోవాలి ● రోజూ ఉదయం 10 నుంచి 15 నిమిషాల పాటు సహజమైన ఎండ తగిలేలా చూసుకోవాలి ● కేవలం నడక సరిపోదు, ఎముకలపై ఒత్తిడి కలిగించే వెయిట్–బేరింగ్ వ్యాయామాలు, యోగా ఉండేట్లు చూసుకోవాలి ● 50 ఏళ్లు దాటిన మహిళలు, ప్రమాద సూచనలు ఉన్నవారు తప్పనిసరిగా బోన్ డెన్సిటీ టెస్ట్ చేయించుకోవాలి.

ఎముకల ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం కేవలం వృద్ధాప్యంలోనే కాదు, యవ్వనం నుంచే ప్రారంభమవడం ఎంతో ముఖ్యం. అందుకోసం తగిన పోషకాహారం తీసుకుంటూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

బులియన్

(బంగారం 10 గ్రా.: వెండి కిలో) ఫిబ్రవరి 27న ముగింపు రూ.లలో

నగరం	బంగారం (24 క్యారెట్లు)	బంగారం (22 క్యారెట్లు)	వెండి
హైదరాబాద్	1,57,920	1,45,728	2,71,000
విజయవాడ	1,64,020	1,48,100	2,77,500
విశాఖపట్నం	1,61,570	1,48,100	2,95,000
రాజమండ్రి	1,64,020	1,55,240	2,77,500
ప్రొద్దుటూరు	1,57,200	1,44,620	2,72,000
చెన్నై	1,62,540	1,49,000	2,95,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

క్లుప్తంగా...

బీచిగానిపల్లిలో 200 మెగావాట్ల సోలార్ పార్క్

'యశస్వ పవర్'కు అనుమతిచ్చిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: శ్రీసత్యసాయి జిల్లాలోని పరిగి మండలం బీచిగానిపల్లి గ్రామంలో 200 మెగావాట్ల ఏసీ/300 మెగావాట్ల డీసీ సామర్థ్యంతో సోలార్ పవర్ పార్క్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టును యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ సంస్థ ఏర్పాటు చేయనుంది. ప్రాజెక్టు కోసం అవసరమైన ప్రభుత్వ భూమిని గరిష్టంగా 30 ఏళ్ల లీజుపై కేటాయించనున్నారు. ఎకరాకు సంవత్సరానికి రూ.31,000 లీజు రుసుముగా నిర్ణయించారు. ప్రతి రెండేళ్లకు 5 శాతం పెంపు ఉంటుంది.

టీపీడీ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతి

సాక్షి, అమరావతి: పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం ఎదవల్లి గ్రామంలో 200 టీపీడీ సామర్థ్యంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల స్థాపనకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టును క్రోమా అటర్ పవర్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేపట్టనుంది. ఎదవల్లిలో 200 టీపీడీ సామర్థ్యంతో 10 బయోగ్యాస్ యూనిట్లను ఈ సంస్థ స్థాపించనుంది. ప్రభుత్వ భూమి ఎకరానికి సంవత్సరానికి రూ.15,000 లీజు రేటు, ప్రతి రెండేళ్లకు 5 శాతం పెంపు చొప్పున ప్రభుత్వం కేటాయిస్తుంది. 24 నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వం సూచించింది.

అప్పుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్: సీపీఐ

సాక్షి, అమరావతి: చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. విజయవాడలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్యతో కలిసి శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అప్పుల బడ్జెట్ అని విమర్శించారు. ప్రభుత్వం అప్పు చేస్తే తప్ప పాలన సాగించలేని దుస్థితి నెలకొందని దుయ్యబట్టారు.

క్రియేటివ్ ఎకానమీకి ప్రోత్సాహం

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీని ప్రోత్సహించేలా పర్యాటక, చలనచిత్ర అభివృద్ధి సంస్థ, డిజిటల్ కార్పొరేషన్లు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. వెలగపూడి సచివాలయంలోని తన చాంబర్‌లో శుక్రవారం ఎఫ్‌డీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు, టీవీ, థియేటర్ అవార్డులు, కందుకూరి పురస్కార కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సినిమా స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రీ-రికార్డింగ్ స్టూడియోలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు.

ఎయిడెడ్ టీచర్లకు సర్వీస్ పాయింట్లు కేటాయించాలి

టీచర్స్ గిల్డ్ డిమాండ్

సాక్షి, అమరావతి: 2022 మార్చి నుంచి ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు బదిలీల్లో న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.చిట్టిబాబు, ఎల్కే చిన్నప్ప ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో విలీనమైన 3 వేల మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు త్వరలో జరగబోయే కౌన్సెలింగ్‌లో పూర్తి సర్వీస్ పాయింట్లు, పూర్తి సర్వీస్‌తో స్టేషన్ పాయింట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కళ్లు మూసుకుని కాణిస్తున్నారు!

నర్సింగ్ మాఫియా!

హెల్త్ యూనివర్సిటీ అధికారుల అవినీతి.. నిర్లక్ష్యం.. క్షేత్రస్థాయిలో కొరవడిన పర్యవేక్షణ.. జిల్లాస్థాయిలో అధికారులకు పర్యవేక్షణ అర్హత లేమి.. ఇక ఏముంది.. అడిగేవారు లేరు.. అడ్డుకునే వారు రారని నర్సింగ్ కళాశాలలే వసతి గృహాలు మారిన కాలేజీలు.. విద్యార్థులే పని మనుషులు..అడిగినంత డబ్బిస్తే చదవకనే సర్టిఫికెట్.. ఇదీ తిరుపతి నగరంలోని నర్సింగ్ కళాశాలల మాయాజాలం. మొత్తంగా కాసులకు హెల్త్‌వర్సిటీ అధికారులు తలొగ్గడంతో నర్సింగ్ మాఫియా విచ్చలవిడిగా సాగుతోంది.

- తరగతులకు హాజరు కాకుండా.. పరీక్ష రాయకుండానే సర్టిఫికెట్లు
- ఉద్యోగం చేస్తూనే కోర్సులు పూర్తి చేస్తున్న అభ్యర్థులు
- నర్సింగ్ కళాశాలలో రాజ్యమేలుతున్న అవకతవకలు
- పర్యవేక్షణ లోపంతో ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్న యాజమాన్యాలు
- రూ.లక్షలు దండుకుంటూ వ్యాపారంగా మార్చుకుంటున్న మాఫియా

తిరుపతి తుడా: ''కరకంబాడి రోడ్డు కార్పొరేషన్ పరిధికి చివరన ఉన్న ఓ నర్సింగ్ కళాశాలలో సర్టిఫికెట్ల గోల్‌మాల్ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా సాగుతోంది. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలో పని చేసే పలువురు ఇక్కడ పలు కోర్సులు చదువుతున్నట్లు తెలుస్తోంది. 100 శాతం హాజరు చూపడం, పరీక్షలు వేరే వ్యక్తులతో రాయించడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నట్లు అనేక ఫిర్యాదులున్నాయి. అలానే పలు నర్సింగ్ కళాశాలలో ఇదే వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా సాగుతోంది'. నర్సింగ్ కళాశాలల మాఫియా ఆగడాలు ఎక్కువయ్యాయి. నర్సింగ్ విద్యార్థులకు వేధింపులు తప్పడం లేదు. కళాశాలలే వసతి సముదాయాలుగా, వాటిల్లో విద్యార్థులే పని మనుషుల అవతారం ఎత్తాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారు. వీటిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నేరుగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రావడంతో ఇక్కడ అడిగే వారు కరువయ్యారు. ఏదైనా ఘటనలు జరిగినప్పుడు స్థానిక అధికారులు వెళ్లి మమ అనిపించి చేతులు దులుపుకుంటున్నారు. కళాశాలలను తనిఖీ చేయాలంటే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకే పూర్తి అధికారం ఉంటుంది. అక్కడి నుంచి వచ్చేది లేదు, ఇక్కడ పర్యవేక్షించేది లేదు. తేడా అదిగో ఒకసారి వచ్చి అన్ని సక్రమంగా ఉన్నాయంటూ సర్టిఫికెట్ ఇచ్చి మామూళ్లు పట్టుకెళ్లడమే పనిగా పెట్టుకున్నారు.

పర్యవేక్షించే వారు కరువై...

నర్సింగ్ విద్యను చెప్పే అర్హత కలిగిన టీచర్లు లేకుండానే కళాశాలలను నిర్వహిస్తున్నారు. అనుమతులు లేని భవనాల్లోనే వీటిని నిర్వహిస్తున్నారు. కళాశాలలే వసతి కేంద్రాలుగా నడుపుతున్నారు. విద్యార్థులకు అందించే సౌకర్యాలు, వసతుల లేమితో విద్యార్థినులు నరకం అనుభవిస్తున్నారు. ఎంతమంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అందులో ఎంతమంది కళాశాలలకు వస్తున్నారు.. అసలు విద్యార్థులు కళాశాలలకు వస్తున్నారా? అన్న వాటిని పర్యవేక్షించేవారు కరువయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కానీ ఎస్వీ మెడికల్ కళాశాల కానీ వీటిని పర్యవేక్షించే అర్హత లేకపోవడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

నిర్వాహకులే అసలు దొంగలు

తిరుపతి జిల్లాలో 40కి పైగా నర్సింగ్ కళాశాలలు పలు కోర్సులను అందిస్తున్నాయి. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల యజమానులు మాఫియాను నడిపిస్తున్నారు. అభం శుభం తెలియని విద్యార్థులను వేధించడం అక్రమంగా వసూలు చేయడం వంటివి పోటీ పడి పెంచి పోషిస్తున్నారు. ఏడాదిలో ఒకసారి వచ్చే పర్యవేక్షణ కమిటీలను మేనేజ్ చేయడం, స్థానికంగా ఇబ్బందులు వచ్చినప్పుడు కళాశాల యజమానులను కాపాడుకోవడమే లక్ష్యంగా నర్సింగ్ కళాశాలల అసోసియేషన్ పనిచేస్తోంది. కళాశాలల్లో జరిగే అఘాయిత్యాలు, ఘోరాలు, వేధింపులను ఎప్పటికప్పుడు అణిచివేయడం, లొసుగుల విషయాలు బయటకు పొక్కకుండా చేయడమే అసోసియేషన్ నేతలు పనిగా పెట్టుకున్నారు. ఇందుకోసం ఒక్కో కళాశాల నుంచి ఏడాదికి రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు.

సర్టిఫికెట్లు కావాలా నాయనా..

విద్య అభ్యసించకుండానే నర్సింగ్ కోర్సులు పూర్తి చేసినట్లు సర్టిఫికెట్లను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రైవేటు ఫీజులు, ప్రభుత్వం ఇచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కక్కుర్తి పడి యజమానులు అడ్డదారులు తొక్కుతున్నారు. ఇంటర్ విద్యార్హతతో ఏఎన్ఎం, జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ ఈ కోర్సులు పూర్తి చేసిన వారు ఎమ్మెస్సీ నర్సింగ్ విద్యను చదువుతుంటారు. ఏఎన్ఎం, జీఎన్ఎం కోర్సులు పూర్తి చేస్తేనే ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థల్లో ఉద్యోగాలు వచ్చేస్తున్నాయి. ఇలాంటి వారు పైచదువుల కోసం కళాశాలలకు రాకుండానే సర్టిఫికెట్లు ఇచ్చేలా నిర్వాహకులు బేరసారాలు సాగిస్తున్నారు. రూపాయి ఫీజు కట్టొద్దు, ఒక్కరోజు కళాశాలకు రాకపోయినా పర్వాలేదు, చివరికి పరీక్ష కూడా రాయాల్సిన పని లేదు అంతా మేమే చూసుకుంటాం. ప్రభుత్వం ఇచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోనే మీ కోర్సులు పూర్తి చేయించే బాధ్యత మాది అంటూ వల వేస్తున్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎం కోర్సులతో ప్రభుత్వ ప్రైవేటు నర్సులుగా పనిచేస్తున్న వారిని గుర్తించేందుకు బ్రోకర్లను ఏర్పాటు చేసుకున్నారు. అలాంటి వారిని గుర్తించి పైకోర్సు సర్టిఫికెట్లు ఇస్తాం, మా కళాశాలలో చేరండి అంటూ మాఫియాను నడిపిస్తున్నారు. తీరా సర్టిఫికెట్ ఇచ్చేనాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ సరిపోదని, అదనంగా రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. నర్సింగ్ కళాశాలలో ఇలా అడుగడుగునా అక్రమాలు చోటుచేసుకుంటున్నా పట్టించుకునేవారు కరువయ్యారు.

వర్సిటీల్లో మ్యాన్‌పవర్ ఆడిట్ నిర్వహిస్తాం

ఆ తర్వాత ఉద్యోగులపై చర్యలు చేపడతాం

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- నిధులుంటే భూగర్భ డ్రైనేజీ పనులు చేస్తాం : మంత్రి నారాయణ
- 'మనమిత్ర' యూజర్ ఫ్రెండ్లీగా లేదు : ఎమ్మెల్యే పార్థసారథి

సాక్షి, అమరావతి : రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో మ్యాన్‌పవర్ ఆడిట్ నిర్వహించిన అనంతరం సిబ్బందిపై చర్యలు చేపడతామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శుక్రవారం ఓ ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. గతంలో విచ్చలవిడిగా వర్సిటీల్లో నియామకాలు చేపట్టారన్నారు. దీనిపై ఆడిట్ జరుగుతోందని, దానికి అనుగుణంగా ఆర్థిక శాఖతో చర్చించి సిబ్బంది ఎంతమంది ఉండాలనే దానిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఏయూ మాజీ వీసీ ప్రసాద్‌రెడ్డి హయాంలో అవకతవకలపై విజిలెన్స్ విచారణ చేపట్టామన్నారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా పలువురు సభ్యుల ప్రశ్నలకు మంత్రులు ఇలా బదులిచ్చారు..

ఆర్థిక పరిస్థితి బట్టి డ్రైయినేజీ పనులు చేయిస్తాం : మంత్రి నారాయణ

తిరుపతిలో కొత్త భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను నిర్మించడానికి ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తేల్చిచెప్పారు. ప్రభుత్వం దగ్గర నిధులుంటే పనులు చేస్తామన్నారు. 'తిరుపతిలో 4.50 లక్షల మంది జనాభాతో పాటు, నిత్యం 75 వేల నుంచి లక్ష వరకు యాత్రికులు వస్తుంటారు. 125 కిలోమీటర్లు పనులు చేయాల్సి ఉంది. పాత దానిలో 60 కిలోమీటర్లు రీప్లేస్ చేయాలి. ఇందుకు రూ.152.45 కోట్లు అవసరమని ప్రతిపాదించారు. పాతదానిలో 7.5 కిలోమీటర్ల పనులకు రూ.35 కోట్లు ప్రతిపాదించాం. త్వరలో పనులు చేస్తాం. మిగిలినవి ఆర్థిక పరిస్థితిని బట్టి ఆలోచిస్తాం' అన్నారు. అంతకుముందు.. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ.. తిరుపతిలో 30 ఏళ్ల కిందట ఏర్పాటుచేసిన భూగర్భ డ్రైయినేజీ స్కీము అస్తవ్యస్తంగా మారిందని చెప్పారు. రూ.188 కోట్లతో యూజీడీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపించామని, త్వరగా పనులు చేపట్టాలని కోరారు.

'ఉత్తరాంధ్ర సుజల స్రవంతి'కి చలనంలేదు : ఎమ్మెల్యే కొణతాల

ఉత్తరాంధ్ర ప్రజలకు సాగు, తాగునీటి అవసరాలు తీర్చే 'ఉత్తరాంధ్ర సుజల స్రవంతి' పథకానికి 2007లో బీజంపడితే ఇప్పటివరకు పూర్తిచేయలేదని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.600 కోట్లు కేటాయించినా క్షేత్రస్థాయిలో మాత్రం పనులు జరగట్లేదన్నారు. ప్రభుత్వం మాత్రం నిధులు ఖర్చుచేస్తున్నట్లు చెబుతోందని ప్రాజెక్టులో చలనం కనిపించట్లేదన్నారు. ఇప్పటికీ భూసేకరణ చేసి దానిలో రైతులు డబ్బులు ఇవ్వట్లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి బదులిస్తూ.. గత బడ్జెట్‌లో రూ.63 కోట్లు కేటాయించగా రూ.43.53 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ బడ్జెట్‌లో పనులకు రూ.500 కోట్లు, భూసేకరణ కోసం రూ.100 కోట్లు కేటాయించామన్నారు.

'మన మిత్ర' మందకొడిగా ఉంది : ఎమ్మెల్యే పార్థసారథి

ప్రభుత్వ వాట్సాప్ గవర్నెన్స్ 'మన మిత్ర' పనితీరు చాలా మందకొడిగా ఉందని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి చెప్పారు. వందల రకాల సేవలు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా యాప్ యూజర్ ఫ్రెండ్లీగా లేదన్నారు. యూజర్లు ప్రతీసారీ తమ సమాచారాన్ని యాప్‌లో నమోదుచేయాల్సి వస్తోందని.. ఫలితంగా సమయం వృథా అవుతోందన్నారు. కులధ్రువీకరణ పత్రాలకు యాప్‌లో దరఖాస్తు చేసినా వెరిఫికేషన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. పైగా బిల్లులు చెల్లిస్తే రశీదులు ఆలస్యంగా వస్తుండటంతో ప్రజలు వాట్సాప్ యాప్‌ను వినియోగించేందుకు వెనుకాడుతున్నట్లు పార్థసారథి చెప్పారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. వినియోగదారుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని, ఏఐ సాయంతో యాప్‌ను రీ-ఇంజనీరింగ్ చేస్తామన్నారు.

అక్కడే చదు'వంట'..!

ఓ వైపు మధ్యాహ్న భోజన వంటలు.. మరోవైపు అదే వరండాలో విద్యార్థులు విద్యనభ్యసిస్తున ఈ చిత్రం విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం బుదరాయవలస జెడ్పీ ఉన్నత పాఠశాలలోది. ఇక్కడ 1-10వ తరగతి వరకు 225 మంది విద్యార్థులు చదువుతున్నారు. తరగతి గదులతో పాటు లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ గది, ఆఫీస్ కార్యాలయానికి మొత్తం 14 గదులు అవసరం. ఇక్కడ కేవలం 5 మాత్రమే ఉన్నాయి. దీంతో వరండాలు, కళావేదిక, చెట్ల నీడలో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఇటు బోధనకు ఉపాధ్యాయులు, అటు అభ్యసనకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే మరో 9 అదనపు తరగతి గదులు నిర్మించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదే విషయంపై ఎంఈఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలకు తరగతి గదుల లేమి విషయాన్ని ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు.

– మెరకముడిదాం

కుప్పకూలుతున్న కళాప్రపూర్ణ ప్రతిష్ట

గోరుచుట్టుపై రోకలిపోటు' అన్నట్లుగా.. ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న ఆంధ్ర విశ్వవిద్యాలయానికి, తాజా వివాదాలు తీరని శాపంగా మారాయి. 'చెట్టు ముదిరితే గాలికి తట్టుకుంటుంది కానీ, లోపల పుచ్చు పడితే కుప్పకూలుతుంది' అన్నట్లుగా.. బయటకి శతాబ్ది ఉత్సవాల హంగులు కనిపిస్తున్నా, లోపల రగులుతున్న వరుస పోరాటాలు వర్సిటీ పునాదులను కదిలిస్తున్నాయి.

ఏయూలో మరో ఉద్యమ జ్వాల

- మొన్న ఎస్ఎఫ్ఐ-ఏబీవీపీ వివాదం.. నేడు టీటీఏల నిరసనోద్యమం
- ఆందోళనలకు కేంద్రంగా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణం
- వరుస ఘటనలతో కలవరంలో విద్యార్థి లోకం
- అడ్డుకట్ట వేయడంలో ఏయూ అధికారుల వైఫల్యం..!

విశాఖ సిటీ: వందేళ్ల ఘన చరిత్ర.. వేలమంది మేధావులను తీర్చిదిద్దిన ఆంధ్ర విశ్వవిద్యాలయం నేడు వివాదాల సుడిగుండంలో చిక్కుకుంది. ఒకప్పుడు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఈ ప్రాంగణం.. ఇప్పుడు నిరసనల హోరుతో, నినాదాల జోరుతో కుదేలవుతోంది. ఎటు చూసినా గొడవలు, ఎక్కడ చూసినా ఆందోళనలతో ఏయూ ప్రాంగణం రణరంగాన్ని తలపిస్తోంది. వర్సిటీలో జరుగుతున్న వరుస పరిణామాలు విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. పురుగుల భోజనం ఘటన ఒకసారి, ఆక్సిజన్ సిలిండర్ అందుబాటులో లేక విద్యార్థి మృతి మరోసారి, ఫీజులు చెల్లించలేదని మెస్‌లకు తాళాలు వేయడం ఇంకోసారి.. ఇలా వివాదాలు వరుసగా చెలరేగుతున్నాయి. ఇటీవల ఎస్ఎఫ్ఐ-ఏబీవీపీ విద్యార్థి సంఘాల మధ్య ఆధిపత్య పోరు, తాజాగా వేతనాల కోసం గెస్ట్ ఫ్యాకల్టీల నిరసనలు.. ఇవన్నీ కలిసి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాన్ని కలవరపెడుతున్నాయి. ఒక సమస్య పరిష్కారం కాకముందే మరొకటి తెర పైకి రావడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది.

ఏయూలో చల్లారని మంటలు

గత కొద్దిరోజులుగా ఏయూలో ప్రశాంతత కనబడడం లేదు. విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ మధ్య ప్రారంభమైన ఘర్షణలు ఇంకా పూర్తిగా చల్లారలేదు. నాలుగు రోజుల పాటు పోటాపోటీ ఆందోళనలతో అట్టుడికిన పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతల మధ్య తాత్కాలిక బోధనా సిబ్బంది (టీటీఏలు) కూడా నిరసన బాట పట్టారు. ఒక సమస్యకు పరిష్కారం లభించకముందే మరో ఉద్యమం మొదలవ్వడం వర్సిటీ పరిపాలనా వైఫల్యాన్ని సూచిస్తోంది. పరిపాలన భవనం ఎదుట నిత్యం ఆందోళనలు జరుగుతున్నా, వాటిని సమర్థంగా అదుపు చేసే చర్యలు కనిపించడం లేదు. ఏయూలో సుమారు 247 మంది గెస్ట్ ఫ్యాకల్టీలు పనిచేస్తున్నారు. నోటిఫికేషన్ ప్రకారం బోధించే సబ్జెక్టును, బోధనా గంటలను ఆధారంగా తీసుకుని గౌరవ వేతనం చెల్లించేలా ఒప్పందంతో నియమించబడ్డారు. అయితే, పెరుగుతున్న జీవన వ్యయాల నేపథ్యంలో గంటల వారీ చెల్లింపులకంటే నెలవారీ స్థిర జీతం, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు నోటిఫికేషన్ నిబంధనల ప్రకారమే వేతనాలు ఇస్తున్నామని చెబుతున్నా, గౌరవప్రదమైన జీవనానికి సరిపడే జీతం కావాలని గెస్ట్ ఫ్యాకల్టీలు పట్టుదలగా నిలుస్తున్నారు. గత 12 రోజులుగా పరిపాలన భవనం ఎదుట ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ, స్పష్టమైన పరిష్కారం కనిపించడం లేదు.

భద్రత లోపం..

పరిపాలన భవనం ముందు వరుస నిరసనలు జరగడం ఆందోళన కలిగించే విషయం. తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళనకారులు పలుమార్లు భవనంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతమవుతున్నప్పటికీ, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పరిపాలన భవనానికి ఎదురుగానే వర్సిటీ సెక్యూరిటీ కార్యాలయం ఉన్నప్పటికీ, నిరసనకారులను అడ్డుకునే చర్యలు ప్రభావవంతంగా కనిపించడం లేదు. భద్రతా సిబ్బంది, పోలీసులు ఉన్నా, ఆందోళనల సమయంలో పరిస్థితి అదుపులోకి రావడం లేదు. గతంలో ఏర్పాటు చేసిన భారీ ఇనుప రక్షణ కంచెను రాజకీయ కారణాలతో తొలగించడంతో, అప్పటి నుంచి పరిపాలన భవనం ఆందోళనలకు కేంద్రబిందువుగా మారింది.

శతాబ్ది ఉత్సవాల వేళ.. ప్రతిష్ట గాలిలో..!

త్వరలోనే ఏయూలో రెండు ముఖ్య ఘట్టాలు జరగనున్నాయి. మార్చిలో స్నాతకోత్సవం, ఏప్రిల్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'శతాబ్ది ఉత్సవాలు' నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. వందేళ్ల పండుగను ఘనంగా జరపాల్సిన ఈ సమయంలో విశ్వవిద్యాలయం వరుస వివాదాలతో వార్తల్లో నిలవడం బాధాకరం. విదేశాల నుంచి వచ్చే అతిథుల సమక్షంలో ఈ వివాదాలు సంస్థ ప్రతిష్టను దెబ్బతీస్తాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యార్థుల చదువులు అంతరాయానికి గురవుతూ, సిబ్బంది నిరసనలు కొనసాగుతూ, పరిపాలనా నిర్లక్ష్యం కనిపిస్తే ఏయూ భవిష్యత్తుపై ప్రశ్నార్థక పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉందని విద్యావర్గాలు అభిప్రాయపడుతున్నాయి. వందేళ్ల వారసత్వాన్ని కాపాడాల్సిన ఈ కీలక సమయంలో, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించి ప్రశాంత వాతావరణం నెలకొల్పడం వర్సిటీ అధికారుల ముందున్న అతి పెద్ద సవాలుగా మారింది.

• ప్రాణిలోకం

గాల్లో ఎగిరే పాములు

పిల్లలూ... పాములు గాల్లో ఎగురుతాయి అంటే నమ్మశక్యంగా లేదు కదా. కానీ ఇందులో నిజం లేకపోలేదు. దక్షిణ, ఆగ్నేయ ఆసియాలోని అనేక ప్రాంతాల్లో, భారత దేశం సహా, నిజంగా గాల్లో జారుతూ ఎగిరే పాములు ఉన్నాయి.

వీటిని 'ఫ్లైయింగ్ స్నేక్స్' (ఎగిరే పాములు) అని పిలుస్తారు. చెట్టు నుండి చెట్టుకు కింద పడిపోకుండా జంప్ చేస్తున్నట్టుగా జారే అద్భుతమైన సామర్థ్యం వీటికి ఉంది. వీటి శరీరాన్ని విస్తరించి, గాల్లో మృదువుగా జారుతూ ప్రయాణిస్తాయి. ఆ క్షణాన మానవ కంటికి అవి ఎగురుతున్నట్లే కనిపిస్తాయి.

అవి గాల్లో ఎలా ఎగురుతాయి?

ఫ్లైయింగ్ స్నేక్స్ నిజంగా ఎగరవు. అవి జారుతాయి. ఒక చెట్టు నుండి మరొక చెట్టుకు వెళ్లాలనుకున్నప్పుడు, అవి కొమ్మ చివరకు చేరి, తమ శరీరాన్ని ఇంగ్లిష్ 'ఓ' ఆకారంలో వంచి దూకుతాయి. కింద పడుతున్నప్పుడు, తమ శరీరాన్ని తేలిగ్గా చేసి గాలి వాటిని కొన్ని క్షణాలపాటు మోసేలా చేస్తాయి. ఆ క్షణంలో వాటి శరీరం కొద్దిగా వంకరగా మారి గాల్లో ఎక్కువసేపు నిలవడానికి సహాయపడుతుంది. గాల్లో జారుతూ ఉండగా ఎడమ–కుడి వైపు ఊగుతూ, అవి దిశను మార్చుకుని ఎక్కడికి వెళ్లాలో నియంత్రించగలుగుతాయి.

అవి ఎందుకు జారుతాయి

ఫ్లైయింగ్ స్నేక్స్ తమ భద్రత కోసం, అడవిలో సులభంగా సంచరించడానికి జారుతాయి. ఇలా జారడం వల్ల పెద్ద జంతువుల నుండి తప్పించుకోవచ్చు, చెట్ల మధ్య ఖాళీలను దాటవచ్చు. ఆహారం కోసం వెతుకుతున్నప్పుడు లేదా విశ్రాంతి తీసుకోవడానికి సురక్షితమైన స్థలం వెతుకుతున్నప్పుడు వేగంగా కదలడానికి ఇలా కొమ్మ నుంచి కొమ్మకు జారే (ఎగిరే) నైపుణ్యం సహాయపడుతుంది. శాస్త్రవేత్తలు ఇవి ఎంత తరచుగా జారుతాయో ఇంకా అధ్యయనం చేస్తున్నారు, కానీ ఈ నైపుణ్యం అడవిలో వాటి జీవనానికి ఎంతో సహాయపడుతుందని స్పష్టంగా తెలుస్తోంది

జాతులు మరియు నివాసం

ఫ్లైయింగ్ స్నేక్స్‌కు ఐదు రకాల జాతులు ఉన్నాయి. ఇవి పశ్చిమ భారతదేశం నుండి ఇండోనేషియా వరకు కనిపిస్తాయి. ఇవి ఎక్కువగా చెట్లపై నివసిస్తాయి. కేవలం కొన్ని సందర్భాలలో మాత్రమే నేలపైకి వస్తాయి. చిన్న జాతులు సుమారు 2 అడుగుల పొడవు వరకు పెరుగుతాయి, పెద్ద జాతులు సుమారు 4 అడుగుల వరకు పెరుగుతాయి. వీటి సన్నని, తేలికైన శరీర నిర్మాణం చెట్లపై ఎక్కేందుకు, గాల్లో జారేందుకు అనుకూలంగా



ఉంటుంది. అడవిలో ఎత్తైన కొమ్మల మధ్య వేగంగా కదలడానికి ఇవి పూర్తిగా అనువుగా ఉంటాయి.

వీటి ఆహారం ఏంటి?

ఫ్లైయింగ్ స్నేక్స్ చిన్న జీవులను తింటాయి. ఉదాహరణకు బల్లులు, కప్పలు, పక్షులతోపాటు చిన్న ఎలుకలు. వీటికి విషం పరిమితంగా ఉంటుంది. ఇది ఆహారాన్ని పట్టుకుని చంపడానికి సహాయపడుతుంది. కానీ ఈ విషం సాధారణంగా మనుషులకు ప్రమాదకరం కాదు. శాస్త్రవేత్తల పరిశోధన ప్రకారం ఈ పాములు చాలా సిగ్గుపడుతూ మనుషులకు దూరంగా ఉంటాయి. ఎక్కువ సమయం చెట్లలోనే దాగి ఉంటాయి.

రెండు కుస్తీలు

వాన కోసం బురద కుస్తీ

వాన కోసం మన దగ్గర చాలా ఆచారాలు పాటిస్తారు. 'కప్పల పెళ్లి' కూడా జరిపిస్తారు. సైంటిఫిక్‌గా ఇవన్నీ నిలవవుగానీ ప్రజల నమ్మకాలు అలా ఉంటాయి. జపాన్‌లో ఇలాంటి నమ్మకమే ఒకటి ఉంది. టోక్యో శివార్లలో ఉన్న 'మట్సుకైడో' అనే ఊళ్లో బురద కుస్తీ ఆడతారు. దీనిని 'వరాబి హడాక ఫెస్టివల్' అంటారు. ఫిబ్రవరి 25న ఆ వేడుకలో పాల్గొన్న కుస్తీ పోటీదారుల సరదా ఫొటోలు ఇవి. బురద నిండిన వరి పొలం దిగి వీరు జట్లుగా విడిపోయి ఒకరి పై మరొకరు బురద జల్లుకుంటారు. ఉత్తుత్తి ఫైటింగ్ చేసుకుంటారు. ఒకరి పై మరొకరు ఎక్కి గోపురాల్లా నిలబడతారు. చూడటానికి సరదాగా ఉంటుంది. ఈ బురద కుస్తీ ఆడితే వాన పడుతుందని నమ్మకం. ఆ రోజైతే నిజంగానే కొన్ని చినుకులు పడ్డాయి. అయితే అప్పటికే అక్కడ చలి, మబ్బు ఉన్నాయి. వాతావరణం వల్ల కూడా చినుకులు పడి ఉండొచ్చు కదా. అలా ఆలోచించాలి.

వ్యాపారంకోసం రోబో కుస్తీ

చైనాలో రోబోలు జోరుగా తయారవుతున్నాయి. ఇటీవల చైనాలో తయారైన రోబో డాగ్ వార్తల్లో నిలిచింది. అది కేవలం శాంపిల్ మాత్రమే. చైనాలో ట్రాఫిక్ కంట్రోల్, సంగీత వాయిద్యాలు ప్లే చేయడానికి కూడా రోబోలను వాడుతున్నారు. ఇప్పుడు వినోదానికి బాక్సింగ్ చేసుకునే రోబోలను కూడా తయారు చేశారు. చైనాలోని హాంగ్జవ్‌లో చైనీస్ టెక్ హబ్ జరుగుతోంది. ఫిబ్రవరి 26న అక్కడ యూనిట్రీ రోబోటిక్స్ వారి బాక్సింగ్ రోబోలు ఇలా అందరినీ ఆశ్చర్యపరిచాయి. ఇతర దేశాల వ్యాపారవేత్తలు వచ్చి ఇక్కడి రోబోలు కొనడానికి ఈ బాక్సింగ్ ఏర్పాటు చేశారు.

• కథ

శ్రీమతి ఉపాయం

అనగనగా ఓ పట్టణంలో దమయంతి అనే ధనిక యువతి ఉండేది. ఆమెది చాలా పెద్ద భవంతి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ధనవంతులైన బాటసారులకు ఆమె విడిది ఏర్పాటు చేయించేది. భోజనం పెట్టి, అన్ని మర్యాదలు చేసేది. అనంతరం అసలు విషయం చెప్పేది. తనతో చదరంగం ఆడి కనీసం రెండు ఆటల్లో తనను ఓడించాలని, అలా చేస్తే తన ఆస్తి మొత్తం రాసిచ్చేస్తానని చెప్పేది. ఒకవేళ అలా జరగకపోతే ఒక ఏడాదిపాటు తన ఇంట్లో ఊడిగం చేయాలని షరతు పెట్టేది. ఆమె చెప్పిన విషయానికి కొందరు బాటసారులు ఒప్పు

కునేవారు. చీకటి పడ్డాక ఆమె వారిని తన ఏకాంత మందిరంలోకి పిలిచేది. అక్కడ ఆమెతో వారు చదరంగం ఆడేవారు. మొదటివారు వారు గెలవడంతో వారి ఉత్సాహం రెట్టింపయ్యేది. రెండో ఆట ఆడుతున్న సమయంలో ఎక్కణ్నుంచో ఓ పిల్లి వచ్చి దీపం కుందెను తన్నేది. ఆ గదంతా చీకటిగా మారేది. పనివారు వచ్చి దీపం వెలిగించేందుకు సమయం పట్టేది. అనంతరం జరిగే ఆటలో దమయంతి గెలిచేది. ఆపై మూడో ఆట సాగుతున్న క్రమంలో మరోసారి పిల్లి దీపం కుందెను తోసేది. మళ్లీ పనివారు వచ్చి దీపం వెలిగించేవారు. ఈసారి ఆటలో దమయంతి గెలిచి అవతలివారిని పనివారిగా చేసుకునేది.

సునందుడనే యువకుడు తన స్నేహితులతో కలిసి ఆ పట్టణానికి వచ్చి దమయంతి ఇంట్లో దిగాడు. అతను కూడా ఆమెతో చదరంగానికి కూర్చొన్నాడు. యథావిధిగా పిల్లి వచ్చి దీపం కుందె తన్నడం, దీపం ఆరిపోవడం ఆపై దీపం వెలిగించాక ఆట ఓడిపోవడం జరిగాయి. దీంతో ఏడాదిపాటు ఆమె వద్ద ఊడిగం చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ విషయాన్ని తన ఇంట్లోని వారికి చెప్పమని అతని స్నేహితులకు చెప్పాడు.

అతని స్నేహితులు వెళ్లి ఈ విషయాన్ని ఇంట్లో వారికి చెప్పారు. సునందుడి భార్య శ్రీమతి వారు చెప్పిన వివరాలన్నీ విన్నది. పిల్లి రావడం, దీపంకుందెను తన్నడం విన్నాక ఆ ఆటలో ఏదో మర్మం ఉందని గ్రహించింది. వెంటనే పురుషవేషం ధరించి దమయంతి ఇంటికి బాటసారిలా వెళ్లింది. అందరినీ ఆహ్వానించినట్టే దమయంతి పురుషవేషంలో ఉన్న శ్రీమతిని ఆహ్వానించి అన్ని మర్యాదలూ చేసింది. అనంతరం చదరంగం విషయం చెప్పింది. దానికి శ్రీమతి ఒప్పుకుంది.

ఇద్దరూ కలిసి ఏకాంత మందిరంలో చదరంగానికి కూర్చున్నారు. మొదటి ఆట శ్రీమతి గెలిచింది. రెండో ఆట సాగుతున్న క్రమంలో దమయంతి చేష్టలను శ్రీమతి నిశితంగా పరిశీలించింది. పిల్లికి ఆమె రహస్యంగా సైగ చేయడం గుర్తించింది. పిల్లి చేత దీపం ఆర్పేలా చేయించి, ఆ చీకట్లో చదరంగం పావుల్ని మార్చి ఆటను దయమంతి తనకు అనుకూలంగా మార్చుకుంటోందని గ్రహించింది. వెంటనే సంచిలో తన వెంట తెచ్చుకున్న రెండు ఎలుకల్ని బయటకు వదిలింది. ఆ చీకట్లో దమయంతి ఈ విషయం గ్రహించలేదు. ఎలుకల కోసం పిల్లి పరిగెత్తింది. దీంతో దమయంతికి ఏం చేయాలో పాలుపోలేదు. మరికొంతసేపటికి ఆటలో శ్రీమతి గెలిచింది.

'నేను ఆట గెలిచాను. షరతు ప్రకారం మీ ఆస్తంతా నాది' అని పురుష వేషంలో ఉన్న శ్రీమతి దమయంతితో అంది. దమయంతి ఏమీ తోచక చుట్టూ చూసింది. 'నువ్వెంత చూసినా నీ పెంపుడు పిల్లి కనిపించదు. అది ఎప్పుడో వెళ్లిపోయింది. ఇకనైనా ఇటువంటి మోసాలు మానుకును బుద్ధిగా బతుకు' అని చెప్పింది. క్షమించమని దమయంతి శ్రీమతిని కోరింది. శ్రీమతి తన పురుష వేషం తీసేసి, తన భర్తతోపాటు ఊరు వెళ్లిపోయింది.

• మన పుస్తకాలు

డబ్బు విలువ తెలిపే పుస్తకం



డబ్బు విలువను చిన్నారులకు తెలిపే పుస్తకం 'ట్రబుల్ విత్ మనీ'. బెరెన్‌స్టెయిన్, ఆమె సోదరుడు కలిసి డబ్బు గురించి తెలుసుకోవడమే కథ. అమ్మ, నాన్న మార్గదర్శకత్వంలో వారిద్దరూ కలిసి సొంత వ్యాపారాలను ప్రారంభిస్తారు. అతిగా ఖర్చు చేయడం వల్ల నష్టాలు ఎదుర్కొంటారు. పొదుపు అవసరం, సంపాదించాల్సిన మార్గాలను చిన్నారులకు అర్థమయ్యేలా ఇందులో వివరించారు. పిల్లలకు ఆర్థిక పాఠాలు నేర్పేందుకు ఈ పుస్తకం చక్కటి ఎంపిక.

చిన్నారులు నో అంటే నో అంతే!



చిన్నారులు తమ శరీరం పట్ల వహించాల్సిన జాగ్రత్తలను వివరించే పుస్తకం 'ఐ సెడ్ నో'. ముఖ్యంగా వారి ప్రైవేట్ పార్ట్స్‌ను ఎవరూ తాకకుండా ఎలా చూసుకోవాలో వివరించే గైడ్. జాచ్, కింబర్లీ కింగ్ రాసిన ఈ పుస్తకంలో సూ రామా గీసిన బొమ్మలు అర్థవంతంగా ఉంటాయి. చిన్నారులను ఎవరూ బలవంతంగా తాకడం, ముద్దుపెట్టుకోవడం చేయకూడదని, వారు నో అంటే నో అనేది గుర్తించాలని వివరిస్తుంది ఈ పుస్తకం.

చరిత్ర

సూర్యుడి కోట

పిల్లలూ! మీరు కథలు చదివేటప్పుడు అందులో రాజుగారి కోట గురించి వినే ఉంటారు కదా? ఆ కాలంలో రాజులు శత్రువులు ప్రవేశించలేని పటిష్టమైన కోటను నిర్మించి పరిపాలన సాగించేవారు. ఆ కోట వారి రాజరికానికి చిహ్నంగా ఉండటంతోపాటు ఆనాటి నిర్మాణ నైపుణ్యానికి నిదర్శనంగా ఉండేది. అటువంటి ఓ కోట మనదేశంలో ఉంది. దాని గురించి మీకు తెలుసా?

రాజస్థాన్ రాష్ట్రం జోధ్‌పూర్‌లో ఉన్న మెహ్రాన్‌గఢ్ దేశంలోని చారిత్రాత్మక కోటల్లో ఒకటి. ఇది ఒక కొండపై ఉంది. భూమికి దాదాపు 400 అడుగులు ఎత్తులో దీన్ని నిర్మించారు. 1459లో రాథోడ్ వంశానికి చెందిన రాజ్‌పుత్ పాలకుడు రావు జోధా దీన్ని నిర్మించారు. సంస్కృత పదాలు 'మిహిర్', 'ఘర్' కలిపి దీనికి మెహ్రాన్‌గఢ్ అని పేరు పెట్టారు. 'మిహిర్' అంటే సూర్యుడు, 'ఘర్' అంటే కోట. సూర్యుడి కోట అని అర్థం వచ్చేలా ఈ పేరును ఎంచుకున్నారు. ఈ కోటకు ఏడు ద్వారాలున్నాయి. వీటిలో ప్రధాన ద్వారం జై పోల్. అంటే 'విజయ ద్వారం' అని అర్థం. దీన్ని 1806లో జైపూర్, బికనీర్ సైన్యాలపై తన విజయాల జ్ఞాపకార్థం మహారాజా మాన్ సింగ్ నిర్మించారు. ఆంగ్ల రచయిత రుడ్యార్డ్ కిప్లింగ్ ఈ కోటను 'సూర్యునిచే రంగులు అద్దిన ఒక రాజభవనం'గా అభివర్ణించారు. ఈ కోటలో ఎన్నో విలువైన శిల్పాలున్నాయి. వరల్డ్ సేక్రెడ్ స్పిరిట్ ఫెస్టివల్, రాజస్థాన్ ఇంటర్నేషనల్ ఫోక్ ఫెస్టివల్ ఈ కోటలో నిర్వహిస్తుంటారు. ఇక్కడి వచ్చేవారికోసం మ్యూజియం, రెస్టారెంట్లు, ప్రదర్శనలు, క్రాఫ్ట్ బజార్లు ఉన్నాయి.

గూగుల్ కథ చెబుతాను.. ఊకొడతారా!

పిల్లలూ! ప్రస్తుతం మీకేదన్నా సమాచారం కావాలంటే వెంటనే గూగుల్ వెబ్‌సైట్ తెరిచి అందులో వెతుకుతారు. వచ్చే వందల పేజీల్లో మీకు అవసరమైనదేదో గుర్తించి ఆ సమాచారాన్ని వాడుకుంటారు. ఇంతేకాదు, జీమెయిల్ అకౌంట్, గూగుల్ మ్యాప్స్, డాక్యుమెంట్స్, ఫొటోస్, గూగుల్ డ్రైవ్... ఇలా ప్రతి అవసరానికీ గూగుల్ చాలా ముఖ్యమైనది. మరి ఈ గూగుల్ కథేంటో తెలుసా?

గూగుల్ అనేది ఓ సెర్చ్ ఇంజిన్. ఇందులో మనకు కావాల్సిన సమాచారాన్ని వెతుక్కోవచ్చు. ప్రపంచంలో అత్యధిక శాతం మంది ఉపయోగించే సెర్చ్ ఇంజిన్ ఇదే. కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు లారీ పేజ్, సెర్గీ బ్రిన్ కలిసి 1998లో దీన్ని అధికారికంగా ప్రారంభించారు. 2003లో మౌంటైన్ వ్యూలో గూగుల్ కార్యాలయం ఏర్పాటైంది. ప్రపంచంలోని అతిపెద్ద మీడియా కంపెనీలలో ఇదీ ఒకటి కావడం విశేషం. గూగుల్ 2002లో గూగుల్ న్యూస్, 2004లో

జీమెయిల్, 2005లో గూగుల్ మ్యాప్స్, 2008లో గూగుల్ క్రోమ్‌ను ప్రారంభించింది. ఇరవై ఐదు సంవత్సరాల క్రితం కాలిఫోర్నియా శివారులోని ఒక చిన్న గ్యారేజ్ నుండి గూగుల్ సెర్చ్‌ను ప్రారంభించారు. ఇవాళ 200కి పైగా నగరాల్లో గూగుల్ కార్యాలయాలు, డేటా సెంటర్‌లు ఉన్నాయి.

గూగుల్‌లో 40 బిలియన్లకు పైగా వెబ్ పేజీలున్నాయి. అయితే అర సెకనులోపే ఇన్ని పేజీల్లో సమాచారాన్ని గూగుల్ జల్లెడ పట్టి మనకు అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా రోజుకు 8.5 బిలియన్ల మంది గూగుల్‌లో తమకు కావాల్సిన సమాచారాన్ని సెర్చ్ చేస్తూ ఉన్నారు. ఒక వ్యక్తి సగటున రోజుకు నాలుగు సార్లు గూగుల్‌ని ఉపయోగిస్తున్నాడు.

'గూగుల్' అంటే అర్థమేమిటో తెలుసా? 1 తరువాత 100 సున్నాలు వచ్చే సంఖ్యను గూగుల్ అంటారు. సెర్చ్ ఇంజన్ అంత పెద్ద మొత్తంలో సమాచారం అందుబాటులో ఉంటుందని చెప్పడానికి ఈ పేరు పెట్టారు. గూగుల్ తన ఆదాయంలో ఎక్కువ భాగాన్ని ప్రకటనల ద్వారానే సంపాదిస్తుంది. ఇందులో యాప్‌ల అమ్మకాలు, యాప్‌లో చేసిన కొనుగోళ్లు, గూగుల్, యూట్యూబ్, ఆండ్రాయిడ్‌లో డిజిటల్ కంటెంట్ ఉత్పత్తులు, లైసెన్సింగ్ సేవా రుసుములు, గూగుల్ క్లౌడ్ ఆఫర్‌లకు వచ్చిన రుసుములు ఉంటాయి.

• మీకు తెలుసా?

ఫోన్ ఛార్జర్ ఎప్పుడు పుట్టింది?

పిల్లలూ! కొన్ని పరికరాలు పని చేయాలంటే కరెంట్ అవసరం. మరికొన్ని పరికరాలు పనిచేయాలంటే ఛార్జింగ్ అవసరం. ముఖ్యంగా ఫోన్ పనిచేయాలంటే ఛార్జింగ్ తప్పనిసరి. మరి ఈ ఛార్జర్ ఎప్పుడు పుట్టిందో తెలుసా?

ప్రారంభ కాలంలో ఫోన్ ఛార్జ్ చేయడానికి గంటలకు పైగా పట్టేది. ఇది కూడా 30 నిమిషాలు మాత్రమే నిలిచేది. 1990ల అనంతరం ఫోన్ల వాడకం పెరిగిన తర్వాత నోకియా, మోటరోలా, శామ్‌సంగ్ ఫోన్ సంస్థలు ప్రత్యేకమైన ఛార్జర్లు తయారు చేశారు. ఒక ఫోన్‌కు వాడే ఛార్జర్ మరొక ఫోన్‌కు వాడే అవకాశం లేకుండా చేశారు. దీంతో ఆయా ఫోన్ల కోసం వినియోగదారులు వేర్వేరు ఛార్జర్లు కొనాల్సి వచ్చేది. ఆ తర్వాత యూఎస్‌బి (యూనివర్సల్ సీరియల్ బస్) ప్రమాణాలకు అనుగుణంగా ఫోన్ తయారీ సంస్థలు ఛార్జర్లను తయారు చేయడం మొదలుపెట్టాయి. దీనివల్ల ఛార్జర్లు ప్రామాణికంగా మారాయి. గంటలకొద్దీ ఛార్జింగ్ పెట్టే అవసరం లేకుండా తర్వగా ఛార్జింగ్ అందేలా ఛార్జర్లను తయారు చేయడం ప్రారంభమైంది. ఛార్జర్‌కు వైర్‌లెస్‌గా తయారు చేయడానికి 2000 సంవత్సరం నుంచే ప్రయత్నాలు మొదలయ్యాయి. 2010లో తయారు చేయగలిగారు. ప్రస్తుతం మార్కెట్లో వైర్‌లెస్ ఛార్జర్లు అందుబాటులో ఉన్నాయి.

చాలామంది ఫోన్ ఛార్జింగ్ పెట్టి ఫోన్ వాడుతుంటారు. దీనివల్ల కరెంట్ షాక్ కొట్టే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాత్రి పూట పడుకునేముందు ఛార్జింగ్ పెట్టి ఉదయం దాకా ఉంచడం కూడా సరైన పని కాదంటున్నారు. దీనివల్ల కరెంట్ షాక్, అగ్నిప్రమాదాలు జరిగాయని అంటున్నారు. ఫోన్‌లో 100 శాతం ఛార్జింగ్ ఎప్పుడూ పెట్టకూడదని, 90 శాతం కంటే తక్కువ ఉంటే సరిపోతుందని అంటున్నారు.

ఇక లాంఛనమే!

రంజీ ట్రోఫీ టైటిల్‌కు చేరువలో జమ్మూకశ్మీర్

- కర్ణాటకపై ఓవరాల్‌గా 477 పరుగుల ఆధిక్యం
- నేడు ఆటకు చివరి రోజు
- హుబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా

కమ్రాన్ ఇక్బాల్

మయాంక్ అగర్వాల్‌ను అవుట్ చేశాక సహచరులతో ఆఖిబ్ నబీ సంబరం

హుబ్లీ: దేశవాళీ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీ విజేత తేలే సమయం ఆసన్నమైంది. సీజన్ ఆసాంతం నిలకడైన ఆటతీరుతో ప్రధాన జట్లను ఓడిస్తూ ఫైనల్ చేరిన జమ్మూకశ్మీర్ జట్టు... తొలి రంజీ టైటిల్ అందుకోవడం ఇక లాంఛనమే! బ్యాటర్ల సమష్టి ప్రదర్శనకు... బౌలర్ల సంపూర్ణ సహకారం తోడవడంతో... కర్ణాటకతో జరుగుతున్న రంజీ ఫైనల్లో జమ్మూకశ్మీర్ జట్టు భారీ ఆధిక్యం సాధించింది. శుక్రవారం నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి జమ్మూకశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో 57 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్ (160 బంతుల్లో 94 బ్యాటింగ్; 11 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీకి చేరువకాగా... అబ్దుల్ సమద్ (70 బంతుల్లో 32; 4 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. 291 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఓవరాల్‌గా జమ్మూకశ్మీర్ జట్టు ప్రస్తుతం 477 పరుగుల ముందంజలో ఉంది. నేడు ఆటకు చివరి రోజు కాగా... చేతిలో 6 వికెట్లు ఉన్న జమ్మూకశ్మీర్ జట్టు మరెన్ని పరుగులు జోడిస్తుందో చూడాలి. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతోనే టైటిల్‌ను ఖరారు చేసుకోవాలని భావిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ కెప్టెన్ పారస్ డోగ్రా ఇప్పటికే వెల్లడించిన నేపథ్యంలో... ఆ జట్టు వీలైనంత ఎక్కువసేపు బ్యాటింగ్ చేయడం ఖాయం. అదే జరిగితే... కర్ణాటక ముందు భారీ లక్ష్యం నిలవడంతో పాటు తగినంత సమయం ఉండదు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ప్రకారం జమ్మూకశ్మీర్ జట్టుకు టైటిల్ దక్కుతుంది.

మయాంక్ ఒంటరి పోరాటం..

ఓవర్‌నైట్ స్కోరు 220/5తో శుక్రవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన కర్ణాటక... చివరకు 93.3 ఓవర్లలో 293 పరుగులకు ఆలౌటైంది. మయాంక్ అగర్వాల్ (266 బంతుల్లో 160; 21 ఫోర్లు) ఒంటరి పోరాటం చేయగా... అతడికి సహచరుల నుంచి సరైన సహకారం లభించలేదు. కృతిక్ కృష్ణ (101 బంతుల్లో 36; 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. జమ్మూకశ్మీర్ బౌలర్లలో ఆఖిబ్ నబీ 5 వికెట్లతో సత్తాచాటగా... సునీల్ కుమార్, యుధ్వీర్ సింగ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. దీంతో జమ్మూకశ్మీర్ జట్టుకు 291 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

ఖతర్నాక్ కమ్రాన్...

తొలి ఇన్నింగ్స్‌లో తోటివాళ్లంతా చక్కటి ఆట తీరు కనబరిస్తే... ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్ మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో సహచరులు ఆకట్టుకోలేకపోయినా... ఈసారి బాధ్యత తన భుజాలపై వేసుకొని ఇన్నింగ్స్‌ను నడిపించాడు. యావర్ హసన్ (1), శుభమ్ పుండిర్ (4), కెప్టెన్ పారస్ డోగ్రా (16) ఇలా ఒకరి తర్వాత ఒకరు పెవిలియన్‌కు వరుస కడుతున్నా... ఏమాత్రం తడబడకుండా చక్కటి షాట్‌లతో స్కోరు పెంచాడు. 89 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ఇక్బాల్... శతకానికి ఆరు పరుగుల దూరంలో నిలిచాడు. అతడితో పాటు సాహిల్ (16 బ్యాటింగ్; 2 ఫోర్లు) క్రీజులోఉన్నాడు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ 2 వికెట్లు తీశాడు.

హుబ్లీలో జమ్మూకశ్మీర్ సీఎం

దేశవాళీల్లో ఇప్పటి వరకు ఒక్క పెద్ద టైటిల్ కూడా గెలవని జమ్మూకశ్మీర్ జట్టు తొలిసారి రంజీ ట్రోఫీ అందుకునేందుకు సిద్ధమైంది. ఈ మధుర క్షణాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హుబ్లీ చేరుకున్నారు. గతంలో జమ్మూకశ్మీర్ క్రికెట్ జట్టుకు అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేసిన ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ సహా... పలువురు ప్రముఖులు సైతం జమ్మూకశ్మీర్ జట్టును అభినందించేందుకు ఫైనల్‌కు విచ్చేయనున్నారు.

స్కోరు వివరాలు

జమ్మూకశ్మీర్ తొలి ఇన్నింగ్స్: 584; **కర్ణాటక తొలి ఇన్నింగ్స్:** కేఎల్ రాహుల్ (సి) కన్హయ్య (బి) ఆఖిబ్ నబీ 13; మయాంక్ (ఎల్బీ) (బి) ఆఖిబ్ నబీ 160; పడిక్కల్ (సి) సమద్ (బి) సునీల్ 11; కరుణ్ నాయర్ (బి) ఆఖిబ్ నబీ 0; స్మరణ్ (సి) కన్హయ్య (బి) ఆఖిబ్ 0; శ్రేయస్ గోపాల్ (ఎల్బీ) (బి) యుధ్వీర్ 27; కృతిక్ (ఎల్బీ) (బి) సాహిల్ 36; విద్యాధర్ (సి) (సబ్) కుండల్ (బి) సునీల్ 11; విజయ్ కుమార్ వైశాఖ్ (నాటౌట్) 17; శిఖర్ శెట్టి (ఎల్బీ) (బి) ఆఖిబ్ నబీ 0; ప్రసిధ్ (సి)సునీల్ (బి) యుధ్వీర్ 4; ఎక్స్‌ట్రాలు 14; **మొత్తం (93.3 ఓవర్లలో ఆలౌట్) 293. వికెట్ల పతనం:** 1-27, 2-56, 3-57, 4-57, 5-162, 6-241, 7-256, 8-278, 9-288, 10-293. **బౌలింగ్:** ఆఖిబ్ నబీ 23-7-54-5; సునీల్ కుమార్ 19-6-51-2; యుధ్వీర్ సింగ్ 14.3-3-55-2; ఆబిద్ ముస్తాఖ్ 23-2-75-0; సాహిల్ లోత్రా 12-1-50-1; అబ్దుల్ సమద్ 2-0-5-0.

జమ్మూకశ్మీర్ రెండో ఇన్నింగ్స్: కమ్రాన్ ఇక్బాల్ (బ్యాటింగ్) 94; యావర్ (బి) ప్రసిధ్ 1; శుభమ్ (సి) (సబ్) శ్రీజిత్ (బి) విజయ్‌కుమార్ 4; పారస్ (బి) ప్రసిధ్ 16; సమద్ (సి) విజయ్‌కుమార్ (బి) శ్రేయస్ గోపాల్ 32; సాహిల్ (బ్యాటింగ్) 16; ఎక్స్‌ట్రాలు 23; **మొత్తం (57 ఓవర్లలో 4 వికెట్లకు) 186. వికెట్ల పతనం:** 1-6, 2-11, 3-72, 4-145. **బౌలింగ్:** విజయ్‌కుమార్ 10-1-30-1; ప్రసిధ్‌కృష్ణ 12-0-42-2; విద్యాధర్ పాటిల్ 9-0-39-0; శిఖర్ శెట్టి 10-3-27-0; శ్రేయస్ గోపాల్ 16-6-27-1.

లక్నో జట్టు కొత్త జెర్సీతో...

లక్నో: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కొత్త హంగులతో సిద్ధమవుతోంది. ఇటీవలే టీమ్ కొత్త లోగోను ప్రకటించిన యాజమాన్యం ఇప్పుడు కొత్త జెర్సీని ఆవిష్కరించింది. ఎరుపు ప్రధాన రంగుగా ఉంటూ దానిపై నీలి రంగు నిలువు గీతలు హైలైట్ చేస్తూ జెర్సీని ముస్తాబు చేశారు. ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్లబ్ బార్సిలోనా ఎఫ్‌సీ పోలికలు ఇందులో కనిపిస్తున్నాయి. ఐపీఎల్ తాజా సీజన్‌తో తమ టీమ్‌కు 'జేకే సూపర్ సిమెంట్' ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నట్లు కూడా ఫ్రాంచైజీ ప్రకటించింది. గత మంగళవారం టీమ్ కొత్త లోగోను కూడా ప్రదర్శించారు. మరింత బలంగా, మరింత ఎత్తుకు అంటూ తమ టీమ్ ఆలోచనను వివరిస్తూ ఏనుగు, గరుడ చిత్రాలతో ఈ లోగోను సిద్ధం చేశారు.

పోరాడి ఓడిన మానస్



పుణే: మహా ఓపెన్ ఏటీపీ చాలెంజర్-75 టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ విభాగంలో భారత కథ ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో భారత రైజింగ్ స్టార్ మానస్ ధామ్నె 6-3, 6-7 (8/10), 4-6తో దుజె అజ్దుకోవిచ్ (క్రొయేషియా) చేతిలో పోరాడి ఓడిపోయాడు. 2 గంటల 17 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో మానస్ రెండు మ్యాచ్ పాయింట్లను చేజార్చుకోవడం గమనార్హం. తొలి సెట్‌ను నెగ్గిన మానస్ రెండో సెట్ టైబ్రేక్‌లో రెండు మ్యాచ్ పాయింట్లను వృథా చేసుకున్నాడు. మరోవైపు పురుషుల డబుల్స్ విభాగంలో నికీ కలియంద పునాచా (భారత్)-ప్రుచాయో ఇసారో (థాయ్‌లాండ్) ద్వయం ఫైనల్లోకి ప్రవేశించింది. సెమీఫైనల్లో నికీ-ఇసారో 7-5, 7-6 (7/4)తో యుటా షిమిజు-సీటా వతనాబె (జపాన్)లపై గెలిచారు. మరో సెమీఫైనల్లో సిద్ధాంత్ బంతియా (భారత్)-అలెగ్జాండర్ డాన్స్కీ (బల్గేరియా) జోడీ 2-6, 4-6తో జిసుంగ్ నామ్ (దక్షిణ కొరియా)-ప్యాట్రిక్ నిక్లాస్ సాల్మినెన్ (ఫిన్‌లాండ్) జంట చేతిలో ఓడిపోయింది.

ఈడెన్‌లో ఈ సండే పరుగుల పండగే

బ్యాటింగ్ పిచ్‌పై భారత్, విండీస్‌ల కీలక పోరు

ఇరు జట్ల బ్యాటర్లు ఫామ్‌లో ● పిచ్‌పై సుదీర్ఘ సమీక్ష చేసిన గంగూలీ

కోల్‌కతా: భారత్, వెస్టిండీస్‌ల మధ్య రేపు జరిగే మ్యాచ్ ఈ టి20 ప్రపంచకప్‌కే 'పైసా వసూల్' మ్యాచ్ కానుంది. ముమ్మాటికి క్వార్టర్ ఫైనల్‌గా జరిగే 'సూపర్-8' మ్యాచ్‌లో గెలిచిన జట్టే సెమీఫైనల్ చేరుతుంది. ఆదివారం జరిగే మ్యాచ్ కోసం వినియోగించే పిచ్ గురించి క్యూరేటర్ సుజన్ ముఖర్జీ ఆసక్తికర విషయం వెల్లడించగా... బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ శుక్రవారం పిచ్‌పై సుదీర్ఘంగా సమీక్షించినట్లు తెలిసింది. ఈ వరల్డ్‌కప్‌లో స్కాట్లాండ్, ఇటలీ జట్ల మధ్య గ్రూప్-సి లీగ్ మ్యాచ్‌కు వేదికై న పిచ్‌పైనే ఆదివారం కీలక సూపర్-8 పోరు జరుగుతుందని క్యూరేటర్ ముఖర్జీ వెల్లడించారు. ఈడెన్ పిచ్‌పై జరిగిన ఆ రెండో మ్యాచ్‌లో స్కాట్లాండ్ 207/4 స్కోరు చేసింది. తర్వాత ఇటలీని 134 పరుగులకే ఆలౌట్ చేసింది. ఈ నేపథ్యంలో భారత్, కరీబియన్‌లాంటి మేటి జట్ల మధ్య జరిగే మ్యాచ్‌లోనూ పరుగుల విందు గ్యారంటీ కావడంతో ఈడెన్ గార్డెన్స్ కిక్కిరిసి పోతుందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. బ్యాటర్ల మెరుపులకే కాదు నాణ్యమైన స్పిన్‌కూ ఈడెన్ అచ్చొచ్చే వేదికని ఎన్నోమార్లు రుజువైంది కూడా! ఇటలీపై స్కాట్లాండ్ స్పిన్నర్లు మైకేల్ లిస్క్ (4/17), మార్క్ వ్యాట్ (2/24) 6 వికెట్లతో అదే నిరూపించారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మాజీ అధ్యక్షుడు, టీమిండియా మాజీ కెప్టెన్ గంగూలీ స్వయంగా ఈడెన్ గార్డెన్స్‌లోకి వెళ్లి పిచ్‌ను తదేకంగా పరిశీలించారు. క్యూరేటర్‌తో వికెట్ పరిస్థితిపై చర్చించారు. అలాగే బోర్డు చీఫ్ క్యూరేటర్ ఆశిష్ భౌమిక్‌ను కూడా కలిసి సమీక్షించారని 'క్యాబ్' వర్గాలు తెలిపాయి. వికెట్‌తో పాటు స్టేడియం మొత్తాన్ని కవర్లతో కప్పి ఉంచారు.

జాతీయ కబడ్డీ విజేత ఇండియన్ రైల్వేస్

వడోదర: జాతీయ సీనియర్ పురుషుల కబడ్డీ చాంపియన్‌షిప్‌లో ఇండియన్ రైల్వేస్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో సునీల్ కుమార్ సారథ్యంలోని రైల్వేస్ జట్టు 49-31 పాయింట్ల తేడాతో మహారాష్ట్ర జట్టును ఓడించింది. సెమీఫైనల్స్‌లో ఉత్తరప్రదేశ్‌పై మహారాష్ట్ర; చండీగఢ్‌పై రైల్వేస్ విజయం సాధించాయి. నాలుగు రోజులపాటు జరిగిన ఈ టోర్నీలో మొత్తం 29 జట్లు పోటీపడ్డాయి.

అభిషేక్ డిఫెన్స్ ఆశ్చర్యపరిచింది

ఏదైతేనేం విమర్శకుల నోళ్లు మూయించాడు ● గావస్కర్ వ్యాఖ్య

న్యూఢిల్లీ: డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ డిఫెన్స్ ఆటతీరు తనను ఆశ్చర్యపరిచిందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ అన్నారు. మొత్తానికి జట్టుకు ఉపయోగపడే అర్ధసెంచరీతో విమర్శకుల నోళ్లకు తాళం వేశాడని కితాబిచ్చారు. లీగ్‌లో అసలు ఖాతానే తెరువలేకపోయిన అభిషేక్ ఎట్టకేలకు సూపర్-8లో దక్షిణాఫ్రికాతో 15 పరుగులు చేయగలిగాడు. 'హిట్టర్‌గా అభిషేక్ ఎలాంటి ఆట ఆడతాడో మనందరికి తెలుసు. జింబాబ్వేపై మ్యాచ్‌లో మెరుపు ఫిఫ్టీతో తన ప్రదర్శనపై లేవనెత్తుతున్న సందేహాలకు చెక్ పెట్టాడు. కుదురుగా ఆడేందుకు కాస్త సమయం తీసుకున్నప్పటికీ... ఆడేకొద్దీ తన శైలి బ్యాటింగ్‌కు మారాడు. ముఖ్యంగా ఆఫ్ స్పిన్నర్లను గుడ్డిగా ఎదుర్కోకుండా గౌరవించిన తీరు, అనవసర రిస్క్ తీసుకోకుండా తన పరుగుల పనిలో నిమగ్నమైన ఆటతీరు నన్ను బాగా ఆకట్టుకుంది. జింబాబ్వేతో మ్యాచ్‌లో డిఫెన్స్ షాట్లను ఆడటం చూసి నేనే ఆశ్చర్యపోయాను. ఆడేది అభిషేకేనా అని అనిపించింది. నేర్చుకోవడం అంటే ఇదే! వైఫల్యాల్ని అధిగమించిన ప్రదర్శన నాకు ముచ్చటేసింది' అని సన్నీ... అభిషేక్ ఆటను ప్రశంసించారు. సంజూ సామ్సన్‌తో ఓపెనింగ్ చేయించి లెఫ్ట్-రైట్ బ్యాటింగ్ కాంబినేషన్‌తో దిగడం మంచి ఎత్తుగడగా గావస్కర్ అభివర్ణించారు. అయితే వెస్టిండీస్‌తో ఎదురయ్యే సవాల్ భిన్నంగా ఉంటుందని, ఆదివారం జరిగే సూపర్-8 పోరు అంత ఆషామాషీగా ఉండదని సన్నీ టీమిండియాను జాగ్రత్త పరిచారు.

జన్యు పరీక్షతోనే మహిళల ఈవెంట్‌లో పోటీ

అథ్లెటిక్స్‌లో ఇకపై తప్పనిసరి 'టెస్ట్'

న్యూఢిల్లీ: పురుష సామర్థ్యమున్న స్త్రీలు మహిళల విభాగంలో పోటీపడకుండా ఎస్‌ఆర్‌వై జన్యు పరీక్షతో అడ్డుకట్ట వేయాలని భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్‌ఐ) నిర్ణయించింది. ఇందులో జీవసంబంధమైన లింగనిర్ధారణలో అమ్మాయి అని తేలితేనే పోటీకి అనుమతిస్తారు. ఇందులో పురుషులకు వుండే వై క్రొమోజోముల ప్రభావం ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళల విభాగంలో అనుమతించరు. ఇటీవల ఏఎఫ్‌ఐ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సమావేశంలో ఎస్‌ఆర్‌వై జన్యు పరీక్ష తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జాతీయ స్థాయిలో జరిగే అన్ని పోటీల్లో ఈ పరీక్ష చేయాలని ఏఎఫ్‌ఐ నిర్ణయించింది. ముందుగా ఈ జూలై 24 నుంచి 28 వరకు జరిగే జాతీయ ఇంటర్-స్టేట్ సీనియర్ చాంపియన్‌షిప్‌లో ఎస్‌ఆర్‌వై జన్యుపరీక్షను అమలు చేయనున్నట్లు ఏఎఫ్‌ఐ తెలిపింది.

ఎందుకీ పరీక్ష... ఏమిటీ 'ఎస్‌ఆర్‌వై'

జన్మతః అమ్మాయిగా పుట్టినప్పటికీ చాలా అరుదుగా కొందరు స్త్రీలలో పురుష సామర్థ్యం అసహజంగా ఉంటుంది. హార్మోన్ల అసమతౌల్యం కారణంగా ఇలా జరుగుతుంది. దీనివల్ల సదరు స్త్రీ సాటి స్త్రీలకంటే పురుషుడి సామర్థ్యం కలిగి ఉంటుంది. దీంతో పోటీల్లో పైచేయి సాధిస్తుంది. ఎస్‌ఆర్‌వై అంటే పురుషుల్లో ఉండే వై క్రొమోజోముల్ని బట్టి నిర్ధారించే లింగ పరీక్ష. ఈ టెస్టు మహిళలకు చేస్తే జన్మతః కాకుండా జీవసంబంధమైన లింగ నిర్ధారణ బయటపడుతుంది.

మానవ్-మనుశ్ జోడీకి కాంస్య పతకం

సింగపూర్: వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) సింగపూర్ గ్రాండ్ స్మాష్ లెవెల్ టోర్నీలో మానవ్ ఠక్కర్-మనుశ్ షా (భారత్) జోడీ కాంస్య పతకం సాధించింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో ఆరో సీడ్ మానవ్-మనుశ్ ద్వయం 6-11, 11-7, 10-12, 11-9, 8-11తో నాలుగో సీడ్ ఫెలిక్స్ లెబ్రున్-అలెక్సిస్ లెబ్రున్ (ఫ్రాన్స్) జంట చేతిలో పోరాడి ఓడిపోయింది. 36 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జంట సొంత సర్వీస్‌లో 22 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్‌లో 24 పాయింట్లు గెలిచింది. మూడో గేమ్‌లో 10-9తో ఆధిక్యంలో నిలిచిన భారత జోడీ వరుసగా మూడు పాయింట్లు కోల్పోయి గేమ్‌ను చేజార్చుకుంది. సెమీస్‌లో ఓడిన మానవ్-మనుశ్‌లకు 3,600 డాలర్ల (రూ. 3 లక్షల 27 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 900 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. ఈ టోర్నీ తొలి రౌండ్‌లో 'బై' పొందిన భారత జంట రెండో రౌండ్‌లో 11-7, 11-5, 11-9తో గిలెర్మి టియోడోరో-లియోనార్డో ఇజుక (బ్రెజిల్)లపై, క్వార్టర్ ఫైనల్లో 11-8, 11-9, 11-9తో మార్టిన్ అలెగ్రో-ఆడ్రియన్ రసెన్‌ఫోస్ (బెల్జియం)లపై గెలుపొందింది.

సాక్షి ప్లస్
శనివారం । 28-2-2026

రాజస్తాన్‌లోని జైసల్మేర్‌లో పాక్ సరిహద్దుల సమీపంలో శుక్రవారం వాయుశక్తి పేరుతో జరిగిన విన్యాసాల్లో ఎస్‌యూ-30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి దూసుకెళ్తున్న క్షిపణి, నిప్పులు చిమ్ముతున్న హెలికాప్టర్

సత్తా చాటిన 'వాయుశక్తి'

- విశేషంగా ఆకట్టుకున్న వైమానిక దళం విన్యాసాలు
- హాజరైన రాష్ట్రపతి ముర్ము, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

జైసల్మేర్: భారత వైమానిక దళం(ఐఏఎఫ్) తన శక్తిసామర్థ్యాలు, పోరాట పటిమను మరోసారి ప్రదర్శించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో చేపట్టిన మిషన్లను మళ్లీ కళ్లకు కట్టింది. 'వాయుశక్తి'విన్యాసాల్లో భాగంగా శుక్రవారం రాజస్తాన్‌లోని పోఖ్రాన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఐఏఎఫ్ విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఒళ్లుగగుర్పొడిచే యుద్ధ విమానాల ప్రదర్శనలను స్వయంగా వీక్షించారు. థార్ ఎడారిలో భారత్–పాకిస్తాన్ సరిహద్దులోనే ఉదయం నుంచి రాత్రి దాకా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక ప్రదర్శన జరిగింది. శత్రువుల రన్‌వే, ఇంధన నిల్వ కేంద్రాలు, బంకర్లు, రాడార్ కేంద్రాలు, యుద్ధ ట్యాంకులు, సాయుధ కాన్వాయ్‌లు, కమ్యూనికేషన్ సెంటర్లు, ఉగ్రవాదుల శిబిరాలు, హ్యాంగర్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లను వైమానిక దాడుల్లో ఎలా ధ్వంసం చేస్తారన్నది ఐఏఎఫ్ జవాన్లు ప్రత్యక్షంగా చూపించారు.

యువతలో మానసిక అనారోగ్యం!

18-34 ఏళ్లలోపు వారిలో అధికంగా సమస్యలు

- సేపియన్ ల్యాబ్స్ 'గ్లోబల్ మైండ్ హెల్త్'నివేదికలో వెల్లడి
- 84 దేశాలకు గాను భారత్‌కు 60వ స్థానం

న్యూఢిల్లీ: ఆధునిక కాలంలో కుటుంబ బంధాలు బలహీనపడడం, జీవన శైలి మారిపోవడం, స్మార్ట్‌ఫోన్లు యువత మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కుంగుబాటుకు గురి చేస్తున్నాయి. ప్రపంచమంతటా ఈ పరిణామం నెలకొంది. భారత్ సైతం ఇందుకు మినహాయింపు కాదు. దేశంలో 18 నుంచి 34 ఏళ్లలోపు యువతలో మానసిక అనారోగ్య సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. మానసిక ఆరోగ్య గణన(ఎంహెచ్‌క్యూ) ర్యాకింగ్‌లో 84 దేశాలకుగాను భారత్‌కు 60వ స్థానంలో నిలిచిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అమెరికా చెందిన సేపియన్ ల్యాబ్స్ 'గ్లోబల్ మైండ్ హెల్త్'పేరిట ఈ అధ్యయనం నిర్వహించింది. తాజాగా తమ నివేదికను విడుదల చేసింది. భారతీయ యువతలో మానసిక ఆరోగ్యం దిగవ స్థాయిలో ఉన్నట్లు తేల్చిచెప్పింది. దేశంలో 55 ఏళ్లు దాటిన పెద్దలతో పోలిస్తే 18–34 ఏళ్ల యువతలోనే ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంది.

- సేపియన్ ల్యాబ్స్ అధ్యయనం ప్రకారం.. భారతీయ యువత సగటు ఎంహెచ్‌క్యూ స్కోర్ 33గా ఉంది. వారు 'బాధల్లో ఉన్న, కష్టపడుతున్న'కేటగిరీలో నిలిచారు.
- 55 ఏళ్లు దాటిన పెద్దల సగటు స్కోర్ దాదాపు 100గా ఉండడం గమనార్హం. వారు 'జీవితాన్ని చక్కగా నిర్వహించుకుంటున్న, విజయవంతమైన' కేటగిరీలో ఉన్నారు.
- కోవిడ్–19 మహమ్మారి మొదలైన తర్వాత యువతలో మానసిక అనారోగ్య సమస్యలు పెరిగిపోయాయని, వారు ఇప్పటికీ పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి చేరుకోలేదని సేపియన్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు, చీఫ్ సైంటిస్టు తార త్యాగరాజన్ చెప్పారు. 2019 నుంచి తాము అధ్యయనం కొనసాగిస్తున్నామని, 55 ఏళ్లు దాటినవారి మెంటల్ హెల్త్‌లో పెద్దగా మార్పులు లేవని వెల్లడించారు. వారి ఎంహెచ్‌క్యూ స్కోర్ స్థిరంగా ఉందని స్పష్టంచేశారు.
- ప్రపంచవ్యాప్తంగా చూస్తే అన్ని దేశాల్లో పెద్దల కంటే 18–34 ఏళ్ల యువతే మానసిక అనారోగ్య సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటోంది.
- చీకటి ఖండంగా భావించే ఆఫ్రికాలోని ఘన, నైజీరియా, జింబాబ్వే, కెన్యా, టాంజానియా తదితర దేశాల్లోని యువతలో మానసిక అనారోగ్య సమస్యలు తక్కువగా ఉన్నట్లు తేలింది. అంటే వారిలో మెంటల్ హెల్త్ మెరుగ్గానే ఉన్నట్లు స్పష్టమవుతోంది.
- జపాన్, తైవాన్, హాంకాంగ్, యునైటెడ్ కింగ్‌డమ్(యూకే), చైనా యువతలో మెంటల్ హెల్త్ ఏమాత్రం బాగా లేదని అధ్యయనం తెలియజేసింది
- రెండేళ్లపాటు ఈ సర్వే నిర్వహించారు. 84 దేశాల్లో 10 లక్షల మందికిపైగా ప్రజలను ప్రశ్నించారు. ఇంటర్నెట్ ద్వారా వారి అభిప్రాయాలు సేకరించారు. వీరిలో వేర్వేరు వయసులకు చెందినవారు ఉన్నారు. ఆధునిక జీవితం యువత మానసిక ఆరోగ్యంపై కొంత ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు గుర్తించారు.
- సంపన్న, అభివృద్ధి చెందిన దేశాల్లోనూ యువతలో కుంగుబాటు లక్షణాలు కనిపిస్తున్నాయి. వారి మానసిక ఆరోగ్యం క్రమంగా దిగజారుతోంది.
- భారత్‌లో 18–34 ఏళ్ల యువతలో 64 శాతం మంది తాము కుటుంబ సభ్యులతో చక్కటి సంబంధాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. 55 ఏళ్లు దాటివారిలో 78 శాతం మంది ఇదే మాట చెప్పారు. అధికంగా ఆదాయం ఆర్జిస్తున్నవారి కంటే కుటుంబంతో కలిసి ఉన్నవారే మానసికంగా ఆరోగ్యంగా ఉంటున్నారు.
- ప్రపంచవ్యాప్తంగా సగటున 14 ఏళ్లకు మొదటిసారిగా స్మార్ట్‌ఫోన్ ఉపయోగిస్తుండగా, భారత్‌లో సగటున 16.5 ఏళ్లకు స్మార్ట్‌ఫోన్ వాడకం ప్రారంభిస్తున్నారు.
- ఇండియాలో 55 ఏళ్లు దాటినవారిలో కేవలం 11 శాతం మంది అతిగా శుద్ధి చేసిన ఆహారం తీసుకుంటున్నారు. యువతలో మాత్రం ఏకంగా 44 శాతం మంది ఇలాంటి హానికర ఆహారం స్వీకరిస్తున్నారు.
- ప్రజల్లో మానసిక అనారోగ్య సమస్యలపై పశ్చిమ దేశాలు దృష్టి పెడుతున్నాయి. దీనిపై పరిశోధన, పరిష్కార మార్గాల కోసం ప్రతిఏటా నిధుల కేటాయింపులు పెంచుతున్నాయి. అమెరికా ప్రభుత్వం 2024లో ఇందుకోసం 2.2 బిలియన్ డాలర్లు వెచ్చించింది. యూకే సైతం భారీగానే నిధులు ఖర్చుచేస్తోంది. అయినప్పటికీ ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని నిపుణులు చెబుతున్నారు.
- మానసిక అనారోగ్యం విషయంలో కేవలం చికిత్సతో సరిపెట్టకుండా.. అందుకు మూల కారణం ఏమటన్నది పరిశోధిస్తున్నామని తార త్యాగరాజన్ తెలియజేశారు. కుటుంబ బంధాలు బలహీన పడడం, ఆధ్యాత్మిక అంశాలపై దృష్టి పెట్టకపోవడం, చిన్న వయసులోనే స్మార్ట్‌ఫోన్లకు బానిస కావడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరించకుండా.. అతిగా శుద్ధి చేసిన ఆహారం తీసుకోవడం వంటివి యువతకు ముప్పుగా పరిణమిస్తున్నాయని వివరించారు. జీవనశైలిలో మార్పులు చేసుకుంటే మానసిక ఆరోగ్యం తప్పకుండా మెరుగుపడుతుందని సూచించారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో అనుబంధం పెంచుకోవాలని చెప్పారు.

రాంచీలో గజరాజు సంచారం

5 గంటలపాటు జనవాసాల్లో అలజడి

రాంచీ: జార్ఖండ్ రాజధాని రాంచీలో శుక్రవారం ఉదయాన్నే ఓ గజరాజు అలజడి రేపింది. ఉదయం 5 గంటలప్పుడు నగర శివార్లలో కనిపించిన ఆ ఏనుగు 5 గంటలపాటు నివాస ప్రాంతాల్లో సంచరిస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. బిర్సా చౌక్, రాంచీ విమానాశ్రయం ప్రాంతాల్లో సంచరిస్తున్న ఏనుగును అటవీ సిబ్బంది ఉదయం 10 గంటల సమయానికి విజయవంతంగా అడవిబాట పట్టించగలిగారు. మధ్యాహ్నం 2.30 గంటలకు అక్కడికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవిలోకి ప్రవేశించింది. 'దారి తప్పిన ఆ ఏనుగు నగరంలోకి ప్రవేశించింది. ఉదయం వేళ చిన్నారులు స్కూళ్లకు వెళ్లే సమయం కావడంతో అన్ని ముందు జాగ్రత్తలు తీసుకున్నాం'అని రాంచీ డివిజన్ అటవీ అధికారి శ్రీకాంత్ వర్మ చెప్పారు. ఎటువంటి నష్టం జరగలేదన్నారు. హల్బూ అటవీ ప్రాంతం నుంచి ధుర్వా వైపు తరచూ ఏనుగులు వస్తున్నాయని వివరించారు. 2024 జూన్‌లోనూ ఏనుగొకటి మొదటిసారిగా నగరంలోకి ప్రవేశించిందని గుర్తు చేశారు. అప్పట్లో రాష్ట్ర అసెంబ్లీ సమీపంలోకి వచ్చిందన్నారు. అదేవిధంగా, నగరానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న రటులోని పాడుబడ్డ శీతల గిడ్డంగిలోకి రెండు ఏనుగులు ప్రవేశించాయన్నారు. 2013లోనూ రాంచీ సిటీలోని కంటోన్మెంట్ ప్రాంతంలో ఒక ఏనుగు సంచరించిందని ఆయన పేర్కొన్నారు. గత కొద్ది నెలల్లోనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏనుగుల దాడి ఘటనల్లో కనీసం 27 మంది ప్రాణాలు కోల్పోయారని వర్మ తెలిపారు.

నేను ఏ తప్పూ చేయలేదు: క్లింటన్

వాషింగ్టన్: సెక్స్ రాకెట్ సూత్రధారి జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసును దర్యాప్తు జరుపుతున్న కాంగ్రెస్ సభ్యుల బృందం ఎదుట మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ హాజరయ్యారు. తానెలాంటి తప్పూ చేయలేదని, ఎప్‌స్టీన్ వేధింపులకు సంబంధించి తనకు ఏమాత్రం తెలియదని చెప్పారు. న్యూయార్క్‌లోని చప్పాక్వాలో శుక్రంగా గోప్యంగా జరిగిన విచారణ సందర్భంగా రెండు దశాబ్దాల క్రితం అతడితో కొనసాగించిన సంబంధాలపై సభ్యులడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ఎదుట మాజీ అధ్యక్షుడొకరు విచారణకు హాజరవడం ఇదే మొదటిసారి కానుంది. కాగా, బిల్ క్లింటన్‌పై ప్రత్యేకంగా ఎటువంటి అభియోగాలు లేనప్పటికీ ఇటీవల విడుదల చేసిన వీడియోల్లో ఆయన పలు సందర్భాల్లో కనిపించడం దుమారం రేపింది. గురువారం ఆయన భార్య హిల్లరీ క్లింటన్ సైతం కమిటీ ఎదుట విచారణకు హాజరయ్యారు. మాజీ విదేశాంగ మంత్రి కూడా అయిన హిల్లరీని సభ్యులు పలు ప్రశ్నలు సంధించారు. అయితే, ఎప్‌స్టీన్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడున్నాడనే విషయం తనకు తెలియదని చెప్పారు. అతడితో సమావేశమైనట్లు కూడా తనకు గుర్తు లేదన్నారు. ఎప్‌స్టీన్ గురించి తామడిగిన ప్రశ్నల్లో చాలామటుకు క్లింటన్ దంపతులు సమాధానమివ్వకుండా దాటేశారని కమిటీ చైర్ బాధ్యతల్లో ఉన్న జేమ్స్ కోమర్ చెప్పారు. ఉన్నత స్థానాల్లో కొనసాగే వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని తెలియ జెప్పడమే తమ ప్రయత్నం వెనుక ఉద్దేశమన్నారు.

కేరళ స్టోరీ–2 విడుదలకు హైకోర్టు పచ్చజెండా

ఏకసభ్య ధర్మాసనం ఆదేశాలపై స్టే విధిస్తూ ఆదేశాలు

కొచ్చి: కేరళ స్టోరీ–2 సినిమా విడుదలకు ఎట్టకేలకు అడ్డంకి తొలగించింది. షెడ్యూల్ ప్రకారం విడుదల చేసేందుకు కేరళ హైకోర్టు అనుమతించింది. గురువారం ఈ సినిమా విడుదలపై 15 రోజుల పాటు స్టే విధిస్తూ హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఆదేశాలివ్వడం తెల్సిందే. ఈ తీర్పును సవాల్ చేస్తూ సినిమా నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా గురువారం రాత్రి అప్పీల్ చేశారు. అన్ని నిబంధనలను అనుసరిస్తూ సినిమాను విడుదలకు సిద్ధం చేశామని, మత ఉద్రేకాలను రెచ్చగొట్టే అంశాలేవీ లేవని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన దేశంలోని 1,500 థియేటర్లతోపాటు విదేశాల్లోని 300 థియేటర్లలో విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. విడుదల ఆగిపోతే ఆర్థికంగా దివాళాతీయడం తప్పదని తెలిపారు. పిటిషన్‌ను శుక్రవారం విచారించిన జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారి, జస్టిస్ పీవీ బాలకృష్ణన్‌ల ధర్మాసనం ఏకసభ్య ధర్మాసనం తీర్పుపై స్టే ఇచ్చింది. సినిమా విడుదల చేసుకునేందుకు నిర్మాతకు అనుమతి ఇచ్చింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) సినిమా సర్టిఫికేషన్ మార్గదర్శకాలను పాటించలేదని సింగిల్ జడ్జి భావించడం కేవలం కొన్ని క్లిప్పింగ్‌ల ఆధారంగానే జరిగిందని భావిస్తున్నాం. మొత్తం సినిమాను చూడకుండా వెలువరించిన ఆ తీర్పును సమర్థించలేం, అంగీకరించలేం'అని తీర్పులో పేర్కొంది. సీబీఎఫ్‌సీ సూచనల మేరకు నిర్మాత షా సినిమాలో మార్పులు, చేర్పులతోపాటు, కొన్ని దృశ్యాలను తొలగించారు. సర్టిఫికెట్ ఇచ్చే సమయంలో బోర్డు తన విచక్షణను పూర్తిగా ఉపయోగించిందనే వాస్తవం దీనివల్ల స్పష్టమవుతోందని ధర్మాసనం తెలిపింది. సంబంధిత అధికారులు శాంతిభద్రతలు సహా అన్ని మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకున్నారని పరిగణలోని తీసుకున్నారని ప్రాథమికంగా భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయపడింది. సినిమా విడుదల వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తితే, తగు చర్యలు చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఇరాన్ తీరు 'అణు'మానాస్పదమే: ఐఏఈఏ

వియన్నా: యురేనియం శుద్ధీకరణ కార్యకలాపాలను ఇరాన్ పూర్తిగా పక్కన పెట్టడంపై అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) సందేహాలు వెలిబుచ్చింది. ఇజ్రాయెల్‌తో గతేడాది 12 రోజుల యుద్ధం నేపథ్యంలో ఇరాన్‌లోని అణు వ్యవస్థలు, మౌలిక సదుపాయాలు దెబ్బ తినడం తెలిసిందే. ''వాటి తనిఖీకి మా అధికారులను ఇరాన్ అనుమతించలేదు. కనుక అవి ఏ మేరకు దెబ్బ తిన్నదీ, వాటిలో ప్రస్తుతం ఏ మేరకు యురేనియాన్ని నిల్వ చేసిందీ నిర్ధారించలేకపోయాం''అని ఐఏఈఏ శుక్రవారం తన రహస్య నివేదికలో వెల్లడించింది. దీనిపై తక్షణం దృష్టి సారించాల్సిన అవసరముందని పేర్కొంది. ఐఏఈఏ గత సమాచారం మేరకు ఇరాన్ వద్ద 60 శాతం శుద్ధి చేసిన 440.9 కిలోల యురేనియం నిల్వలున్నాయి. అవి కనీసం 10 అణుబాంబుల తయారీకి సరిపోతాయని ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రఫేల్ గ్రోసి చెప్పారు. ఇటీవలి కాలంలో ఇరాన్ యురేనియం నిల్వలను విపరీతంగా పెంచుకుందని అమెరికా తదితర దేశాలు అనుమానిస్తున్నాయి.

ఇజ్రాయెల్‌కు రూబియో

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సోమ, మంగళవారాల్లో ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. అమెరికా, ఇరాన్ నడుమ ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్న నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరాన్‌తో పాటు లెబనాన్, గాజా శాంతి ప్రణాళిక తదితరాలపై ఇజ్రాయెల్ నాయకత్వంతో ఆయన చర్చిస్తారని అమెరికా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. పశ్చిమాసియాలో అమెరికా ఇప్పటికే సైనిక బలగాలను భారీగా మోహరించడం తెలిసిందే. వీలైనంత త్వరగా ఇజ్రాయెల్‌ను వీడాలని అక్కడి తమ దౌత్య సిబ్బందిని అమెరికా శుక్రవారం ఆదేశించింది. దాంతో ఆస్ట్రేలియా తదితర దేశాలు కూడా అదే బాట పట్టాయి. టెల్ అవీవ్ నుంచి విమాన సేవలను నిలిపేస్తున్నట్టు పలు విదేశీ విమానయాన సంస్థలు ఇప్పటికే ప్రకటించాయి. ఇరాన్‌కు ప్రయాణాలను రద్దు చేసుకోవాల్సిందిగా చైనా, భారత్‌తో పాటు పలు యూరప్ దేశాలు తమ పౌరులకు సూచించాయి. ఇప్పటికే అక్కడున్న వారు వీలైనంత త్వరగా దేశం వీడాలని సలహా ఇచ్చాయి.

చైనాలో ఉన్నతస్థానాల్లోని 19 మందికి ఉద్వాసన

వచ్చే వారం నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ సమావేశాలు

బీజింగ్: చైనాలోని అధికార కమ్యూనిస్ట్ పార్టీలో శక్తివంతమైన స్టాండింగ్ కమిటీ భారీగా ప్రక్షాళన చర్యలను ప్రకటించింది. తొమ్మిది మంది సైనిక అధికారులు సహా మొత్తం 19 మందిని తాజాగా విధుల నుంచి తొలగించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన చేసింది. అయితే, ఇందుకు గల కారణాలను మాత్రం వెల్లడించలేదు. సాధారణంగా అవినీతి ఆరోపణలతో సంబంధమున్న సందర్భాల్లోనే ఇలాంటి తొలగింపు చర్యలను స్టాండింగ్ కమిటీ చేపడుతుంది. మార్చి 5వ తేదీ నుంచి వార్షిక నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ సమావేశాలు ప్రారంభం కానున్న వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. దాదాపు 14 ఏళ్లుగా ఎదురులేకుండా అధికారంలో కొనసాగుతున్న అధ్యక్షుడు జిన్‌పింగ్ శత్రువులను తొలగించుకోవడం, విధేయతను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఉద్వాసనకు గురైన వారిలో సైన్యంలోని అత్యున్నత విభాగం సెంట్రల్ మిలటరీ కమిషన్‌కు చెందిన ఇద్దరు అధికారులతోపాటు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, రాకెట్ ఫోర్స్‌లకు చెందిన అధికారులు..వివిధ ప్రావిన్సులు, ప్రాంతాల ప్రతినిధులు కూడా ఉన్నారు. వీరితోపాటు మిలటరీ కోర్టు, ప్రెసిడెంట్, ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ శాఖ మంత్రి వాంగ్ కూడా ఉన్నారు. దీంతో, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 2,878కు తగ్గిందని చెబుతున్నారు. ఈ తొలగింపు ప్రభావం వారం పాటు కొనసాగే పీపుల్స్ కాంగ్రెస్‌పై ఏమాత్రం ఉండబోదంటున్నారు.

పాక్‌పై భారత్ పరోక్ష యుద్ధం చేస్తోంది

పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు

ఇస్లామాబాద్: పాకిస్తాన్, ఆఫ్గనిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారత్‌పై మరోసారి నోరు పారేసుకున్నారు. తమ దేశంపై దాడి చేయడానికి ఆఫ్గనిస్తాన్, భారత్ కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. భారత్, కాబూల్ కలిసి ప్రాక్సీ యుద్ధం చేస్తున్నాయన్నారు. 'పాకిస్తాన్‌పై దాడి చేయడానికి కాబూల్‌ను భారత్ నిర్దేశిస్తోందని మీరు భావిస్తున్నారా?'అని ఫ్రాన్స్ 24 జర్నలిస్ట్ ప్రశ్నించగా.. 'ఖచ్చితంగా'అని ఆయన సమాధానమిచ్చారు. 'ఇది తీవ్రమైన ఆరోపణే. దీని పరిణామాలు తీవ్రంగా ఉన్నాయి. ఈ విషయాన్ని భారత్ అంగీకరించదు. కానీ కాబూల్‌తో చాలా మంచి సంబంధాలను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు మనం పరోక్ష యుద్ధాన్ని ఎదుర్కొంటున్నాం'అని అన్నారు. నిరూపించడానికి తమ దగ్గర ఆధారాలేమీలేకపోయినా.. భారత్, ఆఫ్గనిస్తాన్ మధ్య ఉన్న సంబంధాలే అందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు.

హైకోర్టు సీజేలుగా బాధ్యతలు చేపట్టే జడ్జీలను ముందుగానే బదిలీ చేయాలి

సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు కొలీజియం కీలకమైన విధానపర నిర్ణయం తీసుకుంది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా బాధ్యతలు అప్పగించే జడ్జీలను ఆ పోస్ట్ ఖాళీ అయ్యేందుకు కనీసం రెండు నెలలు ముందుగానే ఆయా కోర్టులకు బదిలీ చేయాలని నిర్ణయించింది. దీనివల్ల బాధ్యతలు స్వీకరించే సమయానికి ఆ హైకోర్టు కార్యకలాపాలపై ఆ జడ్జికి మంచి అవగాహన వస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలో గురువారం సమావేశమైన కొలీజియం అభిప్రాయపడింది. కోర్టు నిర్వహణలో సమర్థంగా, మెరుగ్గా వ్యవహరించగలుగుతారని కొలీజియం సమావేశం పేర్కొన్నట్లు సుప్రీంకోర్టు వెబ్‌సైట్ శుక్రవారం తెలిపింది. ఇందులో భాగంగానే ప్రస్తుతం పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ లీసా గిల్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి కల్పిస్తూ సిఫారసు చేయాలని తీర్మానించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి రిటైరైన వెంటనే ప్రధాన న్యాయమూర్తిగా ఆమె నియామకం అమల్లోకి వస్తుందని వివరించింది. అదేవిధంగా, కేరళ హైకోరు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌ఏ ధర్మాధికారిని మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని తీర్మానించింది. మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మార్చి 5న రిటైరవనున్నారు.

సర్‌పై బెంగాల్‌కు సుప్రీంలో చుక్కెదురు

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా సర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) విధుల్లో ఉన్న న్యాయాధికారులకు ఎన్నికల కమిషన్ ఇచ్చే శిక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. శిక్షణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. విధానపరమైన నిర్ణయాలన్నిటినీ కోల్‌కతా హైకోర్టు తీసుకోవాలంటూ అత్యున్నత న్యాయస్థానం ఫిబ్రవరి 20వ తేదీన వెలువరించిన తీర్పులో నిర్దేశించినప్పటికీ, అక్కడి న్యాయాధికారులకు ఈసీ దిశానిర్దేశం చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ లాయర్ కపిల్ సిబాల్ తెలిపారు. అయితే, న్యాయాధికారులు ఎవరి ప్రభావానికి లోను కారాదని, ఈ విషయంలో తాము జారీ చేసిన ఆదేశాలు అత్యంత స్పష్టంగా ఉన్నాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిల ధర్మాసనం తేల్చి చెప్పింది. వారు తమ విధులను సక్రమంగా నిర్వహించనివ్వండంటూ కోరింది. ఈ విషయమై అక్కడి న్యాయాధికారులతో తాము మాట్లాడి విషయం తెలుసుకుంటామని పేర్కొంది.

పార్లమెంట్‌కు సంపూర్ణాధికారం: సుప్రీం

న్యూఢిల్లీ: చట్టాలను రూపొందించే విషయంలో పార్లమెంటుకు సంపూర్ణ విశేషాధికారం ఉంటుందని సుప్రీంకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. గతంలో ప్రభుత్వం కోర్టుకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలకు పార్లమెంటు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంది. భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)లోని సెక్షన్–152 చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. సెక్షన్–152లో దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వానికి ప్రమాదం కలిగించే చర్యల గురించి ఉంది. గతంలో ఐపీసీ సెక్షన్–124ఏ(విద్రోహ చర్యలు) బదులుగా బీఎన్ఎస్‌లో ప్రభుత్వం దీన్ని తీసుకువచ్చిందంటూ పిటిషనర్లు అభ్యంతరం తెలిపారు. 2022లో ఈ సెక్షన్‌పై సమీక్ష చేపడతామని అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నదని గుర్తు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తిరిగి దీనిని తీసుకువచ్చిందన్నారు. స్పందించిన ధర్మాసనం కేంద్రం ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చినప్పటికీ, పార్లమెంట్ దానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంది. చట్టాల విషయంలో పార్లమెంట్‌కు సంపూర్ణ విశేషాధికారం ఉంటుందని తెలిపింది. ఈ విషయంలో హోలీ పండుగ సెలవుల అనంతరం తదుపరి విచారణ చేపడతామంది.

బంగ్లాలో భూకంపం.. బెంగాల్‌లో ప్రకంపనలు

కోల్‌కతా: బంగ్లాదేశ్‌లో శుక్రవారం సంభవించిన భూకంపం ప్రభావం బెంగాల్‌లోని పలు ప్రాంతాల్లో కన్పించింది. మధ్యాహ్నం 1.22 గంటల సమయంలో బంగ్లాదేశ్‌లో సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.5గా నమోదైందని భారత వాతావరణ శాఖ తెలిపింది. భూకంప కేంద్రం బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలోని టకి ప్రాంతానికి కేవలం 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న బంగ్లాదేశ్‌లోని సత్కిరాలో ఉందని తెలిపింది. భూకంప ప్రభావం కోల్‌కతాలో ఎక్కువగా కనిపించింది. సుమారు 10 సెకన్లకుపాటు కొనసాగిన ప్రకంపనల కారణంగా కోల్‌కతా ఉత్తర ప్రాంతంలోని నివాసాలకు పగుళ్లు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. నగరంలోని బెహాలా ప్రాంతంలో రోడ్లకు భారీగా పగుళ్లు వచ్చాయి. ప్రకంపనలతో భయకంపితులైన ప్రజలు ఇళ్లను వదిలి రోడ్లపైకి చేరుకున్నారు. ఆస్తి, ప్రాణనష్టం సంభవించినట్లు ఎలాంటి సమాచారం లేదని అధికారులు తెలిపారు.

నేడు, రేపు ప్రధాని మోదీ విస్తృత పర్యటనలు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శని, ఆదివారాల్లో రాజస్తాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరిల్లో పర్యటించనున్నారు. ముందుగా శనివారం ఉదయం 11.30 గంటలకు రాజస్తాన్‌లో అజ్మేర్ చేరుకోనున్న ప్రధాని మోదీ సర్వైకల్ కేన్సర్‌ను నివారించే లక్ష్యంతో 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిల్లోవైరస్(హెచ్‌పీవీ) టీకా జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అనంతరం సెమీకండక్టర్ అసెంబ్లింగ్ ప్లాంట్ ప్రారంభం సహా రూ.16,680 కోట్ల విలువ చేసే వివిధ మౌలికరంగ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా ర్యాలీలో ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3.45 గంటలకు గుజరాత్‌లోని సనంద్‌లో సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ ప్యాకేజింగ్ యూనిట్‌ను ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి రాత్రికి చెన్నై చేరుకుంటారు. ఆదివారం ఉదయం 11.45 గంటలకు పుదుచ్చేరి వెళ్లి రూ.2,700 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. తిరిగి తమిళనాడులోని మదురైకు చేరుకుని అరుల్మిగు సుబ్రమణియ స్వామి ఆలయంలో పూజలు చేస్తారు. అనంతరం పలు రైలు, రోడ్డు, ఇతర మౌలిక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారని పీఎంవో తెలిపింది.

మార్చి 2 నుంచి 5 వరకు ఇండో–నేపాల్ సరిహద్దు మూసివేత

బహ్రైచ్(యూపీ): నేపాల్‌లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మార్చి 2 అర్ధరాత్రి నుంచి 5 అర్ధరాత్రి వరకు భారత–నేపాల్ సరిహద్దు మూసివేయనున్నారు. ఈ మేరకు నేపాల్ హోం మంత్రిత్వ శాఖ గురువారం అధికారిక ప్రకటన జారీ చేసింది. భారత్‌కు ఆనుకుని ఉన్న బాంకే జిల్లా అంతటా సరిహద్దు అవుట్‌పోస్టులు మార్చి 2 నుంచి 5వరకు మూసివేయనున్నట్లు తెలిపింది. ఈ కాలంలో వస్తువుల దిగుమతులు, ఎగుమతులు కూడా నిలపివేస్తారు. అత్యవసరమైన మందులు, కీలక వస్తువల రవాణా మాత్రం కొనసాగనుందని సశస్త్ర సీమా బల్ 42వ బెటాలియన్ కమాండెంట్ గంగా సింగ్ ఉదావత్ తెలిపారు. తప్పనిసరి అయితే తప్ప నిషేధిత కాలంలో సరిహద్దు దాటకుండా ఉండాలని రెండు దేశాల పౌరులకు సూచించారు. ఉపాధి, వ్యాపార ప్రయోజనాల కోసం భారత్‌లో ఉన్న నేపాలీ ఓటర్లు, తీవ్ర అనారోగ్యంతో ఉన్న రోగులు, అవసరమైన వస్తువులను మాత్రం భద్రతా దళాల పర్యవేక్షణలో సరిహద్దు దాటి అనుమతించనున్నట్లు తెలిపారు.

గార్సియా బ్రదర్స్‌ను పట్టిస్తే కోటి డాలర్లు

అమెరికా విదేశాంగ శాఖ ప్రకటన

శాన్‌డియాగో: అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం డ్రగ్స్ ముఠాలను తుడిచిపెట్టే చర్యలను మరింత ముమ్మరం చేసింది. అమెరికా తీవ్ర ఒత్తిళ్ల నేపథ్యంలో ఇటీవల మెక్సికో ప్రభుత్వ ఆర్మీ అత్యంత శక్తివంతమైన జలిస్కో న్యూ జనరేషన్ ముఠా నాయకుడు నెమెసియో రుబెన్ ఒసెగువెరా సెర్వాంటెస్ అలియాస్ ఎల్ మెంచోను మట్టుపెట్టడం తెల్సిందే. అదేవిధంగా, మెక్సికోలోని బాజా కాలిఫోర్నియా, టిజువానా రాష్ట్రాలతో సరిహద్దులున్న అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలోకి దొంగచాటుగా డ్రగ్స్ తరలించే సినలోవా డ్రగ్‌ముఠాపై తాజాగా ట్రంప్ సర్కారు దృష్టి సారించింది. జలిస్కో, సినలోవా ముఠాల మధ్య ఆధిపత్యం కోసం తీవ్రంగా పోరు సాగుతోంది. సినలోవా ముఠా నేతలుగా ఉన్న ఇద్దరు సోదరులను పట్టించిన వారికి కోటి డాలర్లను బహుమానంగా ఇస్తామని గురువారం అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. రెనె అర్జాటె గార్సియా(42)అలియాస్ లా రానా, అల్ఫోన్సో అర్జాటే గార్సియా(52) అలియాస్ అక్విలెస్ ఆచూకీ తెలిపిన వారికి 50 లక్షల డాలర్ల చొప్పున అందిస్తామంది. వీరిద్దరిపై ఇప్పటికే శాండియాగోలో డ్రగ్స్‌కు సంబంధించిన పలు కేసులున్నాయి.

జీవించే హక్కును సూచించే ఆర్టికల్?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

మేనకా గాంధీ v/s యూనియన్ ఆఫ్ ఇండియా (1978 డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా)

1978లో మేనకా గాంధీ కేసులో సుప్రీంకోర్టు వ్యక్తి స్వేచ్ఛకు నూతన అర్థాన్నిచ్చింది. మేనకా గాంధీ వివాదం విదేశీ సంచారానికి సంబంధించింది. ప్రజా సంక్షేమం దృష్ట్యా ఆమె పాస్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడిచింది. ఈ కేసులో అమెరికా రాజ్యాంగంలోని 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా'ను సుప్రీంకోర్టు అనువర్తింపజేసింది. 'ప్రభుత్వం ఏదో ఒక పద్ధతిని నిర్ణయించి స్వేచ్ఛలను పరిమితం చేయలేదు. నిర్ణయించిన పద్ధతి న్యాయబద్ధంగా, సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా, వెరసి సమంజసంగా ఉండాలి. ప్రభుత్వం చేసిన పని సక్రమమైనా, ఆ పని చేయడానికి ఎంచుకున్న ప్రక్రియ సక్రమంగా లేకపోతే ఆ చర్యలు చెల్లుబాటు కావు.' దీన్నే డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా అంటారు.

వ్యక్తిగత స్వేచ్ఛలు, హక్కులు

ప్రకరణ 21

విస్తృత పరిధి, అభ్యుదయ వ్యాఖ్యానాలు

మేనకా గాంధీ కేసు, ఇంద్రజిత్, వెల్లూరు సిటిజన్స్ వెల్ఫేర్ కేసు, ప్రేమశంకర్ శుక్లా కేసు, నరేంద్రకుమార్ కేసు, మోహిని జైన్ కేసు, ఆటోశంకర్ కేసు, శ్రీమతి ఖుష్బు కేసు మొదలైన వాటిల్లో సుప్రీంకోర్టు జీవించే స్వేచ్ఛపై విస్తృత అర్థాన్ని చెప్పింది. ఈ తీర్పుల సారాంశం ప్రకారం ప్రకరణ 21లో కింద పేర్కొన్న హక్కులు కూడా అంతర్భాగమే.

- గౌరవప్రదంగా జీవించే హక్కు
- కాలుష్య రహిత వాతావరణ హక్కు
- రహస్యాలను, ఆరోగ్యాన్ని కాపాడుకునే హక్కు
- ఉచిత న్యాయ సలహా హక్కు
- విదేశాల పర్యటన హక్కు
- లాకప్ మరణాల వ్యతిరేక హక్కు
- సమాచార హక్కు ❖ సహజీవన హక్కు
- ఏకాంతంగా జీవించే హక్కు
- సత్వర విచారణ పొందే హక్కు
- మరణ శిక్ష అమలును ఆలస్యం చేయడంపై అడిగే హక్కు
- ఆహార హక్కు ❖ నిద్ర హక్కు

ఆత్మహత్యా ప్రయత్నం - జీవించే హక్కు - తాజా వివాదం

ప్రకరణ 21 జీవించే హక్కును కల్పించింది. ఇండియన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 309 ప్రకారం ఆత్మహత్యాయత్నం శిక్షార్హమైన నేరం. ఈ సెక్షన్ అమానుషమైందని, దాన్ని ఇండియన్ పీనల్ కోడ్ నుంచి తొలగించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఆ సెక్షన్‌ను తొలగిస్తున్నట్లు ఇటీవలే కేంద్రం ప్రకటించింది.

'ఆత్మహత్య చేసుకోవాలనుకోవడం అసహజమైన కోరిక. కాబట్టి ఆ కోరికకు కారణమైన పరిస్థితులను పరిశీలించాలి. అలాంటి వ్యక్తులకు సరైన కౌన్సెలింగ్ నిర్వహించాలి. పోలీసు కేసులతో వేధించరాదు' అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

కారుణ్య మరణం (Euthanasia): 2011లో పింకీ విరానీ అనే జర్నలిస్టు అరుణా షాన్‌బాగ్ తరపున సుప్రీంకోర్టులో కేసు వేసింది. వృత్తి రీత్యా నర్సు అయిన అరుణ షాన్‌బాగ్ బొంబాయి ఎడ్వర్డ్ ఆసుపత్రిలో లైంగిక దాడికి గురైంది. ఆమె సుమారు 37 సంవత్సరాలు కోమాలోనే ఉంది. ఆమె పరిస్థితి దృష్ట్యా కారుణ్య మరణానికి అనుమతివ్వాలని సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసింది. న్యాయస్థానం కారుణ్య మరణాన్ని నిరాకరించింది. ప్రత్యేక పరిస్థితుల్లోనే పాసివ్ కారుణ్య మరణాన్ని అనుమతిస్తామని పేర్కొంది.

విద్యాహక్కు (ప్రకరణ 21-ఎ) (Right to education): విద్యాహక్కును 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్-21ఎలో చేర్చారు. 6 – 14 ఏళ్ల మధ్య వయసున్న బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలని పేర్కొన్నారు.

వాస్తవానికి 2002కు ముందు ఆదేశ సూత్రాల్లోని ఆర్టికల్ 45లో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను పొందుపరిచారు. కానీ 86వ రాజ్యాంగ సవరణ ద్వారా దీన్ని ఆర్టికల్ 21-ఎకి బదలాయించి ప్రాథమిక హక్కుగా గుర్తించారు. ప్రస్తుతం నిబంధన 45లో ఉచిత ప్రాథమిక విద్యను (ఆరేళ్ల లోపు వారికి) అందించాలనే కొత్త అంశాన్ని చేర్చారు. 2009లో విద్యా హక్కు చట్టాన్ని చేశారు. ఈ చట్టం 2010 ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది.

విద్యా హక్కుచట్టం ముఖ్యాంశాలు

- ఒకటి నుంచి అయిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వారి నివాస ప్రదేశానికి ఒక కి.మీ. పరిధిలో పాఠశాల ఉండాలి.
- ప్రైవేట్ పాఠశాలల్లోని మొత్తం విద్యార్థుల సంఖ్యలో 25 శాతం సీట్లను బలహీన వర్గాలకు కేటాయించాలి.
- ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి 1 : 30గా ఉండాలి.
- ఈ చట్టం అమలుకయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 65:35 నిష్పత్తిలో భరిస్తాయి. ప్రైవేట్ పాఠశాలల్లో ఈ కోటాలో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండరాదు.

విద్యాహక్కు - సుప్రీంకోర్టు తీర్పులు

1992లో మోహిని జైన్ v/s కర్ణాటక, ఉన్నికృష్ణన్ v/s ఆంధ్రప్రదేశ్ కేసుల్లో జీవించే హక్కు, వ్యక్తి గౌరవాన్ని పొందే హక్కుల్లో విద్యా హక్కు అంతర్భాగం. దాన్ని ప్రాథమిక హక్కుగా పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక నేపథ్యంతో సంబంధం లేకుండా బాలలకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని తమిళనాడు ప్రభుత్వం v/s శ్యామ్ సుందర్ కేసు (2011)లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

ప్రాథమిక విధి: ఇదే సవరణ ద్వారా నిబంధన 51-ఎలో ప్రతి తల్లిదండ్రులు, సంరక్షకులు 6 నుంచి 14 ఏళ్లలోపు వయసున్న తమ పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పించాలనే విధిని నూతన ప్రాథమిక విధిగా పేర్కొన్నారు.

ప్రకరణ-22

అక్రమ నిగ్రహణ (Arrest), నిర్బంధం (Detention) నుంచి రక్షణ

అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు వ్యతిరేకంగా ఆర్టికల్ 22 రక్షణ కల్పిస్తుంది. ఈ ప్రకరణ ప్రకారం చట్టబద్ధంగా అరెస్ట్ చేయడానికి కొన్ని ప్రాతిపదికలు పాటించాలి. అవి..

ప్రకరణ 22 (1):

ఎ) ప్రతి అరెస్టుకు కారణం ఉండాలి లేదా కారణాన్ని తెలియజేయాలి. న్యాయవాదిని సంప్రదించే అవకాశం ఇవ్వాలి.

బి) నిందితుణ్ని 24 గంటల్లోగా సమీప న్యాయ స్థానంలో హాజరుపరచాలి.

24 గంటలను లెక్కించేటప్పుడు ప్రయాణ సమయాన్ని మినహాయిస్తారు. సెలవు దినాలను మినహాయించరు. అరెస్టయిన వ్యక్తిని సమీప మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చాలి. పై రక్షణలకు కొన్ని మినహాయింపులున్నాయి. ప్రకరణ 22(3) ప్రకారం శత్రు దేశ పౌరులకు, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాల కింద అరెస్టయిన వారికి ఈ రక్షణలు వర్తించవు.

ప్రకరణ 22(4) ప్రకారం ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాల కింద అరెస్టయిన వారిని మూడు నెలలకు మించి నిర్బంధంలో ఉంచరాదు. కానీ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాల కింద ఏర్పాటైన ఎడ్వైజరీ బోర్డు సూచన మేరకు మూడు నెలల కంటే ఎక్కువ కాలం నిర్బంధంలో ఉంచవచ్చు. ఈ బోర్డులో హైకోర్టు న్యాయమూర్తులు లేదా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యే అర్హతలున్న వ్యక్తులు సభ్యులుగా ఉంటారు.

ప్రకరణ 22(5) ప్రకారం ప్రివెంటివ్ డిటెన్షన్ కింద అరెస్టయిన వారికి తమను ఎందుకు అరెస్టు చేశారో వీలైనంత త్వరగా తెలపాలి. తద్వారా బాధితులకు పిటీషన్ వేసుకునే అవకాశం ఉంటుంది.

ప్రకరణ 22(6) ప్రకారం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రివెంటివ్ అరెస్టుకు కారణాలను వెల్లడించకుండా ఉండే అధికారం ప్రభుత్వానికి ఉంది.

ప్రకరణ 22(7) ప్రకారం పైన పేర్కొన్న క్లాజులతో సంబంధం లేకుండా మూడు నెలల కంటే ఎక్కువ కాలం నిర్బంధించే విధంగా పార్లమెంట్ శాసనాలు రూపొందించవచ్చు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాలు, వివరణ: సాధారణంగా నిర్బంధాలు రెండు రకాలు:

1. శిక్షించే చట్టాలు 2. నివారక చట్టాలు.

శిక్షించే చట్టాల్లో ముద్దాయి నేరం రుజువయ్యాక కోర్టు విధించిన శిక్షను అమలు చేయడానికి నిర్బంధిస్తారు. నివారక నిర్బంధంలో విచారణ లేకుండా నేరం చేస్తారేమో అనే అనుమానంతో నిందితుణ్ని లేదా అనుమానితుణ్ని ముందుగానే నిర్బంధిస్తారు. దేశ రక్షణ, శాంతి భద్రతల దృష్ట్యా ఇలా చేస్తారు.

సుప్రీంకోర్టు తీర్పులు

ఎ.కె.గోపాలన్ v/s స్టేట్ ఆఫ్ మద్రాస్ (1950): ఒక వ్యక్తిని అరెస్టు చేస్తున్నప్పుడు అతడికి కారణాలను తెలపడం సంబంధిత పోలీస్ అధికారి బాధ్యత. అలాగే అరెస్టయిన వ్యక్తికి తన వాదనను వినిపించేందుకు అవకాశం ఇవ్వాలి. దీన్ని లాటిన్ పరిభాషలో 'ఆడీ ఆల్టిరమ్ పార్టెమ్' అంటారు. అంటే హియర్ ది అదర్ సౌండ్ టూ అని అర్థం. అభియోగం ఎదుర్కొంటున్న వ్యక్తికి తన నిర్దోషిత్వాన్ని వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని దీని అర్థం.

అబ్దుల్ సమర్థ v/s స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ (1962)

అరెస్టయిన వ్యక్తిని 24 గంటల్లోగా సమీప కోర్టులో హాజరు పరచకపోతే 24 గంటల తర్వాత ఆ వ్యక్తికి విడుదలయ్యే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

జోగిందర్ కుమార్ v/s స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్

ఒక వ్యక్తిని అరెస్టు చేసినప్పుడు ఆ సమాచారాన్ని కుటుంబ సభ్యులకు/స్నేహితుడికి/సంబంధిత వ్యక్తులకు తెలియజేయాలి.

ప్రకరణలు 23, 24

పీడన నిరోధ హక్కులు

మానవులతో వ్యాపారం, బలవంతపు వెట్టి చాకిరీని ప్రకరణ 23(1) నిషేధిస్తుంది. వ్యక్తుల ఇష్టానికి వ్యతిరేకంగా, బలవంతంగా ఏ పని చేయించరాదు. పై చర్యలకు పాల్పడితే పార్లమెంటు చట్టాల ప్రకారం శిక్షార్హులు అవుతారు.

నిబంధన 23లో బేగార్ అనే పదాన్ని ప్రయోగించారు. బేగార్ అంటే వెట్టిచాకిరీ. ఉత్తర భారతదేశంలో హాలీ అంటే.. ఎలాంటి పారితోషకం లేకుండా వ్యక్తులతో పని చేయించుకోవడం. దీన్ని 1976లో వెట్టిచాకిరీ చట్టం ద్వారా నిషేధించారు.

ఈ నిబంధన స్వయంగా అమల్లోకి రాదు. అందుకే 1956లో పార్లమెంటు అశ్లీల, అసభ్య వ్యాపార నిరోధక చట్టాన్ని రూపొందించింది.

ప్రకరణ 23(2) ప్రకారం ప్రజా ప్రయోజనం కోసం పౌరులు, ప్రభుత్వ ఉద్యోగులపై నిర్బంధ సేవలను విధించవచ్చు. దీన్ని దోపిడీగా పరిగణించరు.

ప్రకరణ-24

బాల కార్మిక వ్యవస్థ రద్దు

ఈ ఆర్టికల్ ప్రకారం 14 ఏళ్ల లోపు వయసు ఉన్న బాలలను ప్రమాదకర, ఇతర పనుల్లో వినియోగించరాదు. ఒకవేళ వినియోగిస్తే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారు. ఈ నిబంధన కూడా స్వయంగా అమల్లోకి రాదు. దీనికి సంబంధించి పార్లమెంటు చట్టం చేయాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు తదనుగుణంగా చట్టాలు చేశారు.

సుప్రీంకోర్టు తీర్పులు

ఎం.సి.మెహతా v/s తమిళనాడు(1997) కేసులో 14 ఏళ్ల లోపు వయసున్న బాలలను ఏ రకమైన ప్రమాదకర పరిశ్రమల్లో లేదా ఇతర పనుల్లో వినియోగించరాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. బందువా ముక్తిమోర్చా v/s యూనియన్ ఆఫ్ ఇండియా, 1997 కేసులో కూడా సుప్రీంకోర్టు ఇదే తీర్పు వెలువరించింది. బాలల సంరక్షణకు ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, బాలకార్మికులను పనిలో వినియోగించే యజమానిపై రూ.20,000 వరకు జరిమానా విధించాలని పేర్కొంది.

ప్రకరణలు 25-28

మత స్వాతంత్ర్యపు హక్కులు

ప్రకరణ 25(1) ప్రకారం ప్రతి వ్యక్తి తన అంతరాత్మ ప్రబోధానుసారం ఏ మతాన్నైనా అవలంబించి, ఆచరించి, ప్రచారం చేసే స్వేచ్ఛ ఉంది.

ప్రకరణ 25(2) ప్రకారం మత స్వేచ్ఛ ప్రజా శాంతికి, నైతికతకు, ప్రజారోగ్యానికి భంగం కలిగించరాదు. అలాంటి సమయాల్లో ప్రభుత్వం పరిమితులు విధించవచ్చు. మత విషయాలను నియంత్రించవచ్చు. హిందూ మతంలో కొన్ని సామాజిక సంస్కరణలు చేపట్టవచ్చు.

ప్రకరణ-25లో రెండు వివరణలు ఉన్నాయి. అవి

- సిక్కులు తలపాగా, కత్తి ధరించడం వారి సంప్రదాయంలో భాగం.
- ప్రకరణ-25(2)(బి)లో హిందువులు అనే పదం ఉంది. ఇక్కడ హిందువులంటే సిక్కులు, జైనులు, బౌద్ధులు కూడా.

ప్రకరణ-26

మత సంస్థలు - మతపరమైన వ్యవహార నిర్వహణలో స్వేచ్ఛ

ప్రజా శాంతికి, నైతికతకు, ఆరోగ్యానికి భంగం కలిగించకుండా వ్యక్తులు మత సంస్థలను ఏర్పాటు చేసి నిర్వహించుకోవచ్చు.

- మత సంస్థలను, ధర్మాదాయ సంస్థలను స్థాపించవచ్చు.
- సంస్థలను నిర్వహించుకోవచ్చు.
- స్థిర, చరాస్తులను సంపాదించుకోవచ్చు.
- అమల్లో ఉన్న చట్టాలకు లోబడి వాటిని నిర్వహించుకోవచ్చు.

ప్రకరణ-27

మతవ్యాప్తి లేదా మత పోషణ కోసం పన్నులు వసూలు చేయరాదు

మత ప్రాతిపదికన ప్రజలపై పన్నులు విధించరాదు, వసూలు చేయరాదు. ఈ నిబంధన పన్నులు వసూలు చేయడాన్ని మాత్రమే నిషేధిస్తుంది. అయితే మత ప్రాతిపదికన ప్రత్యేక సేవలు అందించినందుకు ప్రజల నుంచి ప్రభుత్వం రుసుం వసూలు చేయవచ్చు.

'బండ జింకలు' పదానికి అర్థం?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

తెలుగు

వ్యాకరణాంశాలు- భాషాంశాలు

మాదిరి ప్రశ్నలు

1. 'అవ్వారల'- పదంలో ఉన్న సంధి?
1) అత్త్వసంధి 2) త్రికసంధి
3) గుణసంధి 4) వృద్ధిసంధి

2. 'పుస్తకాలు' పదాన్ని విడదీసి రాస్తే?
1) పుస్తకా+లు 2) పుస్తకామ్+లు
3) పుస్తకము + లు 4) పుస్తక +ఆలు

3. 'రాణ్మహేంద్రవరం' పదంలో ఉన్న సంధి?
1) జశ్త్వసంధి 2) విసర్గసంధి
3) అనునాసిక సంధి 4) శ్చుత్వసంధి

4. 'భక్తురాలు' పదాన్ని విడదీసి రాస్తే?
1) భక్తి + ఆలు 2) భక్త + ఆలు
3) భక్త+ రాలు 4) భక్తు+ రాలు

5. 'తన్మయం' పదంలో ఉన్న సంధి?
1) జశ్త్వసంధి 2) అనునాసిక సంధి
3) విసర్గసంధి 4) వృద్ధిసంధి

6. 'నమోనమః' పదాన్ని విడదీసి రాస్తే?
1) నమ + నమః 2) నమో+ నమః
3) నమః + నమః 4) నమోః + నమః

7. 'పయః + నిధి' - కలిపి రాస్తే?
1) పయన్నిధి 2) పయోనిధి
3) పయాన్నిధి 4) పయోన్నిధి

8. మీగడ పదాన్ని విడదీసి రాస్తే?
1) మీ+ కడ 2) మీ + గడ
3) మీదు + కడ 4) మీదు + గడ

9. 'దొంగభయం' ఏ సమాసం?
1) షష్ఠీ తత్పురుష 2) పంచమీ తత్పురుష
3) సప్తమీ తత్పురుష
4) ద్వితీయ తత్పురుష

10. 'విధాతృనానతి' ఏ సమాసం?
1) బహువ్రీహి 2) ద్వంద్వసమాసం
3) షష్ఠీ తత్పురుష 4) ప్రథమాతత్పురుష

11. భారతదేశం, గంగానది- పదాల్లో ఉన్న సమాసం?
1) ద్వంద్వ సమాసం
2) సంభావన పూర్వపద కర్మధారయం
3) షష్ఠీ తత్పురుష
4) అవ్యయీభావ సమాసం

12. 'ప్రతిదినం, యథాశక్తి' పదాలు ఏ సమాసాలు?
1) ద్వంద్వ సమాసం
2) ప్రథమాతత్పురుష
3) అవ్యయీభావ సమాసం
4) చతుర్థీ తత్పురుష

13. 'చిగురుకేలు' ఏ సమాసం?
1) ఉపమాన ఉత్తరపద కర్మధారయం
2) బహువ్రీహి సమాసం
3) విశేషణ ఉత్తరపద కర్మధారయం
4) ఉపమాన పూర్వపద కర్మధారయం

14. 'లేమా! దనుజుల గెలువగలేమా' లోని అలంకారం?
1) లాటానుప్రాసం 2) ఛేకానుప్రాసం
3) యమకం 4) ముక్తపదగ్రస్థం

15. 'చుక్కలు తలపూవులుగా అక్కజముగ మేను పెంచియంబర వీథిన్' పాదాల్లో ఉన్న అలంకారం?
1) ఉత్ప్రేక్ష 2) అతిశయోక్తి
3) స్వభావోక్తి 4) దృష్టాంతం

16. 'అజ్ఞానాంధకారంలో కూర్చోకుండా, విజ్ఞాన వీధుల్లో విహరించాలి' ఇందులో అలంకారం
1) రూపకాలంకారం 2) ఉపమాలంకారం
3) దృష్టాంతం 4) సమాసోక్తి

17. యతిమైత్రి 14వ అక్షరంగా ఉన్న పద్యం ఏది?
1) శార్దూలం 2) మత్తేభం
3) ఉత్పలమాల 4) మత్తకోకిల

18. 'భ-జ-స-నల-గగ' అనే గణాలుండే పద్యం
1) కందం 2) ద్విపద
3) తేటగీతి 4) ఉత్సాహం

19. 'జీతాలు చాలక ఎన్జీవోలు సమ్మెచేశారు' అనే వాక్యంలో అసమాపక క్రియ
1) వ్యతిరేక అనంతర్యార్థకం
2) వ్యతిరేక శత్రర్థకం 3) వ్యతిరేకక్త్వార్థకం
4) వ్యతిరేక తుమున్నర్థకం

20. 'రామకృష్ణారావు ఆమోదముద్ర వేశారు' అనే వాక్యం?
1) సంయుక్త వాక్యం 2) కర్తరీ వాక్యం
3) ప్రత్యక్ష వాక్యం 4) అనుకరణ వాక్యం

21. 'రామకృష్ణుడు గురువు, వివేకానందుడు శిష్యుడు' అనే వాక్యాలు?
1) సంశ్లిష్ట వాక్యాలు 2) సామాన్య వాక్యాలు
3) క్రియారహిత వాక్యాలు
4) సందేశ వాక్యాలు

22. 'ముందు నుయ్యి, వెనుక గొయ్యి' అనేది?
1) సామెత 2) జాతీయం
3) నానుడి 4) సూక్తి

23. 'మీరు రావచ్చు', 'అతడు పోవచ్చు' అనే వాక్యాలు?
1) అప్యర్థక వాక్యాలు
2) వికల్పార్థక వాక్యాలు
3) అనుమత్యర్థక వాక్యాలు
4) సందేహాత్మక వాక్యాలు

24. 'గొడ్డలిపెట్టు' అనే జాతీయానికి అర్థం?
1) బలమైన కోరిక 2) విఘాతం
3) ఆధారం 4) ఆటంకం

25. 'మిరుమిట్లు గొలుపు' అనేది?
1) పదబంధం 2) పొడుపు కథ
3) జాతీయం 4) నానుడి

26. 'ఇంట గెలిచి రచ్చ గెలవాలి' అనేది?
1) జాతీయం 2) సామెత
3) పద బంధం 4) నానుడి

27. 'రికామి' అనే పదానికి అర్థం?
1) తెలివైన వాడు 2) సోమరిపోతు
3) అజ్ఞాని 4) మందబుద్ధి

28. 'అయుతం' పదానికి అర్థం?
1) వేయి 2) నూరు
3) పది వేలు 4) ఆయుధం

29. 'ఇనుడు' పదానికి అర్థం?
1) ఇంద్రుడు 2) సూర్యుడు
3) చంద్రుడు 4) బ్రహ్మ

30. 'ఉపద్రవం' అంటే అర్థం?
1) ఉప్పునీరు 2) ద్రావకం
3) ఆపద 4) కల్తీ ద్రవం

31. 'కైరవం' పదానికి అర్థం?
1) కడియం 2) పెద్దధ్వని
3) తెల్ల కలువ 4) ప్రదక్షిణ

32. 'సుడిగములు' పదానికి అర్థం?
1) మెట్టెలు 2) అందెలు
3) పూలు 4) గాజులు

33. 'అనృతం' పదానికి నానార్థం కానిది?
1) అసత్యం 2) స్వచ్ఛత
3) వాణిజ్యం 4) సేద్యం

34. కాలం పదానికి నానార్థం?
1) చావు 2) నలుపు
3) సమయం 4) పైవన్నీ

35. 'గుణం' పదానికి నానార్థం?
1) బాణం 2) విల్లు
3) వింటినారి 4) దూది

36. 'ఫలం' పదానికి నానార్థం కానిది?
1) పండు 2) పుష్పం
3) ప్రయోజనం 4) సుఖం

37. 'ఉపాధ్యాయుడు' పదానికి వికృతి రూపం?
1) పంతులు 2) గురువు
3) ఒజ్జ 4) మార్గదర్శి

38. 'కైత' పదానికి ప్రకృతి రూపం?
1) కయిత 2) కేత
3) కవిత 4) కవనం

39. 'జాతర' పదానికి ప్రకృతి రూపం?
1) యాతర 2) జాత్ర
3) యాత్రా 4) యాత్ర

40. 'రాజ్ఞి' పదానికి వికృతి రూపం?
1) రాజి 2) రాణి
3) రాగిణి 4) రాగి

41. 'రతనం' పదానికి ప్రకృతి రూపం?
1) రత్నం 2) జత్నం 3) వజ్రం 4) రమ్యం

42. 'విజ్ఞానం' పదానికి వికృతి రూపం?
1) విగ్గేనం 2) విన్నేణం
3) విన్నాణం 4) విన్యాణం

43. 'అన్నం' పదానికి పర్యాయ పదం?
1) బోనం 2) కూడు
3) బువ్వ 4) పైవన్నీ

44. 'కప్ప' పదానికి పర్యాయపదం?
1) మండుకం 2) భేకం
3) దద్దురం 4) పైవన్నీ

45. 'వాంఛ, తృష్ణ, ఈప్సితం' పదాలకు పర్యాయపదాలు?
1) అయిష్టం 2) దాహం
3) కోరిక 4) చిరాకు

46. 'వనిత, మహిళ, స్త్రీ, పదాలకు పర్యాయ పదం?
1) సహనం 2) కనికరం
3) వలువ 4) పడతి

47. 'గృహం' పదానికి పర్యాయ పదం?
1) ఇల్లు 2) గేహం
3) నికేతనం 4) పైవన్నీ

48. 'చీకటి' పదానికి పర్యాయ పదం?
1) తమం 2) అంధకారం
3) ఇరులు 4) పైవన్నీ

49. 'భవుని భార్య'అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
1) లక్ష్మీ 2) సరస్వతి
3) భవాని(పార్వతి) 4) గౌరి

50. 'హరి' పదానికి పర్యాయ పదం?
1) విష్ణువు 2) కోతి
3) సింహం 4) పైవన్నీ

51. 'ముత్యపు చిప్ప' పదానికి పర్యాయ పదం?
1) శంఖం 2) శుక్తి
3) గుర్రపు సుడి 4) పైవన్నీ

52. 'నాశనం లేనిది' అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
1) నశ్వరం 2) అక్షరం
3) శాశ్వతం 4) ఆకాశం

53. 'తిథి, వార నియమాలు లేక ఇంటికి, భోజనానికి వచ్చేవాడు' అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
1) అతిథి 2) యాచకుడు
3) భిక్షకుడు 4) బంధువు

54. 'వెడల్పైన ముఖం గలది' అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
1) పులి 2) సింహం
3) ఎలుగుబంటి 4) ఏనుగు

55. 'ఉంగరం' పదానికి ప్రకృతి రూపం?
1) అంగుష్ఠం 2) కంకణం
3) అంగుళీయకం 4) ఆభరణం

56. ప్రతి పాదంలో ఆరు ఇంద్ర గణాలు తర్వాత రెండు సూర్య గణాలు ఉండే పద్యం?
1) తేటగీతి 2) ఆటవెలది
3) ద్విపద 4) సీసం

57. 'య-వ-ర-ల'ను ఏమంటారు?
1) వృద్ధులు 2) యణ్ణులు
3) గుణాలు 4) వక్రతమాలు

58. వాడుగొట్టె, నీవు దక్కరి, నిజం దెలిపి పదాల్లోని సంధి?
1) నుగాగమ సంధి 2) సరళాదేశ సంధి
3) గసడదవాదేశ సంధి
4) ప్రాతాది సంధి

59. 'బంగారం, హొన్ను, కాంచనం, కనకం' పర్యాయ పదాలు ఉన్న పదం?
1) సింగారం 2) సువర్ణం
3) రజితం 4) అయం

60. 'బండ జింకలు' పదానికి అర్థం?
1) తుమ్మెదలు 2) కందిరీగలు
3) గబ్బిలాలు 4) అడవి జింకలు

సమాధానాలు

1) 2	2) 3	3) 3	4) 2	5) 2
6) 3	7) 2	8) 3	9) 2	10) 3
11) 2	12) 3	13) 4	14) 3	15) 2
16) 1	17) 2	18) 1	19) 3	20) 2
21) 3	22) 2	23) 3	24) 2	25) 3
26) 2	27) 2	28) 3	29) 2	30) 3
31) 3	32) 4	33) 2	34) 4	35) 3
36) 2	37) 3	38) 3	39) 4	40) 2
41) 1	42) 3	43) 4	44) 4	45) 3
46) 4	47) 4	48) 4	49) 3	50) 4
51) 4	52) 2	53) 1	54) 2	55) 3
56) 4	57) 2	58) 3	59) 2	60) 3

ఉద్యోగాలు

» ఈఎస్ఐసీ కాన్పూర్‌లో జూనియర్ ఇంజనీర్ పోస్టులు

కాన్పూర్‌లోని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సురెన్స్ కార్పొరేషన్(ఈఎస్ఐసీ) ఒప్పంద ప్రాతిపదికన జూనియర్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 04.
- **పోస్టుల వివరాలు:** జూనియర్ ఇంజనీర్(సివిల్)-03, జూనియర్ ఇంజనీర్(ఎలక్ట్రికల్)-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిప్లొమా/డి గ్రీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
- **వేతనం:** నెలకు రూ.33,630.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** rd-up@esic.gov.in, estt1-kanpur.up@esic.gov.in.
- **దరఖాస్తులకు చివరితేది:** 28.02.2026.
- **వెబ్‌సైట్:** https://esic.gov.in/

» ఎయిమ్స్ న్యూఢిల్లీ-ఐఆర్‌సీహెచ్‌లో ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్-2 పోస్టులు

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) న్యూఢిల్లీలో ఐసీఎంఆర్ ఆధ్వర్యంలో డెవలప్‌మెంట్ ఆఫ్ రోబోటిక్ మానిప్యులేటర్ ఫర్ ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ఎట్ రేడియోడయోగ్నాసిస్ (ఐఆర్‌సీహెచ్)లో ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్-2(నాన్ మెడికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 02.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** 45 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** drchandruradioaiims@gmail.com.
- **దరఖాస్తులకు చివరితేది:** 28.02.2026.
- **ఇంటర్వ్యూ తేది:** 04.03.2026.
- **వెబ్‌సైట్:** https://www.aiims.edu/



అసఫ్‌జాహీ వంశస్థుల పూర్వీకులు ఏ దేశానికి చెందినవారు?

భారత జాతీయోద్యమంలో భాగంగా హైదరాబాద్ రాజ్యంలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ ఘట్టానికి ప్రత్యేకత ఉంది. 1947 ఆగస్టు 15న భారతదేశానికంతటికీ స్వాతంత్ర్యం లభించినా.. హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం నిరంకుశ పాలనలోనే మగ్గింది. స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో నిజాం రాజ్యంపై ఆపరేషన్ పోలో పేరుతో 'పోలీస్ చర్య' జరిపారు. ఫలితంగా 1948 సెప్టెంబరు 17న చివరి నిజాం ఉస్మాన్ అలీఖాన్ భారత ప్రభుత్వానికి లొంగిపోయాడు. దీంతో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన సుమారు 13 నెలల తర్వాత హైదరాబాద్ సంస్థాన ప్రజలుస్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారు. నాటి నుంచి వీరు అఖిల భారతావనిలో సగర్వంగా భాగస్వాములయ్యారు.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

హైదరాబాద్ రాజ్యంలో బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేనాటికి దేశవ్యాప్తంగా సుమారు 560 స్వదేశీ సంస్థానాలు ఉండేవి. వాటిలో హైదరాబాద్ సంస్థానం అతిపెద్దది, ముఖ్యమైంది. ఇది దక్కన్ పీఠభూమి మధ్యన, సుమారు 8300 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఉండేది. మొగల్ సామ్రాజ్య పాలనా కాలంలో దక్కన్ సుబేదార్‌గా పనిచేసిన అసఫ్ జా నిజాం ఉల్‌ముల్క్ క్రీ.శ. 1724లో స్వతంత్రంగా హైదరాబాద్ రాజ్య పాలన ప్రారంభించాడు. నిజాం రాజులు 224 ఏళ్ల పాటు హైదరాబాద్‌ను పాలించారు.

అసఫ్‌జాహీ రాజుల నిరంకుశాధికారం వల్ల ప్రజలు అనేక రకాలుగా దోపిడీకి గురయ్యారు. పాలనా బలహీనతలు, వారసత్వ తగాదాల వల్ల వీరు ఆంగ్లేయులకు లోబడి పాలన సాగించాల్సిన పరిస్థితి తలెత్తింది. క్రీ.శ.1800లో బ్రిటిష్ గవర్నర్ జనరల్ వెల్లస్లీ 'సైన్య సహకార పద్ధతి'ని ప్రకటించాడు. దీనికి మొట్టమొదటగా హైదరాబాద్ రాజు నిజాం అలీఖాన్ అంగీకారం తెలిపాడు. దీంతో నిజాం రాజులపై ఆంగ్లేయుల పెత్తనం విపరీతంగా పెరిగిపోయింది. అంతేకాకుండా నిజాం సంస్థానానికి చెందిన ప్రజల్లో జాతీయోద్యమ భావాలు ఆలస్యంగా బీజం పోసుకున్నాయి. దీనికి ప్రజల నిరక్షరాస్యత, ఆంగ్లేయ రెసిడెంట్, నిజాంల అణిచివేత ధోరణి, నిజాం తాబేదారులైన దొరల భయానక ఆధిపత్యం ప్రధాన కారణం.

1857 సిపాయిల తిరుగుబాటు ప్రభావం - పరిణామాలు

భారతదేశ చరిత్రలో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా గుర్తింపు పొందిన 1857 సిపాయిల తిరుగుబాటు ప్రభావం హైదరాబాద్ సంస్థానంపై కూడా పడింది. 1857 మే 10న ఢిల్లీ సమీపంలోని మీరట్‌లో ప్రారంభమైన సిపాయిల తిరుగుబాటు అనతికాలంలోనే దేశమంతా విస్తరించింది. ఉత్తర భారతదేశంలో సిపాయిల తిరుగుబాటు ఫలితాలు హైదరాబాద్ సంస్థానంలోని బ్రిటిష్ వ్యతిరేకులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి. భారతదేశంలో మొగల్ సామ్రాజ్య పాలన పునఃస్థాపన కోసం కృషి చేయాలని ఉద్బోధిస్తూ ప్రధానంగా మసీదుల్లో సాగిన ఉద్రేకపూరిత ప్రసంగాలు సంస్థానంలోని ముస్లింలను బాగా ఆకర్షించాయి. మౌల్వీ ఇబ్రహీం, మౌల్వీ అల్లా ఉద్దీన్ ఈ విధమైన ప్రచారంతో ప్రజలను ముందుకు నడిపారు. ఈ పవిత్ర యుద్ధం (సిపాయిల తిరుగుబాటు) పేరును 'జిహాద్'గా ప్రకటించి, ఇందులో పాల్గొనని వారిని ముస్లిం, హిందూ వ్యతిరేకులుగా పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ రెసిడెంట్‌గా ఉన్న డేవిడ్‌సన్ సిపాయిల తిరుగుబాటుకు మద్దతిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని నిజాంను ఆదేశించాడు. హైదరాబాద్ రాజ్య దివాన్ (ప్రధానమంత్రి) అయిన మొదటి సాలార్‌జంగ్ బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లను తీవ్రంగా అణచివేశాడు. హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉన్న ఔరంగాబాద్‌లో ఈ తిరుగుబాటు ప్రభావం ఎక్కువగా ఉండేది. 1857 జూన్‌లో ఇక్కడి తిరుగుబాటుదారులను నిజాం సైన్యం నిర్బంధించింది. జూలై నాటికి సికింద్రాబాద్‌లో ఈ తిరుగుబాటు తీవ్రమైంది. శివచరణ్, మాధవదాస్, అనూప్‌సింగ్, కృష్ణదాస్, లాల్‌ఖాన్, ఖాదర్‌ఖాన్ లాంటి పదకొండు మంది తిరుగుబాటుదారులను సాలార్‌జంగ్ పట్టుకొని శిక్షించాడు. మహబూబ్‌నగర్ ప్రాంతం నుంచి వచ్చి హైదరాబాద్‌లో అల్లర్లు సృష్టిస్తున్నారనే నెపంతో జమేదార్ చిడ్డాఖాన్, అతడి అనుచరులను (బుల్దానా నుంచి తప్పించుకొని వచ్చిన సైనికులు) సాలార్‌జంగ్ నిర్బంధించాడు. వారిని బ్రిటిష్ రెసిడెంట్ వద్దకు పంపాడు. 1857 జూలై 17న ప్రజలు అధిక సంఖ్యలో మక్కామసీద్ వద్ద గుమిగూడి బంధించిన వారిని విడుదల చేయాలని, లేకపోతే రెసిడెన్సీపై దాడిచేసి వారిని విడిపిస్తామని హెచ్చరించారు. కోపగించిన సాలార్‌జంగ్ ఆంగ్ల సైన్యాన్ని రెసిడెన్సీకి కాపలాగా

పెట్టి, అరబ్బు సైనికుల సహాయంతో మక్కామసీద్ ప్రాంతంలోని ప్రజలను చెదరగొట్టించాడు. అయినప్పటికీ అదే రోజు రాత్రి అయిదు వందల మంది రోహిల్లా ముస్లింలు తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్ నాయకత్వంలో రెసిడెన్సీపై దాడికి ప్రయత్నించారు. రెసిడెన్సీ సమీపంలోనే స్వగృహాలు కలిగి ఉన్న అబ్బాన్ డబ్బా సాహెబ్, షావుకారు జై గోపాల్‌దాస్ వీరికి సహకరించారు. ఆంగ్లేయ సైన్యం తుపాకీ గుళ్లకు రోహిల్లాలు అనేక మంది మరణించారు. ఈ విధంగా తిరుగుబాటును అణచివేశారు. తప్పించుకుపోయిన తుర్రేబాజ్‌ఖాన్‌ను 'కుర్బాన్ అలీ' సహాయంతో సాలార్‌జంగ్ 'తుప్రాన్' గ్రామం వద్ద పట్టుకున్నాడు. తర్వాత అతడిని బ్రిటిషర్లు తుపాకీకి బలిచేశాడు. మౌల్వీ అల్లా ఉద్దీన్‌కు ద్వీపాంత వాస శిక్ష వేసి అండమాన్‌కు పంపించారు. ఆయన 1884లో అక్కడే మరణించారు.

ఆంగ్లేయాధికారులు ప్రథమ స్వాతంత్ర్య సమరంలో నిజాంతో పాటు ప్రధానంగా అతడి దివాన్ సాలార్‌జంగ్ పాత్రను మెచ్చుకొని 1860 జూలైలో షోలాపూర్ సంస్థానాన్ని బహుమతిగా ఇచ్చారు. అంతకుముందు నిజాం రాజు నుంచి స్వాధీనం చేసుకున్న రాయచూర్, ఉస్మానాబాద్ జిల్లాలను తిరిగి ఇచ్చేశారు. దీంతోపాటు నైజాం తీర్చాల్సిన 50 లక్షల రూపాయల రుణాన్ని కూడా రద్దు చేశారు. బ్రిటిష్ రాణి 'స్టార్ ఆఫ్ ఇండియా' అనే పేరుతో ఒక కొత్త బిరుదును సృష్టించి నిజాం రాజు అఫ్జల్ ఉద్దౌలాకు బహూకరించారు. రెసిడెంట్ డేవిడ్‌సన్ ఈ బిరుదు జ్ఞాపికను 1861 నవంబరు 25న నిజాంకు అందించాడు. ఈ చర్య నైజాంను కించపరిచేదేగానీ, గౌరవించేది కాదని హైదరాబాద్‌లో నిరసన ప్రదర్శనలు చెలరేగాయి. 1857 సిపాయిల తిరుగుబాటు విఫలమవడం వల్ల భారతదేశంలో ఆంగ్లేయులకు, హైదరాబాద్‌లో వారి అనుచరులుగా సాలార్‌జంగ్, నిజాం రాజులకు తిరుగులేని ఆధిపత్యం దక్కింది.

బేగం బజార్ కుట్ర కేసు-1862

భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ తిరుగుబాటుదారుల్లో పీష్వా నానా సాహెబ్ (దొండెపంత్) ప్రముఖులు. కాన్పూర్‌లో జరిగిన తిరుగుబాటులో నానా సాహెబ్, ఆయన స్నేహితుడు తాంతియా తోపే (రామచంద్ర పాండురంగ్) ప్రధాన పాత్ర పోషించారు. పీష్వా నానా సాహెబ్‌కు సన్నిహిత బంధువుగా చెప్పుకున్న రావ్ సాహెబ్ (రామారావు) 1862 మార్చిలో బేగం బజార్ (హైదరాబాద్)లో షావుకారు కిషన్‌లాల్‌కు చెందిన బాలముకుంద్ బాగ్‌లో ఆశ్రయం పొందారు. రావ్ సాహెబ్ బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటుకు పథకం రచించి మోర్తాడ్ (ఆర్మూర్ తాలుకా, నిజామాబాద్) జమీందార్లయిన రుక్మారెడ్డి, రాజారెడ్డితో పాటు అమృతలాల్ (కంటోన్మెంట్ రాజు) సోదరుడైన తుల్జారామ్, షావుకారు పురాణ్‌మల్, రామ్‌రతన్‌జీ మద్దతును సంపాదించారు. సాలార్‌జంగ్ దీన్ని గమనించి పీష్వా రావ్ షాహెబ్, ఆయన దివాన్ కిషన్ రావ్, మద్దతుదార్లపై బేగం బజార్ కుట్ర కేసు పెట్టాడు. వారిపై రకరకాల శిక్షలు, జరిమానాలు విధించి వారి పథకాన్ని భగ్నం చేశాడు. ఈ పరిణామం 1857 తిరుగుబాటుకు కొనసాగింపుగా హైదరాబాద్ సంస్థానంలో జరిగిన బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటుగా ప్రసిద్ధి చెందింది.

ఇతర తిరుగుబాట్లు

బ్రిటిషర్ల పాలనపై ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేక ప్రభావం, తదనంతర పరిణామాల ఫలితాలు హైదరాబాదీ సంస్థాన ప్రాంతాలపై పడ్డాయి. దీని వల్ల చిన్న చిన్న తిరుగుబాట్లు జరిగాయి. వాటిలో ముఖ్యమైనవి.

రాజా వెంకటప్ప నాయక్ తిరుగుబాటు (షోలాపూర్)
రంగారావు పట్వారీ తిరుగుబాటు (కొలాస్)
గోండుల తిరుగుబాటు (ఆదిలాబాద్, రామ్‌జీ గోండ్ నాయకత్వంలో)
రోహిల్లాల పితూరీ (నిర్మల్, ఆదిలాబాద్)
భిల్లుల తిరుగుబాటు (అజంతా, ఔరంగాబాద్)
చింతా భూపతి, సన్యాసి భూపతి తిరుగుబాటు (గోల్కొండ ప్రాంతం)

మాదిరి ప్రశ్నలు

1. 'స్టార్ ఆఫ్ ఇండియా' బిరుదు ఉన్న నిజాం రాజు ఎవరు?
   ఎ) మీర్ ఉస్మాన్ అలీఖాన్
   బి) సాలార్‌జంగ్
   సి) నిజాం అలీఖాన్
   డి) అఫ్జల్ ఉద్దౌలా
2. మొదటి సాలార్‌జంగ్ అసలు పేరేమిటి?
   ఎ) తురాబ్ అలీఖాన్ బి) లాయక్ అలీ
   సి) మీర్ మహమ్మద్ అలీ
   డి) నవాబ్ నిజాం అలీఖాన్
3. హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెంట్‌పై జరిగిన దాడికి నాయకత్వం వహించిందెవరు?
   ఎ) తుర్రేబాజ్ ఖాన్ బి) మౌల్వీ ఇబ్రహీం
   సి) రావ్ సాహెబ్ పీష్వా
   డి) జమేదార్ చిడ్డాఖాన్
4. 1857 సిపాయిల తిరుగుబాటు సమయంలో హైదరాబాద్‌లో బ్రిటిష్ రెసిడెంట్‌గా ఉన్న అధికారి ఎవరు?
   ఎ) జనరల్ పాట్రిక్ బి) కల్నల్ డేవిడ్‌సన్
   సి) కల్నల్ కింగ్స్ ఫోర్డ్
   డి) జనరల్ మెట్‌కాఫ్
5. అసఫ్‌జాహీ వంశస్థుల పూర్వీకులు ఏ దేశానికి చెందినవారు?
   ఎ) అఫ్గానిస్తాన్ బి) మంగోలియా
   సి) టర్కీ డి) ఏదీకాదు
6. బేగంబజార్ కుట్ర కేసు(1862)లో ప్రధాన నిందితుడిగా ఎవరిని పేర్కొన్నారు?
   ఎ) పీష్వా నానాసాహెబ్
   బి) షావుకారు కిషన్ లాల్
   సి) రామారావ్
   డి) జమిందార్ రుక్మారెడ్డి
7. బుల్దానా నుంచి వచ్చిన తిరుగుబాటుదారులకు నాయకత్వం వహించినవారెవరు?
   ఎ) తుర్రేబాజ్‌ఖాన్
   బి) మౌల్వా అల్లా ఉద్దీన్
   సి) చిడ్డాఖాన్ డి) అబ్దుల్ ఖయ్యూం
8. హైదరాబాద్‌లో బ్రిటిష్ రెసిరెంట్‌పై ఏ రోజున దాడి జరిగింది?
   ఎ) 1857 జూలై 17 బి) 1857 మే 10
   సి) 1857 జూన్ 29
   డి) 1857 ఏప్రిల్ 13
9. 1857 భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ పరిణామాల వల్ల హైదరాబాద్ సంస్థానంలో ప్రధానంగా కలిగిన మార్పు ఏది?
   ఎ) నిజాం రాజు నిరంకుశత్వం పెరిగింది
   బి) పాలనలో సాలార్‌జంగ్ ప్రభావం విపరీతంగా పెరిగింది
   సి) బ్రిటిష్ రెసిడెంట్ ఆధిపత్యం పెరిగింది
   డి) సంస్థానంపై బ్రిటిష్ రాణి ప్రత్యక్ష పాలన ప్రారంభమైంది
10. హైదరాబాద్ సంస్థానంలో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రభావాలను అణచివేసిన ఘనత ఎవరికి దక్కింది?
    ఎ) నిజాం రాజు అఫ్జల్ ఉద్దౌలా
    బి) కల్నల్ డేవిడ్‌సన్
    సి) మొదటి సాలార్‌జంగ్
    డి) ఆర్మీ జనరల్ లాయక్ అలీ
11. నానా సాహెబ్ ఎక్కడ జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించారు?
    ఎ) హైదరాబాద్ బి) ఔరంగాబాద్
    సి) లక్నో డి) కాన్పూర్
12. రోహిల్లా ముస్లింల పితూరీ ఎక్కడ జరిగింది?
    ఎ) షోలాపూర్ బి) ఉస్మానాబాద్
    సి) నిర్మల్ డి) గోల్కొండ
13. ఆదిలాబాద్‌లో జరిగిన గోండుల తిరుగుబాటుకు నాయకత్వం వహించినవారెవరు?
    ఎ) రామ్‌జీ గోండ్
    బి) తుల్జారామ్ గోండ్
    సి) వెంకటప్ప నాయక్
    డి) పట్వారీ రంగారావ్
14. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటును 'భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం'గా అభివర్ణించింది ఎవరు?
    ఎ) మహాత్మా గాంధీ బి) అంబేద్కర్
    సి) అబ్రహం లింకన్ డి) కారల్ మార్క్స్
15. ఔరంగాబాద్‌లో అశ్వికదళాల సైనిక తిరుగుబాటును నిర్వహించినవారు?
    ఎ) మౌల్వీ ఇబ్రహీం, మౌల్వీ అల్లా ఉద్దీన్
    బి) జమేదార్ అమీర్‌ఖాన్, డఫేదార్ ఫిదా అలీ
    సి) తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్
    డి) జమేదార్ చిడ్డాఖాన్, అబ్బాన్ డబ్బా సాహెబ్

సమాధానాలు

1) డి; 2) ఎ; 3) ఎ; 4) బి; 5) సి; 6) సి; 7) సి; 8) ఎ; 9) బి; 10) సి; 11) డి; 12) సి; 13) ఎ; 14) డి; 15) బి.

The biggest international financial centre?

BANK EXAMS

BANKING AWARENESS

1. A draft issued by the bank has been lost by the payee. He sends a letter to the issuing bank to stop payment. Bank will:
   a) Note caution and will advice the payee to contact purchaser of the draft
   b) Not act on the request
   c) Stop payment
   d) Performs no action
   e) None of the above
2. Mutual funds are required to be registered with:
   a) AMFI b) SEBI
   c) IBA d) RBI
   e) NABARD
3. What is Yield Curve Risk?
   a) It is a line of graph plotting the yield of all maturities of a particular instrument
   b) Yield curve changes its slope and shape from time to time
   c) Yield curve can be twisted to the desired direction through the intervention of RBI
   d) All of the above
   e) None of the above
4. The biggest international financial centre in the world:
   a) Frankfurt b) Geneva
   c) London d) New York
   e) Paris
5. The expansion of BIFR, in the context of the Indian Industry is:
   a) Board for Industrial and Financial Reconstruction
   b) Bureau for Industrial and Financial Reconstruction
   c) Board for Investment and Financial Reconstruction
   d) Bureau for Investment and Financial Reconstruction
   e) None of these
6. The largest financial conglomerate of India is:
   a) HDFC Bank b) ICICI Bank
   c) IFCI d) SBI
   e) None of these
7. Under which of the following methods of depreciation, amount of depreciation varies every year?
   a) Written Down Value Method
   b) Straight Line Method
   c) Amount of depreciation does not vary on year to year basis
   d) Either a or b
   e) None of these
8. Usually, the validity period of an Income Tax Refund Order is:
   a) 1 month b) 2 months
   c) 3 months d) 6 months
   e) 4 months
9. Which of the following is true about "White Card"?
   a) It is related to companies producing milk products
   b) It does not carry on its face, the brand of the issuer
   c) It is meant to covert blank money into the economy
   d) It is a card that provides white money e) None of these
10. First bank in India to launch its interactive banking service through Dish TV:
    a) HSBC b) ICICI Bank
    c) HDFC Bank d) Axis Bank
    e) None of these
11. First Indian Governor of the RBI:
    a) C.D. Deshmukh
    b) Sachindra Ray
    c) S. Mukherjee d) D.I.G. Patel
    e) None of the above
12. CGTMSE (Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises) has been set up on the recommendations of:
    a) Narashimham Committee
    b) Ghosh Committee
    c) Chore Committee
    d) Kapoor Committee
    e) Krishna Committee
13. The primary relationship between the banker and the customer is that of:
    a) Trustee and beneficiary
    b) Debtor and Creditor
    c) Principal and agent
    d) Lesser and lessee
    e) None of these
14. A debt becomes time-barred after:
    a) One year
    b) Two and a half year
    c) Three years d) Five years
    e) Six years
15. In the matter of handling bills of exchange for collection, the relationship between customer and the bank is:
    a) Trustee and the beneficiary
    b) Principal and agent
    c) Bailor and bailee
    d) All of the above
    e) None of the above
16. Hypothecation is:
    a) A transaction of conditional sale
    b) A legal transaction whereby goods may be made available as security for a debt
    c) Transfer of ownership by the borrower to the lender
    d) Either a or b
    e) None of the above
17. Payment of a cheque may be countermanded by the ___
    a) Payee b) Drawer
    c) True owner d) Drawee
    e) None of these
18. J.S. Verma Committee Report relates to:
    a) Strengthening of weak banks
    b) Corporate Governance
    c) Bank Mechanization
    d) All of the above
19. A Usance Bill when presented for acceptance has to be accepted/ dishonoured within:
    a) 24 hours b) 36 hours
    c) 48 hours d) 60 hours
    e) 26 hours
20. Invoice is a:
    a) Accounting document
    b) Legal document
    c) Commercial document
    d) All of the above
    e) None of the above
21. When does a person become insolvent?
    a) When he left with no property of his own
    b) When he declares an insolvent by the Court
    c) When he terminates from a job he was holding
    d) When he declares himself to be an insolvent
    e) None of the above
22. When two parties make an arrangement to exchange future cash flows, it is called:
    a) Options b) Arbitrage
    c) Swap d) Futures
    e) None of the above
23. Which of the following banks enjoys the reputation of being at the top in market capitalization among all the private banks?
    a) ICICI Bank b) HDFC Bank
    c) Axis Bank d) Yes Bank
    e) IDBI Bank
24. "Claused Bill of Landing" is one which indicates:
    a) Remaining constant in project cost
    b) Escalation in Project Cost
    c) Decrease in Project Cost
    d) All of the above
    e) None of the above

KEY

1) a	2) b	3) d	4) c
5) a	6) d	7) a	8) c
9) b	10) c	11) a	12) d
13) b	14) c	15) b	16) b
17) b	18) a	19) c	20) c
21) b	22) c	23) b	24) b

Banking related developments during the year 2014

- Kerala became first state with bank accounts for all families.
- Federal Bank bagged CNBC TV18 Financial Inclusion Award.
- ICICI Bank customer can rechar-ge Delhi Metro cards with SMS.
- Yes bank has recently launched 'Saaf suthra Bharat' campaign in Sri Nagar. The bank successfully launched this campaign contributing to the Swachh bharat abhiyan.
- Axis Bank launches "smart self-service terminal" that enables the customers to deposit as well as withdraw cash from the same machine.
- Private sector Indus Ind Bank has launched video-branch, clai-ming to be a first-of-its-kind ser-vice; enabling customers interact with the staff of the bank through video conference facility.
- ICICI bank has launched a new mobile named iMobile app for its windows phone customers.
- The Reserve Bank of India has cancelled the certificate of registration of NBFCs (Siber Financial Services Private Limited, Sri Vishnu Finance & Investment Private Limited, Margdarsi Investment and Leasing Company Private Limited.) for carrying on the business of non-banking financial institution.
- CSR was made 2% compulsory through Companies Act 2013.
- RBI further simplifies KYC Norms regarding bank accounts as "One Documentary Proof of Address is enough to open bank account".
- Domestic banks will need US $200 billion additional capital over the next five years to meet Basel - III norms for capital adequacy and the demand for funds as growth picks up, Fitch Ratings.
- State bank of India has tied up with Bangalore-based mobile payments service provider Ezetap Mobile Solutions Pvt. Ltd. in association with Ezetap the bank has planned to roll out "ATM cum POS terminals".
- Kotak Mahindra bank has introduced "Kaypay payment system". This allows the face book users to send money to each other.
- Insurance Regulatory and Development Authority (IRDA) aligned it's corporate governance and disclosure norms in accordance with the new Companies Act, 2013, through a 12-member committee.
- Non-Scheduled UCBs are permitted to "Internet Banking (View Only) Facility" for Customers.
- Bank of India got approval to open branch in Vietnam.
- As per the new guidelines of the Reserve Bank of India (RBI), banks in six metros - New Delhi, Mumbai, Chennai, Kolkata, Hyderabad and Bangalore - are free to charge other bank customers beyond 3 ATM transactions per month. Banks have also been allowed to restrict free transactions to 5 for customers at it's own ATM network.
- HDFC became first listed Indian company to have 75% shareholding by FIIs.
- S&P (Standard and Poor) downgraded credit rating of Indian Overseas Bank to speculative grade.
- FDI limits allowed - Public Sector Banks: 20%. Private Sector Banks: 74%.
- Kotak Mahindra bank to acquire ING Vysya Bank.
- RBI allows FIIs to buy equity in Yes Bank.
- Exim Bank to set up Rs. 1,500 crore funds to assist ship-building industry. To give a boost to ship building in the country, the Export-Import Bank of India (Exim Bank) is planning to set PMJDY scheme, was announced in Modi's first Independence Day speech on 15 August 2014.

జీవించే హక్కును సూచించే ఆర్టికల్?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

మేనకా గాంధీ v/s యూనియన్ ఆఫ్ ఇండియా (1978 డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా)

1978లో మేనకా గాంధీ కేసులో సుప్రీంకోర్టు వ్యక్తి స్వేచ్ఛకు నూతన అర్థాన్నిచ్చింది. మేనకా గాంధీ వివాదం విదేశీ సంచారానికి సంబంధించింది. ప్రజా సంక్షేమం దృష్ట్యా ఆమె పాస్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడిచింది. ఈ కేసులో అమెరికా రాజ్యాంగంలోని 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా'ను సుప్రీంకోర్టు అనువర్తింపజేసింది. 'ప్రభుత్వం ఏదో ఒక పద్ధతిని నిర్ణయించి స్వేచ్ఛలను పరిమితం చేయలేదు. నిర్ణయించిన పద్ధతి న్యాయబద్ధంగా, సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా, వెరసి సమంజసంగా ఉండాలి. ప్రభుత్వం చేసిన పని సక్రమమైనా, ఆ పని చేయడానికి ఎంచుకున్న ప్రక్రియ సక్రమంగా లేకపోతే ఆ చర్యలు చెల్లుబాటు కావు.' దీన్నే డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా అంటారు.

వ్యక్తిగత స్వేచ్ఛలు, హక్కులు

ప్రకరణ 21

విస్తృత పరిధి, అభ్యుదయ వ్యాఖ్యానాలు

మేనకా గాంధీ కేసు, ఇంద్రజిత్, వెల్లూరు సిటిజన్స్ వెల్ఫేర్ కేసు, ప్రేమశంకర్ శుక్లా కేసు, నరేంద్రకుమార్ కేసు, మోహిని జైన్ కేసు, ఆటోశంకర్ కేసు, శ్రీమతి ఖుష్బు కేసు మొదలైన వాటిల్లో సుప్రీంకోర్టు జీవించే స్వేచ్ఛపై విస్తృత అర్థాన్ని చెప్పింది. ఈ తీర్పుల సారాంశం ప్రకారం ప్రకరణ 21లో కింద పేర్కొన్న హక్కులు కూడా అంతర్భాగమే.

- గౌరవప్రదంగా జీవించే హక్కు
- కాలుష్య రహిత వాతావరణ హక్కు
- రహస్యాలను, ఆరోగ్యాన్ని కాపాడుకునే హక్కు
- ఉచిత న్యాయ సలహా హక్కు
- విదేశాల పర్యటన హక్కు
- లాకప్ మరణాల వ్యతిరేక హక్కు
- సమాచార హక్కు
- సహజీవన హక్కు
- ఏకాంతంగా జీవించే హక్కు
- సత్వర విచారణ పొందే హక్కు
- మరణ శిక్ష అమలును ఆలస్యం చేయడంపై అడిగే హక్కు
- ఆహార హక్కు
- నిద్ర హక్కు

ఆత్మహత్యా ప్రయత్నం - జీవించే హక్కు- తాజా వివాదం

ప్రకరణ 21 జీవించే హక్కును కల్పించింది. ఇండియన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 309 ప్రకారం ఆత్మహత్యాయత్నం శిక్షార్హమైన నేరం. ఈ సెక్షన్ అమానుషమైందని, దాన్ని ఇండియన్ పీనల్ కోడ్ నుంచి తొలగించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఆ సెక్షన్‌ను తొలగిస్తున్నట్లు ఇటీవలే కేంద్రం ప్రకటించింది.

'ఆత్మహత్య చేసుకోవాలనుకోవడం అసహజమైన కోరిక. కాబట్టి ఆ కోరికకు కారణమైన పరిస్థితులను పరిశీలించాలి. అలాంటి వ్యక్తులకు సరైన కౌన్సెలింగ్ నిర్వహించాలి. పోలీసు కేసులతో వేధించరాదు' అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

కారుణ్య మరణం (Euthanasia): 2011లో పింకీ విరానీ అనే జర్నలిస్టు అరుణా షాన్‌బాగ్ తరపున సుప్రీంకోర్టులో కేసు వేసింది. వృత్తి రీత్యా నర్సు అయిన అరుణ షాన్‌బాగ్ బొంబాయి ఎడ్వర్డ్ ఆసుపత్రిలో లైంగిక దాడికి గురైంది. ఆమె సుమారు 37 సంవత్సరాలు కోమాలోనే ఉంది. ఆమె పరిస్థితి దృష్ట్యా కారుణ్య మరణానికి అనుమతివ్వాలని సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసింది. న్యాయస్థానం కారుణ్య మరణాన్ని నిరాకరించింది. ప్రత్యేక పరిస్థితుల్లోనే పాసివ్ కారుణ్య మరణాన్ని అనుమతిస్తామని పేర్కొంది.

విద్యాహక్కు (ప్రకరణ 21-ఎ) (Right to education): విద్యాహక్కును 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్-21ఎలో చేర్చారు. 6 - 14 ఏళ్ల మధ్య వయసున్న బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలని పేర్కొన్నారు.

వాస్తవానికి 2002కు ముందు ఆదేశ సూత్రాల్లోని ఆర్టికల్ 45లో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను పొందుపరిచారు. కానీ 86వ రాజ్యాంగ సవరణ ద్వారా దీన్ని ఆర్టికల్ 21-ఎకి బదలాయించి ప్రాథమిక హక్కుగా గుర్తించారు. ప్రస్తుతం నిబంధన 45లో ఉచిత ప్రాథమిక విద్యను (ఆరేళ్ల లోపు వారికి) అందించాలనే కొత్త అంశాన్ని చేర్చారు. 2009లో విద్యా హక్కు చట్టాన్ని చేశారు. ఈ చట్టం 2010 ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది.

విద్యా హక్కుచట్టం ముఖ్యాంశాలు

- ఒకటి నుంచి అయిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వారి నివాస ప్రదేశానికి ఒక కి.మీ. పరిధిలో పాఠశాల ఉండాలి.
- ప్రైవేట్ పాఠశాలల్లోని మొత్తం విద్యార్థుల సంఖ్యలో 25 శాతం సీట్లను బలహీన వర్గాలకు కేటాయించాలి.
- ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి 1 : 30గా ఉండాలి.
- ఈ చట్టం అమలుకయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 65:35 నిష్పత్తిలో భరిస్తాయి. ప్రైవేట్ పాఠశాలల్లో ఈ కోటాలో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండరాదు.

విద్యాహక్కు - సుప్రీంకోర్టు తీర్పులు

1992లో మోహిని జైన్ v/s కర్ణాటక, ఉన్నికృష్ణన్ v/s ఆంధ్రప్రదేశ్ కేసుల్లో జీవించే హక్కు, వ్యక్తి గౌరవాన్ని పొందే హక్కుల్లో విద్యా హక్కు అంతర్భాగం. దాన్ని ప్రాథమిక హక్కుగా పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక నేపథ్యంతో సంబంధం లేకుండా బాలలకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని తమిళనాడు ప్రభుత్వం v/s శ్యామ్ సుందర్ కేసు (2011)లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

ప్రాథమిక విధి: ఇదే సవరణ ద్వారా నిబంధన 51-ఎలో ప్రతి తల్లిదండ్రులు, సంరక్షకులు 6 నుంచి 14 ఏళ్లలోపు వయసున్న తమ పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పించాలనే విధిని నూతన ప్రాథమిక విధిగా పేర్కొన్నారు.

ప్రకరణ-22

అక్రమ నిగ్రహణ (Arrest), నిర్బంధం (Detention) నుంచి రక్షణ

అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు వ్యతిరేకంగా ఆర్టికల్ 22 రక్షణ కల్పిస్తుంది. ఈ ప్రకరణ ప్రకారం చట్టబద్ధంగా అరెస్ట్ చేయడానికి కొన్ని ప్రాతిపదికలు పాటించాలి. అవి..

ప్రకరణ 22 (1):

ఎ) ప్రతి అరెస్టుకు కారణం ఉండాలి లేదా కారణాన్ని తెలియజేయాలి. న్యాయవాదిని సంప్రదించే అవకాశం ఇవ్వాలి.

బి) నిందితుణ్ని 24 గంటల్లోగా సమీప న్యాయ స్థానంలో హాజరుపరచాలి.

24 గంటలను లెక్కించేటప్పుడు ప్రయాణ సమయాన్ని మినహాయిస్తారు. సెలవు దినాలను మినహాయించరు. అరెస్టయిన వ్యక్తిని సమీప మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చాలి. పై రక్షణలకు కొన్ని మినహాయింపులున్నాయి. ప్రకరణ 22(3) ప్రకారం శత్రు దేశ పౌరులకు, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాల కింద అరెస్టయిన వారికి ఈ రక్షణలు వర్తించవు.

ప్రకరణ 22(4) ప్రకారం ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాల కింద అరెస్టయిన వారిని మూడు నెలలకు మించి నిర్బంధంలో ఉంచరాదు. కానీ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాల కింద ఏర్పాటైన ఎడ్వైజరీ బోర్డు సూచన మేరకు మూడు నెలల కంటే ఎక్కువ కాలం నిర్బంధంలో ఉంచవచ్చు. ఈ బోర్డులో హైకోర్టు న్యాయమూర్తులు లేదా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యే అర్హతలున్న వ్యక్తులు సభ్యులుగా ఉంటారు.

ప్రకరణ 22(5) ప్రకారం ప్రివెంటివ్ డిటెన్షన్ కింద అరెస్టయిన వారికి తమను ఎందుకు అరెస్టు చేశారో వీలైనంత త్వరగా తెలపాలి. తద్వారా బాధితులకు పిటీషన్ వేసుకునే అవకాశం ఉంటుంది.

ప్రకరణ 22(6) ప్రకారం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రివెంటివ్ అరెస్టుకు కారణాలను వెల్లడించకుండా ఉండే అధికారం ప్రభుత్వానికి ఉంది.

ప్రకరణ 22(7) ప్రకారం పైన పేర్కొన్న క్లాజులతో సంబంధం లేకుండా మూడు నెలల కంటే ఎక్కువ కాలం నిర్బంధించే విధంగా పార్లమెంట్ శాసనాలు రూపొందించవచ్చు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాలు, వివరణ: సాధారణంగా నిర్బంధాలు రెండు రకాలు:

1. శిక్షించే చట్టాలు 2. నివారక చట్టాలు.

శిక్షించే చట్టాల్లో ముద్దాయి నేరం రుజువయ్యాక కోర్టు విధించిన శిక్షను అమలు చేయడానికి నిర్బంధిస్తారు. నివారక నిర్బంధంలో విచారణ లేకుండా నేరం చేస్తారేమో అనే అనుమానంతో నిందితుణ్ని లేదా అనుమానితుణ్ని ముందుగానే నిర్బంధిస్తారు. దేశ రక్షణ, శాంతి భద్రతల దృష్ట్యా ఇలా చేస్తారు.

సుప్రీంకోర్టు తీర్పులు

ఎ.కె.గోపాలన్ v/s స్టేట్ ఆఫ్ మద్రాస్ (1950):

ఒక వ్యక్తిని అరెస్టు చేస్తున్నప్పుడు అతడికి కారణాలను తెలపడం సంబంధిత పోలీస్ అధికారి బాధ్యత. అలాగే అరెస్టయిన వ్యక్తికి తన వాదనను వినిపించేందుకు అవకాశం ఇవ్వాలి. దీన్ని లాటిన్ పరిభాషలో 'ఆడీ ఆల్టిరమ్ పార్టెమ్' అంటారు. అంటే హియర్ ది అదర్ సౌండ్ టూ అని అర్థం. అభియోగం ఎదుర్కొంటున్న వ్యక్తికి తన నిర్దోషిత్వాన్ని వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని దీని అర్థం.

అబ్దుల్ సమర్థ v/s స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ (1962)

అరెస్టయిన వ్యక్తిని 24 గంటల్లోగా సమీప కోర్టులో హాజరు పరచకపోతే 24 గంటల తర్వాత ఆ వ్యక్తికి విడుదలయ్యే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

జోగిందర్ కుమార్ v/s స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్

ఒక వ్యక్తిని అరెస్టు చేసినప్పుడు ఆ సమాచారాన్ని కుటుంబ సభ్యులకు/స్నేహితుడికి/సంబంధిత వ్యక్తులకు తెలియజేయాలి.

ప్రకరణలు 23, 24

పీడన నిరోధ హక్కులు

మానవులతో వ్యాపారం, బలవంతపు వెట్టిచాకిరీని ప్రకరణ 23(1) నిషేధిస్తుంది. వ్యక్తుల ఇష్టానికి వ్యతిరేకంగా, బలవంతంగా ఏ పని చేయించరాదు. పై చర్యలకు పాల్పడితే పార్లమెంటు చట్టాల ప్రకారం శిక్షార్హులు అవుతారు.

నిబంధన 23లో బేగార్ అనే పదాన్ని ప్రయోగించారు. బేగార్ అంటే వెట్టిచాకిరీ. ఉత్తర భారతదేశంలో హాలీ అంటే.. ఎలాంటి పారితోషకం లేకుండా వ్యక్తులతో పని చేయించుకోవడం. దీన్ని 1976లో వెట్టిచాకిరీ చట్టం ద్వారా నిషేధించారు.

ఈ నిబంధన స్వయంగా అమల్లోకి రాదు. అందుకే 1956లో పార్లమెంటు అశ్లీల, అసభ్య వ్యాపార నిరోధక చట్టాన్ని రూపొందించింది.

ప్రకరణ 23(2) ప్రకారం ప్రజా ప్రయోజనం కోసం పౌరులు, ప్రభుత్వ ఉద్యోగులపై నిర్బంధ సేవలను విధించవచ్చు. దీన్ని దోపిడీగా పరిగణించరు.

ప్రకరణ-24

బాల కార్మిక వ్యవస్థ రద్దు

ఈ ఆర్టికల్ ప్రకారం 14 ఏళ్ల లోపు వయసు ఉన్న బాలలను ప్రమాదకర, ఇతర పనుల్లో వినియోగించరాదు. ఒకవేళ వినియోగిస్తే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారు. ఈ నిబంధన కూడా స్వయంగా అమల్లోకి రాదు. దీనికి సంబంధించి పార్లమెంటు చట్టం చేయాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు తదనుగుణంగా చట్టాలు చేశారు.

సుప్రీంకోర్టు తీర్పులు

ఎం.సి.మెహతా v/s తమిళనాడు(1997) కేసులో 14 ఏళ్ల లోపు వయసున్న బాలలను ఏ రకమైన ప్రమాదకర పరిశ్రమల్లో లేదా ఇతర పనుల్లో వినియోగించరాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. బంధువా ముక్తిమోర్చా v/s యూనియన్ ఆఫ్ ఇండియా, 1997 కేసులో కూడా సుప్రీంకోర్టు ఇదే తీర్పు వెలువరించింది. బాలల సంరక్షణకు ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, బాలకార్మికులను పనిలో వినియోగించే యజమానిపై రూ.20,000 వరకు జరిమానా విధించాలని పేర్కొంది.

ప్రకరణలు 25-28

మత స్వాతంత్ర్యపు హక్కులు

ప్రకరణ 25(1) ప్రకారం ప్రతి వ్యక్తి తన అంతరాత్మ ప్రబోధానుసారం ఏ మతాన్నైనా అవలంబించి, ఆచరించి, ప్రచారం చేసే స్వేచ్ఛ ఉంది.

ప్రకరణ 25(2) ప్రకారం మత స్వేచ్ఛ ప్రజా శాంతికి, నైతికతకు, ప్రజారోగ్యానికి భంగం కలిగించరాదు. అలాంటి సమయాల్లో ప్రభుత్వం పరిమితులు విధించవచ్చు. మత విషయాలను నియంత్రించవచ్చు. హిందూ మతంలో కొన్ని సామాజిక సంస్కరణలు చేపట్టవచ్చు.

ప్రకరణ-25లో రెండు వివరణలు ఉన్నాయి. అవి

- సిక్కులు తలపాగా, కత్తి ధరించడం వారి సంప్రదాయంలో భాగం.
- ప్రకరణ-25(2)(బి)లో హిందువులు అనే పదం ఉంది. ఇక్కడ హిందువులంటే సిక్కులు, జైనులు, బౌద్ధులు కూడా.

ప్రకరణ-26

మత సంస్థలు - మతపరమైన వ్యవహార నిర్వహణలో స్వేచ్ఛ

ప్రజా శాంతికి, నైతికతకు, ఆరోగ్యానికి భంగం కలిగించకుండా వ్యక్తులు మత సంస్థలను ఏర్పాటు చేసి నిర్వహించుకోవచ్చు.

- మత సంస్థలను, ధర్మాదాయ సంస్థలను స్థాపించవచ్చు.
- సంస్థలను నిర్వహించుకోవచ్చు.
- స్థిర, చరాస్తులను సంపాదించుకోవచ్చు.
- అమల్లో ఉన్న చట్టాలకు లోబడి వాటిని నిర్వహించుకోవచ్చు.

ప్రకరణ-27

మతవ్యాప్తి లేదా మత పోషణ కోసం పన్నులు వసూలు చేయరాదు

మత ప్రాతిపదికన ప్రజలపై పన్నులు విధించరాదు, వసూలు చేయరాదు. ఈ నిబంధన పన్నులు వసూలు చేయడాన్ని మాత్రమే నిషేధిస్తుంది. అయితే మత ప్రాతిపదికన ప్రత్యేక సేవలు అందించినందుకు ప్రజల నుంచి ప్రభుత్వం రుసుం వసూలు చేయవచ్చు.

'బండ జింకలు' పదానికి అర్థం?

వ్యాకరణాంశాలు- భాషాంశాలు

మాదిరి ప్రశ్నలు

1. 'అవ్వారల'- పదంలో ఉన్న సంధి?
1) అత్త్వసంధి 2) త్రికసంధి
3) గుణసంధి 4) వృద్ధిసంధి
2. 'పుస్తకాలు' పదాన్ని విడదీసి రాస్తే?
1) పుస్తకా+లు 2) పుస్తకామ్+లు
3) పుస్తకము + లు 4) పుస్తక +ఆలు
3. 'రాజ్మహేంద్రవరం' పదంలో ఉన్న సంధి?
1) జశ్త్వసంధి 2) విసర్గసంధి
3) అనునాసిక సంధి 4) శ్చుత్వసంధి
4. 'భక్తురాలు' పదాన్ని విడదీసి రాస్తే?
1) భక్తి + ఆలు 2) భక్త + ఆలు
3) భక్త+ రాలు 4) భక్తు+ రాలు
5. 'తన్మయం' పదంలో ఉన్న సంధి?
1) జశ్త్వసంధి 2) అనునాసిక సంధి
3) విసర్గసంధి 4) వృద్ధిసంధి
6. 'నమోనమః' పదాన్ని విడదీసి రాస్తే?
1) నమ + నమః 2) నమో+ నమః
3) నమః + నమః 4) నమోః + నమః
7. 'పయః + నిధి' - కలిపి రాస్తే?
1) పయన్నిధి 2) పయోనిధి
3) పయాన్నిధి 4) పయోన్నిధి
8. మీగడ పదాన్ని విడదీసి రాస్తే?
1) మీ+ కడ 2) మీ + గడ
3) మీదు + కడ 4) మీదు + గడ
9. 'దొంగభయం' ఏ సమాసం?
1) షష్ఠీ తత్పురుష 2) పంచమీ తత్పురుష
3) సప్తమీ తత్పురుష
4) ద్వితీయ తత్పురుష
10. 'విధాతృనానతి' ఏ సమాసం?
1) బహువ్రీహి 2) ద్వంద్వసమాసం
3) షష్ఠీ తత్పురుష 4) ప్రథమాతత్పురుష
11. భారతదేశం, గంగానది- పదాల్లో ఉన్న సమాసం?
1) ద్వంద్వ సమాసం
2) సంభావన పూర్వపద కర్మధారయం
3) షష్ఠీ తత్పురుష
4) అవ్యయీభావ సమాసం
12. 'ప్రతిదినం, యథాశక్తి' పదాలు ఏ సమాసాలు?
1) ద్వంద్వ సమాసం
2) ప్రథమాతత్పురుష
3) అవ్యయీభావ సమాసం
4) చతుర్థీ తత్పురుష
13. 'చిగురుకేలు' ఏ సమాసం?
1) ఉపమాన ఉత్తరపద కర్మధారయం
2) బహువ్రీహి సమాసం
3) విశేషణ ఉత్తరపద కర్మధారయం
4) ఉపమాన పూర్వపద కర్మధారయం
14. 'లేమా! దనుజుల గెలువగలేమా' లోని అలంకారం?
1) లాటానుప్రాసం 2) ఛేకానుప్రాసం
3) యమకం 4) ముక్తపదగ్రస్తం
15. 'చుక్కలు తలపూవులుగా అక్కజముగ మేను పెంచియంబర వీధిన్' పాదాల్లో ఉన్న అలంకారం?
1) ఉత్ప్రేక్ష 2) అతిశయోక్తి
3) స్వభావోక్తి 4) దృష్టాంతం
16. 'అజ్ఞానాంధకారంలో కూర్చోకుండా, విజ్ఞాన వీధుల్లో విహరించాలి' ఇందులో అలంకారం
1) రూపకాలంకారం 2) ఉపమాలంకారం
3) దృష్టాంతం 4) సమాసోక్తి
17. యతిమైత్రి 14వ అక్షరంగా ఉన్న పద్యం ఏది?
1) శార్దూలం 2) మత్తేభం
3) ఉత్పలమాల 4) మత్తకోకిల
18. 'భ-జ-స-నల-గగ' అనే గణాలుండే పద్యం
1) కందం 2) ద్విపద
3) తేటగీతి 4) ఉత్సాహం
19. 'జీతాలు చాలక ఎన్‌జీవోలు సమ్మెచేశారు' అనే వాక్యంలో అసమాపక క్రియ
1) వ్యతిరేక అనంతర్యార్థకం
2) వ్యతిరేక శత్రర్థకం 3) వ్యతిరేకక్త్వార్థకం
4) వ్యతిరేక తుమున్నర్థకం
20. 'రామకృష్ణారావు ఆమోదముద్ర వేశారు' అనే వాక్యం?
1) సంయుక్త వాక్యం 2) కర్తరీ వాక్యం
3) ప్రత్యక్ష వాక్యం 4) అనుకరణ వాక్యం
21. 'రామకృష్ణుడు గురువు, వివేకానందుడు శిష్యుడు' అనే వాక్యాలు?
1) సంశ్లిష్ట వాక్యాలు 2) సామాన్య వాక్యాలు
3) క్రియారహిత వాక్యాలు
4) సందేశ వాక్యాలు
22. 'ముందు నుయ్యి, వెనుక గొయ్యి' అనేది?
1) సామెత 2) జాతీయం
3) నానుడి 4) సూక్తి
23. 'మీరు రావచ్చు', 'అతడు పోవచ్చు' అనే వాక్యాలు?
1) అప్యర్థక వాక్యాలు
2) వికల్పార్థక వాక్యాలు
3) అనుమత్యర్థక వాక్యాలు
4) సందేహాత్మక వాక్యాలు
24. 'గొడ్డలిపెట్టు' అనే జాతీయానికి అర్థం?
1) బలమైన కోరిక 2) విఘాతం
3) ఆధారం 4) ఆటంకం
25. 'మిరుమిట్లు గొలుపు' అనేది?
1) పదబంధం 2) పొడుపు కథ
3) జాతీయం 4) నానుడి
26. 'ఇంట గెలిచి రచ్చ గెలవాలి' అనేది?
1) జాతీయం 2) సామెత
3) పద బంధం 4) నానుడి
27. 'రికామి' అనే పదానికి అర్థం?
1) తెలివైన వాడు 2) సోమరిపోతు
3) అజ్ఞాని 4) మందబుద్ధి
28. 'అయుతం' పదానికి అర్థం?
1) వేయి 2) నూరు
3) పది వేలు 4) ఆయుధం
29. 'ఇనుడు' పదానికి అర్థం?
1) ఇంద్రుడు 2) సూర్యుడు
3) చంద్రుడు 4) బ్రహ్మ
30. 'ఉపద్రవం' అంటే అర్థం?
1) ఉప్పునీరు 2) ద్రావకం
3) ఆపద 4) కల్తీ ద్రవం
31. 'కైరవం' పదానికి అర్థం?
1) కడియం 2) పెద్దధ్వని
3) తెల్ల కలువ 4) ప్రదక్షిణ
32. 'సుడిగములు' పదానికి అర్థం?
1) మెట్టెలు 2) అందెలు
3) పూలు 4) గాజులు
33. 'అనృతం' పదానికి నానార్థం కానిది?
1) అసత్యం 2) స్వచ్ఛత
3) వాణిజ్యం 4) సేద్యం
34. కాలం పదానికి నానార్థం?
1) చావు 2) నలుపు
3) సమయం 4) పైవన్నీ
35. 'గుణం' పదానికి నానార్థం?
1) బాణం 2) విల్లు
3) వింటినారి 4) దూది
36. 'ఫలం' పదానికి నానార్థం కానిది?
1) పండు 2) పుష్పం
3) ప్రయోజనం 4) సుఖం
37. 'ఉపాధ్యాయుడు' పదానికి వికృతి రూపం?
1) పంతులు 2) గురువు
3) ఒజ్జ 4) మార్గదర్శి
38. 'కైత' పదానికి ప్రకృతి రూపం?
1) కయిత 2) కేత
3) కవిత 4) కవనం
39. 'జాతర' పదానికి ప్రకృతి రూపం?
1) యాతర 2) జాత్ర
3) యాత్రా 4) యాత్ర
40. 'రాజ్ఞి' పదానికి వికృతి రూపం?
1) రాజి 2) రాణి
3) రాగిణి 4) రాగి
41. 'రతనం' పదానికి ప్రకృతి రూపం?
1) రత్నం 2) జత్నం 3) వజ్రం 4) రమ్యం
42. 'విజ్ఞానం' పదానికి వికృతి రూపం?
1) విగ్గేనం 2) విన్నేణం
3) విన్నాణం 4) విన్యాణం
43. 'అన్నం' పదానికి పర్యాయ పదం?
1) బోనం 2) కూడు
3) బువ్వ 4) పైవన్నీ
44. 'కప్ప' పదానికి పర్యాయపదం?
1) మండుకం 2) భేకం
3) దద్దురం 4) పైవన్నీ
45. 'వాంఛ, తృష్ణ, ఈప్సితం' పదాలకు పర్యాయపదాలు?
1) అయిష్టం 2) దాహం
3) కోరిక 4) చిరాకు
46. 'వనిత, మహిళ, స్త్రీ', పదాలకు పర్యాయ పదం?
1) సహనం 2) కనికరం
3) వలువ 4) పడతి
47. 'గృహం' పదానికి పర్యాయ పదం?
1) ఇల్లు 2) గేహం
3) నికేతనం 4) పైవన్నీ
48. 'చీకటి' పదానికి పర్యాయ పదం?
1) తమం 2) అంధకారం
3) ఇరులు 4) పైవన్నీ
49. 'భవుని భార్య'అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
1) లక్ష్మీ 2) సరస్వతి
3) భవాని(పార్వతి) 4) గౌరి
50. 'హరి' పదానికి పర్యాయ పదం?
1) విష్ణువు 2) కోతి
3) సింహం 4) పైవన్నీ
51. 'ముత్యపు చిప్ప' పదానికి పర్యాయ పదం?
1) శంఖం 2) శుక్తి
3) గుర్రపు సుడి 4) పైవన్నీ
52. 'నాశనం లేనిది' అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
1) నశ్వరం 2) అక్షరం
3) శాశ్వతం 4) ఆకాశం
53. 'తిథి, వార నియమాలు లేక ఇంటికి, భోజనానికి వచ్చేవాడు' అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
1) అతిథి 2) యాచకుడు
3) భిక్షకుడు 4) బంధువు
54. 'వెడల్పైన ముఖం గలది' అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
1) పులి 2) సింహం
3) ఎలుగుబంటి 4) ఏనుగు
55. 'ఉంగరం' పదానికి ప్రకృతి రూపం?
1) అంగుష్టం 2) కంకణం
3) అంగుళీయకం 4) ఆభరణం
56. ప్రతి పాదంలో ఆరు ఇంద్ర గణాలు తర్వాత రెండు సూర్య గణాలు ఉండే పద్యం?
1) తేటగీతి 2) ఆటవెలది
3) ద్విపద 4) సీసం
57. 'య-వ-ర-ల'ను ఏమంటారు?
1) వృద్ధులు 2) యణ్ణులు
3) గుణాలు 4) వక్రతమాలు
58. వాడుగొట్టె, నీవు డక్కరి, నిజం దెలిపి పదాల్లోని సంధి?
1) నుగాగమ సంధి 2) సరళాదేశ సంధి
3) గసడదవాదేశ సంధి
4) ప్రాతాది సంధి
59. 'బంగారం, హొన్ను, కాంచనం, కనకం' పర్యాయ పదాలు ఉన్న పదం?
1) సింగారం 2) సువర్ణం
3) రజితం 4) అయం
60. 'బండ జింకలు' పదానికి అర్థం?
1) తుమ్మెదలు 2) కందిరీగలు
3) గబ్బిలాలు 4) అడవి జింకలు

సమాధానాలు

1) 2	2) 3	3) 3	4) 2	5) 2
6) 3	7) 2	8) 3	9) 2	10) 3
11) 2	12) 3	13) 4	14) 3	15) 2
16) 1	17) 2	18) 1	19) 3	20) 2
21) 3	22) 2	23) 3	24) 2	25) 3
26) 2	27) 2	28) 3	29) 2	30) 3
31) 3	32) 4	33) 2	34) 4	35) 3
36) 2	37) 3	38) 3	39) 4	40) 2
41) 1	42) 3	43) 4	44) 4	45) 3
46) 4	47) 4	48) 4	49) 3	50) 4
51) 4	52) 2	53) 1	54) 2	55) 3
56) 4	57) 2	58) 3	59) 2	60) 3

ఉద్యోగాలు

» ఈఎస్ఐసీ కాన్పూర్‌లో జూనియర్ ఇంజనీర్ పోస్టులు

కాన్పూర్‌లోని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఈఎస్ఐసీ) ఒప్పంద ప్రాతిపదికన జూనియర్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 04.
- **పోస్టుల వివరాలు:** జూనియర్ ఇంజనీర్(సివిల్)-03, జూనియర్ ఇంజనీర్(ఎలక్ట్రికల్)-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిప్లొమా/డి గ్రీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
- **వేతనం:** నెలకు రూ.33,630.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** rd-up@esic.gov.in, estt1-kanpur.up@esic.gov.in.
- **దరఖాస్తులకు చివరితేది:** 28.02.2026.
- **వెబ్‌సైట్:** https://esic.gov.in/

» ఎయిమ్స్ న్యూఢిల్లీ-ఐఆర్‌సీహెచ్‌లో ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్-2 పోస్టులు

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) న్యూఢిల్లీలో ఐసీఎంఆర్ ఆధ్వర్యంలో డెవలప్‌మెంట్ ఆఫ్ రోబోటిక్ మానిప్యులేటర్ ఫర్ ఇంటర్‌వెన్షనల్ రేడియాలజీ ఎట్ రేడియోడయోగ్నొసిస్ (ఐఆర్‌సీహెచ్)లో ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్-2(నాన్ మెడికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 02.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** 45 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** drchandruradioaiims@gmail.com.
- **దరఖాస్తులకు చివరితేది:** 28.02.2026.
- **ఇంటర్వ్యూ తేది:** 04.03.2026.
- **వెబ్‌సైట్:** https://www.aiims.edu/

అసఫ్‌జాహీ వంశస్థుల పూర్వీకులు ఏ దేశానికి చెందినవారు?

భారత జాతీయోద్యమంలో భాగంగా హైదరాబాద్ రాజ్యంలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ ఘట్టానికి ప్రత్యేకత ఉంది. 1947 ఆగస్టు 15న భారతదేశానికంతటికీ స్వాతంత్ర్యం లభించినా.. హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం నిరంకుశ పాలనలోనే మగ్గింది. స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో నిజాం రాజ్యంపై ఆపరేషన్ పోలో పేరుతో 'పోలీస్ చర్య' జరిపారు. ఫలితంగా 1948 సెప్టెంబరు 17న చివరి నిజాం ఉస్మాన్ అలీఖాన్ భారత ప్రభుత్వానికి లొంగిపోయాడు. దీంతో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన సుమారు 13 నెలల తర్వాత హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారు. నాటి నుంచి వీరు అఖిల భారతావనిలో సగర్వంగా భాగస్వాములయ్యారు.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

హైదరాబాద్ రాజ్యంలో బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేనాటికి దేశవ్యాప్తంగా సుమారు 560 స్వదేశీ సంస్థానాలు ఉండేవి. వాటిలో హైదరాబాద్ సంస్థానం అతిపెద్దది, ముఖ్యమైంది. ఇది దక్కన్ పీఠభూమి మధ్యన, సుమారు 8300 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఉండేది. మొగల్ సామ్రాజ్య పాలనా కాలంలో దక్కన్ సుబేదార్‌గా పనిచేసిన అసఫ్ జా నిజాం ఉల్‌ముల్క్ క్రీ.శ. 1724లో స్వతంత్రంగా హైదరాబాద్ రాజ్య పాలన ప్రారంభించాడు. నిజాం రాజులు 224 ఏళ్ల పాటు హైదరాబాద్‌ను పాలించారు.

అసఫ్‌జాహీ రాజుల నిరంకుశాధికారం వల్ల ప్రజలు అనేక రకాలుగా దోపిడీకి గురయ్యారు. పాలనా బలహీనతలు, వారసత్వ తగాదాల వల్ల వీరు ఆంగ్లేయులకు లోబడి పాలన సాగించాల్సిన పరిస్థితి తలెత్తింది. క్రీ.శ.1800లో బ్రిటిష్ గవర్నర్ జనరల్ వెల్లస్లీ 'సైన్య సహకార పద్ధతి'ని ప్రకటించాడు. దీనికి మొట్టమొదటగా హైదరాబాద్ రాజు నిజాం అలీఖాన్ అంగీకారం తెలిపాడు. దీంతో నిజాం రాజులపై ఆంగ్లేయుల పెత్తనం విపరీతంగా పెరిగిపోయింది. అంతేకాకుండా నిజాం సంస్థానానికి చెందిన ప్రజల్లో జాతీయోద్యమ భావాలు ఆలస్యంగా బీజం పోసుకున్నాయి. దీనికి ప్రజల నిరక్షరాస్యత, ఆంగ్లేయ రెసిడెంట్, నిజాంల అణిచివేత ధోరణి, నిజాం తాబేదారులైన దొరల భయానక ఆధిపత్యం ప్రధాన కారణం.

1857 సిపాయిల తిరుగుబాటు ప్రభావం - పరిణామాలు

భారతదేశ చరిత్రలో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా గుర్తింపు పొందిన 1857 సిపాయిల తిరుగుబాటు ప్రభావం హైదరాబాద్ సంస్థానంపై కూడా పడింది. 1857 మే 10న ఢిల్లీ సమీపంలోని మీరట్‌లో ప్రారంభమైన సిపాయిల తిరుగుబాటు అనతికాలంలోనే దేశమంతా విస్తరించింది. ఉత్తర భారతదేశంలో సిపాయిల తిరుగుబాటు ఫలితాలు హైదరాబాద్ సంస్థానంలోని బ్రిటిష్ వ్యతిరేకులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి. భారతదేశంలో మొగల్ సామ్రాజ్య పాలన పునఃస్థాపన కోసం కృషి చేయాలని ఉద్బోధిస్తూ ప్రధానంగా మసీదుల్లో సాగిన ఉద్రేకపూరిత ప్రసంగాలు సంస్థానంలోని ముస్లింలను బాగా ఆకర్షించాయి. మౌల్వీ ఇబ్రహీం, మౌల్వీ అల్లా ఉద్దీన్ ఈ విధమైన ప్రచారంతో ప్రజలను ముందుకు నడిపారు. ఈ పవిత్ర యుద్ధం (సిపాయిల తిరుగుబాటు) పేరును 'జిహాద్'గా ప్రకటించి, ఇందులో పాల్గొనని వారిని ముస్లిం, హిందూ వ్యతిరేకులుగా పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ రెసిడెంట్‌గా ఉన్న డేవిడ్‌సన్ సిపాయిల తిరుగుబాటుకు మద్దతిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని నిజాంను ఆదేశించాడు. హైదరాబాద్ రాజ్య దివాన్ (ప్రధానమంత్రి) అయిన మొదటి సాలార్‌జంగ్ బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లను తీవ్రంగా అణచివేశాడు. హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉన్న ఔరంగాబాద్‌లో ఈ తిరుగుబాటు ప్రభావం ఎక్కువగా ఉండేది. 1857 జూన్‌లో ఇక్కడి తిరుగుబాటుదారులను నిజాం సైన్యం నిర్బంధించింది. జూలై నాటికి సికింద్రాబాద్‌లో ఈ తిరుగుబాటు తీవ్రమైంది. శివచరణ్, మాధవదాస్, అనూప్‌సింగ్, కృష్ణదాస్, లాల్‌ఖాన్, ఖాదర్‌ఖాన్ లాంటి పదకొండు మంది తిరుగుబాటుదారులను సాలార్‌జంగ్ పట్టుకొని శిక్షించాడు. మహబూబ్‌నగర్ ప్రాంతం నుంచి వచ్చి హైదరాబాద్‌లో అల్లర్లు సృష్టిస్తున్నారనే నెపంతో జమేదార్ చిడ్డాఖాన్, అతడి అనుచరులను (బుల్దానా నుంచి తప్పించుకొని వచ్చిన సైనికులు) సాలార్‌జంగ్ నిర్బంధించాడు. వారిని బ్రిటిష్ రెసిడెంట్ వద్దకు పంపాడు. 1857 జూలై 17న ప్రజలు అధిక సంఖ్యలో మక్కామసీద్ వద్ద గుమిగూడి బంధించిన వారిని విడుదల చేయాలని, లేకపోతే రెసిడెన్సీపై దాడిచేసి వారిని విడిపిస్తామని హెచ్చరించారు. కోపగించిన సాలార్‌జంగ్ ఆంగ్ల సైన్యాన్ని రెసిడెన్సీకి కాపలాగా

పెట్టి, అరబ్బు సైనికుల సహాయంతో మక్కామసీద్ ప్రాంతంలోని ప్రజలను చెదరగొట్టించాడు. అయినప్పటికీ అదే రోజు రాత్రి అయిదు వందల మంది రోహిల్లా ముస్లింలు తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్ నాయకత్వంలో రెసిడెన్సీపై దాడికి ప్రయత్నించారు. రెసిడెన్సీ సమీపంలోనే స్వగృహాలు కలిగి ఉన్న అబ్బాన్ డబ్బూ సాహెబ్, షావుకారు జై గోపాల్‌దాస్ వీరికి సహకరించారు. ఆంగ్లేయ సైన్యం తుపాకీ గుళ్లకు రోహిల్లాలు అనేక మంది మరణించారు. ఈ విధంగా తిరుగుబాటును అణచివేశారు. తప్పించుకుపోయిన తుర్రేబాజ్‌ఖాన్‌ను 'కుర్బాన్ అలీ' సహాయంతో సాలార్‌జంగ్ 'తుప్రాన్' గ్రామం వద్ద పట్టుకున్నాడు. తర్వాత అతడిని బ్రిటిషర్ల తుపాకీకి బలిచేశాడు. మౌల్వీ అల్లా ఉద్దీన్‌కు ద్వీపాంత వాస శిక్ష వేసి అండమాన్‌కు పంపించారు. ఆయన 1884లో అక్కడే మరణించారు.

ఆంగ్లేయాధికారులు ప్రథమ స్వాతంత్ర్య సమరంలో నిజాంతో పాటు ప్రధానంగా అతడి దివాన్ సాలార్‌జంగ్ పాత్రను మెచ్చుకొని 1860 జూలైలో షోలాపూర్ సంస్థానాన్ని బహుమతిగా ఇచ్చారు. అంతకుముందు నిజాం రాజు నుంచి స్వాధీనం చేసుకున్న రాయచూర్, ఉస్మానాబాద్ జిల్లాలను తిరిగి ఇచ్చేశారు. దీంతోపాటు నైజాం తీర్చాల్సిన 50 లక్షల రూపాయల రుణాన్ని కూడా రద్దు చేశారు. బ్రిటిష్ రాణి 'స్టార్ ఆఫ్ ఇండియా' అనే పేరుతో ఒక కొత్త బిరుదును సృష్టించి నిజాం రాజు అఫ్జల్ ఉద్దౌలాకు బహూకరించారు. రెసిడెంట్ డేవిడ్‌సన్ ఈ బిరుదు జ్ఞాపికను 1861 నవంబరు 25న నిజాంకు అందించాడు. ఈ చర్య నైజాంను కించపరిచేదేగానీ, గౌరవించేది కాదని హైదరాబాద్‌లో నిరసన ప్రదర్శనలు చెలరేగాయి. 1857 సిపాయిల తిరుగుబాటు విఫలమవడం వల్ల భారతదేశంలో ఆంగ్లేయులకు, హైదరాబాద్‌లో వారి అనుచరులుగా సాలార్‌జంగ్, నిజాం రాజులకు తిరుగులేని ఆధిపత్యం దక్కింది.

బేగం బజార్ కుట్ర కేసు-1862

భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ తిరుగుబాటుదారుల్లో పీష్వా నానా సాహెబ్ (దొండెపంత్) ప్రముఖులు. కాన్పూర్‌లో జరిగిన తిరుగుబాటులో నానా సాహెబ్, ఆయన స్నేహితుడు తాంతియా తోపే (రామచంద్ర పాండురంగ్) ప్రధాన పాత్ర పోషించారు. పీష్వా నానా సాహెబ్‌కు సన్నిహిత బంధువుగా చెప్పుకున్న రావ్ సాహెబ్ (రామారావు) 1862 మార్చిలో బేగం బజార్ (హైదరాబాద్)లో షావుకారు కిషన్‌లాల్‌కు చెందిన బాలముకుంద్ బాగ్‌లో ఆశ్రయం పొందారు. రావ్ సాహెబ్ బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటుకు పథకం రచించి మోర్తాడ్ (ఆర్మూర్ తాలుకా, నిజామాబాద్) జమీందార్లయిన రుక్మారెడ్డి, రాజారెడ్డితో పాటు అమృతలాల్ (కంటోన్మెంట్ రాజు) సోదరుడైన తుల్జారామ్, షావుకారు పురాణ్‌మల్, రామ్‌రతన్‌జీ మద్దతును సంపాదించారు. సాలార్‌జంగ్ దీన్ని గమనించి పీష్వా రావ్ షాహెబ్, ఆయన దివాన్ కిషన్ రావ్, మద్దతుదార్లపై బేగం బజార్ కుట్ర కేసు పెట్టాడు. వారిపై రకరకాల శిక్షలు, జరిమానాలు విధించి వారి పథకాన్ని భగ్నం చేశాడు. ఈ పరిణామం 1857 తిరుగుబాటుకు కొనసాగింపుగా హైదరాబాద్ సంస్థానంలో జరిగిన బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటుగా ప్రసిద్ధి చెందింది.

ఇతర తిరుగుబాట్లు

బ్రిటిషర్ల పాలనపై ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేక ప్రభావం, తదనంతర పరిణామాల ఫలితాలు హైదరాబాదీ సంస్థాన ప్రాంతాలపై పడ్డాయి. దీని వల్ల చిన్న చిన్న తిరుగుబాట్లు జరిగాయి. వాటిలో ముఖ్యమైనవి.

రాజా వెంకటప్ప నాయక్ తిరుగుబాటు (షోలాపూర్)
రంగారావు పట్వారీ తిరుగుబాటు (కొలాస్)
గోండుల తిరుగుబాటు (ఆదిలాబాద్, రామ్‌జీ గోండ్ నాయకత్వంలో)
రోహిల్లాల పితూరీ (నిర్మల్, ఆదిలాబాద్)
భిల్లుల తిరుగుబాటు (అజంతా, ఔరంగాబాద్)
చింతా భూపతి, సన్యాసి భూపతి తిరుగుబాటు (గోల్కొండ ప్రాంతం)

మాదిరి ప్రశ్నలు

1. 'స్టార్ ఆఫ్ ఇండియా' బిరుదు ఉన్న నిజాం రాజు ఎవరు?
ఎ) మీర్ ఉస్మాన్ అలీఖాన్
బి) సాలార్‌జంగ్
సి) నిజాం అలీఖాన్
డి) అఫ్జల్ ఉద్దౌలా
2. మొదటి సాలార్‌జంగ్ అసలు పేరేమిటి?
ఎ) తురాబ్ అలీఖాన్ బి) లాయక్ అలీ
సి) మీర్ మహమ్మద్ అలీ
డి) నవాబ్ నిజాం అలీఖాన్
3. హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెంట్‌పై జరిగిన దాడికి నాయకత్వం వహించిందెవరు?
ఎ) తుర్రేబాజ్ ఖాన్ బి) మౌల్వీ ఇబ్రహీం
సి) రావ్ సాహెబ్ పీష్వా
డి) జమేదార్ చిడ్డాఖాన్
4. 1857 సిపాయిల తిరుగుబాటు సమయంలో హైదరాబాద్‌లో బ్రిటిష్ రెసిడెంట్‌గా ఉన్న అధికారి ఎవరు?
ఎ) జనరల్ పాట్రిక్ బి) కల్నల్ డేవిడ్‌సన్
సి) కల్నల్ కింగ్స్ ఫోర్డ్
డి) జనరల్ మెట్‌కాఫ్
5. అసఫ్‌జాహీ వంశస్థుల పూర్వీకులు ఏ దేశానికి చెందినవారు?
ఎ) అఫ్గానిస్తాన్ బి) మంగోలియా
సి) టర్కీ డి) ఏదీకాదు
6. బేగంబజార్ కుట్ర కేసు(1862)లో ప్రధాన నిందితుడిగా ఎవరిని పేర్కొన్నారు?
ఎ) పీష్వా నానాసాహెబ్
బి) షావుకారు కిషన్ లాల్
సి) రామారావ్
డి) జమిందార్ రుక్మారెడ్డి
7. బుల్దానా నుంచి వచ్చిన తిరుగుబాటుదారులకు నాయకత్వం వహించినవారెవరు?
ఎ) తుర్రేబాజ్‌ఖాన్
బి) మౌల్వా అల్లా ఉద్దీన్
సి) చిడ్డాఖాన్ డి) అబ్దుల్ ఖయ్యూం
8. హైదరాబాద్‌లో బ్రిటిష్ రెసిరెంట్‌పై ఏ రోజున దాడి జరిగింది?
ఎ) 1857 జూలై 17 బి) 1857 మే 10
సి) 1857 జూన్ 29
డి) 1857 ఏప్రిల్ 13
9. 1857 భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ పరిణామాల వల్ల హైదరాబాద్ సంస్థానంలో ప్రధానంగా కలిగిన మార్పు ఏది?
ఎ) నిజాం రాజు నిరంకుశత్వం పెరిగింది
బి) పాలనలో సాలార్‌జంగ్ ప్రభావం విపరీతంగా పెరిగింది
సి) బ్రిటిష్ రెసిడెంట్ ఆధిపత్యం పెరిగింది
డి) సంస్థానంపై బ్రిటిష్ రాణి ప్రత్యక్ష పాలన ప్రారంభమైంది
10. హైదరాబాద్ సంస్థానంలో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రభావాలను అణచివేసిన ఘనత ఎవరికి దక్కింది?
ఎ) నిజాం రాజు అఫ్జల్ ఉద్దౌలా
బి) కల్నల్ డేవిడ్‌సన్
సి) మొదటి సాలార్‌జంగ్
డి) ఆర్మీ జనరల్ లాయక్ అలీ
11. నానా సాహెబ్ ఎక్కడ జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించారు?
ఎ) హైదరాబాద్ బి) ఔరంగాబాద్
సి) లక్నో డి) కాన్పూర్
12. రోహిల్లా ముస్లింల పితూరీ ఎక్కడ జరిగింది?
ఎ) షోలాపూర్ బి) ఉస్మానాబాద్
సి) నిర్మల్ డి) గోల్కొండ
13. ఆదిలాబాద్‌లో జరిగిన గోండుల తిరుగుబాటుకు నాయకత్వం వహించినవారెవరు?
ఎ) రామ్‌జీ గోండ్
బి) తుల్జారామ్ గోండ్
సి) వెంకటప్ప నాయక్
డి) పట్వారీ రంగారావ్
14. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటును 'భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం'గా అభివర్ణించింది ఎవరు?
ఎ) మహాత్మా గాంధీ బి) అంబేద్కర్
సి) అబ్రహం లింకన్ డి) కారల్ మార్క్స్
15. ఔరంగాబాద్‌లో అశ్వికదళాల సైనిక తిరుగుబాటును నిర్వహించినవారు?
ఎ) మౌల్వీ ఇబ్రహీం, మౌల్వీ అల్లా ఉద్దీన్
బి) జమేదార్ అమీర్‌ఖాన్, డఫేదార్ ఫిదా అలీ
సి) తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్
డి) జమేదార్ చిడ్డాఖాన్, అబ్బాన్ డబ్బూ సాహెబ్

సమాధానాలు

1) డి; 2) ఎ; 3) ఎ; 4) బి; 5) సి;
6) సి; 7) సి; 8) ఎ; 9) బి; 10) సి;
11) డి; 12) సి; 13) ఎ; 14) డి; 15) బి.

The biggest international financial centre?



BANK EXAMS

BANKING AWARENESS

1. A draft issued by the bank has been lost by the payee. He sends a letter to the issuing bank to stop payment. Bank will:
a) Note caution and will advice the payee to contact purchaser of the draft
b) Not act on the request
c) Stop payment
d) Performs no action
e) None of the above
2. Mutual funds are required to be registered with:
a) AMFI b) SEBI
c) IBA d) RBI
e) NABARD
3. What is Yield Curve Risk?
a) It is a line of graph plotting the yield of all maturities of a particular instrument
b) Yield curve changes its slope and shape from time to time
c) Yield curve can be twisted to the desired direction through the intervention of RBI
d) All of the above
e) None of the above
4. The biggest international financial centre in the world:
a) Frankfurt b) Geneva
c) London d) New York
e) Paris
5. The expansion of BIFR, in the context of the Indian Industry is:
a) Board for Industrial and Financial Reconstruction
b) Bureau for Industrial and Financial Reconstruction
c) Board for Investment and Financial Reconstruction
d) Bureau for Investment and Financial Reconstruction
e) None of these
6. The largest financial conglomerate of India is:
a) HDFC Bank b) ICICI Bank
c) IFCI d) SBI
e) None of these
7. Under which of the following methods of depreciation, amount of depreciation varies every year?
a) Written Down Value Method
b) Straight Line Method
c) Amount of depreciation does not vary on year to year basis
d) Either a or b
e) None of these
8. Usually, the validity period of an Income Tax Refund Order is:
a) 1 month b) 2 months
c) 3 months d) 6 months
e) 4 months
9. Which of the following is true about "White Card"?
a) It is related to companies producing milk products
b) It does not carry on its face, the brand of the issuer
c) It is meant to covert blank money into the economy
d) It is a card that provides white money e) None of these
10. First bank in India to launch its interactive banking service through Dish TV:
a) HSBC b) ICICI Bank
c) HDFC Bank d) Axis Bank
e) None of these
11. First Indian Governor of the RBI:
a) C.D. Deshmukh
b) Sachindra Ray
c) S. Mukherjee d) D.I.G. Patel
e) None of the above
12. CGTMSE (Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises) has been set up on the recommendations of:
a) Narashimham Committee
b) Ghosh Committee
c) Chore Committee
d) Kapoor Committee
e) Krishna Committee
13. The primary relationship between the banker and the customer is that of:
a) Trustee and beneficiary
b) Debtor and Creditor
c) Principal and agent
d) Lesser and lessee
e) None of these
14. A debt becomes time-barred after:
a) One year
b) Two and a half year
c) Three years d) Five years
e) Six years
15. In the matter of handling bills of exchange for collection, the relationship between customer and the bank is:
a) Trustee and the beneficiary
b) Principal and agent
c) Bailor and bailee
d) All of the above
e) None of the above
16. Hypothecation is:
a) A transaction of conditional sale
b) A legal transaction whereby goods may be made available as security for a debt
c) Transfer of ownership by the borrower to the lender
d) Either a or b
e) None of the above
17. Payment of a cheque may be countermanded by the ___
a) Payee b) Drawer
c) True owner d) Drawee
e) None of these
18. J.S. Verma Committee Report relates to:
a) Strengthening of weak banks
b) Corporate Governance
c) Bank Mechanization
d) All of the above
e) None of the above
19. A Usance Bill when presented for acceptance has to be accepted/ dishonoured within:
a) 24 hours b) 36 hours
c) 48 hours d) 60 hours
e) 26 hours
20. Invoice is a:
a) Accounting document
b) Legal document
c) Commercial document
d) All of the above
e) None of the above
21. When does a person become insolvent?
a) When he left with no property of his own
b) When he declares an insolvent by the Court
c) When he terminates from a job he was holding
d) When he declares himself to be an insolvent
e) None of the above
22. When two parties make an arrangement to exchange future cash flows, it is called:
a) Options b) Arbitrage
c) Swap d) Futures
e) None of the above
23. Which of the following banks enjoys the reputation of being at the top in market capitalization among all the private banks?
a) ICICI Bank b) HDFC Bank
c) Axis Bank d) Yes Bank
e) IDBI Bank
24. "Claused Bill of Landing" is one which indicates:
a) Remaining constant in project cost
b) Escalation in Project Cost
c) Decrease in Project Cost
d) All of the above
e) None of the above

KEY

1) a	2) b	3) d	4) c
5) a	6) d	7) a	8) c
9) b	10) c	11) a	12) d
13) b	14) c	15) b	16) b
17) b	18) a	19) c	20) c
21) b	22) c	23) b	24) b

Banking related developments during the year 2014

- Kerala became first state with bank accounts for all families.
- Federal Bank bagged CNBC TV18 Financial Inclusion Award.
- ICICI Bank customer can rechar-ge Delhi Metro cards with SMS.
- Yes bank has recently launched 'Saaf suthra Bharat' campaign in Sri Nagar. The bank successfully launched this campaign contributing to the Swachch bharat abhiyan.
- Axis Bank launches "smart self-service terminal" that enables the customers to deposit as well as withdraw cash from the same machine.
- Private sector Indus Ind Bank has launched video-branch, clai-ming to be a first-of-its-kind ser-vice; enabling customers interact with the staff of the bank through video conference facility.
- ICICI bank has launched a new mobile named iMobile app for its windows phone customers.
- The Reserve Bank of India has cancelled the certificate of registration of NBFCs (Siber Financial Services Private Limited, Sri Vishnu Finance & Investment Private Limited, Margdarsi Investment and Leasing Company Private Limited.) for carrying on the business of non-banking financial institution.
- CSR was made 2% compulsory through Companies Act 2013.
- RBI further simplifies KYC Norms regarding bank accounts as "One Documentary Proof of Address is enough to open bank account".
- Domestic banks will need US $200 billion additional capital over the next five years to meet Basel - III norms for capital adequacy and the demand for funds as growth picks up, Fitch Ratings.
- State bank of India has tied up with Bangalore-based mobile payments service provider Ezetap Mobile Solutions Pvt. Ltd. in association with Ezetap the bank has planned to roll out "ATM cum POS terminals".
- Kotak Mahindra bank has introduced "Kaypay payment system". This allows the face book users to send money to each other.
- Insurance Regulatory and Development Authority (IRDA) aligned it's corporate governance and disclosure norms in accordance with the new Companies Act, 2013, through a 12-member committee.
- Non-Scheduled UCBs are permitted to "Internet Banking (View Only) Facility" for Customers.
- Bank of India got approval to open branch in Vietnam.
- As per the new guidelines of the Reserve Bank of India (RBI), banks in six metros - New Delhi, Mumbai, Chennai, Kolkata, Hyderabad and Bangalore - are free to charge other bank customers beyond 3 ATM transactions per month. Banks have also been allowed to restrict free transactions to 5 for customers at it's own ATM network.
- HDFC became first listed Indian company to have 75% shareholding by FIIs.
- S&P (Standard and Poor) downgraded credit rating of Indian Overseas Bank to speculative grade.
- FDI limits allowed - Public Sector Banks: 20%. Private Sector Banks: 74%.
- Kotak Mahindra bank to acquire ING Vysya Bank.
- RBI allows FIIs to buy equity in Yes Bank.
- Exim Bank to set up Rs. 1,500 crore funds to assist ship-building industry. To give a boost to ship building in the country, the Export-Import Bank of India (Exim Bank) is planning to set PMJDY scheme, was announced in Modi's first Independence Day speech on 15 August 2014.